హాయిలో
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
17-3-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 46 పేజీలు: 16 వెల: 8.00

## తెలుగువారి హక్కుల రక్షణకు అందరూ ఒకటి కావాలి: తెలంగాణ సిఎం రేవంత్

3లో

# ఎపి అసెంబ్లీ, లోక్‌సభకు ఒకేదఫా ఎన్నికలు

## మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్


శనివారం మీడియాతో సిఇసి రాజీవ్ కుమార్

### దేశవ్యాప్తంగా ఏడుదశలుగా లోక్‌సభ ఎన్నికలు

**4వ దశలో ఎపి, తెలంగాణలో పోలింగ్**

**మొత్తం 46వేలు పైగా పోలింగ్ కేంద్రాలు**

**రాష్ట్రంలో మొత్తం ఓటర్లు : 4,09,37,352**

**పురుషులు: 2,00,84,276**
**మహిళలు 2,08,49,730**

**85 యేళ్లు దాటిన వృద్ధులకు ఇంటివద్ద ఓటువేసే అవకాశం**

**ఎన్నికల విధులకు 4 లక్షల మంది**

**న్యూఢిల్లీ/విజయవాడ, మార్చి 16:** దేశంలో లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూలు విడుదలచేసారు. 2024 సార్వత్రిక ఎన్నికలను ఏడుదశల్లో నిర్వహించనున్నారు. ఏప్రిల్ 19వ తేదీనుంచి జూన్ ఒకటవ తేదీవరకూ ఏడుదశల్లో పోలింగ్ జరుగుతుందని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థగా ఉన్న భారత లోక్‌సభలోని 543 స్థానాలకుగాను నిరాఘాటంగా ఎన్నికలప్రక్రియ జరుగుతుందని తెలిపారు. పోలింగ్ తర్వాత ఓట్లలెక్కింపు జూన్ 4వ తేదీ జరుగుతుంది. అప్పటినుంచే ఫలితాలు వెలువడతాయని సిఇసి తెలిపారు. అలాగే లోక్‌సభతోపాటే నాలుగు రాష్ట్రాలకు ఏకకాలంలో ఎన్నికలు జరుగుతాయి. సిక్కిం, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఎన్నికలు జరుగుతాయి. 2018 నుంచి రాష్ట్రపతిపాలనలోఉన్నజమ్ముకాశ్మీర్‌ను ఈజాబితాలో చేర్చలేదు. అలాగే ఏడు రాష్ట్రాల్లో 26 అసెంబ్లీ స్థానాలకు కూడా ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. బీహార్, గుజరాత్; హర్యానా, జార్ఖండ్, మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడుల్లో ఈ ఎన్నికలు ఉంటాయి.

సార్వత్రిక ఎన్నికల కోసం రాష్ట్రంలో 46వేలకు పైగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఎలక్షన్ కమీషన్ రాష్ట్ర సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. 85 ఏళ్లుదాటిన వృద్ధులకు ఇంటివద్దే ఓటు వేసే అవకాశం ఉందన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. దరఖాస్తు చేసుకున్న వారికి నెలాఖరులోగా ఓటరు కార్డులు అందిస్తామని తెలిపారు. ఓటరు గుర్తింపు కార్డులేకుంటే 12 రకాల గుర్తింపు కార్డులో ఏదోకటి చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చుని తెలిపారు. ప్రతిపోలింగ్ కేంద్రంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల్లో 4లక్షలమంది ఉద్యోగులను వినియోగిస్తామన్నారు. ఈ సారి ఆన్‌లూన్ ద్వారా నామినేషన్ వేసేందుకు అవకాశం ఉందన్నారు. క్రిమినల్ కేసులు ఉన్న అభ్యర్థులు పత్రికలు, టివిల్లో ప్రకటనలు ఇవ్వాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో భద్రత పెంచుతామన్నారు. ఇవిఎంలు, వివిప్యాట్‌లు ఇప్పటికే పరీక్షించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు రూ.164కోట్లు విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నామన్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 7దశలలో ఎన్నికలు జరగనుండగా ఎపిలో 4వ దశలో ఒకే రోజున అసెంబ్లీకి, లోక్‌సభకు ఎన్నికలు జరుగుతున్నాయని వివరించారు. ఎపిలో ఎన్నికల పోలింగ్ మే13న జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఏప్రిల్ 18న జారీ అవుతుంది. అదే రోజున నామినేషన్లు ఏప్రిల్ 18న ప్రారంభమవుతాయి, వీటికి స్వీకరణకు తుది గడువు ఏప్రిల్25తో ముగుస్తుంది. నామినేషన్లు పరిశీలన ఏప్రిల్ 26న జరుగు

>>2


రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా

**న్యూఢిల్లీ, మార్చి 16:** కేంద్ర ఎన్నికల సంఘం జారీచేసిన ఎన్నికల షెడ్యూలు దశలవారీగా ఈ విధంగా ఉంది.
మూడు రాష్ట్రాలు అంటే ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల స్థానాలు అన్ని దశల పోలింగ్‌లోనూ ఉన్నాయి.

| దశలు | రాష్ట్రాలు, యుటీలు | ఎన్ని స్థానాలు | పోలింగ్ తేదీలు |
|---|---|---|---|
| 1 | 21 | 102 | 19 ఏప్రిల్ |
| 2 | 13 | 89 | 26 ఏప్రిల్ |
| 3 | 12 | 94 | 7వ తేదీ మే |
| 4 | 10 | 96 | 13 మే |
| 5 | 8 | 49 | 20 మే |
| 6 | 7 | 57 | 25 మే |
| 7 | 8 | 57 | జూన్ 1 |

## మే 13 ఎన్నికలకు మేం సిద్ధం: సిఎం జగన్

6లో


శనివారం ఇడుపులపాయలో వైఎస్సార్సీ అభ్యర్థుల జాబితా ప్రకటనలో సిఎం జగన్, మంత్రి ధర్మాన తదితరులు

# ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు 50 శాతం సీట్లు

## మళ్లీ అధికారం మాదే..

### సామాజిక న్యాయం మాతోనే సాధ్యం


### అభ్యర్థుల ప్రకటన సందర్భంగా సిఎం జగన్

**కడప, మార్చి 16, ప్రభాతవార్త బ్యూరో :** సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించి మళ్లీ అధికారంలోకి వస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దీమా వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం మాతోనే సాధ్యమని, మాటలతో కాకుండా చేతల్లో చూపించామని ఆయన స్పష్టం చేశారు. శనివారం ఇడుపులపాయలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాను ఆయన విడుదల చేశారు. రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఎంపీ నందిగామ సురేష్‌లు అభ్యర్థుల పేర్లను వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో 50శాతం సీట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకే కేటాయించామన్నారు. పదవులలో కూడా 50శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం అమలుచేశామని, రాష్ట్ర చరిత్రలోనే కనీవినీ ఎరుగని ఘట్టం అని ముఖ్యమంత్రి అన్నారు. ముఖ్యంగా మహిళలకు 24సీట్లు ఇచ్చామని, అయినప్పటికీ తనకు సంతృప్తి లేదని, వచ్చే ఎన్నికలలో మహిళలకు మరిన్నిసీట్లు ఇస్తామని హామీఇచ్చారు. మొత్తం 81మంది ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చామని, ఇది ఎవరికీ సాధ్యం కాదని, ఇంత ధైర్యం ఎవరికీ ఉండదని ఆయన పేర్కొన్నారు. ఈసారి టికెట్ రాని వారికి మళ్లీ అధికారం వచ్చాక పార్టీ పదవుల్లో సముచిత స్థానం ఇస్తామని భరోసా ఇచ్చారు.

**వైఎస్సార్సీ అభ్యర్థుల జాబితా వెల్లడి :**
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేల అభ్యర్థుల జాబితాను శనివారం మధ్యాహ్నం ఇడుపులపాయలో వెల్లడించారు. ఇక్కడి దివంగత నేత వైఎస్‌ఆర్ సమాధి వద్ద నివాళులర్పించి, జాబితా ఉంచి, ప్రత్యేక ప్రార్థనల అనంతరం అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లను

>>2

# జగన్‌కు దిమ్మతిరిగే ఫలితం



## షెడ్యూల్ రాకతో స్వాతంత్ర్యం వచ్చినంత ఆనందంతో ప్రజలు

**అధికారంలోకి రాగానే జూనియర్ న్యాయవాదులకు**

**రూ.7వేల గౌరవ వేతనం, రూ.100 కోట్లతో కార్పస్‌ఫండ్**

**ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దుచేస్తాం**

**లీగల్‌సెల్ సమ్మిట్‌లో టిడిపి అధినేత చంద్రబాబు**

**అమరావతి, మార్చి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికల్లో జగన్‌కు దిమ్మతిరిగే ఫలితం రాబోతోందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. ఎన్నికల షెడ్యూల్ రావటంతో ఉన్మాదుల నుంచి స్వాతంత్ర్యం వచ్చినంత ఆనందంగా ప్రజలు పండుగ చేసుకుంటున్నారని చెప్పారు. ఉమ్మడి ప్రభుత్వం రాగానే, 'న్యాయమిత్ర' పేరుతో నెలరూ.7వేలు జూనియర్ న్యాయవాదులకు గౌరవ వేతనం ఇస్తామని బాబు హామీనిచ్చారు.. 'లా నేస్తం' పేరుతో జగన్ కేవలం రూ.2,670 మందికే గౌరవ వేతనం ఇచ్చారని, లాయర్లకు కార్పస్ ఫండ్ కింద రూ.100 కోట్లు కేటాయిస్తామని తెలిపారు.. శనివారం విజయవాడ లబ్బీపేటలో టిడిపి లీగల్‌సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సార్వత్రిక ఎన్నికల సమ్మిట్‌లో చంద్రబాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులతో లీగల్ సెల్ వర్క్‌షాప్‌లను పెట్టుకోవాల్సి వస్తోందన్నారు. నా నామినేషన్‌ను కార్యకర్తలు, న్యాయవాదులే వేసేవారని, కేవలం డిక్లరేషన్ పత్రంపైనే నేను సంతకం చేసేవాడిని అని అన్నారు. కానీ నేడు నాపై ఎన్నికేసులు ఉన్నాయో ముందుగానే డిజిపిని, అధికారులను లేఖల ద్వారా అడిగే పరిస్థితి ఉందన్నారు. నామినేషన్ వేయాలనుకునే ప్రతి అభ్యర్థి తనపై ఎన్ని కేసులు ఉన్నాయో చెప్పండి.. అని అడుక్కునే పరిస్థితి వచ్చిందన్నారు. రాజ్యాంగంలో శాసన, కార్యనిర్వాహక, మీడియా ప్రధానమైనవి, ఇవి గాడితప్పితే మళ్లీ గాడిలో పెట్టేది న్యాయ వ్యవస్థే అన్నారు. నాతోపాటు మా లాయర్లుకూడ నిద్రలేని రాత్రులు గడిపారని తెలిపారు. ప్రతి శుక్రవారం రాష్ట్రంలో ప్రొక్రెయిన్లు వస్తాయి. ఇల్లీగల్ కస్టడీకి కూడ తీసుకున్నారని అన్నారు.

**కేంద్రం, రాష్ట్రంలో ఏర్పడేది ఎన్డీయే ప్రభుత్వాలే:**
నా జీవితంలో లాయర్లపై దాడులు జరగలేదని, కానీ ఇపుడు చూశానని అన్నారు. వారే కోర్టుకు వెళ్లి దాడులు జరుగుతున్నాయని చెప్పుకునే పరిస్థితి నేడుందన్నారు. నామినేషన్లు వేయటానికి కూడ వీల్లేని పరిస్థితిని స్థానిక సంస్థల ఎన్నికల నుంచి చూస్తున్నామని చంద్రబాబుఅన్నారు. బెదిరింపులు, భయపెట్టటాలు, నామినేషన్ వేయటానికి అవసరమైనసర్టిఫికెట్లు కూడ ఇవ్వనీయరు

>>2

## ఎపిపిఎస్సీ గ్రూప్-1ప్రిలిమ్స్ పరీక్ష నేడే

**పకడ్బందీ ఏర్పాట్లు: సిఎస్ జవహర్ రెడ్డి**

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్త:** రాష్ట్రంలో నేడు జరిగే ఎపిపిఎస్సీ గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్ష (ప్రిలిమ్స్)కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. శనివారం విజయవాడలోని తన మజిలీ కార్యాయలం నుండి ఆయన జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా 301 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. మొత్తం 1,48,881 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని చెప్పారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటలవరకు పేపర్-1, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పేపరు-2 పరీక్ష జరుగుతుందని తెలిపారు. గ్రూపు-1 పరీక్షలు జరిగే పరీక్షా కేంద్రాల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు

>>2


ప్రధాని మోడీ ప్రసంగించే వేదిక వద్ద విధి నిర్వహణలో పోలీసు బృందాలు

## నేడు టిడిపి, జనసేన బిజెపి 'ప్రజాగళం' మహాసభ

**హాజరుకానున్న ప్రధాని మోడీ, చంద్రబాబు, పవన్**

**బొప్పూడిలో 300 ఎకరాల్లో ఏర్పాట్లు**

**చిలకలూరిపేట,(పల్నాడుజిల్లా), మార్చి16, ప్రభాతవార్త:** చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని బొప్పూడి గ్రామం వద్ద ఉమ్మడి టిడిపి, జనసేన, బిజెపి ప్రజాగళం మహాసభకు శనివారం సాయంత్రం ఏర్పాట్లన్నీ పూర్తిఅయ్యాయి. ఈ ఏర్పాట్లను 3 పార్టీలకు చెందిన 13 కమిటీలు, 130మంది సభ్యులు గత 4రోజులనుంచి ఆయా పార్టీల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఆ పార్టీల నాయకులు పర్యవేక్షిస్తున్నారు. ప్రతిరోజు 3 పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు, టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్, టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, జనసేన పిఎసి చైర్మన్ మనోహర్, బిజెపి రాష్ట్ర మీడియా ఇన్‌చార్జి పాతూరి

>>2



17-3pg2exHNWMJQE.qxd:17-3pg2exHNWMJQE.qxd 1/1/02 6:25 AM Page 1



# 50 శాతం సీట్లు

>> మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఎంపీ అభ్యర్థుల జాబితాను ఎంపీ నందిగామ సురేష్ వెల్లడించారు. మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకు, 24 ఎంపీ స్థానాలకు అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. అనకాపల్లి ఎంపీ స్థానానికి అభ్యర్థిని పెండింగ్‌లో ఉంచారు.

**వైఎస్సార్సీ ఎమ్మెల్యే అభ్యర్థులు :**

| నియోజకవర్గం | అభ్యర్థి పేరు |
|---|---|
| ఇచ్ఛాపురం | సిరియా విజయ |
| పలాస | సీదిరి అప్పలరాజు |
| టెక్కలి | దువ్వాడ శ్రీనివాస్ |
| పాతపట్నం | రెడ్డి శాంతి |
| శ్రీకాకుళం | ధర్మాన ప్రసాదరావు |
| ఆముదాలవలస | తమ్మినేని సీతారాం |
| ఎచ్చెర్ల | గొర్లె కిరణ్‌కుమార్ |
| నరసన్నపేట | ధర్మాన కృష్ణదాస్ |
| రాజాం | తలే రాజేష్ |
| పాలకొండ | విశ్వాసరాయి కళావతి |
| కురుపాం | పుష్ప శ్రీవాణి పాముల |
| పార్వతీపురం | అనజంగి జోగారావు |
| సాలూరు | పీడిక రాజన్నదొర |
| బొబ్బిలి | శంబంగివెంకటచిన అప్పలనాయుడు |
| చీపురుపల్లి | బొత్స సత్యనారాయణ |
| గజపతి నగరం | బొత్స అప్పలనరసయ్య |
| నెల్లిమర్ల | బడ్డుకొండ అప్పలనాయుడు |
| విజయనగరం | వీరభద్రస్వామి కోలగట్ల |
| శృంగవరపుకోట | కడుబండి శ్రీనివాసరావు |
| భీమిలి | ముత్తంశెట్టి శ్రీనివాసరావు |
| విశాఖపట్నం తూ. | ఎం.వి.వి.సత్యనారాయణ |
| విశాఖపట్నం ద. | వాసుపల్లె గణేష్‌కుమార్ |
| విశాఖపట్నం ఉ. | కె.కె.రాజు |
| విశాఖపట్నం ప. | అదారి ఆనంద్ |
| గాజువాక | గుడివాడ అమర్‌నాథ్ |
| చోడవరం | కరణం ధర్మశ్రీ |
| మాడుగుల | బూడి ముత్యాలనాయుడు |
| అరకులోయ | రేగం మత స్యలింగం |
| పాడేరు | మత్స్యరాస విశ్వేశ్వరరాజు |
| అనకాపల్లి | మలసాల భరత్‌కుమార్ |
| పెందుర్తి | అన్నంరెడ్డి అదీప్‌రాజ్ |
| యలమంచలి | ఉప్పలపాటి వెంకట రమణమూర్తి రాజు |
| పాయకరావుపేట | కంబాల జోగులు |
| నర్సీపట్నం | పెట్ల ఉమాశంకర గణేష |
| తుని | దాడిశెట్టి రాజా |
| ప్రత్తిపాడు(కాకినాడ) | వరుపుల సుబ్బారావు |
| పిఠాపురం | వంగా గీత |
| కాకినాడ రూరల్ | కురసాల కన్నబాబు |
| పెద్దాపురం | దవులూరి దొరబాబు |
| అనపర్తి | సత్తి సూర్యనారాయణరెడ్డి |
| కాకినాడ సిటీ | ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి |
| రామచంద్రాపురం | పిల్లి సూర్యప్రకాష్ |
| ముమ్మిడివరం | పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ |
| అమలాపురం | పినిపె విశ్వరూప్ |
| రాజోలు | గొల్లపల్లి సూర్యారావు |
| గన్నవరం(కోనసీమ) | విప్పర్తి వేణుగోపాల్ |
| కొత్తపేట | చిర్ల జగ్గిరెడ్డి |
| మండపేట | వి.జోగేశ్వరరావు |
| రాజానగరం | జక్కంపూడి రాజ |
| రాజమండ్రి సిటీ | మార్గాని భరత్ |
| రాజమండ్రి రూరల్ | చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ |
| జగ్గంపేట | తోట నరసింహం |
| రంపచోడవరం | నాగులపల్లి ధనలక్ష్మి |
| కొవ్వూరు | తలారి వెంకట్రావు |
| నిడదవోలు | జి.శ్రీనివాస్‌నాయుడు |
| ఆచంట | చెరుకువాడ శ్రీరంగనాథరాజు |
| పాలకొల్లు | గుడాల శ్రీహరి గోపాలరావు |
| నరసాపురం | ముదునూరి ప్రసాదరాజు |
| భీమవరం | గ్రంథి శ్రీనివాస్ |
| ఉండ | పివిఎల్ నరసింహరాజు |
| తణుకు | కారుమూరివెంకట నాగేశ్వరరావు |
| తాడేపల్లెగూడెం | కొట్టు సత్యనారాయణ |
| ఉంగుటూరు | పుప్పాల శ్రీనివాసరావు |
| దెందులూరు | అయ్యప్పచౌదరి కొఠారి |
| ఏలూరు | ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ |
| గోపాలపురం | తలారి వెంకట్రావు |
| పోలవరం | తెల్లం బాలరాజు |
| చింతలపూడి | ఉన్నమట్ల ఎలిజా |
| తిరువూరు | కొక్కిలిగడ్డ రక్షణ నిధి |
| నూజివీడు మేకా | వెంకట ప్రతాప్ అప్పారావు |
| గన్నవరం | వల్లభనేని వంశీ |
| గుడివాడ | కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు |
| కైకలూరు | దూలం నాగేశ్వరరావు |
| పెడన | ఉప్పల రాము |
| మచిలీపట్నం | పేర్ని కృష్ణమూర్తి |
| అవనిగడ్డ | రమేష్‌బాబు సింహాద్రి |
| పామర్రు | అనీల్‌కుమార్ కైలే |
| పెనమలూరు | జోగి రమేష్ |
| విజయవాడ వెస్ట్ | షేక్ ఆసిఫ్ |
| విజయవాడ సెం. | వెల్లంపల్లి శ్రీనివాస్ |
| విజయవాడ తూ. | దేవినేని అవినాష్ |
| మైలవరం | సర్నాల తిరుపతిరావు |
| నందిగామ | మొండితోక జగన్‌మోహన్‌రావు |
| జగ్గయ్యపేట | ఉదయభాను సామినేని |
| పెదకూరపాడు | నంబూరు శంకరరావు |
| తాడికొండ | మేకతోటి సుచరిత |
| మంగళగిరి | కాండ్రు కమల |
| పొన్నూరు | అంబటి మురళీకృష్ణ |
| వేమూరు | వరుకూటి అశోక్‌బాబు |
| రేపల్లె | ఈవూరు గణేష |
| తెనాలి | అన్నాబత్తుని శివకుమార్ |
| బాపట్ల | కోన రఘుపతి |
| ప్రత్తిపాడు | బాలసాని కిరణ్‌కుమార్ |
| గుంటూరు వెస్ట్ | విడదల రజిని |
| గుంటూరు తూ. | షేక్ నూరి ఫాతిమా |
| చిలకలూరిపేట | కావటి మనోహర్‌నాయుడు |
| నరసరావుపేట | గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి |
| సత్తెనపల్లి | అంబటి రాంబాబు |
| వినుకొండ | బొల్లా బ్రహ్మనాయుడు |
| గురజాల | కాసు మహేష్‌రెడ్డి |
| మాచర్ల | రామకృష్ణారెడ్డి పిన్నెల్లి |
| ఎర్రగొండపాలెం | తాటిపత్తి చంద్రశేఖర్ |
| దర్శి | మద్దిశెట్టి వేణుగోపాల్ |
| పర్చూరు | యడం బాలాజి |
| అద్దంకి | పాణెం హనిమిరెడ్డి |
| చీరాల | ఆమంచి కృష్ణమోహన్ |
| సంతనూతలపాడు | మేరుగు నాగార్జున |
| ఒంగోలు | బాలినేని శ్రీనివాసరెడ్డి |
| కందుకూరు | బుర్రా మధుసూధన్‌యాదవ్ |
| కొండేపి | ఆదిమూలపు సురేష్ |
| మార్కాపురం | కుందూరు నాగార్జునరెడ్డి |
| గిద్దలూరు | అన్నా రాంబాబు |
| కనిగిరి | దద్దాల నారాయణయాదవ్ |
| కావలి | రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి |
| ఆత్మకూరు | మేకపాటి విక్రమ్‌రెడ్డి |
| కోవూరు | నల్లపురెడ్డిపల్లె ప్రసన్నకుమార్‌రెడ్డి |
| నెల్లూరు సిటీ | ఎం.డి.ఖలీల్ అహ్మద్ |
| నెల్లూరు రూరల్ | అడాల ప్రభాకర్‌రెడ్డి |
| సర్వేపల్లి | కాకాణి గోవర్ధన్‌రెడ్డి |
| గూడూరు | మేరిగ మురళి |
| సూళ్లూరుపేట | కిలివేటి సంజీవయ్య |
| వెంకటగిరి | నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి |
| ఉదయగిరి | మేకపాటిరాజగోపాల్‌రెడ్డి |
| బద్వేల్ | దాసరి సుధ |
| రాజంపేట | ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి |
| కడప | ఎస్.బి.అంజాద్‌బాషా |
| రైల్వేకోడూరు | కొరముట్ల శ్రీనివాసులు |
| రాయచోటి | గడికోట శ్రీకాంత్‌రెడ్డి |
| పులివెందుల | వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి |
| కమలాపురం | పి. రవీంద్రనాథ్‌రెడ్డి |
| జమ్మలమడుగు | మూలిసుధీర్‌రెడ్డి |
| ప్రొద్దుటూరు | రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి |
| మైదుకూరు | రఘురామిరెడ్డి శెట్టిపల్లె |
| ఆళ్లగడ్డ | గంగులబ్రిజేంద్రరెడ్డి |
| శ్రీశైలం | శిల్పాచక్రపాణిరెడ్డి |
| నందికొట్కూరు | డాక్టర్ సుధీర్ దారా |
| కర్నూలు | ఎం.డి.ఇంతియాజ్ |
| పాణ్యం | కాటసాని రాంభూపాల్‌రెడ్డి |
| నంద్యాల | శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి |
| బనగానపల్లె | కాటసాని రామిరెడ్డి |
| డోన్ | బుగ్గన రాజేంద్రనాథ్ |
| పత్తికొండ | కంగాటిశ్రీదేవి |
| కోడుమూరు | డాక్టర్ సతీష్ |
| ఎమ్మిగనూరు | బుట్టా రేణుక |
| మంత్రాలయం | వై. బాలనాగిరెడ్డి |
| ఆదోని | వై. సాయిప్రతాప్‌రెడ్డి |
| ఆలూరు | బుసినే విరూపాక్షి |
| రాయదుర్గం | మెట్టు గోవిందరెడ్డి |
| ఉరవకొండ | వై. విశ్వేశ్వరరెడ్డి |
| గుంతకల్లు | వై. వెంకటరామిరెడ్డి |
| తాడిపత్రి | కె.పెద్దారెడ్డి |
| శింగనమల | వీరాంజనేయులు |
| అనంతపురం అ. | అనంత వెంకటరామిరెడ్డి |
| కల్యాణదుర్గం | తాలరి రంగయ్య |
| రాప్తాడు | తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి |
| మడకశిరం | ఈర లక్కప్ప |
| హిందూపురం | టి.ఎన్.దీపిక |
| పెనుకొండ | కె.వి.ఉషశ్రీ చరణ్ |
| పుట్టపర్తి | దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి |
| ధర్మవరం | కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి |
| కదిరి | మక్బూల్ అహ్మద్ |
| తంబళ్లపల్లె | పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి |
| పీలేరు | చింతల రామచంద్రారెడ్డి |
| మదనపల్లె | నిస్సార్ అహమ్మద్ |
| పుంగనూరు | పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి |
| చంద్రగిరి | చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి |
| తిరుపతి | భూమన అభినయ్‌రెడ్డి |
| శ్రీకాళహస్తి | బియ్యపు మధుసూధన్‌రెడ్డి |
| సత్యవేడు | నూకతోటి రాజేష్ |
| నగరి | ఆర్.కె.రోజా |
| గంగాధర నెల్లూరు | ఎం.రెడ్డెప్ప |
| చిత్తూరు | ఎం. విజయానందరెడ్డి |
| పూతలపట్టు | డాక్టర్ సునీల్‌కుమార్ |
| పలమనేరు | ఎన్.వెంకటే గౌడ |
| కుప్పం | కె.ఆర్.జె.భరత్ |

### ఎంపీ అభ్యర్థులు

| ఎంపీ స్థానం | అభ్యర్థి పేరు |
|---|---|
| శ్రీకాకుళం | పి.తిలక్ |
| విజయనగరం | బెల్లం చంద్రశేఖర్ |
| విశాఖపట్నం | డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి |
| అనకాపల్లె | – |
| అరకు | చెట్టి తనూజరాణి |
| కాకినాడ | సి.సునీల్ |
| అమలాపురం | రాపాక వరప్రసాద్‌రావు |
| రాజమండ్రి | డాక్టర్ గూడూరి శ్రీనివాసులు |
| నరసాపురం | గూడూరి ఉమా బాల |
| ఏలూరు | కురుమూరిసునీల్‌కుమార్ యాదవ్ |
| మచిలీపట్నం | డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావు |
| విజయవాడ | కేశినేని శ్రీనివాస్ (నాని) |
| గుంటూరు | కిలారి వెంకట రోశయ్య |
| నరసరావుపేట | డాక్టర్ పొల్లుబోయిన అనీల్‌కుమార్ యాదవ్ |
| బాపట్ల | నందిగామ సురేష్‌బాబు |
| ఒంగోలు | చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి |
| నెల్లూరు | వి. విజయసాయిరెడ్డి |
| తిరుపతి | ఎం. గురుమూర్తి |
| చిత్తూరు | ఎన్. రెడ్డెప్ప |
| రాజంపేట | పి. వెంకట మిథున్‌రెడ్డి |
| కడప | వై.ఎస్.అవినాష్‌రెడ్డి |
| కర్నూలు | బి.వై.రామయ్య |
| నంద్యాల | పోచా బ్రహ్మానందరెడ్డి |
| హిందూపురం | జె.శాంత |
| అనంతపురం | ఎం. శంకర నారాయణ |



శనివారం థానేలో భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

# ఒకేదఫా ఎన్నికలు

>> తాయి, నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం ఏప్రిల్29న జరుగుతుంది, ఎన్నికల పోలింగ్ మే13న జరుగుతుంది, ఓట్ల లెక్కింపు జూన్ 4న జరుగుతుంది.ఏపీలో ఎన్నికల విధుల్లో గ్రామవాలంటీర్లు పాల్గొనడం,పోలింగ్ బూత్‌లో రాజకీయ పార్టీల ఇన్‌చార్జ్జిలుగా ఉంటే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో 4,09,37,352 మంది ఓటర్లు ఉన్నారు.వారి పురుషులు 2,00,84,276 మంది,2,08,49,730 మంది మహిళలు,థర్డ్ జెండరు 3,346 మంది ఓటర్లు ఉన్నారు.ఎన్ఆర్ఐ ఓటర్లు 7,763 మంది, సర్వీస్‌ఓటర్లు 67,393 మంది ఉన్నారు.ఓటర్లలో 18 నుంచి 19 మధ్య వయస్సు ఓటర్లు 9,01,863 మంది,పిడబ్ల్యుడి ఓటర్లు 5,17,1140మంది .85 ఏళ్ళు దాటిన వారు 2,12,237 మంది ఉన్నారు.మొత్తం పోలింగ్ స్టేషన్లలో పట్టణ ప్రాంతాల్లో 12,045,గ్రామీణ ప్రాంతాల్లో 34,120 ఉన్నాయి.అక్జలరీగా 219 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసారు.పోలింగ్ స్టేషనుకు సగటున 887 మంది ఓటర్లుకు ఓటు వేసే అవకాశం కల్పించారు.ఎన్నికల సందర్భంగా భారీ పోలీసు భద్రతను ఏర్పాటు చేస్తారు.

**దేశంలో మొత్తం ఓటర్లు 96.8 కోట్లు**

దేశంలో తొలిసారి ఓటు వేస్తున్న యువత 1.85 కోట్లమంది ఉన్నారని, 12 రాష్ట్రాల్లో పురుషులకంటే మహిళా ఓటర్ల సంఖ్యే ఎక్కువగా ఉందన్నారు. మొత్తం ఓటర్లు 96.8 కోట్లుకాగా పురుషులు 49.7 కోట్లు మహిళలు 47.1 కోట్లమంది ఉన్నారు. ట్రాన్స్‌జెండర్లు 48వేలమంది కాగా 85 ఏళ్లకుపైబడినవారు 82 లక్షలు, 20-29 ఏళ్లమధ్యవయసున్న ఓటర్లు 19.74 కోట్లు, 18-19 ఏళ్లమధ్య వయసున్న ఓటర్లు 1.8 కోట్లమంది ఉన్నారు. అలాగే ఎన్నికలకోసం 55 లక్షల ఈవీఎంలను వినియోగిస్తున్నామని, 10.5 లక్షలపోలింగ్‌కేంద్రాలు ఏర్పాటయ్యాయని, 1.5 కోట్లమంది పోలింగ్ అధికారులు భద్రతా సిబ్బందిని నియమించినట్లు సిఇసి రాజీవ్‌కుమార్ తెలిపారు. అరుణాచల్‌ప్రదేశ్, గోవా, సిక్కిం మినహా అన్ని రాష్ట్రాలు ఢిల్లీ, జమ్ముకాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతాల్లో పార్లమెంటరీ అభ్యర్థులు గరిష్టంగా 95 లక్షలు ఖర్చుచేసుకోవచ్చని ఈసీ వెల్లడించింది. ఈ మూడు రాష్ట్రాలుమినహా మిగిలిన కేంద్ర పాలిత ప్రాంతాల అభ్యర్థులకుమాత్రం 75 లక్షలపరిమితి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశాలో అసెంబ్లీ ఎన్నికలకు పోటీచేసే అభ్యర్థులు గరిష్టంగా 40 లక్షలు, అరుణాచల్‌ప్రదేశ్; సిక్కిం రాష్ట్రాల అభ్యర్థులు రూ.28 లక్షలు ఖర్చుచేసుకోవచ్చు.

**ఉల్లంఘిస్తే కఠిన చర్యలే..**

ఎన్నికల షెడ్యూలు విడుదలయినందున నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలుంటాయన్నారు. ఎలాంటి విద్వేష ప్రసంగాలు ఉండకూడదని, కులం మతం ఆధారంగా ఓట్లు కోరకూడదని, వ్యక్తిగత విమర్శలు ఉండకూడదని, ధృవీకరణలేని తప్పుదోవ పట్టించేప్రకటనలు ఇవ్వకూడదని, ప్రత్యర్థులను అవమానపరిచేలా సోషల్‌మీడియా పోస్టులు ఉండకూడదని, ప్రచారంలో రాజకీయ పార్టీలు దివ్యాంగులతో మర్యాదగా ఉండాలని, ప్రచారంలో పిల్లల్ని వినియోగించకూడదన్నారు.

# పరీక్ష నేడే

>> జరుగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని చెప్పారు.అంతేగాక పరీక్షల పర్యవేక్షణకై ప్రతి జిల్లా స్థాయి సీనియర్ అధికారులను లైజన్ అధికారులుగా నియమించి పరీక్షలు సజావుగా జరిగేందేకు తగిన చర్యలు తీసుకో వాలని కలెక్టర్లను సీఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు.అన్ని పరీక్షా కేంద్రాల్లోను నిరంతర విద్యుత్తు సరఫరా, మంచినీరు వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.రాష్ట్ర స్థాయిలో కంట్రోలు రూమ్ ద్వారా పరీక్షలు జరుగుతున్న తీరును నిరంతరం పర్యవేక్షించాలని ఎపిపిఎస్సీ అధికారులను సిఎస్ ఆదేశించారు.జిల్లాల్లో కూడా కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు.పరీక్ష అనంతరం అన్సర్ సీట్లు ఇతర సామాగ్రి కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:16/03/24

DAY - SINGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 532407
2nd Prize Rs.7000/- 30016
3rd Prize Rs.3500/-
21865 22362 51338 56288 56700
60407 60996 82333 84713 87189
4th Prize Rs.200/-
3159 5082 5333 5664 5783 6868 7205
9501 9849 9947
5th Prize Rs.100/-
0686 0785 0808 2386 3317 4651 4949
6179 9110 9276
6th Prize Rs.50/-
0014 1529 2507 3911 5588 6907 8520
0029 1544 2554 4002 5596 6936 8693
0043 1625 2756 4011 5706 7122 8844
0259 1687 3007 4109 5966 7296 8864
0405 1720 3013 4496 6034 7324 8868
0423 1852 3132 4553 6075 7607 9068
0634 1881 3241 4556 6076 7713 9217
0687 1889 3360 4576 6157 7772 9278
0741 1924 3447 4942 6210 7782 9313
0777 2094 3562 5125 6376 7928 9901
1031 2123 3616 5142 6433 7961
1286 2147 3680 5161 6599 8022
1355 2195 3723 5254 6668 8151
1429 2312 3756 5351 6694 8324
1505 2335 3871 5566 6846 8446

DAY - KUIL SERIES Dr No:230
1st Prize Rs.100000/- 627291
2nd Prize Rs.7000/- 61438
3rd Prize Rs.3500/-
00725 05794 29587 32226 33892
37827 41791 42748 62555 83419
4th Prize Rs.200/-
1163 1845 2349 4240 4776 5545 6357
7526 7782 8676
5th Prize Rs.100/-
0382 2789 3409 4079 4583 8297 8303
8936 9058 9658
6th Prize Rs.50/-
0046 1388 2710 4395 5944 7369 8645
0116 1492 2722 4462 5959 7497 8664
0132 1566 2775 4489 5994 7613 8930
0339 1588 2786 4557 6023 7641 9407
0352 1615 2844 4664 6094 7666 9495
0459 1654 2921 4784 6315 7760 9559
0484 1710 2980 4815 6429 7786 9815
0558 1724 3102 4829 6580 7930 9869
0583 1780 3190 4835 6608 8101 9938
0695 1801 3791 4879 6676 8121 9959
0738 1816 3936 5249 6760 8134
0949 2006 4157 5351 6906 8240
1016 2370 4170 5514 6986 8249
1044 2629 4259 5811 7113 8389
1325 2653 4353 5926 7264 8430

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:16/03/24

DAY - ROSA SERIES Dr No:230
1st Prize Rs.100000/- 292316
2nd Prize Rs.7000/- 03597
3rd Prize Rs.3500/-
06252 45380 54301 67337 70996
71579 79282 83011 89719 90177
4th Prize Rs.200/-
0728 0729 0746 0940 1107 4414 4468
4622 5011 5025
5th Prize Rs.100/-
0161 1451 2119 2150 3310 3685 4644
4758 5472 9380
6th Prize Rs.50/-
0031 2022 3746 5391 6757 7828 9016
0080 2271 3767 5448 6789 7862 9038
0406 2368 3943 5460 6842 7890 9108
0436 2395 3989 5548 6913 8014 9152
0888 2429 4016 5551 6928 8220 9196
0995 2462 4127 5592 6933 8231 9288
1199 2512 4153 5628 7009 8255 9614
1389 2514 4181 5762 7177 8273 9734
1432 2682 4318 6162 7345 8341 9745
1452 2756 4637 6180 7354 8355 9921
1501 2903 4730 6407 7370 8439
1510 3107 4884 6446 7495 8485
1597 3266 4933 6527 7537 8535
1741 3334 4975 6565 7608 8690
1900 3694 5044 6673 7630 8778

DAY - DEAR SERIES Dr No:230
1st Prize Rs.100000/- 754628
2nd Prize Rs.7000/- 69492
3rd Prize Rs.3500/-
26030 31829 31994 36383 48628
53875 57017 86418 91019 97358
4th Prize Rs.200/-
1866 2292 2903 3906 4609 4971 6112
8348 8514 8789
5th Prize Rs.100/-
0137 0637 1665 1674 2852 2986 3507
4682 7940 8752
6th Prize Rs.50/-
0031 1704 2927 4378 5831 7775 9130
0191 1759 2981 4640 5847 7936 9243
0294 1760 3028 4681 5943 8007 9394
0384 2008 3114 4722 6025 8066 9503
0601 2021 3336 5002 6069 8220 9616
0794 2227 3393 5101 6127 8226 9696
0816 2322 3500 5160 6160 8323 9761
0849 2345 3667 5196 6247 8404 9962
0876 2458 3804 5225 6468 8518 9964
1366 2474 3826 5228 6577 8717 9993
1399 2560 3921 5288 6843 8773
1527 2623 3950 5487 6939 8785
1577 2624 4026 5552 7073 8977
1637 2628 4074 5679 7512 9045
1694 2835 4138 5782 7547 9070

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:16/03/24

DAY - THANGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 815293
2nd Prize Rs.7000/- 85365
3rd Prize Rs.3500/-
00964 27944 43089 48965 49080
50942 53343 63322 75549 83270
4th Prize Rs.200/-
0755 0768 1490 1721 2913 3778 5515
5707 7825 8172
5th Prize Rs.100/-
0028 0545 0622 2838 3302 4008 5413
7016 8525 9960
6th Prize Rs.50/-
0005 1890 3158 4367 5823 7624 8962
0134 1961 3213 4583 5838 7720 9015
0384 2059 3227 4625 5840 7729 9075
0467 2128 3325 4634 5906 7876 9264
0477 2529 3480 4758 6164 8107 9313
0598 2558 3520 4919 6269 8215 9469
0623 2638 3703 4953 6321 8293 9641
0884 2726 3729 4954 6327 8356 9759
0925 2750 3804 4976 6360 8439 9828
0983 2780 3806 5280 6475 8503 9883
1036 2872 3812 5469 6699 8526
1037 2908 3834 5505 6746 8662
1243 2912 3875 5642 7244 8687
1266 2977 4073 5648 7446 8797
1753 3109 4195 5811 7620 8806

DAY - VAIRAM SERIES Dr No:89
1st Prize Rs.50000/- 929449
2nd Prize Rs.7000/- 99215
3rd Prize Rs.3500/-
12031 24772 54080 54942 58266
68518 68723 76378 90135 92563
4th Prize Rs.200/-
0141 2826 3071 5026 6432 6964 7179
7649 7651 8485
5th Prize Rs.100/-
0362 1186 1409 2433 3520 3691 3975
6887 7864 8548
6th Prize Rs.50/-
0182 1602 3752 5091 6212 7715 9240
0201 1638 3773 5094 6223 7865 9313
0213 1651 3984 5096 6242 7879 9425
0393 1941 4027 5148 6402 8449 9455
0395 1996 4047 5177 6551 8545 9482
0501 2161 4241 5287 6653 8715 9688
0757 2635 4268 5296 6673 8775 9734
0891 2654 4389 5322 6925 8933 9840
0900 2677 4504 5566 6935 9006 9917
1001 2891 4779 5599 6984 9010 9941
1114 3407 4884 5655 7284 9045
1359 3517 4887 5689 7352 9067
1478 3528 4898 5764 7576 9117
1506 3549 4981 5874 7627 9137
1540 3623 5082 5954 7654 9216

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:16/03/24

DAY - NALLANERAM SERIES Dr No:230
1st Prize Rs.50000/- 168100
2nd Prize Rs.7000/- 46521
3rd Prize Rs.3500/-
00001 10895 30133 30672 47525
51510 71746 74902 78097 98172
4th Prize Rs.200/-
0533 1197 1907 2681 4286 4543 4980
6265 7690 9587
5th Prize Rs.100/-
1858 4905 5125 5247 5724 5901 7314
8356 8851 9697
6th Prize Rs.50/-
0308 1861 3295 4815 6292 8169 9345
0340 1957 3302 4822 6297 8324 9429
0504 2002 3413 4882 6545 8340 9515
0549 2376 3489 4936 6970 8406 9524
0569 2505 3530 4950 7210 8428 9596
0621 2568 3703 5018 7359 8563 9620
0763 2714 4100 5168 7384 8586 9682
0991 2741 4110 5250 7661 8598 9692
1016 2858 4222 5283 7663 8641 9849
1165 2957 4290 5301 7774 8666 9865
1194 2992 4315 5550 7870 8938
1272 3100 4353 5848 7905 8961
1325 3157 4358 5875 8068 9040
1353 3169 4374 5915 8087 9085
1586 3196 4407 6005 8159 9329

DAY - MANI SERIES Dr No:89
1st Prize Rs.50000/- 386712
2nd Prize Rs.7000/- 43000
3rd Prize Rs.3500/-
12376 21305 30377 40005 41414
45524 53781 56477 77515 90105
4th Prize Rs.200/-
2290 2324 4208 4720 4741 5326 6737
7003 7560 8551
5th Prize Rs.100/-
0904 1403 1494 2641 2951 4898 5268
5417 7653 9535
6th Prize Rs.50/-
0078 1681 2881 4868 5773 7682 9125
0148 1692 2929 4989 5780 7757 9219
0176 1720 3044 5020 5863 7858 9606
0375 1804 3359 5055 6054 7866 9742
0562 1940 3569 5072 6158 8131 9755
0717 2089 3681 5088 6161 8167 9827
0826 2217 3772 5096 6362 8237 9874
0924 2312 4080 5122 6460 8278 9927
0948 2408 4423 5207 6574 8400 9944
1237 2492 4475 5238 6577 8545 9992
1261 2553 4528 5276 6925 8560
1360 2566 4530 5423 7352 8606
1476 2648 4615 5644 7401 8679
1660 2765 4616 5714 7493 8948
1672 2784 4642 5756 7674 9057

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:16/03/24

DAY - KUMARAN SERIES Dr No:230
1st Prize Rs.50000/- 425914
2nd Prize Rs.7000/- 74402
3rd Prize Rs.3500/-
10520 30086 37004 63802 64726
67337 68266 68874 83441 87085
4th Prize Rs.200/-
0573 0724 1276 2509 3129 3631 5025
5686 8397 8627
5th Prize Rs.100/-
0212 0431 1726 2240 2299 3844 4763
5207 7149 9885
6th Prize Rs.50/-
0027 1445 2699 4237 5736 7457 8692
0435 1469 2725 4250 5762 7460 8785
0525 1479 2740 4372 5848 7552 8968
0565 1567 2773 4466 5877 7808 9181
0609 1620 2895 4501 6095 7825 9254
0767 1765 3018 4547 6171 7942 9259
0788 1900 3058 4593 6189 7958 9264
0843 1914 3315 4635 6372 8060 9545
1199 1993 3410 4882 6410 8181 9823
1209 2016 3624 4907 7175 8245 9908
1231 2202 3748 5041 7339 8305
1233 2422 3826 5047 7342 8349
1237 2425 3925 5177 7364 8562
1351 2488 3958 5198 7386 8593
1396 2586 4068 5660 7456 8609

DAY - VISHNU SERIES Dr No:230
1st Prize Rs.50000/- 534803
2nd Prize Rs.7000/- 46208
3rd Prize Rs.3500/-
01370 06147 16712 22088 30839
56259 58949 74375 75045 75124
4th Prize Rs.200/-
0323 3375 4169 4659 5647 7140 7188
7273 7549 9690
5th Prize Rs.100/-
0644 2540 2625 3064 3405 5290 6304
6799 7179 7661
6th Prize Rs.50/-
0061 1693 3211 4679 6570 8085 9328
0101 2049 3314 4749 6645 8104 9414
0166 2147 3381 4837 6779 8134 9511
0194 2242 3634 5196 6789 8351 9534
0336 2419 3649 5398 6852 8352 9827
0511 2465 3659 5440 7044 8555 9828
0700 2506 3660 5486 7062 8577 9853
0815 2708 3691 5612 7101 8650 9900
0817 2764 3791 5688 7301 8710 9913
0823 2812 3812 5941 7326 8759 9935
0941 2967 3836 6012 7462 8853
1030 3000 4054 6332 7771 8973
1275 3038 4190 6407 7781 9045
1598 3080 4436 6420 7793 9152
1685 3082 4597 6432 7843 9238

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:16/03/24

SWARNALAXMI SERIES Dr No:230
1st Prize Rs.50000/- 843855
2nd Prize Rs.7000/- 21848
3rd Prize Rs.3500/-
19638 21335 32446 43260 54477
65298 65935 76189 87812 98352
4th Prize Rs.200/-
0334 1719 2864 3957 5008 6253 6627
9131 9864 9981
5th Prize Rs.100/-
0269 0897 1184 2276 4685 4698 4721
8364 8904 8978
6th Prize Rs.50/-
0072 1451 3254 5010 6026 7571 9011
0312 1483 3348 5120 6192 7730 9061
0377 1721 3456 5130 6519 7736 9067
0417 1751 3500 5146 6688 7814 9175
0542 1874 3551 5159 6780 7921 9188
0716 1878 3723 5239 6794 8065 9343
0751 2544 3793 5359 6849 8199 9702
0769 2612 4050 5430 6985 8401 9732
0995 2625 4097 5542 7135 8513 9908
1005 2698 4182 5587 7251 8722 9959
1047 2789 4397 5621 7423 8724
1141 2805 4483 5669 7476 8913
1154 2817 4524 5958 7518 8932
1284 2963 4639 6004 7548 8936
1356 3188 4898 6014 7565 8954

DAY - LION SERIES Dr No:89
1st Prize Rs.50000/- 929698
2nd Prize Rs.7000/- 75102
3rd Prize Rs.3500/-
18369 29281 31793 42267 53406
64631 75548 86290 86824 97236
4th Prize Rs.200/-
1889 1966 2863 3144 3222 4003 5036
5289 7114 9027
5th Prize Rs.100/-
0012 1188 1580 1599 3599 4783 5007
6183 7625 8507
6th Prize Rs.50/-
0026 1520 2563 4511 6297 8032 9130
0144 1536 2813 4562 6343 8046 9230
0300 1547 2964 4660 6641 8052 9297
0461 1582 3012 4664 6781 8129 9319
0654 1690 3050 4701 6812 8148 9374
0700 1781 3065 4727 6887 8370 9463
0785 1865 3260 4795 6986 8376 9487
0831 1945 3288 5237 7035 8756 9550
0907 1990 3317 5449 7065 8843 9709
1143 1996 3425 5559 7138 8943 9769
1165 2160 3437 5660 7319 8953
1196 2188 3514 5662 7387 8986
1204 2271 3581 5719 7400 8992
1483 2383 3704 5761 7879 9044
1503 2448 3806 6174 7968 9114

# బిజెపిలో చేరిన అధికార పార్టీ ఎంఎల్ఏ కాపు రామచంద్రారెడ్డి



విజయవాడ,మార్చి16,ప్రభాతవార్త: అధికార వైఎస్సార్సీకి చెందిన రాయదుర్గం ఎంఎల్ఎ కాపు రామచంద్రారెడ్డి భారతీయ జనతా పార్టీలో చేరారు.శనివారం బిజెపి ఆంధ్రప్రదేశ్ విభాగం అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సమక్షంలో కాపు రామచంద్రారెడ్డి, తన సతీమణితో కలిసి ఆ పార్టీలో చేరారు.ఆయనకు దగ్గుబాటి పురందేశ్వరి కషాయం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలల్లో వైఎస్సార్సీ టిక్కెట్టు ఇవ్వలేదు. దాంతో సిఎం జగన్‌పై తీవ్ర ఆగ్రహంతో పార్టీకి రాజీనామా చేసారు.తొలుత ఆయన కాంగ్రెస్‌లో చేరతారని భావించారు.తరువాతి క్రమంలో ఆయన బిజెపికి దగ్గరయ్యారు.నేడు అధికారికంగా ఆ పార్టీలో చేరారు.బిజెపిలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాభిప్రాయానికి భిన్నంగా రాయదుర్గం సీటును సీఎం జగన్ మరొకరికి కేటాయించారన్నారు. బిజెపి విధానాలు,ప్రధాని మోడీ నచ్చినందునే తాను ఈ పార్టీలో చేరానన్నారు.బిజెపి విజయానికి కృషి చేస్తానన్నారు.రాష్ట్రంలో మహాకూటమి ఘన విజయం సాధిస్తుందన్నారు.కాపు రామచంద్రారెడ్డి తమ పార్టీలో చేరడం శుభ పరిణామని పురందేశ్వరి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం మరో సారి అధికారంలోకి రాదన్నారు.

# 'ప్రజాగళం'మహాసభ

>> నాగభూషణం, చిలకలూరిపేట టిడిపి అభ్యర్థి, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, సిబిఎన్ ఆర్మీకి చెందిన నాయకులు, నరసరావుపేట టిడిపి ఎంపి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, చీరాల ఇన్‌చార్జి యన్‌యం కొండయ్య, అద్దంకి శాసనసభ్యుడు గొట్టిపాటి రవికుమార్, శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు, ఉండవల్లి శ్రీదేవి, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాంలు,ద్వితియశ్రేణి నాయకులు, ప్రతిరోజు వేదికవద్ద జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ సభకు 10లక్షలకు పైగా 3 పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ సభలో ప్రధాని నరేంద్రమోడీ, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి,హిందూపూర్ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ తదితరులతో పాటు 175 నియోజకవర్గాలకు చెందిన టిడిపి ఇన్‌చార్జిలు, యంపి అభ్యర్థులు పాల్గొననున్నారు. కాగా ఈ సభకు 4వేలమంది పోలీసులు, 200మంది ఎస్‌పిజి ప్రత్యేకదళం, ఇప్పటికే సభ జరిగే ప్రాంతాన్ని తమ అధీనంలోకి తీసుకున్నారు. మొత్తం 300 ఎకరాలలో లక్షలాది మంది కూర్చునే విధంగా అన్ని ఏర్పాట్లను పూర్తిచేశారు. ప్రధాన మంత్రి దిగేందుకు వీలుగా 3 హెలీప్యాడ్‌లను ఏర్పాటుచేశారు. ఈ సభ ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు ప్రారంభం అవుతుంది. ప్రధానమంత్రి మోడీ వేదికమీదకు 5 గంటలకు వస్తారు. 6 గంటలవరకు ప్రధాన ప్రసంగం కొనసాగుతుంది.

# జగన్‌కు దిమ్మతిరిగే ఫలితం

>> అని అన్నారు.అన్నీ దాటుకుని నామినేషన్ వేస్తే స్క్రూటినీలో తొలగిస్తారన్నారు. దాన్ని దాటుకుని వెళ్లే పరిస్థితులు వారికి అనుకూలంగా వేసుకుని గెలిచిన వాళ్లను ఓడగొడతారని అన్నారు. ఎన్నికల కమిషనర్‌కు కూడ దిక్కులేదన్నారు. రక్షణ కోసం కేంద్ర సాయాన్ని కోరే పరిస్థితి ఏర్పడిందని చంద్రబాబు తెలిపారు. తిరుపతి ఉప ఎన్నికల్లో దొంగ ఓట్లు ఇష్టానుసారంగా వేసుకున్నారని దీంతో మనమంతా ఎలాంటి పాలనలో ఉన్నామోతెలుస్తోందన్నారు.. వీటికి అంతం పలక్కపోతే అభివృద్ధి ఉండదు అని అన్నారు.

**ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలి:**

ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలి అన్న నినాదంతో టిడిపి, జనసే, బిజెపి ముందుకు వెళ్తున్నాయని అన్నారు. ఆదివారం ప్రధానితో ప్రజాగళం సభనుచిలకలూరిపేటలో నిర్వహిస్తున్నామని, కేంద్ర, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలు రాబోతున్నాయని చంద్రబాబు అన్నారు. ఈరోజు వరకు ఒక ఎత్తు.. ఇప్పటి నుంచి ఒక ఎత్తు అని అన్నారు. రోడ్లపైకి వచ్చిన వాళ్లకు పథకాలు కట్ చేయటం కాదు, ప్రజలే జగన్‌ను ఇక పవర్ కట్ చేస్తారని అన్నారు. కేంద్రంలో 400 పైచిలుకు లోక్‌సభ సీట్లతో కేంద్రంలో ఎన్డీయే, రాష్ట్రంలో ఎపుడూ లేని మెజారిటీతో గెలవబోతున్నామని చంద్రబాబు అన్నారు. రాష్ట్రాన్ని కాపాడటం మా మూడు పార్టీ బాధ్యతేకాదు, ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన విధంగా..ఉన్మాది పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడటానికి మేధావులంతా కలిసి రావాలన్నారు. ఐదేళ్లు ఒక ఎత్తు. రాబోయే 57 రోజులు ఒక ఎత్తు అన్నారు. లాయర్లకు కూడ ఈప్రభుత్వం ఏమీ చేయలేదని, లాయర్లకు కూడ స్వర్ణయుగం చూపించే పాలన తీసుకొస్తామని తెలిపారు. మెడికల్ క్లెయిమ్, బీమాకు ప్రీమియం కట్టాలని, రూ.5లక్షల దాకా మెడికల్ క్లెయిమ్, రూ.15లక్షల ప్రమాద బీమాకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించే బాధ్యత తీసుకుంటామని చంద్రబాబు చెప్పారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు ఎందుకుతెచ్చారోనాకు అర్థం కావటం లేదన్నారు. అధికారంలోకి వచ్చాక ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేస్తామని అన్నారు.

### వారం - వర్జ్యం

తేది: 17-03-2024,ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
అష్టమి రా 9:53 , మృగశిర సా 4:46
వ,రా 01:40 -3:21,
దు:సా 04:16 - 05:34,
శుభసమయం- లేదు,
రాహుకాలం - సా . 04:30-6:00 వరకు

### వార్తాఫలం

**మేషం**:బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకుంటారు. కళల పట్ల ఆకర్షణ కలుగుతుంది.

**వృషభ**:గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి.

**మిథునం**:: విద్యార్థులకు నూతన విద్యావకాశాలు పొందుతారు. ఋణాలు చేస్తారు .

**కర్కాటకం**: ప్రయాణాలలో తొందరపాటు వద్దు.ఎంత కష్టపడ్డా ఫలితం ఉండదు.

**సింహం**: జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కన్య**: దూరప్రాంతాల నుంచి వచ్చిన సమాచారం సంతోషం కలిగిస్తుంది.

**తుల** : ఎంత కష్టపడ్డా ఫలితం ఉండదు.ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుండును.

**వృశ్చికం**:ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.విద్యార్థులకు నూతన అవకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు**: నూతన వ్యాపారాలు చేపడతారు.సన్నిహితుల సహాయం అందుతుంది.

**మకరం** :పనులలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయంతో పూర్తి చేస్తారు.

**కుంభం**:కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.పోటీ పరీక్షల్లో పాల్గొంటారు.

**మీనం** :కొత్త ప్రయత్నాలు కలిసివస్తాయి.బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

17-3Pg3exHMNWJQEBPRCK.qxd OK:17-3Pg3exHMNWJQEBPRCK.qxd 1/1/02 7:07 AM Page 1



# అమరజీవి త్యాగం సదా స్మరణీయం: సిఎం జగన్



శనివారం అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సిఎం జగన్

**విజయవాడ.మార్చి 16,ప్రభాతవార్త:** అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం అనుక్షణం సంస్మరణీయమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనడ్డి శ్లాఘించారు.తెలుగు ప్రజల కోసం తనప్రాణాన్ని అర్పించిన గొప్పవ్యక్తి పొట్టిశ్రీరాములన్నారు. ఆయన త్యాగం అందరికి స్పూర్తిదాయకం కావా లన్నారు. తన కార్యాలయ ప్రాంగణంలో అమ రజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి సిఎం జగన్ పూల మాలలు వేసి నివాళులర్పించారు.శనివారం ఇడు పులపాయకు బయలుదేరడానికి ముందు సీఎంవ జగన్ శ్రీరాముల జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు వారి కోసం ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన ఒక స్థిర సంకల్పంతో తన జీవితాన్ని ఫణంగా పెట్టారన్నారు.త్యాగధనుని ఆశయాలకు అనుగుణంగానే తమ ప్రభుత్వం పరిపాలనను నిర్వహిస్తుందన్నారు.పేదరికం లేని ఒక వ్యవస్థ నిర్మాణం కోసం తమ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు ఎదురైన చెదరిని ఆత్మవిశ్వాసంతో అడుగులు ముందుకు వేస్తోందన్నారు.తమ ప్రభుత్వం నవరత్నాలు ప్రజా సంక్షేమం కార్యక్రమంలో భాగంగా వివిధ వర్గాల ప్రయోజనం కోసం పథకాలను అమలు చేస్తూ ప్రజల కలలు నేరవేస్తుందన్నారు.గ్రామీణ స్వరాజ్య స్థాపనలో భాగంగా గ్రామ సచివాల యాలను ఏర్పాటు చేసామన్నారు.తమ ప్రభుత్వం గాంధేయ విధానాలతో ముందుకు సాగుతుం దన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయం, మత్స్య, పశుసంవర్ధకం,పారిశ్రామిక రంగాల్లో తమ ప్రభుత్వం మంచి ఫలితాలను సాధిస్తోందన్నారు. ఏ విషయంలోను రాజీలేకుండా ముందుకు సాగుతున్నామన్నారు. జాతీయ స్థాయిలో ఏ రంగంలోనైనా మన రాష్ట్రం ముందంజన నిలిచిందన్నారు. 32 లక్షలమందికిపైగా ఇళ్ళస్థలాలు, సొంతింటి ఏర్పాటు చేసామన్నారు. నాడు, నేడు, విద్యాదీవెన, విద్యావసతి దీవెన, జగనన్న విద్యాకానుక, జగనన్న విదేశీ విద్యాదీవెన, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషుమీడియం,ప్రాథమిక విద్య నుంచి తోఫెల్, ఐబి విద్య సదుపాయం, ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యసేవలు రూ.25లక్షలకు వర్తింపు వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.పొట్టి శ్రీరాములు వంటి త్యాగ మూర్తుల జీవనం అందరికి ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వవిప్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి మాజీ మంత్రి వెల్లంపల్లి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోను పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ,వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన సేవలను కొనియాడుతూ ప్రసంగించారు.

# తిరుమల సమాచారం

## ఎన్నికల కోడ్ ఎఫెక్ట్ !

### నేటి నుండి రద్దయిన సిఫార్సులేఖలు

### ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే అనుమతి

**తిరుమల,మార్చి 16ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికలకు కోడ్ నగారా మ్రోగడంతో ఇకనుండి ఎన్నికల ఫలితాలు వెలువడి నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకు ఏడుకొండల వెంకన్న దర్శనానికి సిఫార్సు లేఖలు చెల్లుబాటుకావు. ఇప్పటికే ఈ విషయాన్ని టిటిడి పాలకమండలి వారంరోజుల ముందుగానే ప్రకటించింది. తాజాగా శనివారం ఎన్నికల నగారా మోగడంతో ఇకపై పూర్తిగా ఎవరికీ, ఎలాంటి సిఫార్సు లేఖలపై దర్శనాలు కేటాయించారు. ఇప్పటికే ఈ విషయంగా ప్రజాప్రతినిధులు అందరికీ టిటిడి అధికారులు లేఖలు రాశారు. ప్రతి ఐదేళ్ళకోసారి అమలుచేసినట్లే ఈ ఏడాది కూడా ఎన్నికల కోడ్ అమలుచేసేలా టిటిడి అధికారులు పటిష్టంగా చూస్తున్నారు. ప్రతిరోజూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అధికార వైసిపి మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు.ప్రజాప్రతినిధులు తదితరులు తమతమ కావలసిన వారికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాల సిఫార్సు లేఖలు



జారీచేస్తున్నారు. అంతేగాక ఇతరరాష్ట్రాల మంత్రులు, ఎంపిలు, కేంద్రమంత్రులు ,ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల సిఫార్సు లను పరిగణనలోనికి తీసుకుని అవకాశం మేరకు దర్శనాలు జారీచేసేవారు. ప్రోటోకాల్ పరిధిలోని వ్యక్తులు స్వయంగా విచ్చేస్తేనే వారికి స్వామివారి దర్శనం కల్పించాలని ఇదివరకే పాలకమండలి నిర్ణయించింది. ఎన్నికల నోటిఫికేషన్ దరిమిలా తిరుమలకు వచ్చే సిఫార్సు లేఖలు, విఐపి భక్తుల సంఖ్య కూడా తగ్గుముఖం పట్టనుంది.

# వేసవి రద్దీకి తగ్గట్లు ఏర్పాట్లు

## భక్తులకు అవసరమైన లడ్డూల తయారీ,నిల్వ దిశగా అడుగులు





**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సాధారణరోజుల్లో సరాసరి 80వేలమందికిపైగా భక్తుల తాకిడి ఉంటున్న తిరుమలకొండపై వారాంతంలో 90వేల మందిభక్తులు, ప్రత్యేకపర్వదినాల్లో లక్షమంది వరకు దర్శనం చేసుకుంటున్నారు. ఈ సంఖ్య వేసవిసెలవుల్లో దాదాపు మరింతగా పెరుగుతుంది. ఈ నేపథ్యంలో రానున్న వేసవిసెలవుల్లో తిరుమలకు చేరుకునే భక్తుల సంఖ్య కూడా అధికంగా ఉంటుందనే ముందస్తు భావిస్తున్న టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అందుకు తగ్గట్లు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు.తిరుమలకొండపై 80వేలమందికిపైగా భక్తుల రద్దీ చేరితేనే ఒక్కో భక్తునికి రెండునుండి నాలుగు లడ్డూలు మాత్రమే విక్రయించే రోజులు ఉన్నాయి. అంతేగాక అదనపు లడ్డూల కోసం క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షించినా ఫలితం ఉండదు. అలాంటిది ఇప్పుడు వేసవిసెలవుల్లో భక్తులు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనం చేసుకోలేని వీలుకాకున్నా లడ్డూప్రసాదం అందుకునేందుకు ఉవ్విళ్ళూరుతుంటారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రోజుకు సరాసరి 5లక్షల వరకు లడ్డూలు తయారుచేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అంతేగాక ముందస్తుగా అదనపు లడ్డూలను నిల్వచేసుకునేందుకు కూడా సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నారు. గత పదిరోజులుగా తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య గమనిస్తే మార్చి 3వతేదీ 77వేలమంది భక్తులు, 10న 76,213మంది భక్తులు, 9వతేదీ 69వేలమంది భక్తులు ఇలా సరాసరి 70వేలమంది వరకు భక్తులు అన్ని రకాల దర్శనాలతో కలిపి తిరుమలేశుని దర్శించుకోగలిగారు.

**వేసవిలో ఖచ్చితంగా రోజుకు లక్షమంది వరకు భక్తులు వచ్చే అవకాశం:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిదర్శనానికి దేశవిదేశాల నుండి ప్రతినిత్యం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవుతోంది. ఈ సమయంలో లడ్డూప్రసాదాల తయారీకి తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రతిరోజూ దాదాపు 4.50 లక్షల వరకు లడ్డూలు తయారీ,విక్రయాలు జరుగుతున్నాయి. ఈ లడ్డూ ప్రసాదాల కోసం భక్తులనుండి డిమాండ్ ఏర్పడుతోంది. సరాసరి రోజువారీగా 5లక్షల వరకు లడ్డూలు అవసరమవుతున్నాయి. ఏడుకొండల వెంకన్న దర్శనం తరువాత అంతటి ప్రాధాన్యత,పవిత్రత ఉన్న లడ్డూప్రసాదం అందుకుంటారు. టిటిడి అమలుచేస్తున్న విధానంలో గోవిందుని దర్శనం చేసుకున్న ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ అందిస్తున్నారు. ఇలా రోజుకు సరాసరి 70వేల వరకు లడ్డూలు సరిపోతున్నాయి. ఇక మిగిలిన 3.30లక్షల లడ్డూలనే భక్తులకు విక్రయించాల్సి వస్తోంది.ఇందులో టిటిడి ఉద్యోగులు, విఐపి బ్రేక్ దర్శనాలకు వచ్చే ప్రముఖులు, ఇతరత్రా శాఖల సిబ్బంది కూడా లడ్డూలు అవసరాలకోసం కొనుగోలుచేస్తుంటారు. ఈ నేపథ్యంలో వెంకన్న లడ్డూప్రసాదాలను భక్తులకు కోరినన్ని అందించేందుకు ప్రత్యామ్నాయంపై టిటిడి అధికారులు ఆలోచన చేశారు. ప్రతినెలా కోటిపైగా లడ్డూలు అమ్మకాలు జరుగుతున్నాయంటే దేవుని ప్రసాదానికి ఉన్న ప్రాధాన్యత ఏ పాటిదో అర్థమవుతుంది. ప్రతినెలా కూడా సరాసరి తిరుమలేశుని 20లక్షల మంది నుంచి 22లక్షల మంది వరకు భక్తులు వెంకన్నునుదర్శిం చుకొంటున్నారు. భక్తుల సంఖ్య లక్షమందికి పైగా పెరిగినా కోరినన్ని లడ్డూలు ఇచ్చే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నారు. 24గంటలూ తిరుమల బూందీపోటులో కార్మికులు పనిచేస్తున్నా రోజుకు సరాసరి 4లక్షల వరకు లడ్డూలు మాత్రమే తయారుచేస్తున్నారు. 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు(చిన్నలడ్డూలు)తో బాటు 200 రూపాయలు కళ్యాణోత్సవం లడ్డూలు(పెద్దవి) 2వేల వరకు ,వడలు 2వేల వరకు తయారుచేస్తున్నారు. లడ్డూప్రసాదం తయారీలో మంచిశెనగపప్పు, జీడిపప్పు, చక్కెర(ప్రస్తుతం గోఆధారిత పంటల ఉత్పత్తులైన బెల్లం), ఎండుద్రాక్ష, యాలకులు, కలకండ, పచ్చకర్పూరం తదితర మిశ్రమాలను వినియోగిస్తున్నారు.

# కొండపై మోస్తరుగా భక్తులు



**తిరుమల,మార్చి 16 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులకు ముందు వారాంతం శనివారం తిరుమలలో భక్తులు మోస్తరుగా ఉన్నారు. శనివారం ఉదయం 6గంటలకు వైకుంఠంలో 18కంపార్టుమెంట్లలో భక్తులు ఉండి సర్వదర్శనానికి 10గంటలు సమయం కేటాయిస్తున్నారు. సాయంత్రానికి భక్తుల రద్దీ నామమాత్రంగా ఉంది.సర్వదర్శనానికి 10గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశదర్శనాలకు నాలుగు గంటలు సమయం పడుతుంది. సాయంత్రం వరకు 51వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. స్వామివారి దర్శనానంతరం అన్నప్రసాదం కోసం భక్తులు మోస్తరుగానే కనిపించారు.

# భగభగల నుండి భక్తులకు ఉపశమనం

## కూల్‌పెయింట్, చలువ పందిళ్లు ఏర్పాటు

**తిరుమల,మార్చి16ప్రభాతవార్తప్రతినిధి:** అసలే వేసవి కాలం...ఆపై మండుతున్న సూర్యుడు ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతుండటంతో భక్తులకు ఎండవేడి నుంచి ఉపశమనానికి తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఆలయం ముందుభాగం, పరిసరాల్లో ,ఆలయ మాఢవీధుల్లో తెల్లని కూల్‌పెయింట్ వేసి భక్తులు నడిచేలా చూస్తున్నారు. ఇంకా కొన్నిచోట్ల కార్పెట్లు పరచి ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు తరచూ పైపులతో నీటిని చల్లుతున్నారు. దీనివల్ల భక్తులు పాదరక్షలు లేకుండా నడుస్తుండటంతో కొంత చల్లదనం కలిగిస్తున్నారు. ఇప్పుడు రానున్న ఏప్రిల్, మేనెలలో వేసవిసెలవుల రద్దీ, భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉండటంతో ఆలయానికి ఉత్తరం వైపు భక్తులు సేదదీరేందుకు వీలుగా తాతాల్కిక చలువపందిళ్ళు ఏర్పాటుచేస్తున్నారు. తిరుమలేశుని దర్శనానంతరం ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు ముఖ్యంగా మహిళలు, చంటిపిల్లల తల్లులు, వృద్ధులు కొంతసమయం కూర్చుని వెళుతున్నారు. దీంతో ఆలయానికి ఉత్తరంవైపు ప్రాంతంలో చలువపందిళ్ళు ఏర్పాటు చర్యలు తీసుకున్నారు. భక్తుల కుటుంబాల్లో ఒకరిద్దరు లడ్డూలు తీసుకువచ్చేందుకు వెళ్తుండటంతో తిరిగి వచ్చే వరకు మిగిలిన భక్తులు ఇక్కడ కూర్చునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎండవేడిమి నుంచి ఉపశమనం కలిగించేలా చూస్తుండటంతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# చిత్తూరుజిల్లాలో పోలీసుల బదలీలను రద్దుచేయాలి

## రాష్ట్రఎన్నికల ప్రధానాధికారికి అచ్చెన్నాయుడు లేఖ



**అమరావతి, మార్చి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో తాజా పరిణామాలపై రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి లేఖ రాశారు.చిత్తూరుజిల్లా ఎస్పీ కొంతమంది పోలీసు అధికారులను బదిలీచేస్తూ ఇచ్చినఆదేశాలను రద్దుచేయాలనిలేఖలో కోరారు. మార్చి 14న చిత్తూరుజిల్లా ఎస్పీ కొంతమంది పోలీసు అధికారులను, కానిస్టేబుళ్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో చివరి నిముషంలో చేసిన ఈబదిలీలకు కారణం ఏంటని పేర్కొన్నారు. పోలీసు అధికారులు, కానిస్టేబుళ్ల నుంచి ఎటువంటి బదిలీ వినతులు కోరకపోయినా బదిలీ చేయాల్సిన అవసరం ఏంటని? లేఖలో ప్రస్తావించారు. రాజకీయ ప్రేరేపితమైన ఈ బదిలీలను వెంటనే రద్దుచే యాలని అచ్చెన్నాయుడు తన లేఖలో విజ్ఞప్తి చేశారు.

# ఎపి భవన్ విభజన ఉత్తర్వు జారీ చేసిన కేంద్ర హోంశాఖ

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్





భవన్ విభజనకు సంబంధించి ఎట్టకేలకు సమస్య పరిష్కారం లభించింది.విభజనకు సంబంధించి కేంద్ర హోం మంత్రిత్వశాఖ కీలక ఉత్తర్వులు జారీచేసింది.ఆప్షన్-జీకి ఏపీ, తెలంగాణా రాష్ట్రాలు అంగీకారం తెలిపాయని పేర్కొంది.ఆంధ్రప్రదేశ్‌కు మొత్తం 11.536 ఎకరాలు కేటాయించారు. ఏపీకి 5.781 ఎకరాలు ఉన్న గోదావరి బ్లాక్,స్వర్ణముఖి బ్లాక్, నర్సింగ్ హాస్టల్‌ల6 3.339 ఎకరాలు,పటౌడి హౌస్‌లో 2.396 ఎకరాలు కేటాయింపుకు సంబంధించిన కేంద్రం ప్రతిపాదనకు రెండు రాష్ట్రాలు అంగీకారం తెలిపాయి.ఈ మేరకు కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణకు8.245 ఎకరాలు కేటాయించారు. తెలంగాణకు శబరి బ్లాక్‌లో 3.00 ఎకరాలు, పటౌడీ హౌస్‌లో 5.245 ఎకరాలను కేటాయించారు.రాష్ట్ర విభజననంతరం నుంచి దాదాపు పదేళ్ళ ఏపీ భవన్ విషయంలో వివాదం కొనసాగుతుంది.ఇందులో భాగంగా పలు పర్యాయాలు చర్చలు జరిగినా,వివిధ ప్రతిపాదనలు వచ్చిన సమస్య పరిష్కారం కాలేదు.చివరికి ఈ ప్రతిపాదనకు ఇరు రాష్ట్రాలు అంగీకరించారు.

# రూ.10కోట్లతో ధర్మవరం గేటు ఆర్‌యుబి నిర్మాణానికి భూమి పూజ

## ప్రజల చిరకాల స్వప్నం సాకారం: ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి





శనివారం స్థానిక ధర్మవరం గేటు ఆర్‌యుబి వంతెన నిర్మాణానికి జరిగిన భూమి పూజ కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకట్రామి రెడ్డి

**గుంతకల్లు రైల్వే, మార్చి 16 ప్రభాతవార్త:** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ కేంద్రంలోని ధర్మవరం గేటు సమస్య ఎట్టకేలకు పరిష్కారం కావడం ఆనందంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే వై.వెం కట్రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక ధర్మ వరం గేటు రోడ్‌లో భూమి పూజ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గుంతకల్లు-బెంగుళూరు రైలు మార్గంలో కిలోమీటర్ నెంబర్ 278/5-6 వద్దగల రటాఫిక్ విభాగానికి చెందిన 157 ఇంటర్ లాక్డ్ మ్యాన్డ్ లెవెల్ క్రాసింగ్ గేట్ పట్టణ నడిబొడ్డున ఉండటం కారణ:గా రైళ్ల రాకపోకల సమయం లో గేట్ వేసిన సమయంలో పట్టణంలోని పడమటి ప్రాంతాలైన భాగ్యనగర్, ప్రశాంతినగర్, పి.అండ్ టి కాలనీ, ఆచారమ్మ కొట్టాలి, మస్తాన్, పేట, బెంచికొట్టాల, పోర్టర్స్ లైన్, హాజరత్ గులాం షా ఖాద్రీ నగర్, ఆలూరు రోడ్ ప్రభాత్నగర్, శాంతినగర్, రైలు ఆసుపత్రి, డిజిల్ షెడ్‌లకు నిత్యం రాకపోకలు సాగించే ముప్పై ఐదు శాతం మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. దీంతో గత రెండేళ్లుగా ఈ గేట్ సమస్యను పరిష్కరించేందుకు సీరియస్‌గా తీసుకుని రైల్వే, మున్సిపల్ అధికార యంత్రాం గంతో నిత్యం సంప్రదింపులు జరపడం ద్వారా జఠిలమైన ఈ సమస్యను యూ టర్న్ రూపంలో ప్లాన్ రూపొందించి గేటు నిర్మాణానికి రూ.10కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగిం దన్నారు. అలాగే రోటరీ స్కూల్ ప్రాంతంలో పాదచారుల వంతెనను, కసాపురం రోడ్ మరో రోడ్ అండర్ పాస్, వంతెనను మంజూరు చేయించడం జరిగిందన్నారు.సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగాభవాని, రైల్వే ఉన్నతాధికారులు అక్కిరెడ్డి, కుందా ప్రదీప్ బాబురెడ్డి, నాయక్, టౌన్ ప్లానింగ్ అధికారి సత్తార్, పట్టణ కౌన్సిలర్లు చాంద్‌బాషా, మెహరు న్నిసా బేగం, లింగన్న, సుధాకర్, నూర్‌నిజామీ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## బ్రాహ్మణ ఆడబిడ్డల పెళ్లికి ప్రభుత్వం నుంచి సాయం

## లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన బ్రాహ్మణ ప్రముఖులు



**అమరావతి, మార్చి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** బ్రాహ్మణుల సంక్షేమానికి టిడిపి కట్టుబడి ఉందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అన్నారు. శనివారం ఉండవల్లిలో నివాసంలో రాష్ట్ర బ్రాహ్మణ సాధికర కమిటీ అధ్యక్షుడు బుచ్చి రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో 50 మంది బ్రాహ్మణ ప్రముఖులు లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. వాందరికీ లోకేష్ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం లోకేష్ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది చంద్రబాబునాయుడే అన్నారు. గత టిడిపి ప్రభుత్వం కార్పొరేషనర్ ద్వారా 5ఏళ్లలో బ్రాహ్మణుల సంక్షేమానికి రూ.285 కోట్లు ఖర్చుపెట్టామని తెలిపారు. గతంలో స్వయం ఉపాధికి నాలుగు లక్షల ద్వారా 50శాతం సబ్సిడీతో రుణాలు ఇచ్చామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆలయాల నిర్మాణానికి దేవాదాయశాఖతో సంబంధం లేకుండా స్టేట్ బడ్జెట్ నుంచి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని తెలిపారు. బ్రాహ్మణులను పేదరికం నుంచి బయటకు తీసుకురావటానికి కృషిచేస్తామని, వేదం అభ్యసించి ఉద్యోగాలు లేక ఖాళీగా ఉన్న వారికి నిరుద్యోగ భృతి అందిస్తామని తెలిపారు. బ్రాహ్మణ ఆడబిడ్డల పెళ్లికి ప్రభుత్వం నుంచి సహాయం అందిస్తామని చెప్పారు. అర్చకులకు గుర్తింపు కార్డులు, గౌరవ వేతనం, గౌరవం ఇస్తామన్నారు. పార్టీలో చేరిన ప్రముఖుల్లో సత్యవాద దుర్గాప్రసాద్ (టక్ ప్రసాద్), (రాష్ట అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య, ఏలూరు), యామిజాల నరసింహమూర్తి(గౌరవాధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య, విశ్రాంత డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్, భీమవరం), శ్రీశ్రీ శర్మ (ఉపాధ్యక్షుడు ఆల్ ఇండియా బ్రాహ్మిన్ ఫెడరేషన్, ఏలూరు), కె.రామరాజు (రాష్ట్ర అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంఘం, కర్నూలు), ఎంబిఎస్ శర్మ (అఖిల్‌భారత బ్రాహ్మణ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు), వై.సాయి సురేష్ (బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్), ఇసుకపల్లి కామేశ్వరప్రసాద్ (బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య జనరల్ సెక్రటరీ), మరో 50 మంది బ్రాహ్మణులు, వివిధ సంఘాల్లో పనిచేసే ముఖ్యులు పార్టీలో చేరారు.. కార్యక్రమంలో టిడిజనార్ధన్, వేమూరి ఆనంద సూర్య, ఈమని సూర్యనారాయణ, గూడూరి శేఖర్, సంతోష్, రాకేష్ తదితరులున్నారు.

# సమతావాది పొట్టిశ్రీరాములు: చంద్రబాబు



శనివారం పొట్టిశ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చంద్రబాబు

**అమరావతి, మార్చి 16,ప్రభాతవార్త ప్రతినిధి:** నిస్వార్థ ఆశయాలు కలిగిన గాంధేయవాది, దేశభక్తులు పొట్టిశ్రీరాములు అని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. శనివారం పొట్టిశ్రీరాములు 124వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులుతెలిపారు. కులవివక్షణను రూపుమాపేందుకు కృషిచేసిన సమతావాది పొట్టిశ్రీరాములు అని అన్నారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆత్మత్యాగం చేసి 'అమర జీవి'గా చరిత్రలో నిలిచిపోయిన పొట్టిశ్రీరాములు జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులర్పిస్తున్నట్టు చంద్రబాబు పేర్కొన్నారు.

## 'అమరజీవి' ఆశయసాధనకు కృషిచేద్దాం:లోకేష్

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టిశ్రీరాములు అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నివాళులర్పించారు పొట్టిశ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రరాష్ట్ర సాధన కోసమే జన్మించిన మహామనిషి పొట్టిశ్రీరాములు అని, ఆయన ఆశయసాధనకు ఐకమత్యంగా కృషి చేద్దామని లోకేష్ పిలుపునిచ్చారు.

# తెలుగువారి హక్కులు కాపాడేందుకు అందరూ ఒకటి కావాలి

## ఎపిప్రజలకు ప్రశ్నించే గొంతు కావాలి

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## మద్యనిషేధం చేస్తామని చెప్పి.. ప్రభుత్వమే మద్యం విక్రయిస్తోంది

## స్టీల్‌ప్లాంట్ కోసం ప్రభుత్వం ఎందుకు ఉద్యమించలేదు

## మరోసారి ప్రజలను మోసం చేసేందుకు జగన్ సిద్ధం:షర్మిల



**విశాఖసిటీ, మార్చి 16 ప్రభాతవార్త:** ఢిల్లీ నుంచి సుల్తాన్‌లు వచ్చినా విశాఖ ఉక్కును ఒక ఇంచ్ కూడా కదిలించలేరని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. విశాఖలో కాంగ్రెస్ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు పేరుతో శనివారం సాయంత్రం స్టీల్ ప్లాంట్ క్వాటర్స్ అవరణలో ఏర్పాటు చేసిన న్యాయసాధన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం షర్మిల నడుంబిగించారని ఉక్కు సంకల్పంతో సభ పెట్టారు. వైఎస్ఆర్ సంకల్పాన్ని నిలబెట్టే వారే ఆయన వారసులవుతారని చెప్పారు. ఏపీ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారని తమ స్వర్థం కోసం ఢిల్లీ పెద్దల వద్ద మోకరిల్లితే రాష్ట్రానికి నష్టం కలుగుతుందిగానీ రాష్ట్ర అభివృద్ధి జరగదని ఆయన తెలిపారు. ఆయనను ప్రశ్నించే నాయకులు లేకే ప్రధాని మోదీ ఏపీని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. బీజేపీ అంటే బాబు,జగన్,పవన్ ఇదే మోడీ బలగం అని ఎవరు గెలిచినా ఆయనకు మద్దతిచ్చేవారే ఈ ప్రాంత సమస్యలపై నిటారుగా కొట్లాడే నాయకులు కావాలని ఏపీ ప్రజలకు కావాల్సింది పాలకులు కాదని ప్రశ్నించే గొంతుకలు అని ఆయన తెలియజేశారు. తెలుగువారి హక్కులు కాపాడుకొనేందుకు అంతా ఏకమవుదాం అని ఏపీ ప్రజలు కష్టాల్లో ఉన్నారని షర్మిల ఇక్కడకు వచ్చారని అన్నారు. 25 మంది ఎమ్మెల్యేలు, 5 ఎంపీ స్థానాల్లో గెలిపించండని చట్ట సభల్లో మీకోసం పోరాటం చేస్తారని ఆయన ప్రజలకు తెలియజేశారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ కోసం ముఖ్యమంత్రి ఎందుకు ఉద్యం చేయలేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. తమ ప్రాణాలు అడ్డు వేసైనా సరే స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకొంటామని ఆమే స్పష్టంచేశారు.

# అనంత నుంచి వివిధ ప్రాంతాలకు వందేభారత్ రైలు చార్జీలు

**గుంతకల్లు రైల్వే, మార్చి 16 ప్రభాతవార్త:** రైల్వే మంత్రిత్వశాఖ, రాయలసీమ జిల్లాల మీదుగా, కర్ణాటకలోని గుల్బర్గా-బెంగుళూరు-గుల్బర్గాల మధ్య తాజాగా ప్రవేశపెట్టిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు అనంతపురం నుంచి వివిధ ప్రాంతాలకు నిర్ణయించిన చార్జీల వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం నుంచి యలహంకకు చైర్ కార్ చార్జీధర రూ.950లు కాగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌చార్జీ ధర రూ.1,580, బెంగళూరుకు చైర్‌కార్ చార్జీ ధర రూ.970 లు కాగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1630లు, గుల్బర్గాకు చైర్‌కార్ చార్జీ ధర రూ.1,120లు కాగా ఎగిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1985లుగా నిర్ణయించారు.

**శ్రీ కోదండరామస్వామి దేవాలయం**
వరదయ్యపల్లి (గ్రా॥), మైదుకూరు (మం), కడప జిల్లా.
e-Procurement Tender
NIT NO.P/COE/424/2024, Dt: 06.03.2024
దేవాలయ పున: నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు : ధర్మకర్త

**శ్రీ రెడ్డెమ్మ దేవతా దేవస్థానము**
చెర్లోపల్లి (గ్రా), గుర్రంకొండ (మం), అన్నమయ్య జిల్లా.
e-Procurement Tender
NIT NO. P/COE/48/2024, Dt: 31.01.2024
మండపం, ప్రహరీగోడ నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు : కార్యనిర్వహణాధికారి

17-3pg4.qxd OK:17-3pg4.qxd 1/1/02 6:40 AM Page 1



# తెలుగు రాష్ట్రాల్లో కమ్ముకొస్తున్న కరవు

వర్షాభావ పరిస్థితుల ప్రభావం తెలుగురాష్ట్రా లపై తీవ్రంగా చూపుతోంది. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో కరవు మేఘాలు కమ్ముకొస్తున్నాయి. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే రిజర్వాయర్లలో నీటిమట్టాలు ఆందోళన స్థితికి చేరుకోగా, భూగర్భజలాలు సైతం ప్రమాదరకర స్థాయికిపడిపోతున్నాయి. పంటలకు సాగునీటి సమస్య తీవ్రతరం అవుతుండగా, తాగునీటికి సైతం ఇబ్బందులు పడాల్సి వస్తోంది. చుక్క నీరు లేక నేలనెర్రెల ఇచ్చి పంటలు ఎండిపోతున్నాయి. పొలాలు బీటలు వారి, మొక్కలు జీవంకోల్పోయి ఎండిపోయాయి. మూగజీవాలు సైతం నీరులేక అల్లాడుతున్నాయి. మిరప, వేరుశనగ, వరి, మొక్కజొన్నతోపాటు, అనేకపంటలు వేసిన రైతులు విత్తునాటింది మొదలు రైతులకుచుక్కలు కనిపిస్తున్నాయి. ట్యాంకర్ల ద్వారానీటిని, దూర ప్రాంతాలనుండి ప్రత్యేకంగా పైపులను, ఇంజన్లను ఏర్పాటు చేసుకునేందుకు ఖర్చు తడిసి మోపెడై ఆర్థిక భారం పెరిగినా పంటలకు తడులు అందలేదు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే వర్షా కాలంలోనే వివిధ ప్రాంతాల్లో కరవు పరిస్థితులు ఏర్పడిఉపాధిలేక పలువురుపనుల కోసం వలసలువెళ్లిన పరిస్థితి కూడా ఉంది. రాష్ట్రంలో కరవుమండలాలపై ప్రభుత్వం ఒక ప్రకటనకూడా చేసింది. ఉపాధి దొరక్క పోవడంతో వర్షాభావ మండలాలనుండి పలువురు దూరప్రాంతాలకు వలసవెళ్లిన సంఘట నలు అనేకంఉన్నాయి. తగినన్ని వానలులేక రాష్ట్రంలోని వివిధప్రాంతాల్లో వ్యవసాయ కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఇక తెలంగాణ విషయానికివస్తే వార్షాభావ పరిస్థితులనేపథ్యంలో నీటిమట్టాలు లేక, భూగర్భజలాలు మరింత అడుగంటి దానిప్రభావం సాగుపై తీవ్రంగా చూపుతోంది. కొన్నిచోట్ల తాగునీటి సమస్యలూ తలెత్తుతున్నాయి. రిజర్వాయర్లలో నీటిమట్టాలు డెడ్ స్టోరేజీకి చేరుకునినాగార్జునసాగర్, మేడిగడ్డ తదితర ప్రాజెక్టులకింద పంట

సిహెచ్ వి వి రఘుబాబు

తెలంగాణ రాష్ట్రం కరువు కోరల్లో చిక్కుకోబోతుందా? తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో నీటి సమస్య ఉందని, కరవు పరిస్థితులను రైతులంతా కలిసి సమిష్టిగా ఎదుర్కొందామని చేసిన వ్యాఖ్యల వెనుక ఆంతర్యం అదేనా? అంటే అవునన్న సమాధానమే వినిపిస్తుంది. గత కొన్ని నెలలుగా తెలంగాణలో తాజా పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో కరువు పరిస్థితులు వెంటాడుతున్నాయి. వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జలాశయాల్లో రోజురోజుకూ నీటినిల్వలు తగ్గిపోతున్నాయి. ప్రధానంగా దక్షిణ తెలంగాణ జిల్లాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా కనిపిస్తోంది. 2023 ఫిబ్రవరిలో రాష్ట్ర సగటు నీటి మట్టం 7.34 మీటర్లు ఉండగా, ఈఏడాది అదే సమయానికి 8.70మీటర్లకు తగ్గిపోయింది. అంటే సగటు మట్టం 1.36మీటర్లలోతుకు పడిపోయింది. 30 జిల్లాల్లో నీటి మట్టం పడిపోయింది. అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 3.91 మీటర్ల లోతుకు మట్టం చేరుకుంది. నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్ నగర్, సూర్యాపేట్, నాగర్‌కర్నూలు, గద్వాల్, నారాయణపేట్, భువనగిరి జిల్లాల్లో 2.53మీటర్ల నుండి 3.91మీటర్లలోతులో నీటి మట్టం నమోదైంది. రాష్ట్రంలో ఇప్పటికే చాలా ప్రధాన నగరాల్లో తాగు నీటికష్టాలు మొదలయ్యాయి. మరోపక్క సాగు నీరు లేక పంట పొలాలు బీటలు వారుతున్నాయి. పచ్చగా అలరారే పంటలు ఎండిపోతున్నాయి. దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు తమ పంటలను కాపాడుకునేందుకు నానా అగచాట్లు పడుతున్నారు. గత్యంతరం లేక సాగునీటి కోసం రైతులు రోడ్డెక్కుతున్నారు. వివిధ ప్రాజెక్టుల కింద సాగునీరు అందకపోవడంతో పాటు, మండుతున్న ఎండలు, అడుగంటిన భూగర్భ జలాలకుతోడు, అక్కడక్కడా అడపాదడపా కరెంటు కోతలతో చేలుబీటలు వారుతున్నాయి. పంటలను రక్షించుకునేందుకు భగీరథ ప్రయత్నాలుచేస్తూ అష్టకష్టాలు పడుతున్నారు. కొన్ని చోట్లట్యాంకర్ల ద్వారా పొలాలను తడుపుకొంటున్నారు. రోజుకు 2 వేల రూపాయల చొప్పున ట్యాంక్ మాట్లాడుకుని పంటలకు నీటిని అందిస్తున్నారు. రాష్ట్రంలోని ఎస్సారెస్పీ కాలవ కిందశివారు ఆయకట్టు భూములకు నీరు చేరకపోవడంతో పొలాలు బీటలు వారుతున్నాయి. ప్రస్తుతం వరి చేలు చివరి దశలో ఉన్నాయి. కంకులు, గింజ పోసుకునే సమయంలో ఇప్పుడు సాగు నీరు అత్యవసరం కానుంది. హన్మకొండ జిల్లా పరకాల రెవెన్యూ డివిజన్ వ్యాప్తంగా వరి, మొక్కజొన్న తదితర పంటలు నీరులేక ఎండిపోతున్నాయని రైతాంగం ఆందోళన చెందుతోంది. అలాగే వరంగల్ జిల్లాలోని రాయపత్తి తదితర మండలాల్లో సాగు నీరు లేక పంటలు ఎండిపోవడానికి రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. తిర్మలాయపల్లి శివారులో సాగునీరు లేక వరిపంటలు ఎండిపోతుం



డటంతో ట్యాకర్ల ద్వారా చేలను తడుపుకొంటున్నారు. మెదక్ జిల్లాలోని నారాయణరావుపేట్ తదితర మండలాల్లో వరి పంటకు సాగునీరు అందక పొలాలు నెర్రలు వారుతున్నాయి. వరి పంటలకు సరిపడా నీరుఅందకపోవడంతో ఆయా ప్రాంతాల్లో పంట ఎండుముఖం పడుతోంది. మల్లన్నసాగర్‌ప్రాజెక్టు ప్యాకేజీ 12 నుండి దుబ్బాక, సిద్ధిపేట్ రూరల్, నాయారణరావుపేట్ మండలాల్లోని పలు గ్రామాల చెరువులు, కుంటలు నింపాల్సి ఉంది. అయితే ఈ యాసంగిలో నీటి విడుదలలో అధికారుల జాప్యం కారణంగా రైతులకు సాగునీరు కోసం తిప్పలు తప్పడం లేదు. ఎల్లమ్మ, పెద్ద, ముత్యంపేట్, చిప్పల తదితర చెరువులతో పాటు, అన్నికుంటల్లో నీరు అడుగంటిపోయింది. బోర్ల, బావుల్లోనూ నీరు వట్టిపోయింది. దీంతో పంట చేతికి వచ్చే సమయానికి నీళ్లు లేకపోవడంతో బీటలు వారుతున్న చేలును చూసి రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. సూర్యాపేట్ జిల్లా మునగాల మండలంలోని కొందరు రైతులు వరిచేనుకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు. ఇప్పటికే వరిపంటకు ఎకరానికి 32వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు ఇప్పుడు నీటికోసం మరో 20 వేల రూపాయలను అదనంగా ఖర్చుచేయాల్సివస్తోంది. ఇక సాగర్ ఆయకట్టు పరిధిలోని నల్లగొండ జిల్లాలో ఆగిఆగి పోస్తున్న మూడు బోర్లతో 3ఎకరాల్లో వరిని కాపాడుకోలేక తుంగపాడు వాగు నుండి 3 కిలోమీటర్ల పొడవునా పైపులను ఏర్పాటు చేసుకుని కొందరు రైతులు పొలాలకు నీటిని సరఫరా చేసుకుంటున్నారు. పట్టా పైపు కొనడానికిప 30 వేల రూపాయల చొప్పున ఒక్కో రైతు ఖర్చు చేస్తున్నారు. కాగా ఎస్సారెస్పీ 16 డీపీఎం కాల్వ ద్వారా చివరి పంట పొలాలకు నీరు సరఫరా చేయాలని కరీంనగర్ జిల్లాలోని పలువురు రైతులు రాజీవ్ రహదారిపై ధర్నా నిర్వహించారు. అలాగే హన్మకొండ జిల్లాలో రైతులు ఎస్సారెస్పీ 16 డీబీఎం 31వద్ద ఆందోళనకు దిగారు. మెదక్ జిల్లాలో రంగనాయకసాగర్ నుండి సాగు నీరు సకాలంలో వదలకపోవడంతో తమ పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆగ్రహించిన రైతులు రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఇక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో 103 మండలాల్లో కరవు సమస్య ఉన్నట్లు గతంలోనే ప్రకటించింది. 80మండలాల్లో తీవ్రమైన, మరో 23 మండలాల్లో ఓమోస్తరు కరవు ఉందంటూ గెజిట్ నోటిఫికేన్‌లో పేర్కొంది. కర్నూలు జిల్లాలో 22, నంద్యాలలో 5, అనంతపురంలో28, సత్యసాయిలో 7, అన్నమయ్యలో 2, చిత్తూరు జిల్లాలో 2 మండలాలను తీవ్ర కరవు మండలాలుగా గుర్తించింది. వాటితో పాటు, ఎన్టీఆర్ జిల్లాలో 2, కర్నూలులో 2, నంద్యాలలో 1, అన్నమయ్యలో 2, చిత్తూరులో 2, సత్యసాయి జిల్లాలో 14 మండలాలను ఒక మోస్తరు కరవు మండలాలున్నాయి. దీంతో రాష్ట్రంలో ఖరీఫ్‌లో 72 లక్షలకు పైగా ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయాల్సి ఉండగా, సుమారు 25లక్షల ఎకరాల్లో సాగు ముందుకు సాగలేదు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కొరత, కొన్ని ప్రాంతాల్లో సాగు నీటిసరఫరా సమస్య ఏర్పడుతోంది. పత్తి, పొగాకు, మిరప వంటి పంటలు ఎండిపోయాయి. కృష్ణా డెల్టాలో వరి సాగుదారులకు నీటి కష్టాలు తప్పలేదు. ముఖ్యంగా కృష్ణా, బాపట్ల జిల్లాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. వరి పొలాలు బీటలు వారడంతో ఏలూరు, పల్నాడు జిల్లాల్లో కూడా రైతుల్లో ఆందోళన నెలకొంది. కరవు కారణంగా సాగు లేక, ఉపాధి లభించక కూలీలు వలసవెళ్లాల్సి వస్తోంది. రాయలసీమలో ప్రధాన పంట వేరుశెనగ వర్షాభావంతో లక్షలాది ఎకారాల్లో సాగుతగ్గింది. కాగా ఐటీ హాబ్ బెంగుళూరు సిటీలో తాగు నీటి సమస్య రోజురోజుకూ దారుణంగా మారుతోంది. భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోవడంతో బెంగుళూరు ప్రజలు ప్రతీఒక్కనీటి బొట్టును జాగ్రత్తగా వాడుకుంటున్నారు. ట్యాంకర్ల ద్వారాసరఫరా అయ్యేనీరు ఎటూ సరిపోవడంలేదు. నెలకు ఐదుసార్లు మాత్రమే అక్కడ స్నానంచేయాల్సినదుర్భర పరిస్థితి ఏర్పడింది. ఎక్కువ మంది ఇంట్లో వంటచేయకుండా బయటి నుండి ఆర్డర్లుపెట్టుకుని తెప్పించుకుంటున్నాయి. ఉన్న కొద్ది నీరువృథా కాకుండా, వాడిన నీటినే మళ్లీ రీ సైక్లింగ్ చేసుకుని వాడుకుంటూ దయనీయ పరిస్థితులను ఎదుర్కొంటున్నా రు. దాదాపు మూడునెలల నుండి బెంగ ళూరులో ఇదే పరిస్థితి. రోజూ 2,600 నుండి 2,800 మిలియన్ లీటర్ల నీరు అవసరం కాగా, ప్రస్తుతం 1,200 మిలియన్ లీటర్లు కూడా సరఫరాచేయలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో ఐటీకంపెనీలు కొత్తఆఫర్లు ప్రకటిస్తున్నాయి. సిటీలో జనాభా ఖాళీ అయితేనే కాని నీటిసమస్య తీరేట్టులేదని గుర్తించినకంపెనీలు వర్క్ ఫ్రంహోంకాదు, ఎవరి ఊళ్లకువారువెళ్లిపోండని అక్కడనుండే విధులు నిర్వహించండని కండిషన్లు పెడుతున్నాయి. గత 15ఏళ్లుగా భవన నిర్మాణాలపై పెట్టిన శ్రద్ధభూగర్భజలాలపై పెట్టిఉంటే నేడుఈపరిస్థితి దాపు రించిఉండేది కాదు. ఈ నేపథ్యంలోనే బెంగుళూరులో వచ్చిన ఈపరిస్థితులు ఇక్కడకూడా రాకుండాఉండేలా చర్యలు తీసుకోవాలని ఇటీవలే తెలంగాణ హైకోర్టు రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్‌ను హెచ్చరించింది. ఇంకుడు గుంతలు, ఆర్‌డబ్ల్యూ ఎస్ హెచ్‌పై తగిన చర్యలు తీసుకోకపోతే బెంగుళూరు మాదిరిఇక్కడ కూడా తాగు నీటికి సైతం ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితివస్తుందని హెచ్చరించింది. రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఇంకుడు గుంతలు లేవో గుర్తించి, వాటిని ఏర్పాటుచేయాలని, విద్యార్థులకు నీటి వినియోగంపై అవగాహన కల్పించి, నీటి అవసరాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలని తెలంగాణప్రభుత్వానికి ధర్మాసనం సూచించింది.

# మారిన వ్యూహాం..

హర్యానా

అనూహ్యంగా జరిగిన నాయకత్వ మార్పు హర్యానాలో పెను సంచలనమే కలిగించింది. ఒక వంక లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండగా జరిగిన ఈ మార్పు ఎటు దారి తీస్తుందోననే సందేహం అందరిలో కలిగింది. అయితే ఆ హఠాత్పరిణామానికి సమాధానం కొన్ని గంటలలోనే దొరికినా, బిజెపి అధిష్ఠానం సరైన నిర్ణయమే తీసుకొన్నదా? అనే సందేహం కూడా అందరిలో మెదులుతోంది. గత మంగళవారం (12, మార్చి) మనోహర్ లాల్‌ఖట్టర్ ముఖ్యమంత్రి పదవికి హఠాత్తుగా రాజీనామా చేశారు. ఆయనతోపాటు 13 మంది మంత్రులు కూడా రాజీనామాలు సమర్పించారు. ఎంత హఠాత్తుగా జరిగినా, పార్టీ అధిష్ఠానం నిర్ణయంగనుక అందులో ఆశ్చర్యం కలిగించేదేమీ ఉండదు. కానీ అదే రోజు మధ్యాహ్నం కొత్త ముఖ్యమంత్రిగా నాయబ్‌సింగ్ సైనీ అనే మరో నాయకుడు ప్రమాణం చేసేశారు. ఇంతకాలం జన్ నాయక్ జనతాపార్టీ (జెజెపి)తో కలిసి అధికారంలో ఉన్న బిజెపి ఇప్పుడు స్వతంత్రుల మద్దతుతో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. హఠాత్తుగా జరిగిన మార్పుల ఫలితంగా కొత్త ముఖ్యమంత్రి సైనీతో గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రమాణం చేయించారు. స్వతంత్ర ఎమ్మెల్యేలలో రంజిత్ సింగ్ చౌతాలా మంత్రి పదవి స్వీకరించారు. కొత్త ప్రభుత్వానికి ఇక ఏడునెలల పదవీ కాలమేమిగిలి ఉంది. ఇంత తక్కువ వ్యవధి ఉన్నా, నాయకత్వాన్ని ఎందుకు మార్చారనే దానిపై రకరకాల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నాలుగు సంవత్సరాల క్రితం 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి 41సీట్లతో ఆధిక్యాన్ని ప్రదర్శించింది కానీ అధికారానికి అవసరమైన సీట్లు సాధించలేకపోయింది. 90మంది సభ్యులున్న అసెంబ్లీలో బిజెపికి 41, కాంగ్రెస్30, జెజెపి 10సీట్లు దక్కించుకున్నాయి. ఏడుగురు స్వతంత్రులు ఎన్నికయ్యారు. ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్‌ఎల్‌డి) నుంచి ఒకరు, హర్యానా లోఖిత్ పార్టీ నుంచి ఒకరు గెలుపొందారు. ఒంటరిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ బిజెపికి రాకపోవడంతో జెజెపితో చేతులు కలిపింది. బిజెపినుంచి ఖట్టర్ సిఎంకాగా, జెజెపి అధ్యక్షుడు దుష్యంత్ చౌతాలా ఉపముఖ్యమంత్రి అయ్యారు. ఈ రెండు పార్టీల ప్రయాణం ఇంత

ఎ.వి.వి ప్రసాద్

కాలం సజావుగానేసాగినా, పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్నవేళ విభేదాలు తలెత్తాయి. ఈఎన్నికల్లో రెండు లోక్‌సభ సీట్లలో పోటీ చేయాలని జెజెపి భావించింది. అయితే మొత్తం10 స్థానాలలోను తమ అభ్యర్థులనే నిలపాలని బిజెపి నిర్ణయించింది. దీనితో రెండు పార్టీల మధ్య దూరం పెరిగి విడాకుల దాకా వెళ్లింది. తమపార్టీ కూడా మొత్తం పదిస్థానాలలో పోటీ చేస్తుందని, తాము కూడా తగ్గేదేలేదని చౌతాలా ప్రకటించడంతో ఇక విధిలేని పరిస్థితిలో జెజెపి చేతిని బిజెపి వదిలేసింది. ఆ దశలో జెజెపిలో చీలిక రాబోతున్నదనే వదంతులు కూడావ్యాపించాయి. చౌతాలా ఏర్పాటు చేసిన కీలక సమావేశానికి ఐదుగురు ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టడంతో జెజెపిలో చీలిక వస్తుందనీ, చీలిక వర్గం మద్దతుతో బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందనీ భావించారు. కానీ జెజెపికి పూర్తిగా కటీఫ్‌చెప్పి, స్వతంత్రుల మద్దతుతో బిజెపి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ మొత్తం ఉదంతంలో ఖట్టర్ ఎందుకు రాజీనామా చేశారన్నదే పెద్ద సందేహం. ఆయన సమర్థుడైన సీనియర్ నేతగా పేరు తెచ్చుకున్నారు గనుక ఆయనతోనే కొత్త ప్రభుత్వాన్ని కూడా ఏర్పాటు చేయవచ్చు. మద్దతు మారింది కాని అదే పార్టీ అధికారంలో కొనసాగుతున్నదిగనుక అదే ముఖ్యమంత్రిని కూడా కొనసాగించవచ్చు. కానీ బిజెపి తమ సిఎంను కూడా మార్చేసింది. అందుకే అదే ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. హర్యానాలో సైనీల జనాభా 8శాతందాకా ఉంది. ఎన్నికలలో ఎవరు గెలవాలన్నా సైనీల మద్దతు చాలా అవసరం. చాలాకాలం నుంచే సైనీలు అధికారం ఆశిస్తున్నారు. వారిమద్దతులో తేడావస్తే ఫలితాలు మారిపోవచ్చు. నాయబ్‌సింగ్ సైనీ ఖట్టర్‌ను సన్నిహితుడే అయినా, ఎప్పటినుంచో కనీసం డిప్యూటీ సిఎం అయినా కావాలని ఆశిస్తున్నారు. బిజెపికి పూర్తి మెజారిటీ రాకపోవడం, జెజెపితో పొత్తు కలపడంతో డిప్యూటీ సిఎం పదవి చౌతాలకు వెళ్లడం సైనీని కొంతమనస్తాపానికి గురిచేసిందనీ, ఆయన తనవర్గంతో బయటకువెళితే బిజెపికి చాలానష్టం వస్తుంది గనుక జెజెపితో తెగతెంపులు చేసుకొని ఖట్టర్‌ను కూడా మార్చివేసిందనీ, ఈ మార్పులలో భాగంగా సైనీకి అధికారం అప్పగించిందనీ తెలుస్తోంది. దేవీలాల్ మునిమనవడైన దుష్యంత్ చౌతాలాకు కూడా రాష్ట్రంలో గణనీయమైన పట్టుఉంది. సైనీవెళ్లి అతడితో చేరితేమొత్తం సమీకరణాలు మారిపోతాయి. చౌతాలా, సైనీలు కలిస్తే లోక్‌సభ, తర్వాత ఐదారు నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ఆ కారణంగానే, జెజెపిని బయటకు పంపి, సైనీకిపగ్గాలు అప్పగించినట్లు భావిస్తున్నారు. కొందరు పాత మంత్రులు తిరిగి పదవులు చేపట్టినా, సైనీ తన 'గ్రూపు'నకు భారీగానే పదవులు కట్టబెట్టారు. జాట్లప్రాబల్యం ఉన్నప్రాంతాల్లో చౌతాలకు కొంత పట్టు ఉన్నా, బిజెపికి సైనీల మద్దతేఎక్కువ అవసరంగా కనిపించింది. జనాభాలో 27శాతం దాకా ఉన్న జాట్లలో అధికశాతం బిజెపికే మద్దతుఇస్తున్నారు. అయితే రైతు ఉద్యమం హర్యానాలో అధికంగా ఉండడం, వారిలో జాట్ల శాతం ఎక్కువగా ఉండడంతో వారు ఖట్టర్‌పై కోపంతో ఉన్నారు గనుక ఆ కారణంగాకూడా ఆయనను సిఎం సీటునుంచి తొలగించారనీ, సైనీ పట్ల జాట్లు కూడా అనుకూలం కావడంతో ఆయనను పార్టీఅధిష్టానం ఎంపిక చేసిందనీ చెబుతున్నారు. ఏదిఏమైనా ఎన్నికల ముందు బిజెపి పటిష్టమైన వ్యూహాన్నే రూపొందించినట్లు కనిపిస్తోంది. రాజీనామా చేసిన కొన్నిగంటలలోనే ఖట్టర్‌కు బిజెపి అధిష్ఠానం లోక్‌సభ టిక్కెట్టు ఇచ్చింది. ఆయన వర్గం నుంచి అసమ్మతి లేకుండా పార్టీ అధిష్ఠానం అలా జాగ్రత్త పడింది. అయితేమారిన బిజెపి వ్యూహం ఎన్నికలలో ఎన్ని అనుకూల ఫలితాలిస్తుందో చూడాలి. సైనీల 8శాతం ఓట్లు కాంగ్రెస్ వైపు మొగ్గకుండా బిజెపి ఇలా జాగ్రత్త పడిందని కూడా భావించవచ్చు.




నాయబ్‌సింగ్ సైనీ

# పుతిన్ ప్రతిష్టకు కొత్తసవాల్!

రష్యా

ప్రపంచదేశాల్లో తరచూ వినిపించే పేరు వ్లాదిమిర్‌పుతిన్. ఇప్పుడు ఆయన మరోసారి అధ్యక్ష ఎన్నికల్లో తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. అలాచెప్పడం కంటే ఐదోసారి అధ్యక్ష పీఠం ఎక్కేందుకు నామమాత్రపు ఎన్నికల ప్రక్రియను కొనసాగిస్తున్నారనే చెప్పాలి. 11.42కోట్లమంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకుంటున్న రష్యా అధ్యక్ష ఎన్నికలకు పోలింగ్ షురూ అయింది. మూడురోజులపాటు జరిగే ఈ పోలింగ్ తర్వాత విజేతల వివరాలను ఈనెల 29వ తేదీ కాని ప్రకటించారు. ఉక్రెయిన్‌పై కొనసాగిస్తున్న దండయాత్ర కారణంగాపుతిన్ ప్రతిష్ట మసకబారిందా? ఈసారి జరిగే ఎన్నికల్లో ఆయన విజయం ఖాయం అవుతుందా? అన్నవి ఇప్పుడు అంతర్జాతీయంగా నలుగుతున్నప్రశ్నలు. గత ఎన్నికల్లో 68శాతం పోలైన ఓట్లు ఈసారి తగ్గవచ్చన్న అభిప్రాయం వ్యక్తంఅవుతోంది. ఇప్పుడు అసలు విషయానికి వస్తే రష్యాప్రజలు పుతిన్‌పట్ల ఆదరణతో ఉన్నారా? లేక భయానికో మరిదేనికైనా జడిసి గత్యంతరం లేక పుతిన్‌కు ఓటువేయాల్సి వస్తుందని భావిస్తున్నారా అన్నదే ఇప్పుడు నలుగుతున్న చర్చఅని చెప్పాలి. ఈసారి ఎన్నికల సంస్కరణలు కూడా సరళంచేసారు. విదేశాల్లో ఉన్నా కూడా ఓటు వేయొచ్చు. ఆన్‌లైన్ ఓటింగ్ వ్యవస్థను అమలుచేస్తున్నారు. తొలి రోజునే పుతిన్ ఈ వ్యవస్థద్వారానే తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసారి ఎన్నికల్లో గెలిచి 2030లోకూడా గెలిస్తేపుతిన్2036 వరకూఅధ్యక్షుడుగా కొనసాగే ఛాన్స్ ఉంది. అందుకు అనుగుణంగానే రాజ్యాంగ సవరణలు చేసి చట్టాన్ని కూడా తెచ్చుకున్న పుతిన్‌కు ఇప్పుడు విపక్షం అనేదే కనిపించడంలేదు. ఉన్ననేతలు కూడా జంకుతూనే పోటీలో ఉన్నారంటే పుతిన్ పాలనాశైలిని అర్థంచేసుకోవచ్చు. పుతిన్‌తోపాటు పోటీలో ఎల్డీపిఆర్‌నేత లియోనిడ్‌స్లట్‌స్కీ, న్యూపీపుల్‌పార్టీనేత వ్లాదిస్లేవ్‌దవాన్‌కోవ్, కమ్యూనిస్టుపార్టీనేత నికోలే ఖరిటోనోవ్‌లుబరిలోకి వచ్చారు. వీరంతా పుతిన్‌ను విమర్శించేవారే అయినా ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని వీరువ్యతిరేకించలేదు. వ్యతిరేకించిన ఏకైక విపక్షనేత నదేఝదిన్‌ను పోటీచేయకుండా ఈసీ అడ్డుకుంది. ఆయన పోటీచేసేందుకు అవసరమైన సంతకాలను సేకరించలేకపోయారని నామినేషన్ తిరస్కరించింది. అలాగే మరోఅభ్యర్థి యెకటేరియా డుంట్‌సోవాను కూడా అదేతరహాలో పక్కనపెట్టింది. విమర్శలతో జనాన్ని చైతన్యపరిచే అలెక్సీ నవాల్ని ఇప్పుడులేరు. ఇక రష్యాలో పుతిన్ పాపులారిటీ 80శాతానికిపైగా ఉందని ప్రభుత్వేతర సంస్థ ది లెవడా సెంటర్‌ప్రకటించింది. కానీ గత ఏడాది చివరినుంచి దేశంలోపెరిగిన ద్రవ్యోల్బణం, నిత్యావసరాల ధరవరలు ఎగిసిన నేపథ్యంలో పుతిన్‌పాలనపై ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయని విశ్లేషణలు కూడా వచ్చాయి. అయితే తనను వ్యతిరేకించేవారిని పుతిన్ అసలుసహించడన్నది అక్కడి ప్రజలకుతెలిసిందే. 2000వ సంవత్సరంనుంచి నేటివరకూ అధ్యక్షుడిగా ఉన్న వ్లాదిమిర్ పుతిన్ 2008లో ప్రధానిగా కూడా పనిచేసారు. ప్రతిపక్షనేత నవాల్ని మరణంతో ఈసారి పుతిన్‌పై వ్యతిరేక ఓటు ప్రభావం పెరుగుతుందని అంచనాలు లేకపోలేదు. ఓపక్క నవాల్నిమరణం, మరోపక్క ఉక్రెయిన్‌పై రెండేళ్లుగా కొనసాగుతున్న దండయాత్ర వంటివి ప్రజల్లో పుతిన్‌ప్రతిష్టను మసకబార్చాయనే చెప్పాలి. అంతేకాకుండా అంతర్జాతీయంగా ఎదురవుతున్న ఆంక్షలు ప్రత్యేకించి అగ్రరాజ్యాలతోదౌత్యయుద్ధం కూడా పుతిన్‌కు ప్రతికూలం కావచ్చన్నది అంచనా. ఉక్రెయిన్‌పై యుద్ధం, దేశీయంగా ఎదురవుతున్న అసమ్మతి, వాణిజ్యరంగంలో సవాళ్లు, రష్యా కరెన్సీరూబుల్ పతనం వంటివి అక్కడి ప్రజల్లో పుతిన్‌పట్ల వ్యతిరేకతను పెంచాయా అన్నది ఈ ఎన్నికల్లో తేటతెల్లం అవుతుంది. పదవీకాంక్షతో రగిలే నాయకులకు రాజ్యాంగసవరణలు ఒక లెక్కేమీకాదు అన్నట్లు పుతిన్ తన పదవికి ఎలాంటి అడ్డంకులు రాకుండా ముందే రాజ్యాంగ సవరణ చేసుకుని చట్టరూపంలో అమలుకు తెచ్చుకున్నారు. విపక్షమే లేకుండాపోయిన రష్యాలో ఇప్పుడు పుతిన్‌మరోసారి నెగ్గితే ఇక 2036వరకూ ఆయన అధ్యక్షపదవికి ఢోకా లేదు. అందుకు తగినట్లుగానే విదేశాల్లోకూడా రష్యారాయబార కార్యాలయాలు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసి ఆదేశాల్లో స్థిరపడిన రష్యన్లకు ఓటు హక్కును కల్పించారు. భారత్‌లో కేరళలో ప్రస్తుతం ఇదేవిధంగా జరుగుతున్నది. కేరళలో స్థిరపడిన రష్యన్లకోసం ప్రత్యేక పోలింగ్‌కేంద్రాలు కూడా కొనసాగాయి. నయాన్నో భయాన్నో ఓటింగ్‌ను పూర్తిచేసి మరోసారి తానే అధ్యక్షుడిగా నిరూపించుకోవాలన్నది పుతిన్ అభిమతంగా ఉందని ప్రస్తుత పరిస్థితులు తేటతెల్లంచేస్తున్నాయి. అందువల్లనే నిరసనలు తారస్థాయిలో ఉన్నా, వ్యతిరేక పవనాలు బలంగా వీస్తున్నా పుతిన్ మాత్రం తాను మరోసారి గెలిచి తీరుతానని, మరో12 ఏళ్లకూడా తానే అధ్యక్షుడుగా కొనసాగుతానన్న ధీమాతోఉన్నారు. చెరగని చిరునవ్వుతోనే తన ప్రశ్నలకు సమాధానం ఇస్తున్నా విపక్షవాణిని అణిచివేయడంలో పుతిన్ అందెవేసిన చేయి అన్నపరిశీలకుల అంచనాల్లో ఎంతమాత్రం తప్పులేదు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలకు స్వేచ్ఛగా ప్రజాస్వామ్యబద్ధంగానే జరుగుతున్నాయా అంటే కాలమేఅందుకు సమాధానం చెప్పాలి. రష్యా స్వాధీనం చేసుకున్న ఉక్రెయిన్ ప్రాంతాల్లో కూడా అధ్యక్ష ఎన్నికలు పోలింగ్ జరుగుతోంది. దీన్నిబట్టి చూస్తే పట్టినపట్టు వీడని నేతగా రష్యా నేతకున్న పేరు సార్థకం అయిందనే చెప్పవచ్చు. ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్నాయా అంటే అధ్యక్షుడుగా పుతిన్ ఎన్నికైతే ప్రజాస్వామ్యబద్ధమే అన్నట్లుగా ఉంది ఇప్పుడు రష్యా పరిస్థితి. మరోసారి పుతిన్ ఎన్నికయితే మాత్రం తన ఉక్కుపాదాన్ని మరింత బలంగా విపక్షంపై వేస్తారన్నది నిర్వివాదాంశం. అందుకు విపక్ష నేతలు కూడా సిద్ధపడి ఉండాల్సిందే. మొత్తంగా చూస్తే పుతిన్ తనకు అనువుగా మలుచుకున్న రాజ్యాంగ సవరణలతో మరో రెండుపర్యాయాలు అధ్యక్షరేసులో కొనసాగుతారన్నది మాత్రం నిర్వివాదాంశం.



పుతిన్

గన్ని మోహాన్

# నాణ్యత లేని విద్య ప్రపంచ ప్రగతికి ఆటంకం

చదువులు భావి ప్రగతికి వెలుగులు. అక్షరాలు అజ్ఞానానికి విరుగుడు. అక్షరాలు దిద్దవలసిన ప్రాయాన్ని హరించి, విద్యాలయాలకు దూరం చేసి దేశ భవిష్యత్తును అంధకార బంధురం చేసే అమాయకుల, అజ్ఞానుల మానసిక ధోరణిలో మార్పురావాలి. చదువు బతుకు బాటకు తోడు. చదువుకోలేని జీవితాలు చీకటిని స్వాగతించే అజ్ఞానపు అగా ధాలు. ఈ ప్రపంచాన్ని శాసించగలిగే సామర్థ్యం కేవలం చదువుతో మాత్రమే సాధ్యం. అలాంటి చదువులను అందరికీ ప్రసాదించాలి. నిరక్షరాస్యత లేని సమాజాన్ని సృష్టించాలి. విద్యారంగం అన్ని రంగాలకు తలమానికం. విద్యారంగం సక్రమంగా ఉంటేనే మిగిలిన రంగాలు బాగుంటాయి. దేశ ప్రగతి సాధ్యపడుతుంది. విద్య వ్యాపారంగా మారిన నేప థ్యంలో విద్యారంగాన్ని సమూల ప్రక్షాళన చేయాలి. విజ్ఞా నంతోపాటు వివేకాన్ని రంగరించి చదువులు నేర్పాలి. ఉపా ధ్యాయులు విద్యావ్యవస్థకు వెన్నెముకలాంటివారు. నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో ప్రభుత్వాలు, ఉపాధ్యాయులు కృషిచేయాలి. ఉపాధ్యాయ వృత్తి అత్యంత కీలకమైనది. అలాంటి ఉపాధ్యాయ వృత్తిని అంకిత భావంతో నిర్వర్తించాలి. జ్ఞానం మనిషికి అమూల్యమైన ఆభరణం. జ్ఞానమనే వృక్షానికి సంస్కారమనే చిగురు తొడి గితే, వినయమనే కొమ్మలువిస్తరించి, వివేకమనే పూలుపూస్తే వాటిఫలాలు కూడా అత్యంత మధురంగా ఉంటాయి. జ్ఞా నానికి ఆధారం విద్య. విద్యకు వెలుగు క్రమశిక్షణ, చిత్తశుద్ధి, సంకల్పబలం అనే గుణాలు జ్ఞానసముపార్జనకు మూలాధారం. విద్య మానసిక పరివర్తనకు, మానసిక వికాసానికి మార్గం చూపాలి. మానసిక ఎదుగుదల వ్యక్తిత్వానికి దారి తీస్తుంది. నిర్మాణాత్మకమైన ఆలోచనల వలన బాధ్యతాయుతలమైన ప్రవర్తన అలవడుతుంది. సమాజం పట్ల అవగాహన పెరుగుతుంది. దేశభక్తి ఏర్పడుతుంది. పెద్దల పట్ల గౌరవ మార్యాదలు ప్రదర్శించడం, ఇతరుల మనోభావాలను గౌరవించడం, నిజమైన ప్రతిభకు గుర్తింపునివ్వడం, ఆత్మాభిమానంతో జీవించడం వంటి లక్షణాలను పెంపొందించడమే నిజమైన వ్యక్తిత్వ వికాసం. అలాంటి వ్యక్తిత్వ వికాసం విద్య వలన సమకూరాలి. పూర్వకాలంలో ఇలాంటి విద్య లభించేది. పూర్వకాలపు విద్యవిలువల ఆధారంగా కొనసాగింది. నాటి సమాజంలో ప్రజలంతా సక్రమ పద్ధతిలో న్యాయం, ధర్మం అనే విలువలతో జీవించేవారు. కాలక్రమంలో ఎన్నో మార్పులు సంభవించాయి. విద్యావిధానంలో అనేక మార్పులు సంతరించుకున్నాయి. విద్య కేవలం ఉపాధికి మాత్రమే పనికొచ్చే ముడి సరుకుగా మారింది. ధనార్జన మాత్రమే ధ్యేయంగా అనేక విద్యాలయాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. ఏదో రకంగా చదివేసి, బట్టీపట్టేసి, పట్టా సాధించి చిన్నాచితక ఉద్యోగం సంపాదించేసి, అదే జీవిత పరమార్థంగా భావించడం దురదృష్టకరం. స్వదేశంలో జీతాలు చాలక విదేశాలకు పయనమై, అక్కడే ఉన్నత విద్య పేరుతలో పట్టాలు సాధించి, డాలర్ల కోసం పడరాని పాట్లు పడుతున్న వారిని చూస్తున్నాం. అందుకే మనదేశంలోనే ఉద్యోగ అవకాశాలు మెరుగుపడాలి. కష్టానికి తగిన వేతనం ఇక్కడే లభించాలి. దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే ఇది సాధ్యం. ఇతర అభివృద్ధి చెందిన దేశాల్లోని విద్యా విధానంలోని నాణ్యతా ప్రమాణాలను మన విద్యారంగంలోనెలకొల్పాలి. చదివిన చదువుకు, చేస్తున్న ఉద్యోగాలకు పొంతనలేని పరిస్థితులు నివారించాలి. కష్టపడి చదివిన వారికి కాపీలుకొట్టి డిగ్రీలు సంపాదించిన వారికి వ్యత్యాసం లేకుండాపోతున్న రోజులివి. కళాశాలలకు వెళ్లకుండానే డిగ్రీలుసాధిస్తున్న రోజులివి. ప్రతిభకు, సమర్థతకు విలువలేని ఒక విచిత్రమైన పరిస్థితుల్లో విద్యావిధానం కునారిల్లుతున్నది. నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు చేస్తున్న వారిని నిలువరించకపోతే ప్రమాదకరం. ప్రతిభ లేకుండానే ఒకటి రెండు నెలలు కంప్యూటర్ కోర్సులునేర్చుకుని, నేర్చుకోకపోయినా సర్టిఫికెట్లు సంపాదించి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల

సుంకవల్లి సత్తిరాజు



పేరుతో, అరకొర జీతాలతో జీవితాలను నెట్టుకొస్తున్న వారి జీవితాలను స్పృశించాలి. ప్రతిభఉన్నా లేకపోయినా అందరిదీ ఒకటే దారి. ప్రతిభ గల వారిని కుల, మతాలకతీతంగా ప్రోత్సహించాలి. ప్రతిభకు పట్టాభిషేకం జరగాలి. పదవ తరగతి నుండి ప్రతిభనుప్రామాణికంగా తీసుకోవాలి. సత్ప్రవర్తనను కూడా ఉద్యోగాలకు అర్హతగా భావించాలి. విద్యార్థి నడవడికను అంచనా వేయాలి. చదువుతోపాటు పదవ తరగతి నుండి తర్వాతి స్థాయిల్లో ప్రతిభతోపాటు ప్రవర్తన ఆధారంగా కూడా ఉద్యోగ నియామకాలు జరగాలి. ఇలా జరిగినప్పుడే చిన్నతనం నుండి వినయం, వివేకం, సంస్కారం వంటి గుణాలు అలవడతాయి. ఆధునిక ప్రపంచంలో ఇంకా నిరక్షరాస్యత తాండవించడం దురదృష్టకరం. 'యునెస్కో 'వారి గణాంకాల ప్రకారం ఇప్పటికీ పలు దేశాల్లో చాలామంది నిరక్షరాస్యులుగా మిగలడం బాధాకరం. నిరక్షరాస్యత వలన కలిగే అనర్థాలను తెలియచెప్పి, ప్రజలను చైతన్యపరచడం ద్వారా అక్షరాస్యత శాతం పెంచడానికి యునెస్కో ప్రయత్నిస్తున్నది. కొవిడ్ మహమ్మారి వలన ఉత్పన్నమైన పరిస్థితులవలన విద్యారంగం సుమారు రెండు సంవత్సరాలు అతలాకుతలమైపోయింది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో విద్యారంగాన్ని డిజిటలైజ్ చేసి 'ఇ-లెర్నింగ్‌ను ప్రోత్సహించాలనే ఆలోచన కలిగింది. కొవిడ్ నేర్పిన పాఠాల వలన విద్యారంగంలో పెను మార్పులకు ఒక ముందడుగు పడిందనే చెప్పాలి. పేదలే అధికంగా ఉన్న ప్రపంచంలో ఐరాస లిటరసీ ఇన్ డిజిటల్ వరల్డ్ ఆకాంక్ష ఏమేరకు సహకరిస్తుందో వేచిచూడాలి. ఏదిఏమైనప్పటికీ అక్షరాస్యతా శాతాన్ని పెంచడానికి లింగ, వయోబేధం లేకుండా ప్రతీ ఒక్కరూ అక్షరబాట పట్టాలి. కొన్ని దశాబ్దాల క్రితం వరకు అక్షరాస్యత చాలా మందికి అందని ద్రాక్షలా అగుపించేది. ప్రభుత్వ విద్యాలయాలుఅందుబాటులో ఉన్నా చాలా మంది చదువు పట్ల శ్రద్ధ చూపేవారు కాదు. వ్యవసాయం, చేతివృత్తుల్లో స్థిరపడి కుటుంబాలకు ఆదాయం సమకూర్చే నాటికాలం నాటిపరిస్థితులు నేటికాలంలో లేవు. వర్తమానంలో వ్యవసాయంపట్ల శ్రద్ధచూపే పరిస్థితులు లేవు. అందరూ ఉద్యోగాల కోసం ఎగబడుతున్నారు. దీనికారణంగా అందరికీ ఉద్యోగాలు దొరకడంలేదు. వ్యవసాయం చేయడం, కూలి పనులు చేయడం నామోషీగా మారింది. పల్లెల్లో పనిచేయడానికి ఇష్టపడని యువత అనేక పనులను పట్టణాల్లో చేయడానికి మక్కువ చూపుతున్నారు. 'ఉద్యోగం' అనే పదం అత్యంత ఇష్టదాయకంగా మారింది. అరకొర ఆదాయమైనా ఇష్టపడుతున్నారు. కానీ గ్రామీణ ప్రాంతాల్లో ఉండడానికి ఇష్టపడడం లేదు. సాఫ్ట్‌వేర్ రంగం యువత ఊహలకు ఊతమిస్తున్నది. చదువులకు, చేసే కొలువలకు సంబంధం లేదు. ప్రతిభకు కొలమానంఏమిటో అర్థం కావడం లేదు. ఇబ్బడిముబ్బడిగా సాఫ్ట్‌వేర్ కంపెనీలు అవతరిస్తున్నాయి. అవి ఎంతకాలం మనుగడ సాగిస్తాయో తెలియక అమాయక యువత తికమకపడుతున్నది. గత కొంతకాలం వరకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు ఎంతో గౌరవం ఉండేది. ఈ రంగంపట్ల మక్కువ చూపిన జనం నెమ్మదిగా తమ ధోరణి మార్చుకోకతప్పదు. ఏ వృత్తిలో ఉన్నా అందులో గౌరవంగా మనగలగడం నేర్చుకోవాలి. నాణ్యమైన చదువులు నేర్చుకోవాలి. చదువుకు తగ్గ కొలువులు సంపాదించాలి. గ్రామీణ జీవనంపట్ల మక్కువ చూపాలి. కాలుష్యానికి మూల కారణమవుతున్న నగరాల్లో జనసాంద్రత తగ్గించాలి. నగరాలకు వలసలుతగ్గాలి. పల్లెల్లో ఆర్థికవ్యవస్థలను రూపొందించి నగరాలపై ఒత్తిడి తగ్గించాలి. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్య, ఆరోగ్యసదుపాయాలు పెరగాలి. పట్టణ ప్రాంత విద్యార్థులతో సమానంగా పల్లె ప్రాంత విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్యలభించాలి. ప్రస్తుతం మనదేశంలో కూడా ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా అందరికీ విద్యావకాశాలు లభిస్తున్నాయి. అయినప్పటికీ కొంత మంది నిర్లక్ష్యం, నిర్లిప్తత కారణంగా విద్యకు దూరంగా ఉంటున్న బాలలను గుర్తించి, పాఠశాలలకు పంపించాలి. కొన్ని దేశాల్లో స్త్రీలకు చదువుకునే స్వేచ్ఛ లేదు. మరికొన్ని దేశాల్లో కుటుంబాల ఆర్థికస్తోమత సరిగాలేక, చదువుకునే అవకాశాలు మృగ్యమైపోతున్నాయి. బాలకార్మికులుగా, వీధిబాలల్లా మిగిలిపోతున్నారు. ఒకవైపు ఇలాంటిపరిస్థితులు తాండవిస్తుంటే మరొకవైపు నాణ్యతలేని విద్యలవలన ఉద్యోగవకాశాలు సన్నగిల్లుతున్నాయి. ప్రతిభ ఉద్యోగ భద్రతకు మూలం. భవిష్యత్తులో అన్ని రంగాలు ప్రైవేటీకరణవైపు మళ్లేసూచనలు కనిపిస్తాయి. సమీప భవిష్యత్తులో ప్రతిభదే అగ్రస్థానం. ఇప్పటినుంచే మనం ఇందుకు సంసిద్ధులం కావాలి. నాణ్యతలేని చదువుల

17-3pg5.qxd:17-3pg5.qxd 1/1/02 6:03 AM Page 1



# సిఏఏ వల్ల ప్రయోజనాలనేకం

## ముస్లింలకు భయాలు అనవసరం

సిఎఎ అనేది పొరుగుదేశాల నుంచి హింసించబడుతున్న హిందువుల కోసం ఉద్దేశించబడింది. భారతీయ ముస్లింలు దాని గురించి భయపడాల్సిన అవసరం లేదు. సిఎఎ అనేది పొరుగు దేశాలలో మతపరమైన వివక్షను ఎదుర్కొంటున్న హిందువులకు సురక్షితమైన స్వర్గధామాన్ని అందించడానికి భారత ప్రభుత్వం తీసుకున్న ఒక అవసరమైన చర్య. వారి మాతృభూమిలో ఆశ్రయం పొందేందుకు వారికి అవకాశం కల్పించడం దీని లక్ష్యం. మరోవైపు, భారతీయ ముస్లింలు సిఎఎకి భయపడాల్సిన అవసరంలేదు. ఎందుకంటే ఇది భారతదేశంలోని ఏదైనా నిర్దిష్ట మతం లేదా సమాజాన్ని లక్ష్యంగా చేసుకోదు. వారి మత విశ్వాసాల ఆధారంగా హింసను ఎదుర్కొన్న వారికి పౌరసత్వం ఇవ్వడం, వారు గౌరవంగా, భద్రతతో జీవించగలరని నిర్ధారించడం చట్టం యొక్క ప్రాథమిక లక్ష్యం. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి పొరుగు దేశాలలో హిందువులు ఎదుర్కొంటున్న మతపరమైన వివక్ష వారి భారతదేశ వలసకు ముఖ్యమైన కారణం.

సిఎఎ ఈ వాస్తవాన్ని అంగీకరిస్తుంది, వారి హిందూ విశ్వాసం కార ణంగా హింసను అనుభవించిన వారికి పౌరసత్వానికి మార్గాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. అలా చేయడంద్వారా, ఈ వ్యక్తుల హక్కులు, శ్రేయస్సును రక్షించాల్సిన అవసరాన్ని ఇది గుర్తిస్తుంది. వారు స్వదేశంగా పిలవగలిగే భారతదేశంలో ఓదార్పు, భద్రతను కనుగొనడానికి వీలు కల్పిస్తుంది. ఉదాహరణకు, పాకిస్థాన్‌లో హిందువుల పట్ల మతపరమైన వివక్షత వలన బలవంతపు మతమార్పి డులు, హింసించడం, విద్య, ఉపాధి అవకాశాలను పరిమితం చేయడం వంటి అనేక రకాలైన హింసకు దారితీసింది. అటువంటి కష్టాలను ఎదుర్కొన్న హిందూవ్యక్తులకు భారతదేశంలో ఆశ్రయం, పౌరసత్వం పొందేందుకు సిఎఎ అవకాశం కల్పిస్తుంది. ఇక్కడ వారు వివక్ష లేదా హింసకు భయపడ కుండా తమ విశ్వాసాన్ని స్వేచ్ఛగా ఆచరించవచ్చు. ఇది వారి సాంస్కృతిక, మతపరమైన గుర్తింపును కాపాడడమే కాకుండా అట్టడుగు వర్గాల హక్కులు, శ్రేయస్సును పరిరక్షించడంలో భారతదేశం యొక్క నిబద్ధతను బలపరుస్తుంది. ఏదిఏమైనప్పటికీ, పౌరసత్వ సవరణ చట్టం ముందు అమలులో ఉన్న హక్కులను అతిక్రమించదని గమనించడం ముఖ్యం. అంతేకాకుండా సిఎఎ ఏ విధంగాను భారతీయ పౌరుల చట్టపరమైన, ప్రజాస్వామ్య లేదా లౌకిక హక్కులను అణగదొక్కడానికి ప్రయత్నించదని నొక్కి చెప్పడం చాలా ముఖ్యం. పౌరసత్వ సవరణ చట్టం ద్వారా ఏ దేశం నుండి అయినా విదేశీ పౌరులు భారతీయ పౌరసత్వాన్ని పొందేందుకు సంబంధించిన ప్రస్తుత ఫ్రేమ్‌వర్క్‌లో ఎటువంటి మార్పు ఉండదు, దాని అసలు రూపంలోనే కొనసాగుతుంది.

ప్రపంచ రాజకీయ భౌగోళిక శాస్త్రం, పొరుగు దేశాల జనాభా కూర్పు, ఈ చుట్టుపక్కల వర్గీకృత దేశాలలోని వర్గీకృత వర్గాలకు చెందిన వ్యక్తుల పరిస్థితి లేదా ఉనికి, దైవపరిపాలనా పాలనల పనితీరు వంటి సమగ్ర కారకాలను పరిగణలోకి తీసుకుంటే, పైన పేర్కొన్న కమ్యూనిటీల కోసం ఆశ్రయం పొందేందుకు భారతదేశం మాత్రమే సహేతుకమైన, సహజంగా ఆచరణీయమైన గమ్య స్థానంగా ఉద్భవించింది అని స్పష్టంగా కనిపిస్తుంది. సిఎఎ వేధింపులకు గురైనవారిని చేర్చడం, ఆశ్రయం కల్పించడంపై ఎక్కువ దృష్టి పెడుతుంది. ముస్లింలతో సహా ఇప్పటికే ఉన్న కమ్యూనిటీల హక్కులను రక్షించే చట్టాలు, నిబంధనలను భర్తీ చేయదు. రాజ్యాంగం ముస్లింలను ప్రత్యేక పౌరులుగా పరిగణిస్తున్నంత కాలం వారి ప్రాథమిక హక్కులను ఏ కొత్త చట్టం ఉల్లంఘించదు.

**-అల్తాఫ్ మీర్, పిహెచ్‌డి, జామియా మిలియా ఇస్లామియా**



## దేశ ప్రజలకు ప్రధాని మోడీ లేఖ

**న్యూఢిల్లీ, మార్చి 16:** దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోడీ శనివారం లేఖ రాశారు. అందులో ప్రధానంగా విక్షిత్ భారత్ గురించి ఆయన ప్రస్తావించారు. భారతదేశ భవిష్యతును 'విక్షిత్ భారత్' (అభివృద్ధిచెందిన భారతదేశం)గా పునర్నిర్మించడంలో పౌరులు చురుగ్గా పాల్గొనాలని మోడీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యం గొప్పతనాన్ని ఆయన ప్రస్తావించారు. ప్రగతిశీల దేశం కోసం పౌరుల మద్దతు ఎంత ముఖ్యమో ఆయన గుర్తు చేశారు.

'ప్రభుత్వ విధానపర నిర్ణయాల్లో పౌరులు తమ ఆలోచనలు, సూచనలు పంచుకోవాలి. అభివృద్ధి చెందిన భారత్ సంకల్పాన్ని నెరవేర్చడానికి ప్రజలు ముందుకురావాలి. గడిచిన 10 యేళ్లలో బిజెపి సర్కార్ ఎన్నో అభివృద్ధి పథకాలను చేపట్టింది. ఎన్నో మైలురాళ్లను చేరుకుంది. నిరుపేదలు, రైతులు, యువత, మహిళల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. తద్వారా ఆయా వర్గాల ప్రజల్లో గణనీయమైన మార్పులు వచ్చాయి. దేశ ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పుడూ వమ్ముచేయను. సంస్కృతీ సంప్రదాయాలు కాపాడుతూ అభివృద్ధి పథంలో పయనిస్తున్నాం. జిఎస్టీ అమలు, ట్రిపుల్ తలాక్ వ్యతిరేక చట్టాలు, ఆర్టికల్ 270 రద్దు, నారీ శక్తి బంధన్ వంటి అనేక చట్టాలు తీసుకొచ్చాం. తద్వారా మహిళల సాధికారితకు పెద్దపీట వేశాం. ఉగ్రవాదం. నక్సలిజాన్ని తగ్గించగలిగాం' అని మోడీఆ లేఖలో పేర్కొన్నారు.

## జమ్ము-కాశ్మీర్‌కు లోక్‌సభ మాత్రమే

### అసెంబ్లీ ఎన్నికలు సెప్టెంబర్ 30లోగా జరుపుతాం: సిఇసి

**శ్రీనగర్, మార్చి 16:** దేశంలోని ఇతర రాష్ట్రాలకు భిన్నంగా జమ్ముకాశ్మీర్‌లోపరిస్థితులు ఉన్నందున లోక్‌సభ, అసెంబ్లీకి ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించబోమని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రపతిపాలనలో జమ్ముకాశ్మీర్‌లో ఆరేళ్లుగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించలేదు. అయితే సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఈ ఏడాది సెప్టెంబరు 30వ తేదీలోపు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తామని సిఇసి రాజీవ్‌కుమార్‌చెప్పారు. ప్రస్తుతం జమ్ముకాశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికలు ఐదుదశల్లో జరుగుతాయన్నారు. ఏప్రిల్ 19, ఏప్రిల్ 26, మే ఏడు, మే 13, మే 20 తేదీల్లో ఐదు విడతల పోలింగ్ జరుగుతుందన్నారు. అసెంబ్లీతో కూడిన కేంద్రపాలితప్రాంతంగా ఉన్న జమ్ముకాశ్మీర్‌లో ఐదు లోక్‌సభ స్థానాలు, లడఖ్‌లో ఒక ఎంపి స్థానం ఉన్నాయి.



దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు ఏడు విడతలుగాజరగనున్నాయి. ఏప్రిల్ 19న ప్రారంభం అయి జూన్ ఒకటవ తేదీతో ముగుస్తాయి. కాగా జమ్ముకాశ్మీర్‌లోని ఐదు స్థానాలను ఐదు విడతలపోలింగ్‌లో చేర్చి సమస్యాత్మకం కాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు ఎన్నికల కమిషనర్ వివరించారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్‌కు బెయిల్

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శనివారం నాడు బెయిల్ ఇచ్చింది. ఎనిమిదిసార్లు నోటీసులు ఇచ్చినా విచారణకు రాకపోవడంతో ఇడి అధికారులు కోర్టును ఆశ్రయించడం తెలిసిందే. దీంతో రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీవాల్‌కు సమన్లు జారీచేసి శనివారం నాడు కోర్టులో విచారణకు హాజరు కావాలని కోరింది. కోర్టు ఆదేశాల మేరకు కేజ్రీవాల్ శనివారం ఉదయం 11 గంటల సమయంలో రౌస్ అవెన్యూ కోర్టులో హాజరయ్యారు. అనంతరం ఈ కేసును విచారించిన న్యాయమూర్తి కేజ్రీవాల్‌కు 15 వేల రూపాయల బెయిల్ బాండ్, లక్ష రూపాయల పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేసింది. అనంతరం కేజ్రీవాల్ న్యాయమూర్తి అనుమతితో కోర్టు నుంచి వెళ్లిపోయారు. కాగా కేజ్రీవాల్‌పై ఇడి తరపు న్యాయవాదులు తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఈ కేసులో నిందితులుగా వున్న ఆప్ నేతలతో కేజ్రీవాల్ ఇప్పటికీ టచ్‌లోనే వున్నారని, ఢిల్లీ మద్యం పాలసీలో జరిగిన కుంభకోణం విషయం అంతా ఆయనకు తెలిసే జరిగిందని వారు వాదించారు.

# ఏ దశలో ఎక్కడెక్కడ పోలింగ్!



## మొదటి రెండు విడతల్లో 34 రాష్ట్రాలు

**న్యూఢిల్లీ, మార్చి 16:** మొదటి విడత లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 21 రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లోని 102 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతుంది. ఏప్రిల్ 19వ తేదీ జరిగే పోలింగ్ తర్వాత ఫలితాలు మాత్రం జూన్ నాల్గవ తేదీనే విడుదలవుతాయి. ఎన్నికల్లో కండబలం, సొమ్ముల ప్రభావం, తప్పుడుప్రచారం,ఎన్నికల నైతిక నియమావళి ఉల్లంఘన వంటి వాటిపై కఠిన చర్యలుంటాయి. మొట్టమొదటిసారిగా 85 ఏళ్లకుపైబడిన వారికి 45శాతం వైకల్యం ఉన్నవారు ఇంటినుంచే ఓటుహక్కు వినియోగించుకోవచ్చు. 2019 ఎన్నికల్లో బిజెపికి 303 స్థానాలు గెలచుకుంది. కాంగ్రెస్ పార్టీకేవలం 52 స్థానాలతోనే సరిపెట్టుకుంది. మొత్తం ఏడుదశల్లోను పోలింగ్ జరిగే రాష్ట్రాలు మూడున్నాయి. అవి ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, బీహార్ రాష్ట్రాలని ఎన్నికల సంఘం ప్రకటించింది. రెండో విడతలో 13 రాష్ట్రాల్లోని 89 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ ఏప్రిల్ 26వ తేదీ జరుగుతుంది. ఫలితాలు మాత్రం ఒకేరోజు అంటే జూన్ నాల్గవ తేదీ వెల్లడవుతాయి. గత ఎన్నికల్లో ఈరాష్ట్రాల్లో 67శాతానికిపైగా పోలింగ్ జరిగింది. సుమారు 61.5 కోట్లమంది దేశవ్యాప్తంగా ఓటుహక్కు వినియోగించుకున్నారు.

**నాలుగో విడతలో 96 నియోజకవర్గాలకు పోలింగ్**

లోక్‌సభకు జరిగే ఏడుదశల పోలింగ్‌లో నాలుగోదశకు పది రాష్ట్రాల్లోని 96 నియోజకవర్గాలను కేటాయించారు. యధావిధిగా ఓట్లలెక్కింపు జూన్ 4వ తేదీయే జరుగుతుంది. ఏడుదశల పోలింగ్ జూన్ ఒకటవ తేదీతో ముగుస్తుంది. మే 13వ తేదీ జరిగే నాలుగోదశలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్‌లోని కొన్ని ప్రాంతాలు, జార్ఖండ్, మహారాష్ట్ర,మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలుంటాయి. జమ్ముకాశ్మీర్‌లో ఉన్న ఐదు స్థానాల్లో ఒకస్థానానికి నాలుగోదశలో పోలింగ్ జరుగుతుంది. నాలుగో దశకు గజిట్ నోటిఫికేషన్ ఏప్రిల్ 18వ తేదీ విడుదలవుతుంది. నామినేషన్ల స్వీకరణ 25వ తేదీనుంచి ప్రారంభం అవుతుంది. పరిశీలన ఏప్రిల్ 26వ తేదీ, ఉపసంహారణకు ఏప్రిల్ 29వ తేదీ ఉంటుంది. మే 13వ తేదీ పోలింగ్ జరుగుతుంది. ఓట్లలెక్కింపు జూన్ 4వ తేదీ జరుగుతుండగా మొత్తం ఎన్నికల ప్రక్రియ జూన్ ఆరవతేదీ ముగుస్తుంది. ఇదేదశలో ఆంధ్రప్రదేశ్‌లోని 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకేదశలో పోలింగ్ ముగుస్తుంది. ఒడిశాకు మాత్రం మొదటి విడతపోలింగ్ 13వ తేదీ జరుగుతుంది.

**ఐదారు దశల్లో మొత్తం 17 రాష్ట్రాల్లో పోలింగ్**

దేశంలో ఏడు విడతలుగా జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఐదో దశకు ఎనిమిది రాష్ట్రాలపరిధిలోని 49 నియోజకవర్గాలకు పోలింగ్ జరుగుతుంది. కొన్ని కేంద్రపాలిత ప్రాంతాల్లోకూడా పోలింగ్ జరుగుతుంది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, జర్ఖాండ్, కేంద్రపాలితప్రాంతం లడక్‌లో ఈ పోలింగ్ ఝురుగుతుంది.మే 3వ తేదీ నామినేషన్లకు చివరితేదీగా ఉంటుంది. ఇక ఆరో విడతలోజరిగే ఎన్నికల్లో ఢిల్లీ, హర్యానా రాష్ట్రాల నియోజకవర్గాలుంటాయి. మే 25వ తేదీ జరిగే ఆరో విడతలో ఢిల్లీలోని ఏడుస్థానాలు, హర్యానాలోని పది స్థానాలు పోలింగ్‌కు వెళతాయి. ఈరెండు రాష్ట్రాలతోపాటు మొత్తం ఏడురాష్ట్రాలు మే 25వ తేదీపోలింగ్‌కు వస్తున్నాయి. ఉత్తరప్రదేశ్, బెంగాల్, బీహార్‌రాష్ట్రాలు కూడా ఉన్నాయి. ఆరోదశలో బీహార్‌లో 40 స్థానాలు, ఉత్తరప్రదేశ్‌లో 14, బెంగాల్‌లో ఎనిమిది స్థానాలు పోలింగ్‌కువస్తున్నాయి. ఒడిశాలో ఆరు, జార్ఖండ్‌లో నాలుగు సీట్లకు కూడా ఈ దశలోనే పోలింగ్ జరుగుతుంది. ఈరాష్ట్రాలకు మే 13నుంచి జరిగే పోలింగ్ నాలుగుదశల్లోను కొనసాగుతుంది. గత ఎన్నికల్లో ఢిల్లీ, హర్యానాల్లో బిజెపి క్లీన్‌స్వీప్‌చేసింది. ఇండియా కూటమి పార్టీలు కాంగ్రెస్, ఆప్ పార్టీలు ఈ ఎన్నికల్లో సీట్ల వాటాలు కేటాయింపుచేసుని సమిష్టిగా పోరాడుతున్నాయి. ఢిల్లీలో ఆప్ నాలుగు, హర్యానాలో ఒకటి, కాంగ్రెస్ ఇతర స్థానాలకు పోటీలో ఉన్నాయి. నామినేషన్లకు చివరి తేదీ మే ఆరుకాగా మే 9వ తేదీ ఉపసంహారణకు గడువు ఇచ్చారు. అన్ని స్థానాలకు లెక్కింపు జూన్4వ తేదీనే ఉంటుంది.

సార్వత్రిక ఎన్నికలకు ఏడోదశలో మొత్తం 57 నియోజకవర్గాలకు పోలింగ్ జరుగుతుంది. జూన్ ఒకటవ తేదీ చివరిదశ పోలింగ్ జరుగుతుంటే నాల్గవ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుంది. ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లోని 59 స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. యధావిధిగా జూన్ ఒకటవ తేదీనే ఓట్లలెక్కింపుజరుగుతంది. ఈ మూడు రాష్ట్రాల్లోని లోక్‌సభ నియోజకవర్గాలు అన్ని దశల్లోను పోలింగ్‌కు వస్తున్నాయి.



## 'పిఎం సూర్యఘర్' నెలలోనే కోటి దాటిన రిజిస్ట్రేషన్లు

**న్యూఢిల్లీ, మార్చి 16:** సౌరవిద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించి, పౌరులపై కరెంట్ ఛార్జీల భారం తగ్గించేలా పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకానికి కేంద్రం ఇటీవల శ్రీకారంచుట్టింది. దీని ద్వారా కోటి ఇళ్లకు ఉచిత విద్యుత్ అందచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం కోసం నమోదు చేసుకున్న కుటుంబాల సంఖ్య ఇప్పటికే కోటి దాటిందని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వెల్లడించారు. ఒక నెలలోనే ఈ స్థాయి స్పందన లభించిందని, ఇదొక అద్భుతమైన వార్త అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. సూర్యఘర్ పథకానికి దేశవ్యాప్తంగా రిజిస్ట్రేషన్లు వెల్లువెత్తుతున్నాయి. అస్సాం, బీహార్, గుజరాత్, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్‌లలో 5 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి అని ప్రధాని మోడీ చెప్పారు. ఈ పథకం విద్యుత్ ఉత్పత్తితో పాటు కరెంట్ బిల్లులు గణనీయంగా తగ్గుముఖం పట్టేందుకు దోహదపడుతుంది. ఇటువంటి పర్యావరణహిత చర్యలు భూగ్రహంపై జీవన పరిస్థితులు మరింత మెరుగయ్యేందుకు తోడ్పడతాయి అని తెలిపారు. ఇంతవరకు నమోదు చేసుకోనివారు ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ఏడుదశల్లోనూ ఖాళీ అయిన అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు

### ఏడు రాష్ట్రాల్లో 26 స్థానాలకు బైపోల్




**న్యూఢిల్లీ, మార్చి 16:** సార్వత్రిక ఎన్నికలతోపాటే దేశవ్యాప్తంగా కొన్ని రాష్ట్రాల్లో ఖాళీ అయిన 26 అసెంబ్లీ స్థానాలకు కూడా ఎన్నికల సంఘం ఉప ఎన్నికలు నిర్వహిస్తోంది. తెలంగాణలోని కంటోన్మెంట్ స్థానానికి మే 13వ తేదీ ఎన్నిక జరుగుతుంది. మొత్తం ఏడుదశల్లోను ఈ రాష్ట్రాల్లోని అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయి. బీహార్‌లోని ఎస్సీ అగియాన్, గుజరాత్‌లోని విజాపూర్; ఖంభాట్, వాఘోడియా, మనవదర్, పోర్బందర్‌స్థానాలు, హర్యానాలోని కర్నాల్, జార్ఖండ్‌లోని గండే, మహారాష్ట్రలోని అకోలా వెస్ట్, త్రిపురలో రామ్‌నగర్,ఉత్తరప్రదేశ్‌లోని దాద్రౌల్, లక్నో ఈస్ట్, జైన్సారి, ఎస్టీస్థానం దుధి, పశ్చిమబెంగాల్‌లోని భగవాన్‌గోలా, బారానగర్, తెలంగాణలోని సికింద్రాబాద్ కంటోన్మెంట్, హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాల, లాహౌల్, స్పిటి ఎస్టీస్థానాలు, సుజన్‌పూర్, బర్సార్, గాగ్రెత్, కుట్లేహార్, రాజస్థాన్‌లోని బాగిడోనా ఎస్టీస్థానం, కర్ణాటకలోని ఎస్టీ షోరాపూర్; తమిలనాడులోని విలవన్‌కోడ్ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయి.

ఇక లోక్‌సభతోపాటే ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఆరుణాచల్‌ప్రదేశ్,సిక్కింగ్‌లకు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. ఒడిశాలో నాలుగుదశల్లోను, అరుణాచల్, సిక్కింలలో ఒకేదశలోపోలింగ్ నిర్వహిస్తున్నారు. ఒడిశాలో మొత్తం 147 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఇక్కడ మే 13, 20, 25,జూన్ ఒకటవ తేదీ ఎన్నికలు జరుగుతాయి. 60 స్థానాలున్న అరుణాచల్‌ప్రదేశ్‌లో ఏప్రిల్ 19న ఒకేదశలో జరుగుతుంది. బిజెపి నేషనల్ పీపుల్స్ పార్టీ, స్వతంత్రుడితో కూడిన ఎన్డీయే కూటమి పాలనసాగుతోంది. సిక్కింలో మొత్తం 32అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈరాష్ట్రంలోనూ ఏప్రిల్ 19న ఒకేదశలో ఎన్నికలు జరుగుతాయి. బిజెపి, సిక్కింక్రాంతికారి మోర్చాలతో ఎన్డీయే కూటమి అధికారంలో ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని 175 అసెంబ్లీస్థానాలు, 25 లోక్‌సభ స్థానాలకు ఒకదశలో అంటే మే 13వ తేదీ ఎన్నికలు జరుగుతున్నాయి.

## చెప్పిందే చెప్పే చెత్త రికార్డు మీది

### పాక్‌ను ఎండగట్టిన భారత్

**న్యూఢిల్లీ, మార్చి 16:** అంతర్జాతీయ వేదికగా దాయాదిదేశం పాకిస్థాన్ తీరును భారత్ ఎండ గట్టింది. చెప్పిందే చెప్పే చెత్త రికార్డు ఆ దేశం సొంతమని విసుగు ప్రదర్శించింది. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో అయోధ్య రామాలయం, సిఎఎ గురించి ఆ దేశ రాయబారి లేవనెత్తిన నేపథ్యంలో ఈ స్పందన వచ్చింది. యూఎన్‌జిఎలో జరిగిన ప్లీనరీ సమావేశంలో పాకిస్తాన్ అంబాసిడర్ మునిర్ అక్రమ్ మాట్లాడుతూ అయోధ్యలో రామమందిర ప్రాణ ప్రతిష్ట, ఇటీవల అమల్లోకి వచ్చిన పౌరసత్వ సవరణ చట్టం గురించి ప్రస్తావించారు. దీనిపై ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ స్పందించారు.

'నా దేశానికి సంబంధించిన విషయాలపై ఈ ప్రతినిధి బృందం సంకుచిత, తపుదోవ పట్టించే దృక్ప థాన్ని కలిగి ఉండటం దురదృష్టకరం. అలాగే ఈ జనరల్ అసెంబ్లీ అంతర్జాతీయ స్థాయి కలిగిన లోతైన అంశాల గురించి పరిగణిస్తుంటే మీ దగ్గర నుంచి భిన్నమైన వైఖరి కనిపిస్తోంది. ఎప్పుడూ చెప్పిందే చెప్పే చెత్త రికార్డు కలిగిన ఆ దేశ ప్రతినిధి బృందం ప్రపంచం పురోగమిస్తున్న తరుణంలో స్తబ్దుగా ఉండటం విచారకరం అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఈ యేడాది జనరిలో అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవం జరిగింది. మరోవైపు రెండు రోజుల క్రితం సిఎఎ విధివిధానాలపై కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేసింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్తాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం మన పౌరసత్వాన్ని ఇచ్చేందుకు వీలుగా కేంద్రం సిఎఎ 2019ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే కొద్దిరోజుల క్రితంకూడా ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిలో జమ్మూకశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన దాయాదికి మనదేశం గట్టిగా బుద్ధి చెప్పింది. ఉగ్రదాడులతో పారిన రక్తంతో వారి చేతులు తడిసిపోయాయని న్యూఢిల్లీ మండి పడింది. తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునే హక్కు వారికి లేదని మరోసారి గట్టిగా హెచ్చరించిన సంగతి తెలిసిందే.

## ఎన్నికల బాండ్లపై ఏడుపెందుకు? లెక్కలు చూడండి..

### విపక్షాలకు అమిత్‌షా కౌంటర్

**న్యూఢిల్లీ, మార్చి 16:** రాజకీయాల్లో నల్లధన ప్రభావాన్ని అరికట్టేందుకే ఎన్నికల బాండ్ల పథకాన్ని తీసుకొచ్చామని కేంద్ర హోమంత్రి అమిత్‌షా వెల్లడించారు. దీనిపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తాము పూర్తిగా గౌరవిస్తామన్నారు. అయితే దీన్ని రద్దుచేయడానికి బదులుగా మెరుగుపరిచే అవకాశమిస్తే బాగుండేదని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇండియాటుడే నిర్వహించిన కాంక్లేవ్‌లో మాట్లాడుతూ షా ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల బాండ్ల పథకం ఓ కుంభకోణం అంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణలకు హోమంత్రి గట్టిగా బదులిచ్చారు. ఈ పథకంలో మా పార్టీ లబ్ధి పొందిందని కొందరు ఆరోపణలు చేస్తున్నారు. మొత్తం రూ.20వేల కోట్ల ఎన్నికల బాండ్లలో బిజెపికి దాదాపు రూ.6 వేల కోట్లు వచ్చాయి. మరి మిగతా నిధులన్నీ ఎక్కడికి వెళ్లాయి? టిఎంసికి రూ.1600 కోట్లు, కాంగ్రెస్‌కు రూ.1400కోట్లు, ఇలా మిగతా పార్టీలకు కూడా అందాయి. పార్లమెంట్‌లో 303 మంది ఎంపీలున్న మా పార్టీకి రూ.6 వేల కోట్లు వస్తే 242మంది ఎంపీలున్న విపక్షాలకు రూ.14వేల కోట్లు దక్కాయి. మరి ఈ ఏడుపు ఎందుకు? బాండ్లపై ఒకసారి లెక్కలన్నీ తేలితే ప్రతిపక్షాలు ప్రజలకు ముఖం చూపించలేవు అని అమిత్ షా మండిపడ్డారు. ఎన్నికల బాండ్ల రద్దుతో రాజకీయాల్లోకి మళ్లీ నల్లధన ప్రవాహం మొదలయ్యే అవకాశముందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బాండ్లతో నగదు నేరుగా దాతల ఖాతాల్లో నుంచి పార్టీల బ్యాంకు ఖాతాలకు చేరింది. ఇందులో ఎలాంటి రహస్య సమాచారం లేదు. కాంగ్రెస్ తమ విరాళాలను నగదు రూపంలో తీసుకోవాలని అనుకుంటోంది. ఎందుకంటే ఎవరైనా వారికి రూ.1100 ఇస్తే అందులో నుంచి రూ.100 పార్టీకి జమచేసి మిగతా రూ.1000ని నాయకులు జేబుల్లో వేసుకుంటారు.

గత కొన్నేళ్లుగా ఆ పార్టీలో ఇదే జరుగుతోందిఅని షా దుయ్యబట్టారు. ఈ సంద ర్భంగా జమిలి ఎన్నికల అంశాన్ని ప్రస్తావిం చారు. దేశంలో పలుమార్లు వివిధ ఎన్నికలు జరగడం వల్ల పోలింగ్‌పై భారీగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇక కోడ్ అమలుతో అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతోంది. వీటికి ఒకే దేశం, ఒకే ఎన్నికనే సరైన పరిష్కారం. ఇది అమల్లోకి వస్తే అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుంది అని కేంద్ర మంత్రి వెల్లడించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 370కి పైగా సీట్లలో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# కేట్ మిడిల్టన్ అదృశ్యం వేళ..

## బ్రిటన్ యువరాజు విలియం సంబంధంపై మళ్లీ కథనాలు



**లండన్, మార్చి 16:** బ్రిటన్ యువరాజు విలియం సతీమణి, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ కొద్దిరోజులుగా బాహ్య ప్రపంచంలో కనిపించడం లేదు. దాంతో ఆమె చుట్టూ ఎన్నో కథనాలు వినిపిస్తున్నాయి. ఇటీవల కెన్సింగ్టన్ ప్యాలెస్ విడుదల చేసిన ఎడిటెడ్ ఫొటోతో ఆ ఊహాగానాలు మరింత తీవ్రమయ్యాయి. ఈ క్రమంలో విలియం వివాహేతర సంబంధంపై కథనాలు వైరల్‌గా మారాయి. తాజా కథనాల్లో వినిపిస్తోన్న పేరు సారా రోజ్ హాంబ్రరీ. బ్రిటన్ రాజవర్గాలతో అత్యంత సన్నిహిత సంబంధాలున్న కుటుంబంలో ఆమె జన్మించారు. దాంతో ఆమెకు విలియం, కేట్‌తో సాన్నిహిత్యం ఉంది. చేరువలోనే వారి నివాసాలు కూడా ఉంటాయని మీడియా కథనాలు వెల్లడించాయి. విలియం, సారా మధ్య అఫైర్ ఉందని తొలిసారి 2019లో వదంతులొచ్చాయి.

తాజాగా ఒక టాక్‌షోలో కమెడియన్ స్టీఫెన్ కోల్బర్ట్ చేసిన జోక్‌తో వారి బంధం మరోసారి చర్చకు దారితీసింది. 'కేట్' అదృశ్యంతో ఈ రాజ్యం అల్లకల్లోలమవుతోంది. కొందరు నెట్‌జన్లు ఇందుకు విలియం అఫైర్ కారణమని భావిస్తున్నారు.

ఆ మహిళ ఎవరో మీ అందరికీ తెలుసను కుంటున్నాను' అంటూ గతంలో వచ్చిన వార్తలను స్టీఫెన్ కోల్బర్ట్ ప్రస్తావించారు. అనారోగ్యం వల్ల కేట్ శస్త్రచికిత్స చేయించుకున్నారని ప్రిన్స్ అండ్ ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కార్యాలయం జనవరిలో వెల్లడించింది. ఈ తర్వాత నుంచి ఆమె బాహ్య ప్రపంచానికి కనిపించకపోవడంతో అనేక వదంతులు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే బ్రిటన్‌లో మాతీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కెన్సింగ్టన్ ప్యాలెస్ ఓ ఫొటో విడుదల చేసింది. అది గందరగోళానికి దారితీసిన సంగతి తెలిసిందే.



## కెనడాలో భారత సంతతి కుటుంబం అనుమానాస్పద మృతి

**ఒటావా, మార్చి 16:** కెనడాలోని ఒంటారియో ప్రావిన్స్‌లో భారతసంతతికి చెందిన దంపతులు, వారి కుమార్తె అనుమానాస్పదస్థితిలో మృతి చెందారు. ఈ నెల 7న బ్రాంప్టన్ లోని వారి నివాసంలో మంటలు చెలరేగి సజీవ దహనమయ్యారు.

దీంతో గుర్తుపట్టలేనంతగా కాలిపోయిన మృతదేహాలకు పోలీసులు పరీక్షలు జరిపారు. మృతులను భారత సంతతికి చెందిన రాజీవ్ వరికూ (51), అతని భార్య శిల్ప కొత్త (47) వారి కుమార్తె మహెక్ వరికూ (16)గా నిర్ధారించారు. ఈ ఘటనపై అగ్నిమాపకదళం అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## సముద్రపు దొంగల ఆటకట్టించిన భారత్ నేవీ

**న్యూఢిల్లీ, మార్చి 16:** భారత నేవీ మరోసారి సముద్రపు దొంగల ఆటలు సాగనివ్వలేదు. తమ ప్రాంతం ద్వారా ప్రయాణించే నౌకలను దోచుకునేందుకు వారు చేసిన యత్నాలను అడ్డుకుంది. ఈ క్రమంలో భారత బలగాల వైపు పైరెట్లు కాల్పులు జరిపారు. దీనికి సంబంధించిన దృశ్యాలను నౌకాదళం ఎక్స్ వేదికగా షేర్ చేసింది. గత యేడాది డిసెంబర్‌లో ఒక నౌకను సముద్రపు దొంగలు హైజాక్ చేశారు. ఇతర దేశాలనౌకలను దోచుకునేందుకు దానిని ఉపయోగిస్తున్నారని భారత నేవీ గుర్తించింది. ఈ క్రమంలోనే వారున్న ఆ షిప్‌ను అడ్డగించింది. ఆత్మరక్షణ, దోపిడీకి వ్యతిరేకంగా అంతర్జాతీయ చట్టాల ప్రకారం వారిపై చర్యలు తీసుకున్నామని చెప్పింది. ఈ క్రమంలో కొందరు పైరెట్లు ఆ నౌక డెక్‌పైకి వచ్చి కాల్పులకు తెగబడ్డారు. వెంటనే లొంగిపోవాలని, ఎవరైనా పౌరులు బందీలుగా ఉంటే విడిచిపెట్టాలని తాము హెచ్చరించినట్లు పేర్కొంది.

తాము సముద్ర భద్రతకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసింది. ఇటీవల హిందూ మహాసముద్రంలో సముద్రపు దొంగలు రెచ్చి పోయిన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్ జెండాతో ఉన్న ఓ కార్గో నౌకను హైజాక్ చేశారు. ఈ నౌక హిందూ మహాసముద్రంలో ప్రయాణిస్తుండగా సముద్రపు దొంగలు అందులోకి చొరబడ్డారు. ఆయుధాలతో సిబ్బందిని బెదిరించి నౌకను తమ నియంత్రణలోకి తీసుకున్నారు.

## శివపార్వతులకు శాంతి అభిషేకాలు



శాంతి అభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి మార్చి 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో 13 రోజుల పాటు నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో శనివారం శాంతి అభిషేకాలు నిర్వహించారు.స్థానిక ఆచారం మేరకు సంప్రదాయం ప్రకారం అభిషేకాలు నిర్వహించారు.శనివారం కావటంతో స్థానిక భక్తులతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కూడా పాల్గొన్నారు.దాంతో కన్నుల పండువగా మారింది.అలంకార మండపం వద్ద స్థానిక సంప్రదాయం మేరకు ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేద మంత్రాలనుచదువుతుండగా ఆలయ అభిషేక ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ పూజలు జరిపారు.ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, సూరిగురుకుల్, శ్రీనివాసులు గురుకుల్,దక్షిణమూర్తి ఆలయం లోని అలంకార మండపంలో పంచమూర్తులను ఏర్పాటు చేసారు. అలంకార మండపం సమీపంలో హోమాలు ఏర్పాటు చేసారు. కలశ స్థాపన జరిపారు.ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్ అందరిచే సంకల్పం చేయించారు. మొదట పంచమూర్తులకు అభిషే కించిన తరువాత స్వామి అమ్మవార్లను తీసుకొచ్చి అభిషేకించారు.తరువాత పంచమూర్తులకు అఖండ హారతులిచ్చారు.13 రోజుల పాటు గ్రామోత్సవంలో ఎలాంటి ఒడుకులు లేకుండా జరిగినందుకు పరిహారంగా శాంతి అభిషేకాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు,ఇఓ ఎస్వి నాగేశ్వం ్రావు దంపతులు ధర్మకర్తల మండలికి చెందిన సభ్యులు,ప్రత్యేకాహ్వానితులు తదిరులు పాల్గొ న్నారు. ఏర్పాట్లను టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుద ర్శనంనాయుడు, హరియాదవ్,సూపరింటెండెంట్ నాగభూషణం, తదితరులు పర్యవేక్షించారు.

## పేదరిక నిర్మూలన జగన్‌తోనే సాధ్యం: గంజినబోయిన శిరీష



**విజయవాడ, మార్చి 16, ప్రభాతవార్త :**రాష్ట్రంలో పేదరిక నిర్మూలన వైఎస్ జగన్ ద్వారా మాత్రమే సాధ్యమని వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి శిరీష పేర్కొన్నారు. స్వతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల్లో జరిగిన సంక్షేమం గడిచిన 58 నెలలుగా జరిగిందని నేరుగా ప్రజల ఖాతాలకు రెండు లక్షల కోట్లు పైగా నిధులను వివిధ సంక్షేమ పథకాల రూపంలో అందించిన వైఎస్ జగన్ ప్రభుత్వం పనితీరువల్ల పేదరికం రాష్ట్రంలో ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు. గత చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో రాష్ట్రంలోని సంపదనంతటిని కొద్దిమంది బినామీలకు మాత్రమే పరిమితమైం దని విమర్శించారు. జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రంలో గణనీయంగా పేదరికం తగ్గుముఖం పట్టిందని ఐక్యరాజ్యసమితి గణాంకాలు వెల్లడిస్తున్నాయ న్నారు. ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ వర్గాల్లో పేదరికం తగ్గించిన ఘనత ఒక్క జగన్ మోహన్ రెడ్డి కి మాత్రమే దక్కుతుం దన్నారు. మహిళా సాధికా రి తకు ఎనలేని కృషి చేస్తున్న జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలన్నీ మహిళల పేరిట ఇవ్వ డమే కాక దిశ చట్టం అమలు, రాజ్యాధికారంలో 50శాతం పైగా మహిళలకు వాటా కల్పించడం వంటి అరుదైన ఘనతలను సాధించిందన్నారు. అదేవిధంగా నిరక్ష్యరాస్యత ్లేని రాష్ట్రంగా మన రాష్ట్రం దేశంలోనే ముందంజ సాధించే దిశగా కృషిచేస్తోందని, నిరుద్యోగులు లేని రాష్ట్రంగా కూడా చూడాలంటే మళ్ళీ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రావాల్సిన అవసరం రాష్ట్ర ప్రజలకు అవసరమెంతైనా వుందన్నారు. రాబోయే ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు జగన్‌మో హం ్రెడ్డికి పట్టం కట్టబోతున్నారన్నారు.

## నూతన వధూవరులకు దుర్గమ్మ దర్శనం

**ఇంద్రకీలాద్రి, మార్చి 16, ప్రభాతవార్త :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మను దర్శించుకోటానికి వచ్చిన నూతన వధూవరులకు ఇఓ కెఎస్ రామారావు శనివారం అంతరాలయ దర్శనం కలిగించారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం అందించారు. వేదాశీర్వచనాలు పండితులు అందించారు.

**దుర్గమ్మ సేవలో మహారాష్ట్ర కస్టంస్ ఛీఫ్‌కమిషనర్:** దుర్గమ్మను శనివారం మహారాష్ట్ర కస్టంస్ సంస్థ ఛీఫ్ కమీషనర్ వై అశోక్ ఆయన సతీమణి వై సుధా దర్శించుకున్నారు. వారికి ఆలయ ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఓ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



దుర్గమ్మకు బంగారు హారం సమర్పిస్తున్న దాతలు

**దుర్గమ్మకు బంగారు కాసులపేరు కానుక**అమ్మలగన్నయమ్మ బెజవాడ దుర్గమ్మకు రాయచూర్‌కు చెందిన ఇ రమేష్, ఆయన కుటుంబ సభ్యులతో కలిసి 85 గ్రాముల బరువైన బంగారు హారాన్ని కానుకగా అందించారు. అలాగే నిత్యాన్న ప్రసాద పథకానికి విజయవాడకు చెందిన కాకర్ల పూర్ణచంద్రరావు పేరిట అన్నదానం జరపటానికి కాకర్ల శ్రీదేవి రు.1,001,116ల విరాళాన్ని శనివారం అందించారు. ఆయా దాతలకు దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఓ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

## మే 13 ఎన్నికలకు మేం సిద్ధం: ఎక్స్‌వేదికగా సీఎం జగన్

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్త:** రాష్ట్రంలో మే 13న జరుగునున్న ఎన్నికలకు మేము సిద్దంగా ఉన్నామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు.ఎక్స్(ట్వీటరు) వేదికగా సీఎం జగన్ ఎన్నికల షెడ్యూల్‌పై స్పందించారు.ఈ ఎన్నికలకు తాము సర్వసన్నద్ధంగా ఉన్నామన్నారు.ఎన్నికలకు సంబంధించి పార్లమెంటు,అసెంబ్లీకి అభ్యర్థుల జాబితాను వెల్లడించామన్నారు. తాము వైనాట్ 175 లక్ష్య సమర నినాదంతో ముందుకు వెళ్తుతున్నామన్నారు.సామాజిక న్యాయం దిశలో అభ్యర్థుల ఎన్నిక జరిగిందన్నారు.తాము తమ అయిదేళ్ళ పాలన కాలంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మహిళలు,మైనార్టీ,అగ్రవర్ణ పేదలకు పూర్తి స్దాయిలో సంక్షేమాన్ని అందించామన్నారు. ఇప్పుడు అమలవు తున్న సంక్షేమ పథకాలన్ని కొనసాగిస్తూ మరింత ప్రయోజనాత్మకంగా, పేదరికాన్ని తగ్గించే దిశలో పథకాలు అమలు చేస్తామన్నారు.ప్రజలు తమపై అత్యంత నమ్మకంతో తమకు అండగా నిలిచార న్నారు.వారి కలలను నేరవేర్చడం తమ బాధ్యత అన్నారు.ప్రజల పట్ల తనకు అత్యంత విశ్వాసం ఉందన్నారు.వారి అండ.దండే తనకు అన్ని విధాలుగా ఉంటుందన్నారు.తమ ప్రభుత్వం పోత్తు నేరుగా ప్రజలతోనే అన్నారు.చేయగలిగిందే చేస్తామని చెబుతామన్నారు.మాట ఇచ్చాక అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో మళ్ళీ గెలుపుపై తనకు అత్యంత విశ్వాసం ఉందన్నారు.సీఎం జగన్ ఇప్పటికే 175 అసెంబ్లీ,24 పార్లమెంటుస్దానాలకు అభ్యర్ధులనుప్రకటించారు.అనకాపల్లి పార్లమెంటు అభ్యర్ధిని వెల్లడిచేయాల్సి ఉంది.

## యువత శ్రీరాములును ఆదర్శంగా తీసుకోవాలి

### ఎపిఎస్‌ఆర్టీసీ డిపిటీఓ షర్మిలా అశోక

**రాజమహేంద్రవరం సిటీ, మార్చి 16, ప్రభాతవార్త :** తన పోరాట స్ఫూర్తితో ఆంధ్ర రాష్ట్రం అవతరించేలా చేసిన పొట్టి శ్రీరాములును యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎపిఎస్‌ఆర్టీసి డిపిటీఓ షర్మిళా అశోక అన్నారు. ఆమె ఆధ్వర్యంలో శనివారం రాజమహేంద్రవరం ఎపిఎస్‌ఆర్టీసీ డిపిటీఓ కార్యాలయంలో శ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# దశాబ్దాల కల నెరవేర్చిన జగన్

## ప్రజల చిరకాల స్వప్నం శింగనమల చెరువు లోకలైజేషన్:ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**శింగనమల, మార్చి 16 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనేక ముఖ్యమంత్రులు ఎమ్మెల్యేలు పరిపాలన చేసిన శింగనమలచెరువు లోకలైజేషన్ చేసిన వారు లేరని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లిన వెంటనే నాలుగున్నర దశాబ్దాల ప్రజల కలను నెరవేర్చారని, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. శనివారం అనంతపురం జిల్లా శింగనమల మండల కేంద్రం లోని రంగరాయులు చెరువు లోకలైజేషన్ సాధించడంతో ఈ చారిత్రక విజయాన్ని పురస్కరించుకుని మరువకొమ్మలో నియోజకవర్గ రైతులు ఏర్పాటు చేసిన స్తూపాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శింగనమల చెరువు జిల్లాలోనే అతి పెద్దదని ఈ చెరువులో నీరు ఉంటే భూ గర్భ జలాలు పె రిగి చుట్టు పక్కల అనేక మంది రైతన్నలు వ్యవసాయం చేసుకోవడానికి వీలుంటుందన్నారు. గతంలో లోకలైజేషన్ అనే వాటిని రాజకీయ పార్టీలు 1978 నుంచి ఎన్నికల హామీగా మార్చారని ఒకానొక దశలో టిడిపి హయాంలో లోకలైజేషన్ జిఓ తెచ్చామని ప్రచారం చేసుకున్నారని, ప్రజలు వాటిని నమ్మలేదన్నారు. వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి శింగనమల చెరువుకు ఒక టీఎంసీ నీరు కేటాయించే విధంగా జీవో తీసుకురావడం జరిగిందన్నారు. శింగనమల ప్రజల చిరకాల కోరిక లోకలైజేషన్ చేసి నెరవేర్చారన్నారు. ఈ చెరువుకు ప్రతియేటా ఒక టిఎంసీ కృష్ణ జలాలు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడంతో హంద్రీనీవా కాలువ ద్వారా పిఎబిఆర్, అటు నుంచి మిడ్ పెన్నార్, అక్కడ నుంచి దక్షిణ కాలువ ద్వారా శింగనమలచెరువుకు నీరు రానున్నాయి. చెరువు నీటి నిల్వ సామర్థ్యం ఒక టిఎంసి, నీరు వదిలితే యేటా పంటలు పండుతాయన్నారు. ఈ లోకలైజేషన్ చేయడం ద్వారా చెరువులో నీరు ఉంటే 300 మంది మత్స్యకార కుటుంబాలకు ఆధారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి నాటక అకాడమి చైర్‌పర్సన్ సిహెచ్ ప్రమీళ, మైనింగ్ డైరెక్టర్ జయసుద, శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ భూమిరెడ్డి సునీత, వైస్ చైర్మన్ గీతాభాయి, వైస్ ఎంపిపి విజయ, సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, శింగనమల మండల కన్వీనర్ చిత్రాల బాలకృష్ణ, గార్లదిన్నె నరేందర్‌రెడ్డి, చెన్నకేశవులు, బండమీదపల్లి నరసింహారెడ్డి, బండి లలితా కళ్యాణి, వెంకటనారాయణ, ఎన్‌వి.నారాయణ, నాగవర్ధన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, అలీబాషా తిరుపతయ్య, శ్రీ నివాసులు తదితరులు పాల్గొన్నారు.



గంగపూజ చేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

# ఆంధ్రుల ఆవేదన గళం 'ప్రజాగళం'

### వైఎస్సార్సీ విముక్త ఆంధ్రప్రదేశ్ దగ్గర్లోనే ఉంది: నాదెండ్ల మనోహర్

### విధ్వంసకర పాలనకు చరమగీతం పాడుదాం: వినోద్ తావడే

### ప్రజాగళం సభ ఎన్నికల సన్నద్ధ సభ: పురందేశ్వరి

### రాష్ట్రాన్ని రక్షించుకుందాం: అచ్చెన్నాయుడు

### గుంటూరులో ప్రజాగళం సభ సమన్వయ సమావేశంలో మూడు పార్టీల నేతలు

**అమరావతి, మార్చి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** అయిదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజలంతా పడిన ఆవేదనలను బలంగా విన్పించే గళంగా ప్రజాగళం బహిరంగ సభ చరిత్రలో నిలిచిపోతుందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. అన్నివర్గాల్లో గూడుకట్టుకున్న ప్రజా వ్యతిరేకతను ఈ సభ ద్వారా తెలియజేస్తామన్నారు. చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద ఆదివారం టిడిపి, జనసేన, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ప్రజాగళం బహిరంగసభ సమన్వయంపై శనివారం మూడు పార్టీ ముఖ్యనాయకుల సమావేశం గుంటూరులో జరిగింది. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడారు. 2014 ఎన్నికల్లో విజయం సాధించిన మూడు పార్టీల కాంబినేషన్ మరోసారి రాష్ట్ర భవిష్యత్ కోసం పునరావృతమైందన్నారు. కచ్చితంగా భారీ విజయం సాధించబోతున్నామని అన్నారు. ప్రజాగళం సభ ద్వారా ఎన్నికల శంఖారాన్ని పూరించబోతున్నామని తెలిపారు. ప్రధాని మోడీ రాష్ట్ర భవితకు దిశానిర్దేశం చేస్తారని అన్నారు. ఇప్పటికే సభకు అన్ని ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయన్నారు.



శనివారం గుంటూరులో 'ప్రజాగళం' బహిరంగసభ సమన్వయ సమావేశంలో పాల్గొన్న అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్, వినోద్ తావడే, పురందేశ్వరి తదితరులు

**విధ్వంసకర వైసిపి పాలనకు చరమగీతం పాడుదాం: వినోద్ తావడే:** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావడే మాట్లాడుతూ, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిందని, దీని తర్వాత ప్రధాని మోడీ పాల్గొనబోయే మొదటి సభగా ప్రజాగళం సభ నిలిచిపోతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌ను నాశనం చేసిన వైసిపి పాలనకు అంతా కలిసి చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు.

**ప్రజాగళం సభ ఎన్నికల సన్నద్ధ సభ: పురందేశ్వరి**

రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌కు ఉజ్వల భవిష్యత్ ఉండాలనే లక్ష్యంతో ఏర్పడిన ప్రజా పొత్తు ఇది అని అన్నారు. దీన్ని రాష్ట్ర ప్రజలంతాం ఆశీర్వదించాలని అన్నారు. మూడు పార్టీల కలయిక తర్వాత నిర్వహించబోయే భారీ సభకు ప్రతిఒకనకరూ స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు.

**రాష్ట్రాన్ని రక్షించుకుందాం: అచ్చెన్నాయుడు**

రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ గత అయిదేళ్ల వైసిపి పాలనలో జరిగిన విధ్వంసం గుర్తులు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు నిద్రలేని రాత్రుళ్లు మిగిల్చాయన్నారు. కనీసం పాలన తీరుపై మాట్లానీయకుండా, స్వేచ్ఛను హరించేలా వైసిపి పాలనసాగిందన్నారు.. అన్ని వర్గాలూ వైసిపి పాలనలో ఇబ్బందులు పడ్డాయన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీకి బలంగా జవాబు చెప్పటానికి ప్రజాగళం సభ నుంచి ఎన్నికల శంఖారావం పూర్తిస్తున్నామని అన్నారు. ఈసభ ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో నభూతో..అన్నట్టు మిగిలిపోతుందన్నారు.

# భీమిలిలో అవంతి గెలుపు ఖాయం!

## తొలి ఎన్నికల ప్రచార శంఖారావం

**విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన నాయకత్వ పాలనపై నమ్మకం ఉంచి రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి తోడ్పాటు తో భీమిలి వైసీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందున భీమిలి నియోజకవర్గం స్థాయి తొలి ఎన్నికల ప్రచార శంఖారావం ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భీమిలి మండలం అన్నవరం లో నిర్వహించడం జరిగింది. ప్రచార కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం వైసీపీ శ్రేణులు కార్య కర్తలు ప్రజలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కి దారి పోడుగునా బారీ ర్యాలీతో సాదర స్వాగతం పలకడం జరిగింది. తనకు మరో మారు భీమిలి సీటు ప్రకటించినందుకు జగన్మోహన్‌రెడ్డి కి వై వి సబ్బారెడ్డి కి ముత్తం ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అవంతి మంచి శుభకార్యం ఏది జరిపినా ముందుగా భీమిలి మండలంలో అన్నవరం నుంచి ప్రారంభించిన రీతిలోనే ఈసారి కూడా మత్స్యకారులకు ఇలవేల్పు అయిన గంగమ్మ తల్లి దీవెనలతో తీసుకోవడం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను ఎమ్మెల్యేగా , బొత్సా ఝాన్సి ని పార్లమెంట్ సభ్యురాలుగా గెలిపించడానికి మీకు సిద్ధమాఅని అవంతి నాయకులు కార్యకర్తలు ప్రజలను అడగ్గానే మేమంతా సిద్ధం అంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం కార్యక్రమంల ను ఉద్దేశించి ముత్తంశెట్టి మాట్లాడుతూ నేను ఏ మంచి శుభకార్యం జరపాలనుకున్నా మత్స్యకారు లకు ఇలవేల్పు అయిన గంగమ్మ తల్లిదీవెనలు తో ప్రారంబిస్తానని తల్లి దీవెనలు తో ప్రారంభిస్తానని తల్లి దీవెలను తో పాటుప్రతీసారి కూడా తల్లి దీవెనులు తో పాటు నాయకులు, ప్రజలు కార్యకర్తలు తోడ్పాటు తో గెలవడం ఖాయమ న్నారు. ఈ 5ఏళ్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి తోడ్పాటు తో 2,500కోట్లు సంక్షేమం అభివృద్ధి కింద ఖర్చు చేయడం జరిగిం దని గత ప్రభుత్వాలు పాలనలో సంవత్సరానికి ఒక నియోజకవర్గం కి కేవలం 4కోట్లు మాత్రమే నిధులు మంజూరు చేసే పరిస్థితి ఉండేదని వైసీపీ ప్రభుత్వం జగనన్న పాలనలో వేల కోట్ల రూపాయలు మంజూరు చేసి అభివృద్ధి పథంలో నడపడం రాజకీయ చరిత్రలో ఇదే ప్రపథం అని జీవీఎంసీ మధురవాడ జోన్‌లో పార్కులు, నిర్వాణం అలాగే పారు ్కలు అభివృద్ధి చెయడం జరిగింది. అని, గడప గడపలో గుర్తించి సమస్యల పరిష్కారం చేయడం జరిగింది అని మాయమాటలు తో కోటలు కట్టడం మాకు రాదు చేతులతో చేసి చూపిండమే మాకు తెలిసిన పాలన అని ఎలక్షన్ కి ముందు ఏదైతే మాటిచ్చానో అదే మాట ప్రకారం అంచె అంచెలుగా భీమిలి అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అన్నారు. గతంలో రెండుసార్లు ఇదే భీమిలి లో నన్ను గెలిపించారని రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నన్ను మూడోసారి ముచ్చటగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం వైసీపీ శ్రేణులు ఆయా ఆయా పదవుల్లో ఉన్నవారు సచివాలయం కన్వీనర్‌లు గృహసారధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# సైకో పాలన పోతుంది..ఎన్డీయే ప్రభుత్వం వస్తుంది

### టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

### చంద్రబాబు సమక్షంలో పార్టీలోచేరిన ఎంపి మాగుంట, మాజీ ఎమ్మెల్యేలు గరటయ్య, ఒంటేరు వేణుగోపాల్‌రెడ్డి

### వర్మకు ఎమ్మెల్సీ ఇస్తామని అధినేత హామీ

### పిఠాపురంలో పవన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని వర్మకు బాబు సూచన

**అమరావతి,మార్చి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మరికొద్దిరోజుల్లోసైకో పాలన పోయి, ఎన్డీయే ప్రభుత్వం వస్తుందని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ధీమా వ్యక్తం చేశారు.. రాష్ట్రం కోసం తనను ఆదరించిన ప్రజల కోసనం ఏ త్యాగానికైనా సిద్ధమని చంద్రబాబు స్పష్టం చేశారు.. ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి, తనయుడు మాగుంట రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాచిన గరటయ్య, బాచిన కృష్ణచైతన్య, కావలి మాజీ ఎమ్మెల్యే ఒంటేరు వేణుగోపాల్‌రెడ్డితోపాటు వారి అనుచరులు పెద్దఎత్తున టిడిపిలో చేరారు.. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ, ఈ రోజు ఒక శుభదినమని, ఎన్నికల కోడ్ వచ్చిందన్నారు. ఇక ఎవరూ భయపడే పరిస్థితి లేదన్నారు. ఆదివారం ప్రజాగళం పేరుతో చిలకలూరిపేటలో బహిరంగసభతో చరిత్ర సృష్టించబోతున్నామని అన్నారు.. రాష్ట్రంలో నిన్నటిదాకా ప్రతి ఒక్కరూ భయపడ్డారని, నా లాంటివాడు తెగించాడని అన్నారు. నేను కూడా భయపడితే రాష్ట్రంలో మనుగడ సాధంచలేరని అన్నారు.



శనివారం చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరిన ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి తదితరులు

**పవన్‌కళ్యాణ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి:** పొత్తులో భాగంగా పిఠాపురం నియోజకవర్గ స్థానం జనసేనకు వెళ్లిందన్నారు. పిఠాపురంను గతంలో వర్మ బాగా అభివృద్ధి చేశారని, కష్టాలు, ఇబ్బందులు ఎదురైనా వెనుతిరగలేదన్నారు. పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేయటంతో సీటు త్యాగం చేయాలని వర్మను కోరానని, అందుకు వర్మఅంగీకరించారన్నారు. 2014లోనూ పవన్‌కళ్యాణ్ రాష్ట్రం బాగుండాలని పోటీ చేయకుండా సహకరించారని అన్నారు. ఈ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని, వ్యతిరేక ఓటు చీలకూడదనే కలిసి పోటీకి వచ్చారన్నారు.. త్వరలో ప్రకటించే ఎమ్మెల్సీల్లో వర్మ మొదటి వ్యక్తిగా ఉంటారన్నారు.. వర్మను అభిమానించే ప్రతి ఒక్కరూ పవన్‌కళ్యాణ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.. పవన్‌కళ్యాణ్ పిఠాపురంలో పోటీ చేస్తుంటే వైసిపి నేతలు ఈర్ష్యతో ప్రవర్తిస్తున్నారని అన్నారు.. పిఠాపురంలో వర్మే అభ్యర్థి అనుకుని కార్యకర్తలు పనిచేసి పవన్‌ను మంచి మెజారిటీతో గెలిపించాలని అన్నారుజ.

**ఒంగోలు ఎంపి స్థానంలో టిడిపిదే గెలుపు:** ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి రాకతో జిల్లాలో రాజకీయం తిరగబడిందన్నారు. ఒంగోలు, ఎంపి స్థానంలో గెలుపు టిడిపిదే కాబోతోందని అన్నారు. దర్శి నియోజకవర్గంలో కూడ ఉమ్మడి అభ్యర్థిని త్వరలోనే ప్రకటిస్తామన్నారు. పిఠాపురం టిడిపి ఇన్‌చార్జి వర్మ మాట్లాడుతూ, చంద్రబాబు ఆశీస్సులతో పిఠాపురంలో పార్టీని నిలబెట్టానని అన్నారు. కార్యకర్తలను చూసుకుంటున్నానని అన్నారు. పురుషోత్తమ పట్నంఎత్తిపోతల , ఏలూరు ఫేజ్-2పనులు ఆగిపోయాయని, వాటిని పూర్తి చేయాలని కోరుతున్నానని అన్నారు. చంద్రబాబుకు నేను తాలిబన్‌లాంటి శిష్యుడిని అని అన్నారు.

## టిడిపికి వేనాటి గుడ్‌బై



**సూళ్లూరుపేట, మార్చి 16 ప్రభాతవార్త:** సూళ్లూరుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి వెన్నుదన్నుగా ఉంటూ పార్టీకి పెద్దదిక్కుగా ఉన్న టిటిడి బోర్డు మాజీ సభ్యుడు వేనాటి రామచంద్రారెడ్డి తన సుదీర్ఘ తెలుగుదేశం పార్టీ అనుబంధానికి గుడ్‌బై చెబుతున్నట్లు ప్రకటించారు. శనివారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. వేనాటి కుటుంబం టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీకి విధేయులుగా సేవ చేస్తూ ఉన్నామన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు తనను ఎంతో బాధించాయని రామచంద్రారెడ్డి తెలిపారు. పార్టీకి సంబంధించి అభ్యర్థిని ఎంపిక చేసిన తర్వాత కూడా తమకు మాటమాత్రంగా కూడా చెప్పకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబునాయుడంటే తనకెంతో గౌరవమని, ఆయనకు తనమీద కూడా ఎంతో ప్రేమ ఉందని, కానీ ఈ మధ్యలో ఏమి జరిగిందో తనకు తెలియదన్నారు. రాజకీయ కుట్రలో భాగంగానే చంద్రబాబుకు, తనకు మధ్య దూరం పెంచేలా చేశారని రామచంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. 1983లో సత్యప్రకాశం గెలుపునకు కృషి చేసినప్పటి నుంచి 2019 పరసా వెంకటరత్నం ఓడిపోయినప్పుడు కూడా తాము పార్టీ విధేయులుగా పనిచేస్తూ ఆర్థికంగాను ఎంతో నష్టపో యామన్నారు.తన కుమారుడు వైసీపీలో ఉన్నప్పటికీ తాను మాత్రం పార్టీకి బద్ధుడిగానే గత ఐదేళ్లనుంచి పనిచేస్తూనే ఉన్నానన్నారు. త్వరలోనే తన భవిష్యత్ నిర్ణయంతీసుకుంటానని వేనాటి వెల్లడించారు.

మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో
## చంద్రబాబుని కలిసిన బోళెం ముత్యాలపాప దంపతులు



10లో



8లో

## వేగ్-9ని తనిఖీ చేసిన రైల్వే డీఆర్ఎం

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
ఆదివారం, 17 మార్చి, 2024


# ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం



మహాలక్ష్మి ప్రతీ ఏడాది పేద మహిళలకు రూ.లక్ష -ఏపీకి పాలకులు కాదు.. ప్రశ్నించే గొంతులు కావాలి -ఏపీకి రాజధాని లేకుండా చేసింది వైకాపా ప్రభుత్వం -మద్యాంధ్రప్రదేశ్‌గా ఏపీని మార్చేసిన జగన్ -ఒక్క ఎమ్మెల్యే ఎంపీ లేకపోయిన బీజేపీ గుప్పెట్లో ఏపీ

8లో



# వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల జాబితా విడుదల

32 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు జౌట్



8లో

## వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుడిమెట్ల



విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త

వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుడిమెట్ల రవిరెడ్డి విశాఖకు చెందిన గుడిమెట్ల రవిరెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితుల య్యారు. ఈసందర్భంగా ఈసందర్భంగా కెందాడలోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు శనివారం ఉదయం ఆయనను అభినందించారు. రవిరెడ్డి గతంలో పార్టీ ప్రచార కమిటీ కన్వీనర్‌గా, అరకు పాడేరు నియోజకవర్గం పరిశీలకుడిగా రాష్ట్ర అదనపు కార్యదర్శిగా జిల్లా పార్టీ కార్యాలయం పర్యవేక్షకుడిగా పనిచేశారు.

సూరీడు తూర్పున ఉదయిస్తాడు అన్నది ఎంత నిజమో..
## భీమిలిలో అవంతి గెలుస్తాడు అన్నది అంతే నిజం

భీమిలి ప్రజల అభిప్రాయం..



8లో

## నగరంలో క్రికెటర్ సౌరభ్ గంగూలీ



విశాఖసిటీ, మార్చి 16 ప్రభాతవార్త

ఐపీఎల్ టోర్నీలో భాగంగా ఢిల్లీ క్యాపిటల్ జట్టు క్రిడాకారులు ప్రాక్టీస్‌ను పరిశీలించేందుకు బీసీసీఐ మాజీ అధ్యక్షులు, డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ -ఢిల్లీ క్యాపిటల్స్‌కు చెందిన సౌరభ్ గంగూలీ విశాఖ వచ్చారు.

## వెలమ సామాజికవర్గానికి ఎన్నికల్లో అవకాశం కల్పించాలి



విశాఖసిటి, మార్చి 16, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉండేటప్పుడు రొంగలి జగన్నాధం ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కాంట్రాక్టర్ల వ్యవస్థాపక అద్యక్షులుగా ఉన్నారు. ఆ రోజు వెలమ నాయకులుగా ఉన్న వారిని వారు చేసిన వివిధ కార్యక్రమాలు, సేవల గుర్తించి వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి 2014లో ఆయనకు శృంగవరపుకోట నియోజవర్గం నుండి శాసన సభ్యులు అవకాశాన్ని కల్పించింది. వారి 2014 ఎన్నికల్లో అతి తక్కువసమయంలో సుమారు 54 వేల పైచిలుకు ఒట్లు రావడం జరిగింది. అతి తక్కువ తేడాతో ఒటమి చెందారు. ఆయనను వారి సేవలు గుర్తించి 2015లో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగింది. తదుపరి 2019లో విశాఖ పశ్చిమ మిగతా 8లో

## ప్రతి గడపలోనూ సహపంక్తి భోజనం

10వ వార్డు శాంతినగరలో పలు ప్రాంతాల పర్యటన : ఎంపీ ఎంవివి సత్యనారాయణ



8లో

## చంద్రబాబుని కలిసిన మాజీ మంత్రి గంటా, నారాయణలు



8లో

## మార్చి 18 నుంచి 30 వరకు పదో తరగతి పరీక్షలు

138 కేంద్రాల్లో పరీక్షలు హాజరుకానున్న 31,379 మంది విద్యార్థులు -కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున



విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త

బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ పరీక్షల షెడ్యూల్ ప్రకారం మార్చి 18నుంచి 30 తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నా యని ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45గంటల వరకు ప్రతి రోజూ ఒకపేపర్ ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున పేర్కొన్నారు. ఎస్ ఎస్ సి 2024 పరీక్షలకు విశాఖపట్నం, జిల్లా నుంచి 31,379 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, వారిలో 28,367మంది రెగ్యులర్ వారు కాగా, 3,012 మంది ప్రైవేట్ విద్యార్థులు ఉన్నారని వివరించారు. రెద్యులర్‌లో విద్యార్థుల్లో 14,972 మంది బాలురు 13,395మంది బాలికలు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు మిగతా 8లో

## విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కెకె రాజు



అధికారికంగా అభ్యర్థిత్వాన్ని ప్రకటించిన అధిష్టానం -సంబరాలు జరుపుకున్న ఉత్తర నియోజకవర్గం పార్టీ శ్రేణులు

8లో

## తక్షణమే అమల్లోకి ఎన్నికల కోడ్

స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున -ఎన్నికల సమర్థ నిర్వహణకు యంత్రాంగం సంసిద్ధమని ఉద్ఘాటన - వాలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులు ప్రచారాల్లో పాల్గొనడానికి వీలులేదు - జిల్లాలో ఓటర్ల సంఖ్య 19,71,268 -సీపీ డా.ఎ.రవిశంకర్‌తో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడి -సువిధ యాప్ వినియోగంతో పోలీసు అనుమతులు తీసుకోవచ్చు : సీపీ డా.ఎ.రవిశంకర్



12లో

## ఎన్నికల విధుల్లో సెక్టోరల్ అధికారుల బాధ్యత విస్తృతమైనది

8లో

# మోగిన ఎన్నికల నగారా..

లాస్ట్ డేట్ ఫర్ నామినేషన్ 25 ఏప్రిల్ 2024 -లాస్ట్ డేట్ ఫర్ విత్ డ్రా నామినేషన్ 29 ఏప్రిల్ 2024 -పోలింగ్ 13మే 2024 -కౌంటింగ్ జూన్ 4 2024-సీఈసీ

విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త

దేశ వ్యాప్తంగా 97కోట్ల మంది ఓటర్లు, 10లక్షలకు పైగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, 55లక్షల ఈవీఎంలు, ఎన్నికల షెడ్యూల్ లోక్‌సభతో పాటు 4 రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగునని, ఆంధ్రప్రదేశ్, ఆరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఢిల్లీలోని విజ్ఞానభవన్ ప్లీనరీ హాల్‌లో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్, కమిషనర్లు, జ్ఞానేశ్‌కుమార్ సుఖ్‌బీర్ సింగ్ సంధులతో కలిసి 18వ లోకసభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. ప్రస్తుత లోక్‌సభ పదవీకాలం జూన్ 16తో గడువు ముగియనుంది. దీంతోపాటు అంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మే లోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందుకోసం ఇటీవల దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పర్యటించిన ఈసీ...స్థానిక రాజకీయ పార్టీలు, క్షేత్రస్థాయిలో అధికారులతో విస్తృత సమావేశాలు నిర్వహించిన అనంతరం షెడ్యూల్‌ను ప్రకటించింది. కోటి 55లక్షల మంది సిబ్బంది... 55లక్షల ఈవీఎంలు వినియోగం...10లక్షల 50వేల పోలింగ్ కేంద్రాలు...కోటి 82లక్షల మంది కొత్త ఓటర్లు...., 97కోట్ల మంది ఓటర్లు...ఈసీ కొత్తగా కోటి 80లక్షల మంది ఓటు హక్కు మిగతా 8లో

## 18వ తేదీ నుంచి ఒంటిపూట బడులు

జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున

విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త

మార్చి 18వ తేదీ నుంచి ఒకటో తరగతి నుంచి 9వ తరగతి వరకు ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు జిలా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఉదయం 7.45నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు అన్ని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు నిర్వహించా లని స్పష్టం చేశారు. ఎస్ ఎస్ సి రెగ్యులర్ పరీక్షా కేంద్రాలను కలిగి ఉన్న పాఠశాలల్లో తరగతులను మధ్యాహ్నం సెషన్‌లో మాత్రమే నిర్వహించాలన్నారు. సాధారణ ఎస్ ఎస్ సి ఓపెన్ స్కూల్ పరీక్షా కేంద్రాలు రెండింటినీ కలిగి ఉన్న ఒకటి నుంచి 9వ తరగతి నుంచి సెలవులు ప్రకటించా లని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. వేసవిలో ఎండ వేడిమిని నివారించడానికి అన్ని పాఠశాల చల్లో తగినంత తాగునీరు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మెడికల్ సిబ్బదిని అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.

## సూరీడు తూర్పున ఉదయిస్తాడు అన్నది ఎంత నిజమో..

విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన నాయకత్వ పాలనపై నమ్మకం ఉంచి రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి తోడ్పాటుతో భీమిలి వైసీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందున భీమిలి నియోజకవర్గం స్థాయి తొలి ఎన్నికల ప్రచార శంఖారావం ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భీమిలి మండలం అన్నవరంలో నిర్వహించడం జరిగింది. ప్రచార కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం వైసీపీ శ్రేణులు కార్యకర్తలు ప్రజలు ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి దారిపొడుగునా బారీ ర్యాలీతో సాదర స్వాగతం పలకడం జరిగింది. తనకు మరో మారు భీమిలి సీటు ప్రకటించినందుకు జగన్మోహన్‌రెడ్డికి వై వి సబ్బారెడ్డికి ముత్తం ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అవంతి మంచి శుభకార్యం ఏది జరిపినా ముందుగా భీమిలి మండలంలో అన్నవరం నుంచి ప్రారంభించిన రీతిలోనే ఈసారి కూడా మత్స్యకారలుకు ఇలవేల్పు ఆయిన గంగమ్మ తల్లి దీవెనలతో తీసుకోవడం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను ఎమ్మెల్యేగా, బొత్సా ఝాన్సిని పార్లమెంట్ సభ్యురాలుగా గెలిపించడానికి మీకు సిద్ధమాఅని అవంతి నాయకులు కార్యకర్తలు ప్రజలను అడగ్గానే మేమంతా సిద్ధం అంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం కార్యక్రమంలను ఉద్దేశించి ముత్తంశెట్టి మాట్లాడుతూ నేను ఏ మంచి శుభకార్యం జరపాలనుకున్నా మత్స్యకారులకు ఇలవేల్పు అయిన గంగమ్మ తల్లిదీవెనలుతో ప్రారంబిస్తానని తల్లి దీవెనలుతో ప్రారంభిస్తానని తల్లి దీవెలనుతో పాటుప్రతీసారి కూడా తల్లి దీవెనులుతో పాటు నాయకులు, ప్రజలు కార్యకరతలు తోడ్పాటుతో గెలవడం ఖాయమని కత్తి మీద సాము లాంటి ఇదే భీమిలిలో ప్రజలు నన్ను రెండు మార్లు అషామాషీగా గెలిపించలేదని నిరంతరం ప్రజల మధ్య ఉండి వారికి అవసరమయ్యే సేవలను అందించాలన్నదే లక్ష్యంతో భీమిలి ప్రజలు పట్ల అంకిత భావంతో పని చేయడం వల్లనే ప్రజలు నాకు ఎప్పుడూ మద్దతు పలకడం చేసారని ఎలక్షన్ ముందు మాటలు చెప్పి తరువాత కనబడకుండా ఉండటం నాకు రాదని చేతలతో ప్రజలను మంచి సేవలు అందించడం నాకు తెలుసినిపాలన అనిచాలా మంది భీమిలిలో అభివృద్ధి ఎక్కడ అని షోషల్ మీడియాలో ఏవేవో ప్రచారాలు చేస్తూ ఉంటారు వారందరికీ నేను చేప్పేది ఒక్కటే అభివృద్ధి అనేది వాట్సప్ గ్రూపుల్లో సోషల్ మీడియాలోనే మీ లేనిపోని ఆరోపణలులోనో కనబడదు ఒకసారి గ్రామాల్లో వార్డుల్లో వెళ్ళి చూస్తే కనబడుతుందని ఇదే భీమిలి నియోజకవర్గంలో గత ఎన్నో ఏళ్ళ నుంచి ఉన్నదీర్ఘకాలిక సమస్యలు ను చాలా వరకూ పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ 5ఏళ్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తోడ్పాటుతో 2,500కోట్లు సంక్షేమం అభివృద్ధి కింద ఖర్చు చేయడం జరిగిందని గత ప్రభుత్వాలు పాలనలో సంవత్సరానికి ఒక నియోజకవర్గంకి కేవలం 4కోట్లు మాత్రమే నిధులు మంజూరు చేసే పరిస్థితి ఉండేదని వైసీపీ ప్రభుత్వం జగనన్న పాలనలో వేల కోట్ల రూపాయలు మంజురు చేసి అభివృద్ధి పథంలో నడపడం రాజకీయ చరిత్రలో ఇదే ప్రపథం అని జీవీఎంసీ మధురవాడ జోన్‌లో పార్కులు, నిర్వాణం అలాగే పార్కులు అభివృద్ధి చెయడం జరిగింది. అని, గడప గడపలో గుర్తించి సమస్యల పరిష్కారం చేయడం జరిగింది అని మాయమాటలుతో కోటలు కట్టడం మాకు రాదు చేతులతో చేసి చూపిండమే మాకు తెలిసిన పాలన అని ఎలక్షన్‌కి ముందు ఏద్వైతే మాటిచ్చానో అదే మాట ప్రకారం అంచె అంచెలుగా భీమిలి అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అన్నారు. గతంలో రెండుసార్లు ఇదే భీమిలిలో నన్ను గెలిపించారని రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నన్ను మూడోసారి ముచ్చటగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం వైసీపీ శ్రేణులు ఆయా ఆయా పదవుల్లో ఉన్నవారు సచివాలయం కన్వీనర్‌లు గృహసారధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి గడపలోన సహపంక్తీ భోజనం..

విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త

ప్రతి గడపలోని సమస్యలు తెలుసుకునేందుకే ప్రతి గడపలోని మధ్యాహ్నం రాత్రి భోజనము చేసి వారి సమస్యలు తెలుసుకుంటున్నానని విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ తెలిపారు. ఈసందర్భంగా శనివారంలో స్థానిక జీవీఎంసీ 10వ వార్డు శాంతినగర్‌లో పలు ప్రాంతాలను పర్యటించారు అనంతరం శాంతి నగర్‌లో నివాసం ఉంటున్న కె రాజు వర్మ నివాసములో మధ్యాహ్నం భోజనం చేసి వారి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు.స్థానికులు మహిళలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కెకె రాజు

విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం శనివారం ప్రకటించిన శాసనసభ అభ్యర్థుల జాబితాలో విశాఖ ఉత్తర నియాజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా కె కె రాజుని అధికారంగా ప్రకటించింది ఈమేరకు విశాఖ ఉత్తర నియోజకరవర్గం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులలో పండుగ వాతావరణం నెలకొంది ఈసందర్భంగా బానసంచ పేల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ నాకు రాజకీయ బిక్ష పెట్టి నన్ను అన్ని విధాల ప్రొత్సహించటమే కాకుండా నాపై నమ్మకంతో ఈ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రనకటించిన సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి సహకారంతో 435 కోట్లతో ఈ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు ఈ ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి వైయస్‌జగన్మోహన్‌రెడ్డికి కనుకగా గెలిచి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి కానుకగా ఇస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు కార్పొరేషన్ డైరెక్టర్లు, వార్డు అధ్యక్షులు కార్పొరేషన్ డైరెక్టర్లు, మహిళలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్నికల విధుల్లో సెక్టోరల్ అధికారుల బాధ్యత విస్తృతమైనది

### పబ్లిక్ సెక్టార్ సంస్థల అధికారులతో కలెక్టర్ సమీక్ష



విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త

సాధారణ ఎన్నికలు 2024కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం సంస్థల మానవ వనరుల వినియోగంపై వివిధ కేంద్ర సంస్థల అధికారులతో జిల్లాకలెక్టర్ డా. ఏ మల్లికార్జున శనివారం ఉదయం కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జీవీఎంసీ కమిషన్ సాయికాంత్ వర్మతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విభాగాల నుంచి వివిధ కేటగిరీలో అధికారులు ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నందున జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అన్నారు. ఉద్యోగులు ఎవరు ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని పాల్గొనరాదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల యొక్క అతిథి గృహాలను రాజకీయ నాయకులకు, కార్యక్రమాలకు కేటాయించరాదని అన్నారు. ఈవీఎంల నిర్వహణ మొదలగు వాటికి సంబంధించి పీఓ, ఏపీఓ, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని అన్నారు. మొదటి, రెండవ ర్యాండ్ మైజేషన్ ప్రక్రియ తర్వాత ఉద్యోగులకు తమ పోలింగ్ స్టేషన్ వివరాలు తమతోపాటు ఉండే సిబ్బంది వివరాలు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. అన్ని అంశాలలో క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని సెక్టోరల్ అధికారులు ఈవీఎంల వివిధ పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన పూర్తి పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఓటర్లు ఏ విధంగా కూడా ప్రభావితం కాకుండా ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి అధికారులు నడుచుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల విధుల ఉద్యోగుల ప్రభుత్వం నిర్వహించే ప్రతి శిక్షణ, అన్ని కార్యక్రమాలకు తప్పకుండా హాజరుకావలని అన్నారు ఎటువంటి మినహాయింపులు లేవని పేర్కొన్నారు. జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన తర్వాత మోడల్ కోడ్ ఆఫ్ కాంట్రాక్ట్ అమల్లోకి వస్తుందని దానిలో భాగంగా ప్రతి సంస్థ తమ కార్యాలయం ఆవరణలో రాజకీయ నాయకులకు సంబంధించిన ఫోటోలు బ్యానర్లు, పోస్టర్లు, హోర్డింగ్స్ ఎటువంటివి ఉన్న తక్షణమే తొలగించవలసి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరు కూడా రాజకీయ పార్టీల ప్రచారంలో పాల్గొనరాదని అన్నారు.ఈకార్యక్రమంలో డిఆర్ఓ కె మోహనకుమార్ ఎన్నికల సిబ్బంది, వివిధ సంస్థల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థుల జాబితా విడుదల

విశాఖసిటీ, మార్చి 16 ప్రభాతవార్త

ఏపీలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. శనివారం ఇడుపులపాయలో ఆయన తండ్రి రాజశేఖరరెడ్డి సమాధి వద్ద నివాళులు అర్పించి అనంతరం జాబితా వెల్లడించారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాలు, 25 లోక్‌సభ స్థానాలకు గాను 24 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. ఎమ్మెల్యే జాబితాను మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రకటించగా ఎంపీజాబితాను ఎంపీ నందిగం సురేశ్ వెల్లడించారు. 32 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు, 14 మంది సిట్టింగ్ ఎంపీలను పక్కన పెట్టారు. భీమిలి నియోజకవర్గంకు ముత్తంశెట్టి శ్రీనివాస్, విశాఖతూర్పు ఎం.వి.వి. సత్యనారాయణ, విశాఖదక్షిణం కు వాసుపల్లి గణేష్‌కుమార్, విశాఖ ఉత్తరంకు కె.కె.రాజు. విశాఖ పశ్చిమకు ఆడారి ఆనంద్‌కుమార్, గాజువాక గుడివాడ అమర్నాథ్, చోడవరం కరణం ధర్మశ్రీ, మాడుగులకు బూడిముత్యాలనాయుడు, అనకాపల్లికి మలసాల భరత్, పెందుర్తి కు అన్నంరెడ్డి అదీప్‌రాజు, యలమంచిలి రమణమూర్తి రాజు. పాయకరావుపేట కంబాల జోగులు, నర్సీపట్నం కు పి.ఉమాశంకర్ గణేష్, అరకులోయ కు నాగులపల్లి ధనలక్ష్మి, పాడేరు కు ఎం.విశ్వేశ్వర రాజు కు కేటాయించారు.

## వండర్ కిడ్స్ ఓ అద్భుతం

### ఢిల్లీ విద్యావేత్త బృందం

విశాఖసిటీ, మార్చి 16 ప్రభాతవార్త

విద్యార్థులకు ఉత్తమ విద్యతో పాటు క్రమశిక్షణ సంస్కృతి సంప్రదాయాలను సమపాళ్లలో అందిస్తున్న స్కూల్ ఆఫ్ వండర్‌కిడ్స్ ఓ అద్భుతం అని విద్యావేత్తల బృందం కొనియాడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ మెంటార్ కృష్ణారెడ్డి విశాఖపట్నం అప్పన్న సహృదయ యువిని సత్యనారాయణ తోపాటు ఢిల్లీ హర్యానా నుండి ఆరు గురు విద్యావేత్తల బృందం పాఠశాలలో అభివృద్ధి చెందుతున్న వినూత్న విధానాలు ఉత్తమ అభ్యాసాలను అన్వేషించేందుకు స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ పాఠశాలల్లో విద్యను పెంపొందించడం కోసం భారతదేశం అంతటా ఉన్న ఇతర విద్యావేత్తలతో అదే విషయాన్ని పంచుకోవడం వారి లక్ష్యంగా చెప్పారు. చిన్నారులు ఆహారాలు ప్రతిభ కనబరిచారన్నారు. స్కూల్ ఆఫ్‌వండర్ కిడ్స్ కె.జి.లెవెల్ వరకుబుక్స్ ఉండవని హోంవర్క్ రాయడం ఉండదని కానీ యూకేజీ విద్యార్థులు హిందూ పేపర్ చదవడం తమకు ఆశ్చర్యాన్ని కలిగించిందని వారు తెలిపారు.

## మార్చి 18 నుంచి 30 వరకు పదో తరగతి పరీక్షలు

7వ పేజీ తరువాయి..

జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేశామని తెలిపారు. కలెక్టరేట్ వీసీ హాలులో శనివారం మధ్యాహ్నం స్కూల్ ఎడ్యుకేషన్ ఆర్ జెడి డీఈవోలతో కలిసి జిల్లా కలెక్టర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. పదో తరగతి పరీక్షల షెడ్యూల్ ఇతర ఏర్పాట్ల గురించి వివరించారు. పరీక్షల నిర్వహణ కోసం 138పరీక్షా కేంద్రాలను గుర్తించామని వాటిలో 48 ఎ కేటగిరి కేంద్రాలు 81 బి కేటగిరీ కేంద్రాలు 09 సి కేటగిరీ కేంద్రాలు ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. స్టోరేజీ కోసం 33పోలీస్ స్టేసన్ పాయింట్లను గుర్తించామని చెప్పారు. 14రూట్‌లు ఏర్పాటు చేశామని ఐదుగురు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించామని వెల్లడించారు. జిల్లాలో ఎటువంటి సమస్యాత్మక కేంద్రాలూ లేవని స్పష్టం చేశారు. 138పరీక్షా కేంద్రాలకు 138మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 138 మంది డిపార్ట్ మెంటల్ ఆఫీసర్లు 1, 258మంది ఇన్విజిలేటర్లను నియమించామని వివరించారు. ప్రతీ కేంద్రాలలోనూ అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని పేర్కొన్నారు. ఫిర్యాదుల పరిష్కారం సహాయం లేదా సమాచారం కోసం ప్రత్యేక బృందాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. 9248818959, 7780453490లను సంప్రదించవచ్చని సూచించారు. 138 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసిన అన్ని ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు ప్రథమ చికిత్స కోసం సిబ్బందిని నియమించామని ఓఆర్ఎస్ సాచెట్‌లు అందుబాటులో ఉంచామని వివరించారు. ప్రతి పరీక్షా కేంద్ర వద్ద పోలీసు బందోబస్త్ ఉంటుందని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలను విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాదని, అనుమతించరాదని స్పష్టం చేశారు. లీక్‌లను నిరోధించడడానికి పరీక్షప్రశ్న పత్రాలపై ప్రత్యేకమైన క్యూఆర్ ఉంటుందని తెలిపారు.

### ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ 2024 పరీక్షలు:

ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ 2024 పరీక్ష షెడ్యూల్ ప్రకారం మార్చి 18నుంచి 27వ తేదీ వరకు 10వ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల వరకు ప్రతిరోజూ ఒక పేపర్ ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు మార్చి 30వ తేదీ నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు జరుగుతాయని పేర్నొన్నారు. జిల్లాలో పదో తరగతి ఇంటర్ కలిపి 2,201 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లను నియమించామని ఇతర ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. విలేకరులు సమావేశంలో స్కూల్ ఎడ్యుకేషన్ ఆర్‌జిడి విజయభాస్కర్, డీఈవో ఎల్ చంద్రకళ పాల్గొన్నారు.

## మోగిన ఎన్నికల నగారా..

7వ పేజీ తరువాయి..

వినియోగించు కోనున్నారు. ఎక్కడ ఓటర్లను మభ్యపెట్టే అంశాలు జరుగుతున్న ఎవరైనా ఫోటో తీసిని సి.విజిల్‌లో పెట్టొచ్చు అని తెలిపారు. కేసలు విషయాన్ని కచ్చితంగా అభ్యర్థులు పత్రికలు, టీవీలో ప్రకటించాలి అని వివరించారు.

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు మార్గదర్శకాల జారీ చేసిన సీఈవో..

లోక్‌సభ ఎన్నికలతో పాటు ఏపీ సహా నాలుగు రాష్ట్రాల ఎన్నికలకు శనివారం మధ్యాహ్నం ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది.. ఆ వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాబోతోంది. అయితే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగానే తీసుకోవాల్సి న జాగ్రత్తలపై మార్గదర్శలాల జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిషన్ ప్రధానాధికారి (ఏపీ సీఈవో) ప్రభుత్వాఫీసుల్లో ప్రధాని సీఎం మంత్రుల ఫోటోలను తొలగించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. కోడ్ అమల్లోకొచ్చిన 24 గంటల్లోగా ప్రభుత్వ ఆఫీసుల వద్ద రాజకీయ నేతల పోస్టర్లు, కటౌట్లు తొలగించాలని సూచించారు. పొలిటికల్ హోర్డింగులు పోస్టర్లు, గోడరాతలు తొలగించాలని అదేశించింది బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, రోడ్లు బస్సు లు విద్యుత్ స్థంబాల పైన ప్రకటనలు తొలగించాలని సీఈవో పేర్కొంది. ఇక, ప్రజాధనంతో పత్రికలు టీవీల్లో ఇచ్చే ప్రభుత్వ పథకాల ప్రకటనలు కూడా నిలిపివేయాలనన్న సీఈవో స్పష్టం చేశారు. కోడ్ అమల్లోకి రాగానే అన్ని ప్రభుత్వ వెబ్ సైట్ల నుంచి మంత్రులు ప్రజాప్రతినిధుల ఫోటోలను తొలగించాలని పేర్కొంది. కోడ్ అమల్లోకి రాగానే మంత్రులకు ప్రభుత్వ అధికారిక వాహనాలు వినియోగం నిలిపేయాలని సూచించింది. ఎన్నికల ప్రక్రియలో ఉన్న అధికారులు అధికార యంత్రాంగం బదిలీలపై పూర్తి నిషేధం అమలు అవుతుందన్నారు. సీఈవో మీనా మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులకు పైలట్ కార్లు, సైరన్ వినియోగించకూడదని వెల్లడించారు. ప్రభుత్వం గెస్ట్ హౌసుల నుంచి మంత్రులు ప్రజాప్రతినిధుల్ని ఖాళీ చేయించాలని స్పష్టం చేశారు.

## వెలమ సామాజిక వర్గానికి ఎన్నికల్లో అవకాశం కల్పించాలి

7వ పేజీ తరువాయి..

నియోజకవర్గంలో వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ పరిశీలకులుగా నియమించడం జరిగింది. దానికి అనుగణంగా వారు కష్టపడి ఇచ్చిన భాధ్యతను నెరవేరుస్తు గెలిపించడం జరిగింది. తదుపరి పార్టీలో వారి సేవలు గుర్తించి అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గ పరిశీలకులుగా నియమించడం జరిగింది. వారు ఎలమంచిలి నియోజకవర్గంలో చేసిన సేవలు, అక్కడ పార్టీలో ఉన్న అన్ని ఇబ్బందులు తొలగించి పార్టీని ఒకే తాటిపైకి తీసుకురావడం జరిగింది. వారి ఎలమంచిలి నియోజకవర్గంలో చేసిన సేవలు గుర్తించి పలుమార్లు అభినందించడం జరిగింది.ముఖ్యమంత్రి కొన్ని సమీకరణాల వల్ల అది కుదరనందున వారికి వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా నియమించడం జరిగింది. పార్టీకి వారు చేసిన సేవలు గుర్తించి తగిన ప్రత్యేక న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.అయినా వారు అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థిగా అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో అత్యధిక వెలమ సామాజిక వర్గం ఉన్నందువల్ల అవకాశాన్ని కల్పించమని ఆశించి ఉన్నారు.

## ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం..

గాజువాక మార్చి16,ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నవేళ ఏపీలో కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. కేడర్‌ను సమాయత్తం చేసేచర్యలలో భాగంగా శనివారం విశాఖ ఉక్కు పరిశ్రమ తృష్ణా క్రీడా మైదానంలో భారీ బహిరంగసభను ఏర్పాటు చేసింది. ఏపీసిసి అద్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ 'న్యాయ సాధన సభ'లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా, మాజీ మంత్రులు రఘువీరారెడ్డి,జెడీ శీలం, పల్లంరాజు, నాయకులు కేవీపీ రామచంద్రరావు, సిపిఐ నారాయణ, సిపియం నర్సింగరావులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మనమంతా తెలుగువాళ్ళం,ఒకరికొకరి సమస్యలను పరిష్కరించుకుందాం. మనమంతా ఐఖ్యంగా ఉంటే మనల్ని ఎవరు ఏమీ చేయలేరని ఘాటుగా స్పందించారు. అనంతరం ఏపీ సి.యం.జగన్మోహన్‌రెడ్డి పై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. దివంగత నేత డా. వైయస్ రాజశేఖర్‌రెడ్డి సంకల్పం నెరవేర్చినవారే ఆయన వారసులవుతారని అన్నారు. ఏపీలో పాలించే నాయకులు కావాలనుకుంటున్నారు. ప్రశ్నించే గొంతుకులు ఎవరికి లేవు. ప్రశ్నించే గొంతుకులున్నప్పుడే పాలకులు మన మాట వింటారు. కేంద్రంలోని మోడి ఈ ప్రాంతాన్ని పై ఆధిపత్యం చెలాయించాలనుకుంటున్నాడంటే, ప్రశ్నించే గొంతుకు లేకపోవడం వలనే అని అన్నారు.పదేళ్ళు అయినా పోలవరం పూర్తికాలేదు.పదేళ్ళు అయిన రాజధాని ఎక్కడ అంటే సమాధానం లేని పరిస్థితి ఏపీ కి దాపురించింది. ఏపీ ఆత్మగౌరవాన్ని ఢీల్లీలో తాకట్టు పెట్టారు.ఢీల్లీలో సలాం చేయడం తప్ప, రాష్ట్రానికి సాధించిందేమి లేదని అన్నారు. దివంగత నేత వైయస్ ఆర్ మొక్కవోని దీక్షతో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధిపదంలో నడిపించారని, 1999లో చేవేళ్ళనుంచి ఇచ్చాపురం వరకు మండుటెండలో పాదయాత్ర చేసి దళితులు, బీసీలు, గిరిజనులుమైనార్టీలు,ఆదివాసీలు, మహిళల, పేదల హృదయాల చప్పుడు విని 2004లో ఇందిరమ్మ రాజ్యం తెచ్చి కాంగ్రేస్‌కు పేరు తెచ్చారన్నారు. ఉచిత కరెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీతో ఫీజ్ రియంబర్స్‌మెంటులతో పేదప్రజలకు కార్పోరేట్ వైద్యం అందించారు. కరువు కాటకాలతో రైతు, నేతన్నలు,గీతన్నలు ఊరిపోసుకుంటేంటే వారికోసం జలయజ్ఞం తీసుకొచ్చారు.సంక్షేమ రాజ్యంగా ఏపీని తీర్చిదిద్దారు వైయస్ఆర్. బిజేపి అంటే బాబు, జగన్ ,పవన్ మొది బలం బలగం. ఎవరు గెలిచిన ఆయన దోడ్లోకి పోవలిన వాళ్ళే అని ఘాటుగా విమర్శించారు. జగన్, బాబులు ఒక్కటే మోడీకి తొత్తులు. తెదేపా 5ఏళ్ళు, వైకాపా 5ఏళ్ళు పాలించిన పోలవరం ఎందుకు పూర్తికాలేదు,రాజధాని ఎందుకు లేదు అని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు ప్రవేటు పరం కాకుండా ఆగాలన్న, రాజధాని నిర్మించాలన్న, పేద, బలహీన వర్గాలు సంతోషంగా ఉండాలన్న కాంగ్రేసిని ఆదరించండని అన్నారు. వైయస్ఆర్ బిడ్డ వైయస్ షర్మిలరెడ్డి మీ ముందుకు వచ్చింది. మీ కష్టాలు తీర్చుతుంది. మీ వెంటే ఉంటుంది. ఒక్కసారి ఆలోచించండి. ఏపీకి పూర్వ వైభవం వస్తుంది. కాంగ్రేస్‌కు ఓటేసి గెలిపించండని ప్రజలను కోరారు. ఏపీ సిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి మాట్లాడుతూ రాజధాని లేని రాష్ట్రాన్ని సృష్టించింది జగన్ ప్రభుత్వం అని మద్దారు. మూకుమ్మడి రాజీనామాలతో ప్రత్యేక హోదా తెస్తాను అని చెప్పి జగన్ కేంద్రంతో ములాఖాత్ అయిపోయాడని మండిపడ్డారు. చిన్నాన్నను హత్యకు పాల్పడినవారిని ఇంతవరకు కనిపెట్టలేని దద్దమ్మ ప్రభుత్వం అని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రభుత్వమే మద్యం అమ్ముతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతుందని, మద్యాంధ్రప్రదేశ్‌గా ఏపీని మార్చిందని మండిపడ్డారు. పదేళ్ళు అయినా రాజధానిలేదు, పోలవరం పూర్తి చేయలేదు, నిరుద్యోగం పెరుగుపోయింది. పథకాల పేరుతో అప్పులాంధ్రప్రదేశ్‌గా చేసింది. వైకాపా ప్రభుత్వం అని దుయ్యబట్టారు. సిద్ధం..సిద్ధం అంటున్న జగన్ దేనికి సిద్ధం చెప్పాలన్నారు. ఓడిపోవడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. మద్యపానం నిషేదం చేస్తానని చెప్పి మహిళలను, 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేయడానికి సిద్ధమా అని, దేనికి సిద్ధం అని అడిగారు. ప్రజలు నిన్ను ఇంటికి పంపించడానికి సిద్ధంగా ఉన్నారని మండిపడ్డారు. సిద్ధం సభలకు 600కోట్లు ప్రజాదనం లూటీ చేసారని అన్నారు. బిజేపి అంటే బాబు, జగన్, పవన్ అని, ఒక్క ఎమ్మెల్యేగాని,ఎంపీగాని లేకుండా ఏపీని గుప్పెట్లో పెట్టుకుంది బిజేపి. వారితో ద్యూయట్లు పాడుతుంది. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రవేటీకరణ చేస్తు ఆదాని, అంబానిలకు దాసోహం చేస్తుంది. పారిశ్రామికంగా దేశాన్ని దెబ్బతీస్తుందని మండిపడ్డారు. ఏపీకి ప్రత్యేక హోదా కాంగ్రేస్‌పార్టీతోనే సాధ్యం అని అన్నారు. ఏపీకి రాజధాని నిర్మాణం కాంగ్రేస్ పార్టీతోనే అని అన్నారు. అధికారం వచ్చిన 10రోజులలో ప్రత్యేక హోదా కల్పిస్తామని, తొలి సంతకం ఏపీకి ప్రత్యేక హోదా పైనే అని మాటిస్తున్నానని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ విశాఖ ఉక్కును ఎట్టిపరిస్థితిలలతో ప్రవేటు పరం కానివ్వకుండా కాపాడుతాం, ఉక్కు నిర్వాసితులకు, కార్మికులకు అండగా ఉంటామని అన్నారు. ప్రజలు గొప్పవారు, ఒక్కసారి ఆలోచించండి. వైయస్ ఆర్ బిడ్డగా అడుగుతున్నా మళ్లీ ఏపీకి పూర్వ వైభవం రావాలంటే కాంగ్రేస్‌ని గెలిపించండి. వైయాస్‌ఆర్ రాజ్యం కోసం కాంగ్రేస్‌కు ఓటు వేయండి అని అన్నారు. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు ఆదినారాయణ, సిపిఐ నారాయణ, సిపియం నర్సింగరావులు మాట్లాడుతూ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగేవరకు పోరాటం చేస్తామని కేంద్రాన్ని హెచ్చరించారు. విశాఖ ఉక్కు ప్రవేటీకీకరణకు ప్రోత్సహిస్తున్న పార్టీలను ఇంటికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రేస్‌పార్టీ నాయకులు రుద్రరాజు, జిల్లా నాయకులు గంపగోవింద్, ఉక్కు యూనియన్ నాయకులు, నిర్వాసితులు, కాంగ్రేస్ కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు.

## వేగ్-9ని తనిఖీ చేసిన రైల్వే డీఆర్ఎం

విశాఖసిటీ, మార్చి 16 ప్రభాతవార్త

ఎలక్ట్రికల్ లోకోషెడ్ లో వేగ్9ని రైల్వే డీఆర్ఎం సౌరబ్ ప్రసాద్ తనిఖీ చేశారు. రైల్వే భద్రత ఫైలట్ డ్రైవింగ్ సౌకర్యాన్ని మెరుగుపరచడానికి ఉద్దేశించిన ఆధునిక ఫీచర్లతో విశాఖపట్నం ఎలెక్ట్ లోకోషెడ్ ద్వారా అప్‌గ్రేడ్ చేయబడింది. హెడ్‌లోని అండర్ గేర్ మెయింటెనెన్స్ డిపో, ల్యాబ్‌లు, లోకోలను కూడా డీఆర్ఎం పరిశీలించారు. లోకో లో పనితీరును తెలుసుకునేందుకు షెడ్డు వద్ద అధికారులతో మాట్లాడారు. డీఆర్ఎం తో కలసి షెడ్ ఎలక్ట్రికల్ శాఖ ఉన్నతాధికారులు తనిఖీ చేశారు.

## చంద్రబాబునాయుడుని కలిసిన మాజీ మంత్రి గంటా, నారాయణలు

విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త

జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు, శనివారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు మరో మాజీ మంత్రి నారాయణ, గంటా శ్రీనివాసరావు అల్లుడు ప్రశాంత్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## వైఎస్సార్ బిసిల పార్టీకాదు, బిసిలకు ద్రోహం చేసే పార్టీ

జగదాంబ, మార్చి 16,ప్రభాతవార్త

విశాఖ నగరంలో మెజార్టీ కులస్తులైన యావులకు అధికార వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ మొండి చూపించింది. యాదవులకే ప్రాధాన్యత అని పదేపదే చెప్పిన బయటి ప్రాంతానికి చెందిన రెడ్లు విజయసాయిరెడ్డి, వైవి.సుబ్బారెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డతో కుమ్మక్కై యాదవులకు కేటాయిస్తూ వచ్చింది. ఆ రెండు ఎన్నికలలో టిడిపి గాజువాకను యాదవులకు కేటాయించింది. ఆ ఎన్నికలలో కూడా ఈ రెండు ప్రధానపార్టీ సామాజిక సమీకరణలు ఇలాగే ఉంటాయని భావించారు. నాలుగునెలల క్రితం వరకు యాదవ వర్గానికి చెందిన అక్కరమాని విజయనిర్మల వైఎస్సార్ కాంగ్రెస్ విశాఖతూరుప నియోజకవర్గ సమన్వయకర్తగా ఉన్నారు. ఆమె స్థానంలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన విశాఖ ఎంపి ఎంవివిసత్యనారాణను తీసుకురావడంతో గాజువాకలో రామచంద్రరావుకు అవకాశం కల్పించారు. ఇప్పుడు ఆయనను కూడా తీసేయడంతో యాదవులకు అధికార పార్టీ వైకాపా తీరని ద్రోహం చేసింద న్నారు. విశాఖలో తూర్పు, పశ్చిమ, ఉత్తర, దక్షిణ, గాజువాక, భీమిలి నియోజకవర్గాలు యాదవులకు అనుకూలమైనవి. విశాఖకు చెందిన ఈసారపు వాసుదేవరావు, పల్లాసింహాచలం, రాజానరమణి, పిన్నింటి వరలక్ష్మి, పల్లాశ్రీనివాస్‌లు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యార. రాజానా రమణి మేయర్‌గా కూడా చేసారు. అక్కరమాని విజయనిర్మల వుడా చైర్‌పర్సన్‌గా పనిచేసారు. ప్రస్తుత మేయర్ హరివెంకట కుమారి యాదవ కులస్తురాలే. యాదవులు మెజార్టీ ఉన్న విశాఖలో ఒక్క ఎంఎల్‌ఏ సీటును యాదవు లకు కేటాయించకపోవడం భాధాకరం. విశాఖలోని యాదవులేకాకుండా ఉత్తరాంధ్ర యాదవులంతా ఏకమై వైఎస్సార్ కాంగ్రెస్‌ను ఓడించాలి. ఉమ్మడి విశాఖ జిల్లాలో జనసేనకు వచ్చిన నాలుగుస్లీలో ఒకటి యాదవులకు కేటాయించింది. టిడిపి పార్టీ కూడా విశాఖ పార్లమెంటు పరిధిలో ఒక సీటు యాదవులకు కేటాయించింది. వైఎస్సార్ కాంగ్రెస్ మాత్రమే యాదవులకు ద్రోహం చేసింది. దీనికి యాదవులంతా వైకాపాకు ఓటు ద్వారా బుద్ధిచెప్పాలి. ఈ సమావేశంలో టిడిపి పార్లమెంట్‌ఉపాధ్యక్షుడు బొట్టా వెంకటరమణ, బిజెపి జివిఎంసి ఫ్లోర్ లీడర్ గంకల కవిత, బిజెపి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గంకల అప్పారావు,మాజీ కార్పొరేటర్ బుద్ధల అనురాధ పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన మరుక్షణం నుంచే ఎలక్షన్ కోడ్ అమల్లోకి..

### జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, మార్చి 16, ప్రభాతవార్త

కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన మరుక్షణం నుంచే ఎన్నికలకోడ్ అమల్లోకి వస్తుందని అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లాకలెక్టర్ రవిపట్టణ్‌శెట్టి పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, వాలంటీర్లుఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి వీల్లేదని స్పష్టంచేసారు. ఎన్నికల సంఘం నిబంధనలు, నియమావళికి లోబడి అందరూ పనిచేయాల్సి ఉంటుందని సూచించారు.నియమావళిని ఉల్లంఘించరాని, ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన నేపథ్యంలో ఎస్పీ కెవి మురళీకృష్ణ, ఎడిషనల్ ఎస్పీ విజయ్‌బాస్కర్,డిఆర్ఒ దయానిధి, ఎంసిఎంసి నోడల్ అధిఆరి లక్ష్మి, ఎని న్నకల సెల్ అధికారులతో కలిసి శనివారం సాయంత్రం 6 గంటలకు విలేకరుల సమావేశం నిర్వహిచారు. ఎన్నికల షెడ్యూల్ ఇతర ప్రక్రియలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఎన్నికల నియమావళి తక్షనమే అమల్లోకి వస్తుందని..అందరూ అప్రసమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిధిలోఉన్న రాజకీయ నాయకుల చి త్రపటాలు, పోస్టర్లు, బ్యానర్లు తొలగించాలనిచెప్పారు. బస్సులపై, బస్‌స్టేషన్లఓ, పబ్లిక్‌ప్రదేశాల్లో ఉన్న అనధికార రాజకీయ పరమైన ప్రకటనల, ఇతర చిత్రాలను 48 గంటల్లోగా తొలగించాలన్నారు. ప్రభుత్వసైట్లలో ఉన్న ఆజకీయ పరమైన ఫోటోలను కూడా తొలగించాల్సి ఉంటుందని అన్నారు. రాజకీయ పరమైన ప్రకటనలకు సంబంధించి ఎన్నికల కమిషన్ నియమావళిని రూపొందించిందని దాని మేరకు తదుపరి ప్రక్రియలు కొనసాగుతాయన్నారు. సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా 24 ఎస్ఎస్‌టి.బృందాలను నియమించామని చెపాపరు. జిల్లాలో పోలింగ్‌కు అవసరమైన బ్యాలెట్ యూనిట్‌స 4782, కంట్రోల్ యూనిట్స్ 3913 , వివి పేట్స్ 4594 ఉన్నాయని, బఫర్ స్టాక్ కూడా ఉంచామని ఎలియచేసారు. జిల్లాలో ప్రధానపోలింగ్ కేంద్రాలు 1529 ఉనా న్నయన్నారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాలు, ఒక పార్లమెంట్‌కు సంబంధించి ఆర్వోలను నియమించామని స్పష్టతిచ్చారు. 16.3.2024 నాటికి జిల్లాలో పురుష ఓటర్లు 6,21,995, ఆన్‌సజెండర్ ఓటర్లు 27 వెరసి మొత్తంగా 12,78,478 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందు జిల్లా కలెక్టరేట్‌లోకమాండ్‌కంట్రోల్‌రూం ఏర్పాటు చేసామని కలెక్టర్ చెప్పారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అవిరళ కృషిచేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రూ.50 వుల మించి నగదు తీసుకెళ్ళరాదని, వ్యాపార కార్యకలాపాలకు సంబంధించి నగదు తీసుకెళ్ళాల్సి ఉంటే ముందస్తు అనుమతి తీసుకోవాలని జిల్లాకలెక్టర్ రవిపట్టణ్‌శెట్టి తెలిపారు.

### ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేసన్

రాష్ట్రంలో ఏప్రిల్ 18, 2024న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుందని తదుపరి అన్ని ప్రక్రియలు మొదలవుతాయని కలెక్టర్ చెపాపరు. మే 13వ తేదీన పోలింగ్ ఉంటుందని, జూన్ 4న లెక్కింపు ప్రక్రియ ఉంటుందని వివరించారు. నామినేషన్ విత్‌డ్రాలు జరగదానికి పదిరోజు ముందువరకు కొత్త ఓటర్లుగా చేరేందుకుఅవకాశం ఉంటుందని, ఇంకా ఎవరైనా ఉంటే ఫారం-6దరఖాస్తులు సమరిపంచుకోవచ్చని జిల్లాకలెక్టర్ స్పష్టం చేశారు.

## అరకులోయలో వైసిపి సంబరాలు

### అరకు ఎంపి అభ్యర్థిగా డాక్టర్ తనూజ రాణి -అసెంబ్లీ అభ్యర్థిగా రేగం మత్స్యలింగం -ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఆధ్వర్యంలో అభినందన ర్యాలీ -కార్యకర్తల్లో నూతనోత్సాహం

అరకులోయ, మార్చి 16, ప్రభాతవార్త



రాష్ట్రంలో మరి కొద్ది రోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబందించి వైయస్ఆర్‌సిపి తమ పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్దులను శనివారం ప్రకటించడంతో అరకలోయ నియోజకవర్గం పరిదిలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. వైసిపి అరకు పార్లమెంట్ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ కోడలు, వైసిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్ భార్య డా.తనూజ రాణి ని, అలాగే అరకు అసెంబ్లీ అభ్యర్థిగా రేగం మత్స్యలింగంను పార్టీ ప్రకటించింది. దీంతో స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఆద్వర్యంలో నాయకులు, కార్యకర్తలు అభినందన ర్యాలి ని ఘనంగా నిర్వహించారు. ర్యాలిలో జై జగన్, జై జై జగన్ అంటూ నినదించారు. అనంతరం స్థానిక నాలుగు రోడ్లు జంక్షన్ వద్ద ఉన్న వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాలులర్పించారు. వైసిపి పార్టీ తమ అభ్యర్థులను ప్రటించడం తో కార్యక్తలో జోష్ నెలకొంది. ఈ సందర్బంగా అరకు ఎంపి అభ్యర్థిని డాక్టర్ తనూజ రాణి మాట్లాడుతూ తనపై నమ్మకం వుంచి అరకు పార్లమెంట్ అభ్యర్థిగానిగా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, పార్టీ పెద్దలు రీజనల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, డిప్యూడి కో ఆర్డినేటర్ గుడివాడ అమర్నాథ్, చిన్నశ్రీను లకు తమ కృతజ్ఞతలు తెలియజేసారు. వచ్చే ఎన్నికల్లో తన గెలుపుతో పాటు, పార్లమెంట్ పరిదిలో ఉన్న ఏడు అసెంబ్లీ స్థానాల్లో వైసిపి అభ్యర్దుల గెలుపుకు తీవ్రంగా కృషి చేస్తానని చెప్పారు. ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి వైసిపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తన మామయ్య అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ను ఆదరించినట్లే తనను కూడా ఏడు అసెంబ్లీ నియోజకవర్గం పరిదిలో ఉన్న ఓటర్లు ఆశ్వీరదించి ఎంపిగా గెలిపించి పార్లమెంట్ కు పంపించాలని విజ్ఞప్తి చేసారు. అదే విదంగా సంక్షేమ పాలనను అందిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరో సారి ముఖ్యమంత్రి ని చేసుకుందామన్నారు. ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ వైసిపి అరకు పార్లమెంట్ అభర్ధి డాక్టర్ తనూజ రాణి, అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం ను గెలిపించాలని కోరారు. వైసిపి పాలనలో సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే వచ్చాయని, మరో సారి జగనన్న ముఖ్యమంత్రిని చేయాలని విజ ్రప్తి చేసారు. ఇదిలా ఉండగా అభినందన ర్యాలి లో వైసిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున మందుగుండు సామాగ్రి వెలిగించి సందడి చేసారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఐటిడిఎ పివో



చింతూరు డిశంబర్ 16ప్రభాతవార్త

ఎన్నికల నాగారా మోగటంతో అధికారుల హడావిడి మోదలైంది. శనివారం చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య మండలంలోని పలు పోలింగ్ బూతులను పరిశీలించి అక్కడ అవసరమైన సౌకర్యాల ఏర్పాటు తీసుకోవలసిన చర్యలను అధికారులకు సూచించారు. ఎర్రంపేట, చింతూరు, చూటూరు, ఏజి కొడేరు, మల్లేతోట తదతర చోట్ల ఉన్న యూపియస్,ఆశ్రమ పాఠశాలలను ఆయన పరిశీలించారు.ఆయన వెంట చింతూరు తాశీల్దార్,రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా గాయిత్రి కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త

గాయిత్రి విద్యా పరిషత్ డిగ్రీ పీజీ కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం కళాశాల బుషికొండ ప్రాంగణం లో ఘనంగా నిర్వహించారు. ఈ 11, 12, గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ముఖ్య అతిధిగా ఏయూ వీసీ ఆచార్య పీవీజీడి ప్రసాద్‌రెడ్డి హాజరయి మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను వృద్ధి చేసుకోవాలని సూచించారు. విద్యతోపాటు సాంకేతిక నైపుణ్యాలను వృద్ధిచేసుకోవాలని సూచించారు. విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాలు అభివృద్ధి చేసుకుంటేనే భవిష్యత్తులో రాణించగలరు అన్నారు విద్యార్థులు ఎంచుకునే రంగంలో ఉపాధి కల్పించే దిశగా ఎంటర్‌ప్రెన్యూర్ గా మారాలన్నారు. సభ అధ్యక్షత వహించిన జీవీపీ అధ్యక్షులు ఆచార్య పిఎస్ రావు మాట్లాడుతూ కళాశాల ఏర్పడిన నుంచి నాటి నుంచి తమ పనితీరును ప్రగతిని వివరించారు. ప్రిన్సిపల్ ఆచార్య ఎస్ రజని తమ కళాశాల అందిస్తున్న కోర్సులు పరిశ్రమల తో విద్య సంబంధాలు ప్లేస్మెంట్స్ గురించి తెలిపారు. 2022లో ఉత్తీర్ణులైన 305మంది పీజీ విద్యార్థులకు 901మంది యూజీ విద్యార్థులకు మొత్తం 2344మందికి ఏయూ అందించే డిగ్రీ లను వీసీ చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా టాపర్స్ గా నిలిచిన యుసీ పీజీలో 9దేశ మంది చొప్పన మొత్తం 18మందికి బంగారు పతకాలు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో గాయి త్రి విద్యాపరిషత్ ఉపాధ్యక్షులు డివిఎస్ కామేశ్వరరావు, యాజమాన్య సభ్యులు డి దక్షిణామూర్తి ఆచార్య ప్రగడ రాజగణపతి, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కె మురళి సామేశ్వరరావు సహా కళాశాలకు చెందిన పలువురు ఆచార్యులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## మూడుగుళ్ళ ముఖద్వారం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కె కె రాజు

విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త



అక్కయ్యపాలెం మూడుగుళ్ళు ముఖ ద్వారం శంకుస్థాపన కార్యక్రమం గౌరీ సేవా సంఘం అధ్యక్షులు కోయిలాడ వేణుగోపాల్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ముఖ ద్వారా శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా అక్కయ్యపాలెం లో కె కె రాజు మాట్లాడుతూ ఇక్కడి మూడుగుళ్ళు చుట్టుపక్కల ప్రాంతాల్లో మంచి గుర్తింపు ఉందనిఇటువంటి ఆలయాలకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తూ ఉంటారని అన్నారు. ముఖ్యంగా ముఖద్వారా నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్‌రావు, కార్పొరేటర్లు, అల్ల లీలావతి శ్రీనివాస్ ఉష్మశ్రీ ఆదారి రవి, రాజగిరి అప్పారావు, పాలక మండలి సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అహం బ్రహ్మాస్మి మహేశ్వర జ్ఞాన మందిరం భూమి పూజ కార్యక్రమం

### జుత్తాడ గ్రామంలో శంకర్‌రావు నేతృత్వంలో జ్ఞాన మందిరం నిర్మాణం



విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త

ధ్యానం అనేది దాని కోసం చంచలమైన మనస్సు ఎడతెగకుండా ఉన్నప్పుడు...ప్రాంతి స్వాము... తో...శ్వాసతో ధ్యాన ప్రక్రియ చాలా సులభం మీ కళ్ళు మూసుకొని మీ సాధారణ సహజమైన శ్వాసపై ధ్యానించండి, ప్రశాంతమైన శ్వాసతో ఉండండి ధ్యానం మనస్సు ఎడతెగని చంచలమైన, పనికిరాని తరంగాలను నిశ్శబ్దం చేస్తుంది ఎన్నో మంచి ఆరోగ్యానికి గొప్ప మనశ్శాంతికి జీవితంలో పరిపూర్ణ జ్ఞానానికి దారితీసే ఆత్మ యొక్క శక్తిని కనిపెడుతుంది ధ్యాన విధానం... పిరమిడ్ శక్తి, పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ స్ మూవ్‌మెంట్ పద్దెనిమిది మార్గదర్శక సూత్రాల నుంచి నేర్చుకోవలసిన ముఖ్యమైన అంశాలలో పిరమిడ్ పవర్ ఒకటి. ఈఉద్యమం యొక్క పరిణామం వెనుక ఉన్న ప్రధాన కారణం సామాజిక , వ్యక్తి గత ఉద్ధరణను అందించడం ద్వారా మానవాళి అందరికీ ఆధ్యాత్మిక శాస్త్రీయ జీవనశైలిని అందించడం ప్రధాన భావనలు పిరమిడ్ కింద కూర్చుని ధ్యానం చేయడం వంటి వ్యక్తుల ద్వారా ధ్యానం ప్రోత్సహించడం వల్ల ఎలాంటి ప్రయోజనాలను ఆశించడం లేదు. మనమందరం అనంతమైన శక్తితో సాధికారత పొందాము మనం దేవుళ్లం అహం బ్రహ్మాస్మి అనగా నేను భగవంతుడిని అనే గొప్ప వేద వ్యాక్యాన్ని మనం ఎల్లప్పుడు గుర్తుంచుకోవలి అందుకే మనకే దేవుళ్లం! అహం బ్రహ్మాస్మి అనగా నేనే భగవంతుడిని అనే గొప్ప వేద వాక్యాన్ని మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి అందుకే మనకే మనమే దేవుడు! ఫౌండర్ అలుగు శంకరరావు, ఏ సూర్యచేమ్మ, ఏ నారాయణరావు, ఏ లలిత, ఏ త్రిమూర్తి, ఏ జయలక్ష్మి, ఏ రమేష్, ఏ లలిత , కామేశ్వరావు, సతీష్, డి కె రెడ్డి, డి సత్యా వున్నారు.

## మాదక ద్రవ్యాల నిరోధకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన టీఎంటి సింహాద్రి

జగదాంబ, మార్చి 16, ప్రభాతవార్త



సింహాద్రి టిఎంటి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిరోధకంపై అవగాహనా సదస్సు శనివారం వడ్లపూడి సమీపంలో గ్రీన్‌సిటీ వైజాగ్ ప్రాపర్టీ కార్యాలయం సంబంధించి ఫ్రెండ్-తెలంగాణ మాదక ద్రవ్యాల నిరోధకంపై అవగాహన కార్ ర్యాలీ బయల్దేరింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్ ఎస్.కిషోర్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు చెడు స్నేహాలు అలవాట్లతో చెడు మార్గంలో నడిచి జీవితాలు ఛిద్రమవుతా యన్నారు.నరమాదక మొదలయ్యే చెడు అలవాట్లు బానిసలుగా మారుతారని పేర్కొన్నారు.ఇలా బానిసలుగా తయారుకాకుండా ఉండేందుకు సింహాద్రి టిఎంటి వంటి సంస్థలు నడుంబిగించి మత్తుపదార్థాల నిరోధకంపై అవగాహన కల్పించడానికి ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీ యమన్నారు.ఏపీ తెలంగాణ రెండు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాల్లో యువతకు కరపత్రాలు, బేనర్లు, పోస్టర్లతో అవగాహన కార్యక్రమాలు తమ సంస్థ సభ్యులు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో కోస్టల్ ఆంధ్ర బీసి వెల్ఫేర్ అధ్యక్షుడు నరవరాంబాబు,మాజీ జడ్జి పైలా సన్నిబాబు,ఎస్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత సంకరనేశ్రీనివాస్,హెడ్ నర్స్ కె.మణి తదితరులు పాల్గొని ప్రసంగించారు.ఈ ర్యాలీ బృందంలో పూడినాగేశ్వరరావు, కె.వై.శ్రీనివాస్, కిలాడ సూర్యనారాయణ, టి.సురేష్‌కుమార్‌లు ఉన్నారు.

## బివిపి నూతన కార్యవర్గం ఎన్నిక



జగదాంబ, మార్చి 16, ప్రభాతవార్త

భారత్ వికాస్‌పరిషత్ విశాఖపట్నం శాఖ అధ్యక్షులు పి.వెంకటేశ్వరరావు సారథ్యంలో సర్వసభ్యసమావేశం జరిగింది. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో జరిగింది. అనంతరం ఎన్నికల పర్యవేక్షణాధికారి డాక్టర్ ఎస్.సూకరాజు సమక్షం లో 2024-2025కిగాను భారత్ వికాస్ పరిషత్ విశాఖపరిషత్ విశాఖపట్నం శాఖకు అధ్యక్షునిగా సిహెచ్.వి.సత్యనారాయణ,కార్యదర్శిగా పి.భాస్కరరావు, కోశాధికారిగా జి.ఎస్వీ మాణిక్యాలరావులు సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు.భారత్‌వికాస్‌పరిషత్ ఎన్నికల పర్యవేక్షణాధికారి ఎస్.సూకరాజు, బివిపి ప్రతినిధులు పి.వెంకటేశ్వరరావు,పి.భాస్కరరావు, జి.ఎన్వీ మాణిక్యాల రావు, వంశాయల సన్యాసి రాజు, రమేష్ చంద్ జైన్, ఎంవివి సత్యనారాయణ, ఆధ్యాత్మిక వేత్త ఎం.వి. రాజశేఖర్, జగదీష్ ప్రసాద్ రామ్ కుమార్ తదితరులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.


**వార్త CLASSIFIEDS వార్త**

**CHANGE OF NAME**

★ I, Rajpurohit Bhagawath Singh S/O Rajpurohit Jai Singh R/O 12-4-113, Pudimadaka Road, Anakapalli changing my name from Rajpurohit Bhagawath Singh to Rajpurohit Bhagawath Singh S/O Rajpurohit Jai Singh henceforth being called as Rajpurohit Bhagawath Singh for all purposes. (Ro.No. 54517)

★ I, Golla Sukanya W/O Golla Suvartha Raju, R/O 4-2-244, Lankapeta, Bhimavaram, West Godavari, changing my name from Golla Sukanya to Golla Sukanya Matha W/O Golla Suvartha Raju henceforth being called as Golla Sukanya Matha for all purposes. (Ro.No. 54528)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


## కాపులకు న్యాయం చేసేవారికే మద్దతు



జగదాంబ, మార్చి 16, ప్రభాతవార్త

ప్రజా కాపునాడుసంక్షేమ సంఘం రా ష్ట్ర కార్యవర్గ సమావేశం విశాఖలో నిర్వహించారు. ఈసమావేశంలో వివాఖ, అనకాపల్లి జిల్లాల కమిటీల ప్రతినిధులను నియమించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యర్రంశెట్టి అంజిబాబు, ఉపాధ్యక్షులు రెడ్ల వీర రాఘవరావులు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలోవిశాఖ జిల్లా అధ్యక్షులుగా మట్టాప్రసాద్, అర్బన్ అధ్యక్షులుగా పాండ్రంకి వెంకటేశ్వరరావు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా గంగు నాయుడు, ప్రధానకార్యదర్శిగా లగిసెట్టి సూర్యవెంకటప్రసాద్‌లను నియమించారు. వీరితోపాటు దేవరాపల్లిమండల అధ్యక్షులుగా కంచిపాటి రాజునాయుడు ఉపాధ్యక్షులుగా పెద్దాడ ఎరుకునాయుడు, కొత్తవలస మండల ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరావును నియమించారు. నూతనంగా నియమితులైన వారికి నియమాకపత్రాలు అందచేసారు. కాపుసామాజిక వర్గం ఐక్యతతో ముందుకెళ్లాలన్నదే తమ సంఘం లక్ష్యమని రాష్ట్ర అద్యక్షులు అంజిబాబు తెలిపారు. కాపులకు న్యాయం చేసేవారికే తమ మద్దతు ఉంటుందని చెప్పారు. కాపుల అభ్యున్నతి, సంక్షేమానికి కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శివాజీ, అల్లంరామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పతనం చూడాలన్న ముద్రగడ కల ఎప్పటికి నెరవేరదు



### టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్‌బాబు

జగదాంబ, మార్చి 16,ప్రభాతవార్త

కాపు ఉద్యమం మొదలైన చోటే కాపులకు వ్యతిరేకంగా జగన్‌రెడ్డి ప్రకటన చేసినప్పుడు ముద్రగడ నిద్రపోతున్నారా; ముద్రగడది అవకాశవాద రాజకీయం. కాపుఉద్యమాన్ని వైసిపికి తాకట్టు పెట్టారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్‌బాబు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు కాపులకు అండగా నిలిచారు. కనుకే 2019 ఎన్నికల్లో బిసిలు అపార్థం చేసుకున్నారు. అన్ని కులాల సాధికారతే చంద్రబాబు లక్ష్యం. ఈ రాష్ట్రంలో కాపులకు అత్యంత మేలు చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడే. జయహో బిసి అంటూ బిసిలు, బాబుతోనే కాపులకు న్యాయం అంటు కాపులు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీతోనే బలంగా ఉన్నారన్నారు.అన్ని కులాల సాధికారత చంద్రబాబు లక్ష్యంఅని, ఈ రాష్ట్రంలో కాపులకు అత్యంత మేలు చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడేనన్నారు. ఎపిలో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం, బిజెపి, జనసేన ప్రభుత్వమే నన్నారు.తెలుగుదేశం బిజెపి, జనసేన పొత్తులను రాష్ట్ర ప్రజలు ఆశీర్వదించాలని, అవినీతి అప్రజాస్వామ్య విధానలతో పరిపాలన చేసు_్తన్న వైసిపిని తక్షనమే బంగాళాఖాతంలో కలపాలని పిలుపునిచ్చారు,ముద్రగడ వైసిపిలో చేరినందుకు కాపులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.

## తనిష్క్ లో నాణ్యమైన ఆభరణాలు

### టాటా కంపెనీ రీజనల్ బిజినెస్ హెడ్ అజయ్‌ద్వివేది నూతన షోరూమ్ ప్రారంభోత్సవం



విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త

నగరంలోని సంపత్ వినాయక గుడి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మియా బై తనిష్క్ షో రూమ్ ప్రారంభోత్స వం శుక్రవారం ఘనంగా జరిగింది. టాటా కంపెనీ రీజనల్ బిజినెస్ హెడ్ అజయ్ ద్వివేది మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా వినియోగదారులకు నాణ్యమైన ఆభరణాలు అందుబాటు ధరల్లో విక్రయిస్తున్నామని అన్నారు. విశాఖ లో తొలి షోరూమ్, తెలుగు రాష్ట్రాల్లో ఐదవ షో రూమ్ ప్రారంభోత్స వంలో పాల్గొనడం సంతోషకరంగా వుంది అన్నారు.వినియోగదారులకు నాణ్యమైన ఆభరణాలు అందుబాటులో ధరల్లో అందజేస్తున్నము అన్నారు. అద్భుతమైన డిజైన్లలో ఆభరణలు అందుబాటులో ఉన్నాయి అని గుర్తు చేశారు. రీజనల్ బిజినెస్ మేనేజర్ ఎం శ్రీకృష్ణ మాట్లాడుతూ భారత్ లో 180తనిష్క్ షోరూమ్‌లు వున్నాయి అని గుర్తు చేశారు. ఇక్కడ 14క్యారట్ నుంచి అన్ని రకాల ఆభరణాలు లభిస్తాయి అని తెలిపారు. షోరూమ్ శ్రీదేవి,ఎస్ హేమాదేవి, మాట్లాడుతూ యువత మహిళా ఉద్యోగులకు 14, 18క్యారట్ నుంచి విభిన్న రకాల బంగారు ప్లాటినం, వజ్ర ఆభరణాలు అందుబాటులో ఉన్నాయి అని అన్నారు.ఈకార్యక్రమంలో మేనేజర్ ఎ దివాకర్, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా చూసే ఓమ్ భీమ్ బుష్ చిత్రం

### మార్చి 22న విడుదల, హీరో విష్ణు



విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త

వీ సెల్యు లాయిడ్ బ్యానర్ పై శ్రీవిష్ణు ప్రియదర్శి రాహుల్ రామకృష్ణ హీరోలుగా ప్రధాన పాత్రల్లో నటించిన హర్ష కొనుగంటి దర్శకత్వంలో రూపొందించిన ఓమ్ భీమ్ బుష్ చిత్రం బృందం శనివారం విశాఖలో సందడి చేసింది. ఈచిత్రానికి వి సెళు ్యలాయిడ్ సునీల బలుసు వ్యవహరించారు. చిత్ర ప్రమోషన్ లో భాగంగా విశాఖ నగరంలో ని ఒక హోటల్ నందు విలేకరు లసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా హీరో విష్ణుమాట్లాడుతూ ఈ చిత్రం మార్చి 22న విడుదల అవతుంది అన్నారు. ఈచిత్రంతో పోలిసే_్త ఈ సినిమా త్రిబుల్ ఎంటర్టైనర్ అవుతుందనానరు. ఇది కుటుంబ సమేతంగా , ఇంకా యూత్ చూసే చిత్రం అన్నారు. మోడర్న్ మాంత్రికులు అయిన ముగ్గురు స్నేహితులు కథ ఇది అని వివరించారు. ఈసినిమాలో ఆరుగురు హీరోయిన్లు వున్నారు. లాజిక్ లేకుండా ఓన్లీ మ్యాజిక్ ట్యాగ్ లైన్ పేరిట వినోదం 200శాతం గ్యారంటీ అన్నారు. దర్శకుడు హర్ష కొనుగంటి ఈ చిత్రాన్ని అద్యంతం ఆసక్తికరంగా తెర కేకి ్కంచారు. అన్నారు. నటుడు రామకృష్ణ మాట్లాడుతూ తాను నటించిన హుసారు సినిమా కడుపు నొప్పి అయితే ఇది తలనొప్పి సినిమా అని చమత్కరించారు.

## అమరజీవికి ఏపీ-ఈపీడిసిఎల్ నివాళి



విశాఖపట్నం, మార్చా 16, ప్రభాతవార్త

అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి ని పురస్కరించుకుని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి ఏపీఈపీగడీసీఎల్ ఫైన్సాన్ డైరెక్టర్ డి చంద్రం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా డైరెక్ట_ర్ చంద్రం మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలకు ఆకర్షితుడై రైల్వే లో ఇంజనీర్, ఉద్యోగాన్ని వదిలిసా ్వతంత్రోద ్యమంలో పాల్గొన్న పొట్టి శ్రీరాములు తుది శ్వాస వరకు జాతి ఐక్యతకు పోరాడి అమరజీవిగా చరిత్రలో నిలిచారన్నారు. ఆంధ్రరాష్ట్ర సాధన కోసం అమరరణ నిరాహార దీక్ష చేసి అనువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితాన్ని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంస్ధ చీఫ్ జనరల్ మేనేజర్లు ఎం రామకృష్ణ వి.విజయలలిత, డి సుమన్ కళ్యాణి, జె శ్రీనివాసరావు అచ్చి రవికుమార్ ఎం మసిలమణి, ఎం రవీంద్ర, కార్పొరేట్ కార్యాలయంలో సిబ్బంది పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలి:



### రాష్ట్ర పోలీస్ అధికారులకు ఆదేశాలు

జగదాంబ, మార్చి 16, ప్రభాతవార్త

ఈనెల 18వ తేదీనుండి 30వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న పదోతరగతి పరీక్ష రాసే విద్యార్థులకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సునాయాసంగా పరీక్షా కేంద్రానికి చేరుకునే విధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల పోలీస్ అధికారులకు ఎపిఎస్సీ ఆర్‌సి రాష్ట్ర అధ్యక్షుడు కేసలి అప్పారావు ఆదేశాలు జారీ చేసారని ఆం ధ్రప్రదేశ్ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ సభ్యుడు డా.గొండుసీతారాం తెలిపారు. జిల్లాలో వేలాది మంది రాయనున్న పరీక్షల్లో తల్లిదండ్రులతో ద్విచక్రవాహనాలు, కార్లు ద్వారా పరీక్ష కేంద్రాలకు వెళ్ళే ముందు కేసుల బుక్‌చేయడం,ఆకస్మికంగా అడ్డుకోవడం,బైక్ పత్రాలు చూపించాలని అడ్డుకోవడం సమయాన్ని దుర్వినియోగం చేసి విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరడానికి అడ్డంకిగా ఉండరాదని ఆదేశించారు.

## ఘనంగా మహిళలచే సామూహిక పారాయణం



జగదాంబ, మార్చి 16, ప్రభాతవార్త

మహిళలచే సామూహిక పారాయణం వెంకటేశ్వరమెట్టపై వేంచేసి ఉన్న శ్రీసాయి దుర్గా గణపతి ఆలయంలో విశ్వసంరక్షణార్థం ప్రత్యేకంగా మహిళలచే సమూహికంగా శ్రీవిష్ను సహస్రనామస్త్రోం, శ్రీలలితా సహస్రనామ స్తోత్రం,గోవింద నామ సంకీర్తన నిర్వహించారు. నగరంలోని అక్కయ్య పాలెంకు చెందిన ఆధ్యాత్మికసేవా సంస్థస్వ పంతి మాతృమండలి నిర్వాహకురాలు ఆర్‌వి.సూర్యకుమారి సారథ్యంలో మహిళా సభ్యులు అధిక సంఖ్యలో పాలొగని సామూహికంగా శ్రీవిషణసహ్స నామ స్తోత్రం, శ్రీలలితాసహస్రనామస్తోత్రం, శ్రీలలితా సహస్రనామ స్త్రోత్రం,గోవిందనామ సంకీర్తన పారాయణం చేసారు. ఈ పారాయణం వేద పఠనంలో కొనసాగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్ భక్తులను ఉద్దేశించి ్రసంగిస్తూ నిష్కామ ర్మతో భక్తిశ్రద్ధలతో శ్రీదుర్గాదేవి అమ్మవారిని ప్రార్థిస్తారో వారికి ఈతిభాధలు తొలగి సర్వసంపదలు కలుగుతాయన్నారు ఈ కార్యక్రమంలో అర్చకులు , ఆలయకమిటి ప్రతినిధులు పద్మ, సుజాత, సీతమ్మ, స్థానికులు, పరిసర ప్రాంతవాసులు పాల్గొన్నారు. విచ్చేసిన వారికి తీర్థప్రసాదాలు అందచేసారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యులు



అనకాపల్లి, మార్చి 16, ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ కె మురళీకృష్ణ ని శనివారం ఉదయం మర్యాద ్పూర్వకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు, వడిత్యశంకర్ నాయక్ ఈసందర్భంగా తన రెండు రోజుల జిల్లా పర్య టన విశేషాలు జిల్లా ఎస్పీ కి వివరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ బి విజయభాస్కర్ సాంఘిక సంక్షేమ శాఖ డిడి అజయ్‌బాబు ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నాగ శిరిష తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సినీ సంగీత విభావరి

### మహిళా రత్న' దెందేటి వెంకటరత్నంకు ఘనసత్కారం




జగదాంబ, మార్చి 16,ప్రభాతవార్త

డిఎన్‌ఆర్, స్వరార్చన, కెవిఎస్ చారిటబుల్‌ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయం లో ప్రముఖ గాయకుడు డి.భూపతిరావుతో సహగాయనీమణులు ఆలపించిన సినీ సంగీత విభావరి కార్యక్రమం ఆద్యంతం అలరించింది.ఈ సందర్భంగా గాయకుడు భూపతిరావుతో కలిసి మహిళా గాయనీమణులు 'కలవరమాయే మదిలో నా మదిలో... విన్నానులే ప్రియా...తీరెను కోరిక...,మల్లెలు కురిసే.. అన్నయ్యకలలే.. ఆలయాని వెలిసిన...కనుపాప కరువైన కనులెందుకూ...తదితర చిత్రగీతాలను మధురంగా ఆలపించారు. ఈ సందర్భంను పురస్కరించుకుని ప్రతి విజయానికి వెనుక మహిళ ఉంటుందన్న చందాన గాయనీమణులు మహిళా గానరత్న, ఉత్తమ మహిళా రత్న,పురసా ్కర వేడుకను నిర్వహించారు.ఘంటసాల, బాలులచే 'జిక్కి' సుశీలమ్మ, జానకమ్మల గాన లీలలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మహిళలకు అవార్డులిచ్చి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సామాజికవేత్త, మహిళారత్న వార్డుగ్రహీత దెందేటి వెంకటరత్నంను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమానికి అవంతి కంప్యూటర్స్ అధినేత కోనప్రకాష్ స్వాగ తం పలుకగ, ముఖ్యఅతిధిగా ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ విశ్వతేజ స్కూల్ ఐ.భాస్కరరావు, డా.పాధన జిల్లా ఇమ్యునైజేషన్ డా.పి.ఉష, డివిఎన్ తేజలు అతిధులుగా పాల్గొన్నారు. డి.ఇందు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## పదవ తరగతి పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం

### ప్రజారవాణా అధికారి ఎ. విజయకుమార్

విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త



ఈనెల 18వ తేదీ నుంచి 30వరకువ జరిగే 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులకు ఎటు వంటి అసౌకర్యం కలగ కుండా బస్సు లను నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఏ. విజయకుమార్ శనివారం తెలిపారు. విద్యార్థులు ఇంటివద్ద నుంచి పరీక్ష కేంద్రం వరకు అన్ని పల్లెవెలుగు, ఆల్ట్రా పల్లెవెలుగు బస్సు లలో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు కేవలం హాల్ టికెట్ ను చూపించి ఉచితంగా ప్రయాణం చేయవచ్చుని ఆయన అన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకుని పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణులు కావాలని ఆయన ఆకాంక్షించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులకు జిల్లా ప్రజా రవాణా, అధికారి శుభాకాంక్షలు తెలియజేశారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
డా॥ ఎల్.బి. కాలేజీ బ్రాంచ్, విశాఖపట్నం. ✆ 8356810731

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారుడు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినను, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది. 03.04.2024 బుధవారం మ. 3.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డా॥ ఎల్.బి. కాలేజి బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 107316530000641 | కొల్లి దేవ కుమార్, 27-25-5, గాజుల వీధి, పూర్ణామార్కెట్, విశాఖపట్నం-530001 | 5.90 గ్రాములు |

షరతులు: (1) వేలంలో పాల్గొనువారు 03.04.2024 తేదీన మధ్యాహ్నం 1.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "డా॥ ఎల్.బి. కాలేజి బ్రాంచ్" పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి.డి. తీయవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది: 17.03.2024 సం/- బ్రాంచ్ మేనేజర్



**ఇండియన్ బ్యాంక్ — విశాఖపట్నం శాఖ**
30-9-3, శారదా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం, ఫోన్.0891-2568910

**స్వాధీనత ప్రకటన**

రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు / హామీదారులు: 1. శ్రీమతి మాగుబెహరా లక్ష్మి, భర్త : పాపారావు, డి.నెం.6-57-21/3, శ్రామిక నగర్, పాత గాజువాక, విశాఖపట్నం - 530026. (ఋణగ్రహీత & తనఖాదారు). 2. శ్రీ మాగుబెహరా పాపారావు, తండ్రి : రమణ, డి.నెం.6-57-21/3, శ్రామిక నగర్, పాత గాజువాక, విశాఖపట్నం - 530026 (హామీదారు) వారు చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.24,14,845/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల పద్నాలుగు వేల ఎనిమిది వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే) మరియు అంగీకరించిన రేటు ప్రకారం వడ్డీ మరియు డిమాండ్ నోటీసు తేదీ నుండి ఈ తేదీ వరకు ఛార్జీలు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.12-10-2022న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము తేది.14-03-2024న దిగువ పేర్కొన్న ఆస్థిని స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం తేది.13.03.2024 నాటికి రూ.10,36,675/- (అక్షరాల పది లక్షల ముప్పై ఆరు వేల ఆరు వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు ఇండియన్ బ్యాంక్ వారి ఛార్జికి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా ఆస్తులు - షెడ్యూలు

ఐటమ్ నెం.1: గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మరియు గాజువాక రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, నరవ గ్రామం, బెహరా పాలిటెక్నిక్ కాలేజ్ దగ్గర, పట్టా నెం.17, కొత్త ఎస్.నెం. 67/1, 67/3, 67/4, పాత ఎస్.ఎస్.నెం.171/1, డి.నెం.6-27 దగ్గర 1000 చ॥గ॥లు లేదా 836.133 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. మొత్తం ఆస్తి హద్దులు : తూర్పు: 30 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ప్లాట్ నెం.18, 25 మరియు ఆ తరువాత 30 అ॥ల రోడ్డు, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.30 మరియు 30 అ॥ల వెడల్పు రోడ్డు. శ్రీమతి మాగుబెహరా లక్ష్మి గారికి చెందిన ఆస్తి.

తేది : 14-03-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ



**బ్యాంక్ ఆఫ్ బరోడా — Bank of Baroda**
(ROSARB) రీజనల్ ఆఫీసు
10-1-44/10 & 11, పి.జె. ప్లాజా, 4వ అంతస్తు, విఐపి రోడ్డు, హోటల్ టికూన్ ఎదురుగా, విశాఖపట్నం-530003. ఫోన్: 7995565217, ఇ-మెయిల్: sarvis@bankofbaroda.com

(Appendix-IV) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(1) ప్రకారం

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారము బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎమ్‌విపి కాలనీ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: శ్రీ దబ్బీరు వెంకటేశ్వరరావు మరియు హామీదారులు: 1. శ్రీమతి దబ్బీరు దేవిక, 2. శ్రీ దబ్బీరు వెంకట భాస్కరరావు వారు చెల్లించవలిసిన బకాయి మొత్తం రూ.25,04,455.04 (అక్షరాల ఇరవై ఐదు లక్షల నాలుగు వేల నాలుగు వందల యాభై ఐదు రూపాయలు మరియు నాలుగు పైసలు) + తేది 10.12.2023 నుండి అందించబడని వడ్డీ రూ. 56,217.00 + ఇంకా విధించని వడ్డీ రూ. 26,132.05 + తదుపరి వడ్డీ + చట్టరీత్యా మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తమును సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా గార్లను కోరుతూ తేది.19.12.2023న డిమాండ్ నోటీసును జారీచేసినారు మరియు తేది. 10.01.2024న ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మరియు వార్త దినపత్రికలలో ప్రచురించడమైనది.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు చట్టం నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది.12.03.2024న స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీత,హామీదారు, తనఖాదారు & యావన్మంది ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత,హామీదారు, తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలసిన బాకీ మొత్తము రూ.25,04,455.04 (అక్షరాల ఇరవై ఐదు లక్షల నాలుగు వేల నాలుగు వందల యాభై ఐదు రూపాయలు మరియు నాలుగు పైసలు) + తేది 10.12.2023 నుండి అందించబడని వడ్డీ రూ. 56,217.00 + ఇంకా విధించని వడ్డీ రూ. 26,132.05 + తదుపరి వడ్డీ + చట్టరీత్యా మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

ఋణగ్రహీత, హామీదారు, తనఖాదారు'లు తమ సెక్యూర్డ్ ఆస్తి విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8) లోని నిబంధనలు గమనించవలెను.

స్థిరాస్తి వివరములు:

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విశాఖపట్నం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, కంచరపాలెం గ్రామం, దుర్గా నగర్, పట్టా నెం.16, పాత ఎస్.నెం.30 మరియు కొత్త సర్వే నెం. 13/1 (విశాఖపట్నం(అర్బన్) తహశీల్దార్ ఎస్‌ఆర్ నెం.403/2012/AT/Dt.23.05.2012 ఎండోర్స్‌మెంట్ సర్టిఫికేట్ ప్రకారం), విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెం.104612 & 104613, అసెస్‌మెంట్ నెం.66820, నీటి పన్ను అసెస్‌మెంట్ నెం. 14565, డి.నెం.57-4-37, మొత్తం 108.75 చ.గ. లేదా 90.915 చ.మీ.లలో 1/3వ అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 36.25 చ.గ. లేదా 30.309 చ.మీ.ల విస్తీర్ణం మరియు ఉమ్మడి రస్తా మొత్తం 12 చ.గ.లో 1/3వ అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 4 చ.గ॥ లేదా 3.344 చ.మీ., మొత్తం కలిపి 120.75 చ॥గ॥లో 1/3వ అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 40.25 చ.గ. లేదా 33.654 చ.మీ.ల. విస్తీర్ణంతో ఆర్‌సిసి బిల్డింగ్‌లోని మొదటి అంతస్తు మొత్తం 1035 చ॥అ॥ ఆస్తి యావత్తు. హద్దులు: తూర్పు: పల్లా అక్కులు ఆస్తి, దక్షిణం: శ్రీ ఆదారి సత్యారావుకు చెందిన ఆస్తి, పశ్చిమం: 20 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: సమందు బ్రహ్మమ్మ ఆస్తి తర్వాత 87*2.6 వెడల్పు ఉమ్మడి రస్తా. కొలతలు: తూర్పు: 11".3' అ॥ లేదా 03.42 మీ॥, దక్షిణం: 87".0' అ॥ లేదా 26.51 మీ॥, పడమర: 11".3' అ॥ లేదా 03.42 మీ॥, ఉత్తరం: 87".0' అ॥ లేదా 26.51 మీ॥.

తేది : 12-03-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా

## సీతంలో భారత దేశంలో బి.ఎస్.ఎన్.ఎల్ 3వ రీసెర్చ్ అండ్ ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభం



మాధవధార, మార్చి 16, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజినీరింగ్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగానికి సంబందించి బిఎస్ఎన్ ఎల్ సహకారంతో బోస్ రీసెర్చ్ అండ్ ఇంక్యుబేషన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జె.ఎన్.టి.యు, గురజాడ వైస్‌ఛాన్స లర్ డా.కె.వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో వున్న నైపుణ్యాభివృద్ధిలో బిఎస్ఎన్ఎల్ ఇంక్యుబేషన్ సెంటర్ ఎంత కీలకపాత్ర వహిస్తుందో వివరించారు. ఇదివరకే సీతం, బిఎస్ఎన్ఎల్ సంస్థ మధ్య ఎం.ఓ.యు జరిగిందనీ, మెరుగైన ప్లేస్‌మెంట్ కోసం, ప్రయోగాత్మక శిక్షణ కోసం ఈ సెంటర్‌ను ఏర్పాటు చేయటమైందని ఆ సంస్థ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి.ఆడం పేర్కొన్నారు. ఇందులో భాగంగా డా.ఎం.సత్యప్రసాద్, డి.జి.ఎం, విశాఖపట్నం మాట్లాడుతూ ప్రస్తుతం మన భారతదేశంలో టి.సి.ఎస్, సి.డి.ఎస్.సి ఉపయోగించి మొబైల్ విడిభాగాలను తయారు చేస్తుందన్నారు. విద్యార్థులందరూ వినూత్న అలోచలనలతో ముందుకు రావాలని, ఇది మొత్తం భారత దేశంలో మూడవ ఇంక్యుబేషన్ సెంటర్ అని ఆయన పేర్కొన్నారు. సీతం ప్రధానోపాధ్యాయులు డా.డి.వి. రామమూర్తి మాట్లాడుతూ నిరుద్యోగాన్ని తగ్గించేందుకు విద్యార్థులంతా పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, విద్యావేత్తలు, పరిశ్రమలు మధ్య అంతరాన్ని తగ్గించేందుకు ఇంకుబేషన్ సెంటర్ ఏర్పాటు చేయడమైనదని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ నేపథ్యం వున్న విద్యార్థులు తమ స్వంత స్టార్టప్‌లను ప్రారంభించడానికి ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని పొందడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని, పారిశ్రామిక అవసరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పారిశ్రామిక సందర్శనలను ఎప్పటికప్పుడు ప్లాన్ చేస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశి భూషణరావు పేర్కొన్నారు. పరిశ్రమలలో డిమాండ్ కు అనుగుణంగా విద్యార్థులు తమ ఆలోచనలను ఇంక్యుబేషన్ సెంటర్ లో ఆవిష్కరించి అమలు చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల ఇ.సి.ఇ విభాగాధిపతి, వైస్ ప్రిన్సిపల్ (అడ్మిన్) డా.టి.డి.వి.ఎ.నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి పాటించండి : ఎన్నికల రిటర్నింగ్ అధికారి కే.మనోరమ



యలమంచిలి, మార్చి 16, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.మనోరమ శనివారం పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కే.మనోరమ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిందని దీని ప్రకారం నేటి నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాలని అనుసరించాలని తెలిపారు. ఈ సందర్భంగా యలమంచిలి నియోజకవర్గంలోని నాలుగు మండలాలలోని మొత్తం ఓటు హక్కు వినియోగించుకునే వారు 205120 మంది ప్రజలు ఓటు హక్కు వినియోగించుకుంటున్నారని వీరిలో పురుషులు 99760, మహిళలు 105351, ఇతరులు 9 మందిని తెలిపారు. మొత్తం పోలింగ్ స్టేషన్లో 246 అని ప్రస్తుతం సెక్టార్ ఆఫీసర్లు 21 మందిని రూట్ ఆఫీసర్లుగా 21 మందిని నియమించినట్లు తెలిపారు. ఎన్నికల నియమాల ప్రకారం ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. నోటిఫికేషన్ ఏప్రిల్ 18న విడుదల చేస్తారని నామినేషన్ల చివరి తేదీ ఏప్రిల్ 25వ తేదీ అని నామినేషన్ల స్క్రూటీని 26వ తారీకు అని నామినేషన్ విత్‌డ్రా అవకాశం ఏప్రిల్ 29 అని ఎన్నికల నిర్వహించే తేదీ 13వ తారీకు అని ఎన్నికల కౌంటింగ్ నాలుగున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను సజావుగా సాగేటట్లు అందరూ సహకరించాలని కోరారు. యలమంచిలి పరిధిలో పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని వాటి మీద ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన తహశీల్దార్లు పాల్గొన్నారు.

## రూ.28 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



ఎటపాక, మార్చి 16, ప్రభాతవార్త

మండల పరిధిలోని పురుషోత్తపట్నం గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శనివారం సెయింట్ ఆన్స్ స్కూల్ నుండి ఎర్రబోరు గ్రామం వరకు జడ్పీటీసీ నిధుల నుండి రూ.28 లక్షల వ్యయంతో 1.5 కిలోమీటర్ల మేరకు బీటీ రోడ్డు నిర్మాణానికి జడ్పిటిసి ఉబ్బా సుస్మిత శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉప సర్పంచ్, తోట శశికుమార్, అవులూరి సత్యనారాయణ, మాట్లాడుతూ గౌరవ ఎమ్మెల్సీ అనంతబాబు ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చొరవతో, గౌరవ జడ్పిటిసి గ్రాంట్ ఉబ్బా సుస్మిత నిధుల నుండి, మండల స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు ఎంతగానో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే ఈ బీటీ రోడ్డు ఆరు గ్రామాలకు ప్రధాన రహదారి కాబట్టి వారి చిరకాల కోరిక మేరకు ఆ రోడ్డు నిర్మాణం జరుగుతున్నందుకు ఆయా గ్రామాల ప్రజలు ఎంతగానో వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాకా కామేశ్వరి, ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, సర్పంచులు, గుండి సీతాలక్ష్మి, బుద్ధ ఆదినారాయణ, ఉపసర్పంచులు, తోట శశికుమార్, సారెడ్డి శ్రీనివాసరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, ఎర్రగొల్ల నరసింహారావు, కాకాని సురేష్, ముత్తి బోయిన రాము, మాజీ ఎంపీపీ ఉబ్బాసత్యం, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి, కురినాల వెంకట్, న్యాయవాద అవులూరి సత్యనారాయణ, రాసాల నరసయ్య, రాము, వైఎస్ఆర్సీపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ గ్లకోమా అవగాహన వారోత్సవాలు



పీఎం పాలెం, మార్చి 16, ప్రభాతవార్త

ప్రపంచ గ్లకోమా అవగాహన వారోత్సవాలు ముగింపు సందర్భంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో ముగింపు కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డా.టి.జ్యోతిర్మయి మాట్లాడుతూ ఈ వారం రోజులు గ్లకోమా పట్ల అవగాహన కార్యక్రమాలు ఎక్కడెక్కడ ఎలా జరిగాయో వివరించి ఈ రోజుల్లో కాకుండా ప్రతి రోజూ ప్రతి ఒక్కరికీ గ్లకోమా పట్ల అవగాహన కల్పించటం వైద్య ఉద్యోగులుగా మనందరి బాధ్యత అని ఈ వారోత్సవాలు సందర్భంగా జూనియర్ వైద్యులకు, వైద్య విద్యార్థులకు గ్లకోమా అవగాహన కోసం వక్తృత్వ పోటీలు నిర్వహించి వారిలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.రమణ, ఆర్ఎంఓ డా.నవీన్‌కుమార్, డా.వాణిశ్రీ, డా.శ్రీలక్ష్మి, ఇతర వైద్యులు, పి.ఎం.ఓ.లు ఉమా శ్రీనివాస్, సురేష్ సుబ్బలక్ష్మి, సుజాత, జూనియర్ వైద్య విద్యార్థులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ నుండి జనసేన పార్టీలో చేరికలు

### జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయకుమార్



మునగపాక, మార్చి 16 ప్రభాతవార్త

మేజర్ పంచాయితీ మునగపాక జనసేన పార్టీ కార్యాలయంలో మునగపాక మండలం దిబ్బ పాలెం గ్రామం నుంచి జనసేన పార్టీ నాయకులు దవులూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు దవులూరి వెంకటరమణ, దవులూరి అప్పలరాజుతో పాటు 10 మంది కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి జనసేన పార్టీలో చేరారు. వారందరికీ యలమంచిలి నియోజకవర్గ జనసేన, టీడీపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుందరపు విజయ్‌కుమార్ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బయలపూడి శ్రీరామమూర్తి, కొక్కిరగడ్డ పవన్ విజయ్, మాజీ సర్పంచ్ కర్రెడ్ల సూర్యప్రకాశ్, పొట్నూరు శివశంకర్, నగిరెడ్డి నాగేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు శంకర్, వీర మహిళలు సరోజిని, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## అమలైన ఎన్నికల కోడ్ -విధుల్లో సిబ్బంది..



నక్కపల్లి, మార్చి 16, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలకు కోడ్ అమలులోకి రావడంతో ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో ఉన్న శిలా ఫలకాలను మూసే పనితో పాటు హోర్డింగ్లను తహశీల్దార్, ఎండిఓ, ప్రభుత్వాసుపత్రులలో కార్యక్రమాలు చేపట్టారు ఆర్వో కే.గీతాంజలి ఆధ్వర్యంలో సిబ్బంది అప్రమత్తమయ్యారు. శిలాఫలకాలకు పేపర్లను అంటించడంతోపాటు హోర్డింగ్లను తొలగించే కార్యక్రమం చేశారు. ఎండిఓ వి.శ్రీనివాసరావు, ఏవో దెందుకూరి సీతారామరాజు, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, సత్యనారాయణ, ఆర్ఐ కన్నబాబులు ఉన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ పునఃనిర్మాణ పనులు ప్రారంభం



నర్సీపట్నం, మార్చి 16, ప్రభాతవార్త

నర్సీపట్నం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ పునఃనిర్మాణ పనులకు మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ శనివారం కొబ్బరికాయ కొట్టారు. ఆలయ కమిటీ రూ.12 లక్షలు చెల్లించింది. మరో రూ.48 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ నిధుల మంజూరుకు కృషి చేశారు. దీంతో శనివారం లాంఛనంగా పునర్నిర్మాణ పనులు ప్రారంభం చారు. ఆలయ కమిటీ చైర్మన్ పెదపాటి గోవిందరావు, వైస్ చైర్మన్ రాజా, జాయింట్ సెక్రెటరీ కుమార్, కౌన్సిలర్ పేరామవిడని జగదీశ్వరి, వార్డు ఇన్‌ఛార్జ్ కణితి అన్నపూర్ణ, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, అయ్యరక కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి శ్రీనివాస రావు, మహిళా నాయకులు దేవత అరుణ, నాయకులు యడ్ల శేషు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 18 నుంచి 30 వరకు పదో తరగతి పరీక్షలు

### హాజరుకానున్న 12,051 మంది విద్యార్థులు : జిల్లా కలెక్టర్ విజయ సునీత



పాడేరు, మార్చి16, ప్రభాతవార్త

బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ పరీక్షల షెడ్యూల్ ప్రకారం మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయని, ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ప్రతి రోజూ ఒక పేపర్ ఉంటుందని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత పేర్కొన్నారు. కలెక్టరేట్ వీసీ హాలులో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయ్యుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్.ఎస్.సి. 2024 పరీక్షలకు జిల్లా నుంచి 12,051 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, వారిలో 10,986 మంది రెగ్యులర్ వారు కాగా, 1,065 మంది ప్రైవేట్ విద్యార్థులు ఉన్నారని వివరించారు. రెగ్యులర్ విద్యార్థులు 10,986 మంది హాజరు అవుతున్నారని, అందులో 5,066 మంది బాలురు, 5,920 బాలికలు హాజరవుతున్నారని వివరించారు. ఈ మేరకు జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం 65 పరీక్షా కేంద్రాలను గుర్తించామని వాటిలో 16 'ఏ' కేటగిరీ కేంద్రాలు, 38 'బి' కేటగిరీ కేంద్రాలు, 11 'సి'కేటగిరీ కేంద్రాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. స్టోరేజీ కోసం 22 పోలీస్ స్టేషన్ పాయింట్లను గుర్తించామని చెప్పారు. 10 రూట్‌లు ఏర్పాటు చేశామని, నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించామని వెల్లడించారు. 65 పరీక్షా కేంద్రాలకు 65 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 65 డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లను నియమించా మని వివరించారు. ప్రతీ కేంద్రంలోనూ అన్ని రకాల మౌళిక వసతులు కల్పించామన్నారు.

### ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్స్ -2024 పరీక్షలు

ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ, 2024 పరీక్ష షెడ్యూల్ ప్రకారం మార్చి 18 నుంచి 27వ తేదీ వరకు 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్నం 02.30 నుంచి సాయంత్రం 05.30 గంటల వరకు ప్రతి రోజూ ఒక పేపర్ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు మార్చి 30వ తేదీ నుంచి ఏప్రిల్ 03వ తేదీ వరకు జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లాలో ఓపెన్ స్కూల్స్ నుండి పదో తరగతి 1,792 మంది, ఇంటర్ 2,189 మంది కలిపి 3,981 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లను నియమించామని, ఇతర ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. పదవ తరగతికి పాడేరు డివిజన్‌లో ఆరు, రంపచోడవరం డివిజన్‌లో మూడు కేంద్రాలు, ఇంటర్మీడియట్‌కు పాడేరు డివిజన్లో నాలుగు, రంపచోడవరం డివిజన్‌లో ఐదు పెరీక్షా కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. ఈ పాత్రికేయ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి పి.బ్రహ్మాజీ, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ వై.వినయమోహన్ పాల్గొన్నారు.

## 67వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక, మార్చి 16,ప్రభాతవార్త

జీవీఎంసీ 67వ వార్డ్ పెంటయ్యనగర్ ఏరియాలో కొండ ప్రాంతంలో ఉన్న సిసి రోడ్డులు కాలువలు మెట్లు నిర్మాణానికి రూ.36లక్షల వ్యయంతో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి శంకుస్థాపన చేసారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ గాజువాకలోని అన్నీ వార్డులలో వేల కోట్లతో అనేక అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ ఎంఎస్ మాజీ చైర్మన్ పల్లా చినతల్లి, నాయకులు పల్లా పెంటారావు, యువశ్రీ, రాజేష్ నాయుడు, మహిళలు సచివాలయ కన్వనర్లు పాల్గొన్నారు.

## యువత ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి



గాజువాక, మార్చి 16,ప్రభాతవార్త

యువత మంచి అలవాట్లను ఏర్పరచుకొని, మత్తు పదార్థాలకు మాదకద్రవ్యాలకు దూరంగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్-1, యూనిట్-2 ఆధ్వర్యంలో ఇందిరా కాలనీ, బర్మా కాలనీలలో శనివారం ప్రత్యేక సేవా శిబిరాలను ఆమె ప్రారంభిస్తూ యువత కోసం సమయం కేటాయించడం అంటే భవిష్యత్తుపై పెట్టుబడి పెట్టడమే అని అన్నారు. సమావేశంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, ప్రోగ్రాం అధికారులు వై.అనసూయాదేవి, ఎ.సంధ్యారాణి పాల్గొని మాట్లాడారు. అలాగే యూనిట్-2 ఆధ్వర్యంలో బర్మా కాలనీలో నిర్వహిస్తున్న సేవా శిబిరంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానీస్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ఇతరుల కోసం చేసే సేవ మనలో శక్తిని రెట్టింపు చేస్తుందని అన్నారు. ఈ శిబిరానికి ప్రోగ్రాం అధికారి కుమారి నదియా అధ్యక్షత వహించి మాట్లాడారు. జాతీయ సేవా పథకం కార్యక్రమాలపై చర్చ జరిగింది. వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. రెండు శిబిరాల్లోనూ కలిపి వంద మంది ఇంటర్మీడియట్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం : పోలీస్ కమిషనర్ రవిశంకర్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్షతో ఆత్మత్యాగం చేసి తెలుగువారి దృఢసంకల్పానికి నిదర్శనంగా నిలిచిన వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని అన్నారు. పొట్టి శ్రీరాములు చేసిన కృషి, దీక్ష ఫలితమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎ.డి.సి.పి, ఏ.ఆర్ ఎ.సి.పి-1,అడ్మిన్ ఆర్.ఐ, డిపో సిబ్బంది, ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాడేరులో వైసిపి విశ్వేశ్వరరాజు అనుచరులు, పార్టీ శ్రేణులు సంబరాలు



పాడేరు, మార్చి16, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో వైసిపీ 175 అసెంబ్లీ 25 పార్లమెంట్ స్థానాలను అధికారికంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో ఇడుపులపాయలో మంత్రి ధర్మాన ప్రసాద్, సురేష్ అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. వైసిపీ ప్రకటించిన అభ్యర్థుల్లో పాడేరు అసెంబ్లీ వైసిపి అభ్యర్థిగా మత్స్యరాస విశ్వేశ్వర రాజు నియమించడం పట్ల నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. అంబేద్కర్ జంక్షన్‌లో బందుగుండు కాల్చి సంబరాలు జరుపుకు న్నారు. ముందుగా పాడేరు పాత బస్టాండ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి అభ్యర్థి విశ్వేశ్వరరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్వేశ్వరరాజుకి అభ్యర్థిగా నియమించటం పట్ల ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, ఉద్యోగ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

## జలజీవన్ మిషన్‌తో గిరిజన గ్రామాలకు తాగునీటి సౌకర్యం

### పాత మల్లంపేట శివారు గ్రామాలకు సోలార్ మంచినీటి పథకాలు



గొలుగొండ, మార్చి 16, ప్రభాతవార్త

గిరిజన తాగునీటి కష్టాలు తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు అవుతున్న జలజీవన్ మిషన్ పథకంలో పాత మల్లంపేట శివారు గిరిజన గ్రామాలకు తాగునీటి పథకాలు మంజూరైనట్లు సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి తెలిపారు. పంచాయతీ శివారు గ్రామాలైన అంటుమానుజోళ్ళు, పోలవరం, చంద్రయ్యపాలెం మూడు గ్రామాలకు సుజల స్రవంతి పథకంలో రెండు సోలార్ వాటర్ ట్యాంకులు, మరొకటి తాగునీటి పథకం నిర్మాణ పనులు శనివారం ఉదయం ప్రారంభించారు. గిరిజనులకు పూర్తిస్థాయిలో తాగునీటి అందేందుకు ఎంతో దోహదపడతాయని త్వరతగతిన నిర్మాణాలు పూర్తి చేసి త్రాగునీరు అందిస్తామన్నారు. ఒక పథకానికి నాలుగు లక్షల 75000, మరో రెండు పథకాలకు ఏడు లక్షల 50 వేలు చొప్పున నిధులు మంజూరు అయ్యాయని ఆర్డబ్ల్యూఎస్ మండల ఇంజనీరింగ్ అధికారి సుధీషణ తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, గొలుగొండ సర్పంచ్ కసిపెల్లి అప్పారావు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు గెడ్డం ఆనంద్, గిరిజన గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి పాటించాలి : రూరల్ సీఐ హరి



గొలుగొండ, మార్చి 16, ప్రభాతవార్త

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన సందర్భంగా నర్సీపట్నం రూరల్ సీఐ హరి కృష్ణాదేవి పేట పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఎస్సై ఉపేంద్రతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని నిబంధనలకు విరుద్ధంగా ఇటువంటి అసాంఘికగా కార్యక్రమాలకు పాల్పడవద్దని సూచించారు. పోలీస్ సూచనలు సలహాలు తప్పక పాటించాలని విరుద్ధంగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు అన్నారు. పార్టీల నేతలు రెచ్చగొట్టే ధోరణి, కవ్వింపులకు పాల్పడ వద్దని ముందస్తు సూచనలు చేశారు. నేటి నుంచి ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని ప్రజలతో సమన్వయంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా సారాను అరికట్టాలని, అక్రమ మద్యం నిలవలు ఉండకూడదని సిఐ హరి అన్నారు. అనుమానాస్పదంగా ఎవరు కనిపించిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలన్నారు. ముందస్తు బైండ్ వార్ చేసిన వారు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎన్నికల కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై ఉపేంద్రతో పాటు స్టేషన్ సిబ్బంది, స్థానిక పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



యలమంచిలి, మార్చి 16, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో విశాఖ రూరల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 123వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మార్కెట్ కూడలి వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం స్థానిక తహశీల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు. ప్రధానంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఎంతగానో కృషిచేసిన అమరజీవి పొట్టు శ్రీరాములు సేవలకు గుర్తింపుగా భారతరత్న అవార్డు కేంద్ర ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా కోరారు. పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగానికి నిదర్శనముగా 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని స్మృతివనంతో కలిపి రాష్ట్ర రాజధాని అమరావతి లేదా విజయవాడ నగరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. గన్నవరంలో ఉన్న విజయవాడ విమానాశ్రయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు విమానాశ్రయముగా కేంద్ర ప్రభుత్వం నామకరణం చేయాలని ఈ విషయమై కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేయవలసిందిగా కోరారు. 2026 మార్చి 16న వచ్చే పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్వయంకృతంగా ధ్యాస పండుగ నిర్వహించాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ అధ్యక్షులు కేవీ సత్యనారాయణ, యలమంచిలి ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు బి.రాఘవ్, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## బలమైన ప్రజాస్వామ్యానికి పునాది ఓటు

### అరకు రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పిఓ వి.అభిషేక్



పాడేరు, మార్చి16,ప్రభాతవార్త

బలమైన ప్రజాస్వామ్యానికి పునాది ఓటు అని అరకు రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ, పిఓ. అభిషేక్ స్పష్టం చేశారు. శనివారం ఆయన కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు, ఓటు వినియోగంపై ఎన్నికల కమిషన్ రూపొందించిన గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ ఓటరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ప్రలోభాలకు లోను కాకుండా ఓటు వేయాలని స్పష్టం చేశారు. అమూల్యమైన ఓటు ప్రాధాన్యతను ప్రతీ ఒక్కరూ గుర్తించాలని చెప్పారు. ప్రతీ ఒక్కరూ ఓటు వేయాలని సూచించారు. విలువైన ఓటును వృధా చేయకూడదన్నారు. గోడ పత్రికలను ప్రధాన కూడళ్లలోను, ప్రభుత్వ కార్యాలయాలలోను అతికించి ఓటర్లను చైతన్యవంతం చేయాలని పేర్కొన్నారు. ప్రత్యేక ఉప కలెక్టర్ వి.వి.ఎస్.శర్మ, జి.మాడుగుల డిప్యూటీ తహశీల్దార్ అప్పలస్వామి, పి.ఎం.యు ప్రోగ్రాం అధికారి రామ్‌గోపాల్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## కృష్ణాదేవిపేట కళాశాల ప్రిన్సిపల్‌గా కె.శ్రీహరి



గొలుగొండ, మార్చి 16, ప్రభాతవార్త

కృష్ణాదేవి పేట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కె.శ్రీహరి శనివారం బాధ్యతలు చేపట్టారు. కళాశాలకు నూతన ప్రిన్సిపాల్‌గా బదిలీపై వచ్చిన శ్రీహరి ప్రస్తుత ప్రిన్సిపల్ రుత్తల గంగరాజు నుండి బాధ్యతలు స్వీకరించారు. విజయనగరం జిల్లా పూసపాటి గజపతి కళాశాలలో ఫిజిక్స్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న శ్రీహరి పదవి ఉన్నతతో కృష్ణాదేవి పేట కళాశాలకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఉపాధ్యాయులను పరిచయం చేసుకుంటూ ఉత్తమ ఫలితాలకు కళాశాల సిబ్బందితో కలిసి పనిచేస్తామని, విద్యార్థుల భవిష్యత్తే ప్రథమ లక్ష్యంగా బోధనలో కూడా నూతన వారి తీసుకొస్తామన్నారు. కళాశాల ఉపాధ్యాయులు సిబ్బంది నూతన ప్రిన్సిపాల్‌ను సత్కరించారు.

### మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో

## చంద్రబాబుని కలసిన బోలెం ముత్యాలపాప దంపతులు

నర్సీపట్నం, మార్చి 16, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి తెలుగు దేశం పార్టీ పాలిటీ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును మంగళగిరిలోని ఆయన నివాసంలో నర్సీపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బోలెం ముత్యాలపాప ఆయన భర్త బోలెం పెదబాబు, మరిది బోలెం రాంప్రసాద్ కుటుంబ సభ్యులతో చంద్రబాబు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీరికి పార్టీలో మంచి భవిష్యత్తులో మంచి స్థానాన్ని ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. నర్సీపట్నంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయిన చింతకాయల అయ్యన్నపాత్రుని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని మాజీ ఎమ్మెల్యే ముత్యాలపాప అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు వారితో ప్రత్యేకంగా 20ని.లు సమావేశమయ్యి నియోజకవర్గంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అత్యధిక మెజార్టీతో అయ్యన్నను గెలిపించే విధంగా కృషి చేయాలని కోరారు. అందరం కలిసి నర్సీపట్నంలో తెలుగుదేశం పార్టీని భారీ మెజారిటీతో గెలిస్తామని మాట ఇచ్చారు.

## కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: పేట ఆర్వో గీతాంజలి



నక్కపల్లి, మార్చి 16, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎవరైనా ఎన్నికల నియమావళిని, కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పాయకరావుపేట నియోజకవర్గం రిటర్నింగ్ అధికారిణి (ఆర్వో) కె.గీతాంజలి హెచ్చరించారు. శనివారం సాయంత్రం ఆమె నక్కపల్లి తహసీల్దార్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టామని చెప్పారు. ఫ్లయింగ్ స్క్వాడ్లతో పాటు మొత్తం 5 బృందాలను నియమించామని, ఇందులో వీడియో కవరేజ్ టీం కూడా వుంటుందని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుపుతామని చెప్పారు. ఎన్నికల కోడ్ శనివారం సాయంత్రం నుంచి అమలులోనికి వచ్చిందని, ఇప్పటికే అన్ని గ్రామాల్లో వున్న రాజకీయపార్టీల కటౌట్లు, బ్యానర్లు తొలగించామని ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. తమ పరిధిలో పాయకరావుపేట పట్టణం శ్రీరాంపురం జంక్షన్, ఎస్.రాయవరం మండలం అడ్డరోడ్డు-తిమ్మాపురం జంక్షన్, కోటవురట్ల మండలం లింగాపురం జంక్షన్లలో ప్రత్యేక చెకోపోస్టులు ఏర్పాటు చేశామని చెప్పారు. పాయకరావుపేట, ఎస్.రాయవరం, కోటవురట్ల, నక్కపల్లి మండలాల్లో ఎప్పటికప్పుడు తహశీల్దార్లు, ఎంపీడీవోల నేతృత్వంలో బృందాలు మోనటరింగ్ చేస్తున్నాయని చెప్పారు. అంతకుముందు నాలుగు మండలాల తహసీల్దార్లు, సెక్టార్, రూట్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. శిలాఫలకాలను కూడా మూసివేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో నక్కపల్లి, పాయకరావుపేట, కోటవురట్ల తహశీల్దార్లు శ్రీకాంత్, సూర్యనారాయణ, జయలక్ష్మి, ఎస్.రాయవరం డీటీ కుమార స్వామి, నక్కపల్లి డీటీ సత్యనారాయణ, ఆర్ఐ కన్నబాబు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నక్కపల్లి వారపు సంత వేలంపాట



నక్కపల్లి, మార్చి 16, ప్రభాతవార్త

జిల్లాలోని ప్రసిద్ధి చెందిన నక్కపల్లి వారపు సంత వేలంపాటను శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ వి.శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పాటశాలలు ఈ పాటలో పాల్గొన్నారు. ఏవో దెందుకూరి సీతారామ రాజు వేలంపాటను 2024-25 సంవత్సరానికి గాను పాట వివరాలను తెలియజేయగా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామానికి చెందిన కొప్పిశెట్టి కొండబాబు రూ.15 లక్షల 83 వేలకు పాటను దక్కించుకున్నారు. కొండబాబుకు సంత వేలంపాట ఖరారు చేస్తూ ఏవో సీతారామరాజు ప్రకటించారు. మూడు సంవత్సరాలు సరాసరి ఈ ఏడాది పాట చేరింది. పాఠశాలలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఉన్నారు.

## బాధ్యతగా విధులు నిర్వహిద్దాం... అందరూ సహకరించండి

### ప్రభుత్వ శాఖ సిబ్బందికి ఆర్వో గీతాంజలి సూచన..



నక్కపల్లి, మార్చి 16, ప్రభాతవార్త

కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల కోడ్ అమల్లోకి ప్రక టించడంతో సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేటట్లు ఓటర్లు, రాజకీయ పార్టీలు సహకరించినట్లు ప్రతి ఒక్కరం వారికి అవగాహన కల్పించడంతోపాటు బాధ్యతగా పనిచేసుకుంటూ ముందుకు సాగాలని పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కే.గీతాంజలి కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సెక్టోరియల్ అధికారులు, మండల స్థాయి అధికారులు, విధుల్లో పాల్గొనే పోలీస్ సిబ్బంది, రూట్ ఆఫీసర్లు, జోనల్ ఆఫీసర్లతో పాటు మిగతా సచివాలయ ఉద్యోగులతో ఎన్నికల విధులపై తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు వ్యవహరించాల్సిన పరిస్థితులపైన మాట్లాడారు. ప్రతి ఒక్కరు గ్రామాల్లో కోడ్ అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సభలు సమావేశాలు ర్యాలీలపై దృష్టి పెట్టాలని, ఎక్కడ కూడా ఓటర్లను ప్రభావితం చేసేటట్లు కనిపించిన వాటిని తక్షణమే తొలగించేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా విగ్రహాలకు ముసు గులు వేసే కార్యక్రమం చేపట్టాలని, ఈ కార్యక్రమాలు అన్నిటికంటే ఆయా గ్రామాల్లో రాజకీయ పార్టీల నాయకులకు ముందుగా తెలియజేసి కోడ్ అమలు అయ్యేటట్లు సహకరించాలని వారికి సూచించాలని ఆదేశించారు. ఎక్కడ కోడ్ ఉల్లంఘించిన తక్షణమే వీడియో తీసి అప్లోడ్ చేయాలని గ్రామాల్లో రాజకీయ పార్టీలు ప్రజలను ప్రలోభాలకు గురి చేసే విధంగా వ్యవహరిస్తే తక్షణమే వారిపై చర్యలు తీసుకున్నట్లు వీడియో తీసి సంబంధిత సమాచారం అందజేయాలని ఆదేశించారు. ఎన్నికలు సజావుగా జరిగేంతవరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని వ్యవహరించాలని కోరారు. స్వచ్ఛందంగా రాజకీయ పక్షాలు వారి వారి హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు తొలగించేటట్లు వారికి తెలియ చేయాలని, గ్రామాల్లో రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు భాగస్వామ్యంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు శ్రీకాంత్, సూర్యనారాయణ, జానకి, వెంకటరమణ, డిటిలు సత్యనారాయణ, కుమారస్వామి, ఆర్ఐ కన్నబాబు ఎండిఓ వి.శ్రీనివాసరావుతోపాటు ఎండిఓ ఉన్నారు.

## 'బోడిదొర' కుటుంబీకులను ఆదుకోవాలి..

### జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం విన్నపం



కొయ్యూరు, మార్చి16, ప్రభాతవార్త

మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు ప్రధాన అనుచరులైన గాంగంటందొర, మల్లుదొరల మనవడైన బోడిదొన కుటుంబానికి ఉద్యోగఉపిధి కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని జాతీయ అల్లూరి సీతారామరాజు యువజనసంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు కోరారు. ఈమేరకు శనివారం ఆయన మండలంలోని లంకవీధిలోని బోడిదొర సమాధిని సందర్శించి నివాళులర్పించారు. బోడిదొర కుటుంబీకులకు ప్రగాఢసానుభూతి తెలియపర్చారు. ఈ సందర్భంగా పడాల వీరభద్రరావు మాట్లాడుతూ–ఈనెల28న బోడిదొర పెద్దఖర్మ నిర్వహిస్తున్నామని, దీనికి ప్రభుత్వం రూ.50వేలు ఆర్థికసాయమందించి ప్రభుత్వపరంగా కార్యక్రమం నిర్వహించాలని కోరారు. బోడిదొర మృతిచెందినప్పుడు అంత్యక్రియలు ప్రభుత్వపరంగా లాంఛనంగా జరపాల్సి ఉండగా, ప్రజాప్రతినిధుల సమక్షంలో నామమాత్రంగా నిర్వహించారని, కనీసం పెద్దఖర్మ కార్యక్రమాన్నైనా అధికారికంగా నిర్వహించాలని ఆయన కోరారు. తమ యువజనసంఘం తరపున ఎల్లవేళలా బోడిదొర కుటుంబీకులకు అండగా ఉంటామని, ఎటువంటి సమస్యవచ్చినా తమ దృష్టికితీసుకువస్తే పరిష్కరించడానికి తమవంతు కృషిచేస్తామని బోడిదొర కుటుంబీకులకు హామీఇచ్చారు. కార్యక్రమంలో పలువురు బోడిదొర కుటుంబీకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 'విశ్వేశ్వరరాజుకు వైసిపి టికెట్'తో శ్రేణుల సంబరాలు

కొయ్యూరు, మార్చి16, ప్రభాతవార్త



పాడేరు అసెంబ్లీటికెట్ మత్యరాస విశ్వేశ్వరరాజుకు ప్రకటించడంతో శనివారం మండలవైసిపిశ్రేణులు సంబరాలు చేసుకున్నారు. చింతపల్లి మార్కెట్‌యార్డు డైరెక్టర్ అచ్యుత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపి అప్పసవెంకటరమణ, చింతపల్లిఎఎంసిఛైర్మన్ జైతిరాజులమ్మ, నేతలు పొట్టికపోతురాజు, మండలసచివాలయకన్వీనర్ బండిసుధాకర్, మండలసీనియర్‌నేతలు గాడిసత్యనారాయణ, పిఎసిఎస్‌అధ్యక్షుడు సుమర్లసూరిబాబు, రేగటిముసిలినాయుడు, గొడ్డేటిమహేష్, ధోనిబాబ్జీ, ఎంపిటిసి బిడిజనఅప్పారావు, సర్పంచ్ కిముడుసత్యనారాయణ, కాళ్లవనంబాబు, గాడిఅచ్చిరాజు, రావాడశేఖర్, ఏలూరిరామరాజు, దూసరిగంగరాజు తదితరులు పాల్గొని, విశ్వేశ్వరరాజుకు అభినందనలు తెలియజేస్తూ, సిఎంజగన్‌కు ధన్యవాదాలు తెలియజేసారు. పాడేరులో వైసిపిగెలుపు సునాయాసమేనంటూ ధీమావ్యక్తం చేసారు.

## వీరపురాజుపేటలో శ్రీకృష్ణుని ఆలయానికి భూమిపూజ

మాకవరపాలెం మార్చి16 ప్రభాతవార్త



బుచ్చన్నపాలెం సమీపంలో వీరపురాజు పేట(గొల్లలపాలెం)లో శ్రీకృష్ణుడు దేవాలయానికి ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ శంఖుస్థాపన చేసారు. ఈమేరకు శనివారం మండలంలోని వీరపురాజుపేటలో బుచ్చన్నపాలెం వైసిపి సీనియర్ నాయకులు రుత్తల రాజుబాబు(నాయుడు) ఆధ్వర్యంలో శ్రీకృష్ణ దేవాలయాలనికి ఈరోజు భూమిపూజ చేసారు. తిరుమల తిరుపతి దేవస్థానం నిధుల నుంచి రూ,10లక్షలు దేవాలయానికి మంజూరయినట్లు రాజుబాబు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎంపిపి సత్యన్నారాయణ మాట్లాడుతూ వీరపురాజుపేట గ్రామస్తులు కోరిక మేరకు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి శ్రీకృష్ణ దేవాలయ నిర్మాణ తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే గణేష్ దీనిపై స్పందించి టిటిడి దేవాదాయ, ధర్మాదాయ నిధులు నుంచి రూ,10లక్షలు మంజూరు చేయించినట్లు ఎంపిపి తెలిపారు. వీరపురాజుపేట పెద్దలు ప్రసాదుల సింహాచలం కురికుట్టి లక్ష్మణ అధ్వర్యంలో మహిళలు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ముసిడిపాలెం ఉపసర్పంచ్ లగుడుసత్తిబాబు వైసిపి నాయకులు బొడ్డుగోవిందరావు రుత్తలరమణమాష్టారు పైలసత్తిబాబు రుత్తల సత్తిబాబు ఇసంశెట్ట శ్రీను అధిఖ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగుజాతి మరువలేని మహనీయుడు పొట్టి శ్రీరాములు



మాకవరపాలెం మార్చి16 ప్రభాతవార్త

అమరజీవి పొట్టిశ్రీరాములు ఆంధ్రప్రదేశ్ అవతరణ కోసం అమరణ దీక్షచేపట్టి ప్రణాలోడ్డిన మహనీయుడని కొండల అగ్రహారం గ్రామాభివృద్ధి కమిటి ఛైర్మన్ పోలిరెడ్డి రమణ కొనియాడారు. ఈమేరకు శనివారం మండలంలోని కొండల అగ్రహారంలో గ్రామస చివాలయ ప్రాంగణంలోఉన్న పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్బంగా విగ్రహానికి పూలమాళలు వేసి ఘణనివాళి అర్పించారు. ఈసందర్బంగా రమణమాట్లాడుతూ మద్రాసు ఉమ్మడి రాజధానిగా ఉభయ తెలుగురాష్టాలు వారి పాలనలోనే ఉండే వన్నారు. తెలుగువారికి ప్రత్యేక రా ష్ట్రం కావాలని అమరణ నివాహారదీక్షలో పాల్గొని ప్రాణాలు సైతం తృణప్రాయంగా త్యాగం చేసిన మహనీయుడు పొట్టిశ్రీరాములు అన్నారు. కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి హైమావతి గ్రామపెద్దలు చిన్న ఈశ్వరావు రాజు సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గోన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఐటిడిఎ పివో

చింతూరు డిశంబర్ 16ప్రభాతవార్త



ఎన్నికల నాగారా మోగటంతో అధికారుల హడావిడి మోదలైంది. శనివారం చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య మండలంలోని పలు పోలింగ్ బూతులను పరిశీలించి అక్కడ అవసరమైన సౌకర్యాల ఏర్పాటు తీసుకోవలసిన చర్యలను అధికారులకు సూచించారు. ఎర్రంపేట, చింతూరు, చూటూరు, ఏజి కొడేరు, మల్లేతోట చోట్ల ఉన్న యూపి యస్, ఆశ్ర మ పాఠశాలలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట చింతూరు తాశీల్దార్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## రోడ్డుపై వాహనాలు అడ్డంగా ఆపితే చర్యలు తీసుకుంటాం



### రహదారిపైకి ఉన్న షాపులను వెనక్కు జరపండి

చింతూరు డిశంబర్ 16ప్రభాతవార్త

చింతూరులో ట్రాఫిక్ ఇబ్బందులు, రోడ్లపై వాహనాలను అడ్డగోలుగా పార్కింగ్ చేయటం, రహదారిపై షాపులు నెట్టుకొని రావటంతో పోలీసులు చర్యలకు శ్రీకారం చుట్టారు. శనివారం సాయంత్రం చింతూరు యస్.ఐ.శ్రీనివాస్ ఆయన సిబ్బందితో కల్సి రోడ్డుకు ఇరువైపుల రోడ్డుపైకి వచ్చిన షాపులను వెనుక్కు జరుపుకోవాలని, వాహనాలను అడ్డగోలుగా రోడ్లపై నిలిపరాదని, నిబంధనలు అతిక్రమిస్తె చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఎన్నికల నిబంధనలను అమలు చేయాలి : ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, మార్చి 16, ప్రభాతవార్త



శనివారం సాయంత్రం అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులుతో ఎన్నికల నిబందనలు యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు సమావేశాన్ని నిర్వహించారు. ప్రతీ ప్రాంతంలో ఉన్న వివిద పార్టీల నేతలకు చెప్పి బ్యానర్లనుతొలగించాలన్నారు. ఫ్లెక్సీలు, హోర్డింగులు, వాల్ పెయింటింగ్‌లో తీసి వేయాలన్నారు. వాటర్ ట్యాంకులు, అంబులెన్సులు వంటి వాటిపై ఎంపి, ఎమ్మెల్యేలు వంటి ప్రజాప్రతినిధుల పోటోలు ఉండరాదన్నారు. ఉద్యోగులు ఎవరూ కూడా ఏరాజకీయ పార్టీలకైనా అనుకూలంగా వ్యవహరించడం, ప్రచారంలో పాల్గొనడం, గిప్టులు స్వీకరించడం వంటి కార్యక్రమాలు ఎన్నికల నిబందనల ప్రకారం నేరమన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సూరంపాలెం వైద్యశిబిరంలో 60 మంది వైద్యసేవలు

రాజవొమ్మంగి, మార్చి 16, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం సూరంపాలెం గ్రామంలో జరిగిన వైద్యశిబిరంలో 60 మంది రోగులకు రాజవొమ్మంగిపిహెచ్‌సి డా.నాగార్జున వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఎండతీవ్రత దృష్ట్యా వృద్ధులు, చిన్నారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిని ఎక్కువగా తీసుకోవాలని డా.నాగార్జున సూచించారు. ఈకార్యక్రమంలో డా.నాగార్జున, యం.యల్.హెచ్‌పి రామారావు, ఎఎన్‌ఎమ్ గంగాభవాని, హెల్త్‌అసిస్టెంట్ సాగిన లక్ష్మయ్య, 104 పైలెట్ శివకనకరాజు, ఆశవర్కరు చెల్లయ్యమ్మ, అంగన్వడీ వర్కరు లోతా సత్యవతిపాల్గొని సేవలను అందించారు.

## చింతూరు మండల జనసేన కార్యవర్గం ఏర్పాటు



చింతూరు డిశంబర్ 16ప్రభాతవార్త

చింతూరు మండల జనసేన అధ్యక్షులు మడివి రాజు అధ్యక్షతన శనివారం ఏర్రంపేటలో జనసేన మండల కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కాకి స్వామి, దేవిపట్నం మండల అధ్యక్షులు సారపు వెంకటరాయుడు, రంపచోడవరం ఉపాధ్యక్షులు సురేష్‌ల ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. మండల ఉపాధ్య క్షులుగా తీగల రవి, చిలకం కన్నారావు, పెరుమల్ల శివ, మండల ప్రధాన కార్యదర్శులుగా బేడే సతీష్, ఉయిక వెంకటేష్, కారం దుర్గారావు, మిడియం రమణమ్మ, పయ్యాల నాగేశ్వరరావు ,మిడియం సుధీర్ ,కలుముల రమణారావు,,దోమల భగత్, మండల వీరమహిళ విభాగం తీగల కవిత, ఎన్నుకున్నారు.

## పిహెచ్‌సిల పరిశుభ్రతతో మెరుగైన వైద్యసేవలను అందించాలి : పిఓ సూరజ్‌గనోరే

రాజవొమ్మంగి, మార్చి 16, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో రాజవొమ్మంగి, జెడ్డంగి పిహెచ్‌సిలను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్‌గనోరే శనివారం ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. పిహెచ్‌సిల పరిశుభ్రతతో బాటు మెరుగైన వైద్యసేవలను అందించాలని వైద్యులకు పిఓ సూచించారు. జెడ్డంగి పిహెచ్‌సిని ముందుగా తనిఖీ చేసారు. పిహెచ్‌సిలో బయటమందులను ఉంచడం, ఆపరేషన్ థియేటర్‌లో పాడయిన వస్తువులుతో ఉండటాన్ని చూసి ఆపరేషన్ దియేటర్‌ను నాలుగు రోజుల్లో శుభ్రం చేయించి పోటోలను పంపాలని డా.యామిని ప్రియను ఆదేశించారు. రోగులవార్డును చూసారు. వ్యాక్సిన్ నిల్వ ఉంచే గదిని చూసారు. డెలవరీ రూమ్‌లో ఇంజక్షన్ సూదులు వినియోగించిన తరువాత నిర్వీర్యం చేయడానికి వినియోగించే సరికరాన్నిఅడగటం జరిగింది. పిహెచ్‌సి చుట్టూ అసంపూర్తిగా ఉన్న ప్రహారీగోడను చూసారు. పిహెచ్‌సి ఆవరణలో నూతనంగా చేతిపంపు, సిబ్బంది కొరతను పిఓ దృష్టికి డా.యామినిప్రియ తెచ్చారు. జెడ్డంగి పిహెచ్‌పిలో తొమ్మిది నెలలుగా తాళం వేసి ఉన్న ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి గదిని పిఓ చూసారు. రాజవొమ్మంగి పిహెచ్‌సిలో అన్నిపిఓ తనిఖీ చేసారు. రికార్డులను పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న బ్లాక్ ప్రైమరీ హెల్త్‌క్లినిక్ పనులను పిఓ చూసి భవన పనులపై వైద్యాధికారిణి డా.సుష్మని అడిగి తెలుసుకున్నారు. రోగులవార్డునుచూసారు. ఈకార్యక్రమంలో అడిషినల్ డియంఅండ్‌హెచ్‌ఓ ప్రకాశం, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, డా.యా మిని ప్రియ, డా.నాగార్జున, డా.సుష్మ, జెడ్డంగి పిహెచ్‌సి సిబ్బంది ఆరోగ్యమిత్ర రాజబాబు, జూనియర్ అసిస్టెంట్ సుకుమార్, ఎల్‌టి సత్యనారాయణ, స్టాప్‌నర్స్‌లు లోవసత్యవేణి, శిరీష, రమణమ్మ పాల్గొన్నారు.

## పదోతరగతిలో నూరుశాతం ఉత్తీర్ణతను సాధించాలి : పిఓ సూరజ్ గనోరే

రాజవొమ్మంగి, మార్చి 16, ప్రభాతవార్త



పదోతరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణతను సాదిం చాలని రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్‌గనోరే రాజ వొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమపాఠశాల ప్రధా నోపాద్యాయులు నాగసుశీల, ఉపాద్యాయులకు సూచించారు. శనివారం బాలికోన్నత ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసారు. పాఠశాల భవనం, వసతిగృహాన్ని భవనాలు సరిపోవడం లేదని హెచ్‌ఎం నాగసుశీల పిఓకు వివరించారు. నూతన భవనం మంజూరు చేయడం జరుగుతుందని పిఓ అన్నారు. పదోతరగతి పరీక్షలను వ్రాసే విద్యార్థినుల సంఖ్య, పరీక్షాకేంద్రాన్ని అడిగి తెలుసుకున్నారు. బోధనా ఉపాద్యాయుల వివరాలను తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో పిఓ సూరజ్ గనోరే, ఎటిడబ్ల్యుఓ రమేష్, అడిషినల్ డియం అండ్‌హెచ్‌ఓ ప్రకాశం, వాచ్‌ఎం నాగసుశీల, వార్డెన్ పద్మ, ఉపాద్యాయులు ఎన్.వి.ఎల్ దేవి, చంద్రా వతి, శిరోమణి, చిన్నికుమారి, ఆలీషారాణి, సిఆర్టీలు స్వర్ణలత, శ్రీదేవి, మధులత, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి వైసిపి అధిష్టానం ఘోర అవమానం



### అరకు పార్లమెంట్ సమన్వయకర్తగా నియమించి..ఆపై అన్యాయం

పాడేరు, మార్చి16, ప్రభాతవార్త:

పాడేరు ఎమ్మెల్యే, అరకుపార్లమెంట్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి పార్టీ అధిష్టాణం భారీషాక్ ఇచ్చి ఘోరంగా అవమానం పరిచిందనే చెప్పాలి. అరకు పార్లమెంట్ వైసిపి సమన్వయకర్తగా నియమించిన వైసిపి అదిష్టాణం అరకు పార్లమెంట్ అభ్యర్థిగా బాగ్యలక్ష్మి పేరును ఖరారు చేస్తారనే అనుకున్న సమయంలో ఆమె పేరు ప్రకటించకపోవడం పై అరకు వైసీపీలో కలవరం నెలకొంది. 2024 సార్వత్రిక ఎన్నికలకోసం రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేసే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను ఖరారు చేస్తూ పార్టీ అధినేత, రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శనివారం వైఎస్ఆర్ జిల్లా ఇడుపులపాయలో మంత్రి ధర్మాన ప్రసాదరావు, సురేష్ వైసిపి ఎమ్మెల్యేలు, ఎంపి అభ్యర్థుల పేర్లను ఖరారు చేస్తూ ప్రకటించారు. అయితే కొన్ని చోట్ల మార్పులు చేర్పులూ ఉంటాయని అందరూ ఊహించినా వైసిపి తుదిజాబితాలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేరు అరకు పార్లమెంట్ అభ్యర్థి గా ప్రకటించక పోవడంతో భాగ్యలక్ష్మికి అధిష్టాణం అవమానం పరిచిందనే చెప్పాలి. బాగ్యలక్ష్మికి ఎంపి పదవి ఆశ చూపి వైఎస్ జగన్ తీవ్ర అన్యాయం చేశాని అరకు వైసీపీ వర్గాలు జీర్ణించుకోలేకపోతున్నారు. 2019 ఎన్నికల్లో పాడేరు ఎమ్మెల్యేగా కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. అయితే ఆ ఎన్నికల్లో వైఎస్ జగన్ ప్రభావంతో అప్పట్లో భాగ్యలక్ష్మితో పాటు అరకు పార్లమెంట్ స్థానంతో పాటు ఎమ్మెల్యేంతా గెలిచారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి 175/175 సాధించాలనే లక్ష్యంతో చేసుకొని పార్టీ అధినేత వైఎస్ జగన్ రాష్ట్రంలో స్థానిక ఎమ్మెల్యేలను, ఎంపిలను, మంత్రులను స్థానం చలనం చేస్తూ మార్పులు చేస్తూ గత కొన్ని నెలలుగా వ్యూహాత్మంగా ముందుకు వెళుతూ వచ్చారు. అయితే ఇందులో భాగంగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని అరకు పార్లమెంట్ వైసిపి సమన్వయకర్తగా నియమిస్తూ పార్లమెంట్ టిక్కెట్ తనకే నంటూ స్వయంగా పార్టీ అధిష్టాణం స్పష్టం చేసింది. దీంతో పార్లమెంట్ సమన్వయకర్తగా నియమితులైన భాగ్యలక్ష్మి అసంతృప్తి చెందకుండా పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తూ స్థానిక ఎమ్మెల్యేలను కలుస్తూ కేడర్‌ను కలుస్తూ ముందుకు వెళుతున్నారు. భాగ్యలక్ష్మి కే పార్లమెంట్ టిక్కట్ అంటూ ప్రచారం కూడా జరిగింది. స్వయంగా మంత్రి బొత్స సత్యనారాయణ, వైవి సుబ్బారెడ్డి సైతం చాలా సార్లు భాగ్యలక్ష్మి పేరు ప్రస్తావించారు. సమన్వయకర్తల మార్పుల్లో స్వయంగా అధినేత వైఎస్ జగన్ చూసారు. దీంతో ఎంతో నమ్మకంతో ఉన్న భాగ్యలక్ష్మికి చివరికి ఎంపి అవకాశం కూడా లేకుండా అన్యాయం చేసారని పార్టీ శ్రేణులు ఆవేధన వ్యక్తం చేసారు. అయితే వైసిపి ఫైనల్ లిస్టులో మార్పులు చేర్పులు ఉంటాయని ప్రచారం జరుగుతున్నా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాత్రం తాను పార్టీ కోసం అహ్నిశలూ కష్టపడి పనిచేస్తున్నానని తనకు పార్టీ అధిష్టాణం, పార్టీ అధినేత జగన్ అన్యాయం చేయరనే ధీమాతో ఉన్న ఆమె ఇడుపులపాయలో ప్రకటించిన పేర్లు ప్రకటించిన జాబితాలో భాగ్యలక్ష్మి పేరు లేకపోవడం వైసిపి శ్రేణుల్లో ఆశ్చర్యానికి గురిచేసిందనే చెప్పాలి. అరకు పార్లమెంట్ టిక్కెట్ ఊహించని విధంగా అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ కోడలు డాక్టర్ జి.తనుజరాణి కేటాయించడంతో అరకు స్థానికులతో పాటు పార్టీ కేడర్ ఆశ్చర్యపోయారు. భాగ్యలక్ష్మిని మార్చితే పార్లమెంట్ టిక్కెట్ అరకు జెడ్పీటిసి రోషిణికి లేదా మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు కుమార్తె డాక్టర్ దర్శిని ఇచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరిగింది. వైసిపి అధిష్టాణం పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అరకు పార్లమెంట్ సమన్వయ కర్తగా అలాగే అరకు అసెంబ్లీ సమన్వయ కర్తగా ఎంపి గొడ్డేటి మాధవిని ప్రకటించగా మాధవి అభ్యార్ధనిపై స్థానికులు తీవ్రంగా వ్యతిరేకించడంతో ఎంపి మాదవిని సమన్వయకర్తగా తప్పించి రేగంమత్స్యలింగంను నియమించారు.

## సింగంపల్లి ఆశ్రమోన్నత పాఠశాలను ఎటిడబ్ల్యుఓ తనిఖీలు

### మానసిక ఒత్తిడి లేకుండా పరీక్షలను వ్రాయండి



రాజవొమ్మంగి, మార్చి 16, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం తంటికొండ పంచాయతీ సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలను శనివారం ఎటిడబ్ల్యుఓ టి.రమేష్ ఆకస్మిక తనిఖీ చేసారు. రికార్డులను పరిశీలించారు. స్టోర్‌రూమ్‌లో నిత్యావసర వస్తువులు, కూరగాయలనుచూసారు. పదోతరగతి పరీక్షాకేంద్రంలో పరీక్షలను వ్రాసే గదులను చూసారు. సింగంపల్లి, అమీనాబాద్ ఆశ్రమోన్నత పాఠశాలతో బాటు ప్రవేటు విద్యార్థులు కలిపి 72 మంది విద్యార్థులు నాలుగు గదుల్లో పరీక్షలను వ్రాయనున్నట్లు ప్రధానోపాద్యాయురాలు సుబ్రమణ్యేశ్వరి ఎటిడబ్ల్యుఓకు తెలిపారు. పదోతరగతి విద్యార్థినులుతో ఎటిడబ్ల్యుఓ మాట్లాడుతూ విద్యార్థినులు పరీక్షల పమయంలో మానసిక ఒత్తిడికి గురికాకూడదని సూచించారు. పరీక్షా పత్రాలులో ప్రాదాన్యత క్రమంలో వ్రాయాలని సమయాన్ని వృదా చేయరాదన్నారు. పరీక్షలుసమయంలో తల్లిదండ్రులు వచ్చినా ఇళ్ళకు పంపవద్దని హెచ్‌ఎంకు సూచించారు. తెల్లవారుజామునే విద్యార్థినుల నిద్రలేపి టీ ఇచ్చి చదివేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఎటిడబ్ల్యుఓ టి.రమేష్, ప్రధానోపాద్యాయురాలు సుబ్రమణ్యేశ్వరి, శాంతిపాప, లక్ష్మీబాయి, గౌతమీదేవి, యం.సత్యవతి, పి.స్రవంతి, సిహెచ్.నాగదేవి, కె భవాని, డి.ఫ్లొరెన్స్ మణి, రాణివిక్టోరియా, పి.రాజ్యలక్ష్మి, పి.కుమారి, నూకరాజు, సిహెచ్.లావణ్య, కె.లక్ష్మి. పి.లక్ష్మి, శర్మ241 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో వైసిపి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు ఖరారు

### అరకు వైసిపి ఎంపి అభ్యర్థిగా డా.గుమ్మ తనుజరాణి : అరకు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా రేగం మత్స్యలింగం పాడేరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా మత్స్యరాస విశ్వేశ్వరరాజు : రంపచోడవరం వైసిపి అభ్యర్థిగా నాగులాపల్లి ధనలక్ష్మి : ఎంపితో పాటు ఇద్దరు జిల్లాలో కొత్త ఎమ్మెల్యే అభ్యర్థులు

పాడేరు, మార్చి16, ప్రభాతవార్త



**పాడేరు అసెంబ్లీ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బయోడేటా..**

| | |
|---|---|
| పేరు | : మత్స్యరాస విశ్వేశ్వరరాజు, |
| కులం | : భగత సామాజిక వర్గం |
| పుట్టినతేది | : 01.07.1985 |
| వృత్తి | : 2011 న్యాయవాధి వృత్తి: |
| విద్యార్హత | : ఎం.ఎ, ఎల్‌ఎల్‌బి, |
| తండ్రి | : పెంటంరాజు, తల్లి సుభద్రమ్మ |
| భార్య | : శివరత్నం, జెడ్పీటిసి, జికెవీధి, ఇద్దరు పిల్లలు |
| స్వగ్రామం | :కిల్లంకోట గ్రామం, పంచాయితీ, జి.మాడుగుల మండలం, అల్లూరి జిల్లా.ప్రస్తుతం ఎస్టీ కమీషన్ సభ్యులు ఉన్నారు. |

సార్వత్రిక ఎన్నికల్లో 175/175 లక్ష్యంగా చేసుకుని వైసిపి వ్యూహాత్మ కంగా ఒకే సారి రాష్టంలో ఉన్న 25 పార్లమెంట్, 175 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల పేర్లను వైఎస్ఆర్ జిల్లా ఇడుపులపాయలో పార్టీ అధినేత, రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమక్ష్యంలో అభ్యర్థుల పేర్లను ఖరారు చేస్తూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, సురేష్ ప్రకటించారు. ఈ ప్రకటనలో గతంలో పాడేరు అసెంబ్లీ సమన్వయ కర్తగా ప్రకటించిన మత్స్యరాస విశ్వేశ్వరరాజు పేరు పాడేరు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. అలాగే అరకు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా రేగం మత్స్యలింగంను ప్రకటించారు. అలాగే రంపచోడవరం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మిని అలాగే అరకు పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ గుమ్మతనుజారాణి పేర్లను ప్రకటించారు. ఈ ఎన్నికల్లో అరకు సిట్టింగ్ ఎంపి గొడ్డేటి మాధవికి, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, అరకు సిట్టింగ్ ఎమ్మెల్యే పాల్గుణలకు వైసిపి అధిష్టాణం మొండిచేయి చూపించింది. అయితే అరకు ఎమ్మెల్యే పాల్గుణకు టిక్కెట్ అధిస్టాణం ఇవ్వకపోయినా అరకు ఎంపి టిక్కెట్ కేటాయించి వైసిపి అధిష్టాణం న్యాయం చేయగా మాధవికి భాగ్యలక్ష్మిలకు అన్యాయం చేసిందని వారి అనుచరులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



**అరకు అసెంబ్లీ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం బయోడేటా..**

| | |
|---|---|
| పేరు | : రేగం మత్స్యలింగం, |
| కులం | : కొండదొర సామాజిక వర్గం |
| పుట్టినతేది | :జూన్ 5 వతేదీ, 1966 హుకుంపేట జెడ్పీటిసి, |
| విద్యార్హత | :ఎంఎ, పిఎంఐఆర్, ఎల్‌డబ్ల్యు, |
| స్వాగ్రామం | : కొంతిలి, హుకుంపేట మండలం, |
| తల్లితండ్రులు | :రేగంబొజ్జన్న, రేగంఅమ్మన్న, వ్యవసాయ అల్లూరిసీతారామరాజు జిల్లా, |

రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులుగా పనిచేస్తూ ఉపాధ్యా యుల సమస్యలపై ఉద్యమాలు చేసారు. 2009లో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా, రాష్ట్ర అధ్యక్షులుగా 2014 సంవత్సరం నుంచి 2018 సంవత్సరం వరకూ బాధ్యతలు నిర్వహించారు. అలాగే కొండదొర సంక్షేమ సంఘాన్ని రేగం మత్స్యలింగం స్థాపించి గౌరవ వ్యవస్థాపక అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. 2000 నుంచి 2003 వరకూ లోక్‌సత్తా పాడేరు డివిజన్ అధ్యక్షులుగా వ్యవహారించారు. విశాఖ జిల్లా అఖిల భారత ఆదివాసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా 1990 నుంచి 1994 సంవత్సరంవరకూ నిర్వహించారు. పాడేరు డివిజన్ ఎస్టీ ఎంప్లాయిస్ ఉపాధ్యక్షులు వ్యవ1988 నుంచి 1990 వరకూ నిర్వహించారు. ఈయన తాత రేగం భీమేశ్వర్వరావు స్వతంత్ర్య సమరయోధులు. ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకూ హుకుంపేట మండలం కొంతిలి ప్రాధమిక పాఠశాలలోనూ చేయగా 8వ తరగతి నుంచి 9వ తరగతి వరకూ పాడేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలనూ, పదవ తరగతి అరకు హౌస్కూల్ లోనూ పాడేరులో ఇంటర్మీడియెట్ చదువుకున్నారు. 1992 సంవత్సరంలో ఎయూలో డిస్టెన్స్ ఎడ్యూకేషన్, ఎయూ విశాఖలో ఎంఎ 1995 నుంచి 1997 వరకూ విద్యనభ్యసించారు. 1986 నుంచి 1988 వరకూ దుంబ్రిగుడ మండలం గుంటసీమలో లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడుగా ముంచంగిపుట్టు మండలం బంగారు మెట్ట ఆశ్రమ పాఠశాలలో ఏడాది పాలు ఉపాధ్యాయుడుగా విధులునిర్వహించగా రెండేళ్ల పాటు హుకుంపేట పాఠశాలలో 1990 సంవత్సరంలో విశాఖ నేవల్ అర్మమెంట్ డిపో ఎన్ఎడిలో చిద్రన్స్ ఎడ్యూకేషన్‌లో క్లర్క్‌గా విధులు నిర్వహించారు. 1994 సంవత్సరంలో మళ్లీ ఉపాధ్యాయులుగా వృత్తిని చేపట్టారు. అప్పటి నుంచి ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ రాజకీయాల్లో యూనియన్ ప్రతినిధిగా బాధ్యతలునిర్వహిస్తూ వస్తూ ఉనా న్నరు. ఉపాధ్యాయ వృత్తికి రేగంమత్స్యలింగం రాజీనామా చేసి హుకుంపేట జెడ్పీటిసిగా కొనసాగుతూఉన్నారు. రేగం మత్స్యలింగం కొండదొరసామాజిక వర్గానికి చెందటంతో ఈయన అభ్యర్థిత్వానిపై వైసిపి అధిష్టాణం మెగ్గుచూపుతూ అరకు అసెంబ్లీ వైసిపి ఎమ్మెల్యే అభ్మర్ధిగా పేరు ఖరారు చేసింది.

### రంపచోడవరం అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నాగులాపల్లి ధనలక్ష్మి బయోడేటా..

తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిధిలో ఉన్న రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం గత ఏడాది జిల్లాల పునర్వ్యజనతో నూతనంగా ఏర్పడిన అల్లూరిసీతారామరాజు జిల్లా పరిధిలోకి రంపచోడవరం నియోజకవర్గంలో విలీనం అయింది. దీంతో ఎఎస్ఆర్ జిల్లాలో రంపచోడవరం అసెంబ్లీ ఉంది. సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి రంపచోడవరం అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మికి రెండవ సారి వైసిపి అధిష్టాణం అవకాశం కల్పిస్తూ ఆమె పేరును వైసిపి ప్రకటించింది.

**సిట్టింగ్ ఎమ్మెల్యే, రంపచోడవరం అసెంబ్లీ వైసిపి అభ్యర్థి బయోడేటా:**

| | |
|---|---|
| పేరు | :నాగులాపల్లి ధనలక్ష్మి, |
| కులం | :కొండదొర సామాజిక వర్గం, |
| స్వాగ్రామం | :రాజంపాలెం, అడ్డతీగలమండలం, 1986 పంవత్సరంలో జన్మించారు. |
| విద్యార్హత | :ఎంఎ బిఈడి, |
| తల్లి | :రాఘవ, సర్పంచ్, రాజంపాలెం(రెండుసార్లు గెలుపొందారు. |
| తండ్రి | :వీరబ్బాయిదొర, అల్లూరి జిల్లా, ఎమ్మెల్యే నాగులాపల్లిధనలక్ష్మి నాల్గవ సంతనం. |



అల్లూరిజిల్లాలో ఎంపి అభ్యర్థి, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి, పాడేరు ఎమ్మెల్యే అభ్యార్థులు కొత్తవారు కాగా మిగిలిన అసెంబ్లీ సిట్టింగ్ అభ్యర్థులంతా పాతవారికే వైసిపి అధిష్టాణం టిక్కెట్లు కేటాయించి సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల బరిలో దించింది.

## రెండు మోగా గోకులాలు పనులను ఐటిడిఏ పిఓ తనిఖీలు



రాజవొమ్మంగి, మార్చి 16, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లాగరాయి, తాళ్ళపాలెం గ్రామాల్లో జరుగుతున్న మోగా గోకులాల నిర్మాణ పనులను శనివారం రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే ఆకస్మికంగా తనిఖీలను చేసారు. లాగరాయి గ్రామంలో నిర్మాణ పనులకు వినియోగించే ఇటుకల నాణ్యతా ప్రమాణాలను పిఓ పరిశీలించారు. యంపిపి గోము వెంకటలక్ష్మి, లాగరాయి సర్పంచ్ మిరియాల గణిలక్ష్మిలతో పిఓ సూరజ్‌గనోరే మాట్లాడుతూ ఆవులు, గెదేలకు ఐటిడిఏ తోడ్పాటును అందించడం జరుగుతుందన్నారు. పాడిపరిశ్రమ అభివృద్ధి చెందాలని పిఓ అన్నారు. సాగునీటి వసతి అందుబాటులో లేని కారణంగా ఒక పంటను మాత్రమే పండించుకోవాల్సి వస్తోందని పిఓకు ఇరువురు ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈమండలంలో లాగరాయి, తాళ్ళపాలెం, కొమరాపురం, కరుదేవపాలెం, తంటికొండ, కింద్రకాలనీల్లో గోకులాల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈకార్యక్రమంలో పిఓ సూరజ్‌గనోరే, యంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ మిరియాల గణిలక్ష్మి, బొడ్డు వెంకటరమణ, ఇంజనీరింగ్ సిబ్బంది శేఖర్ పాల్గొన్నారు.

## గిరిజనులు మెరుగైన వైద్య సేవలు అందివ్వండి



### కేజిహెచ్‌ను సందర్శించిన టిడిపి రెబల్ అభ్యర్థి సివేరి అబ్రహం

అరకులోయ, మార్చి 16, ప్రభాతవార్త

విశాఖ కేజిహెచ్ లో చికిత్స పొందుతున్న గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందివ్వాలని అరకు అసెంబ్లీ టిడిపి రెబల్ అభ్యర్థి, మాజీ ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యుడు సివేరి అబ్రహం కోరారు. శనివారం విశాఖ లోని కెజిహెచ్ ను సందర్శించి అబ్రహం అక్కడ చికిత్స పొందుతున్న గిరిజనులను పరామర్శించారు. ఇటీవల అరకులోయ మండలం దుమ్మగుడ్రి గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురై చికిత్స పొందుతున్న మోహన్ రావును ఆయన పరామర్శించి, దైర్యం చెప్పారు. మోహన రావు తో పాటు కెజిహెచ్ కు చికిత్స కు వచ్చే గిరిజనులకు మెరుగైన వైద్యం అందివ్వాలని సూపరెండెంట్ ను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, జోషి, నవీన్, మోహన్, రాజ్‌కుమార్, ప్రకాష్, డానీ పాల్గొన్నారు.

## ప్రచార బోర్డులను తొలగించిన పంచాయితీ సిబ్బంది

కశింకోట మార్చి 16 ప్రభాతవార్త




శనివారం ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో మండలంలో రాజకీయ నాయకుల ప్రచార బోర్డులను పంచాయతీ కార్యదర్శి నల్లాల రమేష్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది గ్రామంలో గల బోర్డులను తొలగించారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘించవద్దు..సహకరించండి : ఆర్వో గీతాంజలి



నక్కపల్లి, మార్చి 16, (ప్రభాతవార్త)

కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని ప్రజలందరూ రాజకీయ పార్టీలు కోడ్ అమలయ్యేటట్లు సహకరించాలని పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కే.గీతాంజలి చెప్పారు. ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం జరిగిందని మే 13న ఎన్నికలు జరుగనున్నాయని, గజిట్ నోటిఫికేషన్ ఏప్రిల్ 18న ప్రకటించనున్నారని, నామినేషన్స్ ఏప్రిల్ 25వ తేదీ వరకు సేకరించడం జరుగుతుందని, నామినేషన్ పరిశీలన ఏప్రిల్ 26వ తేదీ వరకు ఉంటుందని, ఏప్రిల్ 29న ఉపసంహరణ అనంతరం బరిలో ఉన్న అభ్యర్థులను ప్రకటించడం జరుగుతుందని చెప్పారు. జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ జరుగుతుందని, జూన్ 6న ఎన్నికల కార్యక్రమం ముగుస్తుందని ఆరో చెప్పారు. ఈ విధంగా ఎన్నికలు వివరాలను కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిందని దీన్ని దృష్టిలో ఉంచుకొని ఓటర్లు ఎన్నికలు సజావుగా జరిగేటట్లు సహకరించాలని కోరారు. ప్రధానంగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన దగ్గర నుంచి కోడ్ అమలులో ఉంది కనుక ప్రభుత్వ కార్యాలయాలలో సహా అన్నిచోట్ల రాజకీయ పార్టీలకు సంబంధించిన ఎటువంటి హోర్డింగులు గాని ఫ్లెక్సీలు గాని ఫోటోలు గాని కనిపించేటట్లు విగ్రహాలు గాని ఉండకూడదని చెప్పారు. అనుమతి లేకుండా ఏ కార్యక్రమాలు చేయడానికి వీలులేదని, అలా చేస్తే చర్యలు తప్పవని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతిదీ వీడియో చేయడం జరుగుతుందని గీతాంజలి అన్నారు. శనివారం మధ్యాహ్నం నుంచి గ్రామాల్లోకి కోడ్ అమలయింది విధంగా వాటిని పరిశీలించేందుకు ఐదు టీములు ఏర్పాటు చేయడం జరిగిందని వాటితో పాటు వీడియో గ్రాఫిక్ ఉంటుందని ఇవి నిరంతరం పనిచేస్తాయని అన్నారు. అన్ని మండలాల్లో ఎండీఓలు ఈ కోడ్ అమలయ్యే విధంగా చూస్తూ ఉల్లంఘిస్తే వెంటనే వీడియో గ్రాఫిక్ చేయడంలో నిమగ్నమై ఉంటారని చెప్పారు స్వచ్ఛందంగా ప్రభుత్వ కార్యాలయాల్లోని ఇతర చోట్ల ఫోటోలను ఫ్లెక్సీలను తొలగించాలని కోరారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఎటువంటి ప్రభుత్వ కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేయడానికి వీలులేదని అనుమతి లేనిదే సభలో సమావేశాలు జరపడానికి వీలులేదని ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో కార్యాలయాల్లో ఎటువంటి ప్రచారాలు గాని నిర్వహించటానికి వీలులేదని చెప్పారు. ఇప్పటికే వీటికి సంబంధించి అన్ని గ్రామాల్లో ఉన్న సంబంధిత అధికారులకు సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని గీతాంజలి అన్నారు. కోడ్ అమలు విషయంలో ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన స్వీకరించి తగు చర్యలు తీసుకుంటామని అందుకోసం ఇప్పటికే 28 సెక్టోరియల్ పరిధిలో అధికారులు పనిచేస్తున్నారని చెప్పారు. పాయకరావుపేట నియోజకవర్గానికి నాలుగు మండలాల్లో సంబంధించి 292 పోలింగ్ కేంద్రాల్లో 2,48,528 మంది ఓటు వేసే విధంగా అన్ని కేంద్రాలు అన్ని సౌకర్యాలతో సిద్ధం చేయడం జరిగిందని చెప్పారు. పురుషులు 1,22,353 మంది కాగా 1,26, 173 మంది స్త్రీలు ఉండగా ఇతరులు ఇద్దరు ఓటు వినియోగించుకునే ఉన్నారని చెప్పారు వీరితోపాటు 4212 మంది దివ్యాంగులు కూడా ఓటు హక్కు వినియోగించుకుంటున్నారని 85 సంవత్సరాలు వయసు దాటిన వారు 1661 మంది ఉన్నారని ఆమె చెప్పారు. పోలింగ్ కేంద్రాలు ఒకే చోట లొకేషన్లో ఉన్నవి(172) కాగా ఒక పోలింగ్ కేంద్రం ఉన్నవి (88) 2 పోలింగ్ కేంద్రాలు ఉన్నవి( 62)3 పోలింగ్ కేంద్రాలను( 10)4 పోలింగ్ కేంద్రాలు ఉన్న వి(10) ఐదు పోలింగ్ కేంద్రంలో ఉన్నవి (రెండు) ఈ విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు అనుసరించి ఎప్పటికప్పుడు ప్రత్యేకమైన నిఘాతో పనిచేయడం జరుగుతుందని ప్రజలు ఓటర్లు రాజకీయ పక్షాలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు శ్రీకాంత్, వెంకటరమణ, సూర్యనారాయణ, జయలక్ష్మి, డీటీలు సత్యనారాయణ, కుమారస్వామి ఇన్చార్జి కన్నబాబులు ఉన్నారు.

## పేదలకు బియ్యం పంపిణీ ముందుకొచ్చిన యువకులు



నక్కపల్లి, మార్చి 16, (ప్రభాతవార్త)

వికలాంగులకు, అనారోగ్యానికి గురైన రోగులకు, నిరుపేదలకు స్వర్గీయ పిక్కి కామేశ్వరరావు జ్ఞాపకార్థంగా శనివారం బియ్యం బస్తాలను పంపిణీ చేశారు. రాజయ్యపేట పిక్కికామేశ్వరరావు ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. గ్రామంలో నూకతాత పండుగకు ఫ్లెక్సీలు, బ్యానర్ వేయకుండా దానికి సంబంధించిన డబ్బులు సమకూర్చి కామేశ్వరరావు పేరు మీద సేవా కార్యక్రమాని నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈ బియ్యం పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ పిక్కి అప్పలనర్స చేతుల మీదుగా ఆ యువకులు వికలాంగులకు, రోగులకు బియ్యం బస్తాలను రాజయ్యపేట, బోయపాటులో సుమారు 30మందికి అందజేశారు. ప్రతివీటా ఈ కార్యక్రమాన్ని కామేశ్వర రావు జ్ఞాపకార్థంగా కొనసాగిస్తామని పిక్కి కోదండరావు తెలిపారు. పిక్కి గంగరాజు, ఎంపిటిసి పిక్కి సత్తియ్య, ఉపసర్పంచ్ కొండలరావు, మైలిపల్లి బాబుజీ, సామపల్లిరాము, శివాజీ, పిక్కి దేవుడు, చొక్కా కాశీ, మడదా రాంబాబు, జనసేన నాయకులు పిక్కి బుజ్జి, దైలపల్లి సూరిబాబు, ప్రసాద్, వి.రాజు పాల్గొన్నారు.

## అమలైన ఎన్నికల కోడ్ -విధుల్లో సిబ్బంది..



నక్కపల్లి, మార్చి16, (ప్రభాతవార్త)

సార్వత్రిక ఎన్నికలకు ఎన్నికలు కూడా అమలులోకి రావడంతో ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో ఉన్న శిలాఫలకాలను మూసే పనితో పాటు హోర్డింగ్లను తహశీల్దార్, ఎండిఓ, ప్రభుత్వసంస్థలలో కార్యక్రమాలు చేపట్టారు ఆర్వో కే.గీతాంజలి ఆధ్వర్యంలో సిబ్బంది అప్రమత్తమయ్యారు. శిలాఫలకాలకు పేపర్లను అంటించడంతోపాటు హోర్డింగ్లను తొలగించే కార్యక్రమాలు చేశారు. ఎండిఓ ఎ.శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు సీతారామరాజు, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, సత్యనారాయణ, ఆర్ఐ కన్నబాబులు ఉన్నారు.


## ఉమ్మడి అభ్యర్థి పల్లా గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : టీడీపీ, బీజేపీ, జనసేన



గాజువాక, మార్చి 16, (ప్రభాతవార్త)

గాజువాక పంతులు గారి మేడ బీజేపీ కార్యాలయంలో బీజేపీ గాజువాక కన్వీనర్ కర్రరెడ్డి నరసింగరావు ను ముఖ్య నేతలను టీడీపీ బీజేపీ జనసేన ఉమ్మడి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసారు. పల్లాకు బీజేపీ కండువా వేసి సాలువాతో సత్కరించి నాయకులు కార్యకర్తలు ఆయనకు సాదర స్వాగతం పలికారు. వచ్చే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా టీడీపీ పార్టీ జిల్లా పార్లమెంట్రీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త కరణంరెడ్డి నరసింగరావు బీజేపీ పార్టీ, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు. బీజేపీ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పల్లా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు, కర్రరెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను జగన్మోహన్ రెడ్డి సైకో పాలన నుండి రక్షించుకోవలసిన బాధ్యత కూటమి సభ్యులుగా మనందరి బాధ్యత అన్నారు. రేపు జరుగబోయే ఎన్నికలలో బీజేపీ, జనసేన పార్టీల కూటమి సభ్యులందరూ సహాయసహకారాలు అందించాలని పల్లా కోరారు. మన కూటమి అధికారంలోకి రాగానే తన విజయానికి పనిచేసిన ప్రతి ఒక్కరికూ సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని పల్లా హామీ ఇచ్చారు. బీజేపీ కోకన్వీనర్ సొంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు దీనకొండ కృష్ణంరాజు, టీడీపి సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్,గూటూరు శంకరరావు, బాటా శ్రీనివాస్, అప్పలరాజు, మునిలయ్య, తాతారావు, ప్రకాష్, నాగేశ్వరరావు, పావని, అనిత, దిలీప్, వెంకట్రావు, రవికుమార్, రాజశేఖర్, బలిరెడ్డి సత్యనారాయణ, విల్లా రామ్మోహన్ రావు, వాసు, బుజ్జిట శ్రీను టీడీపీ పార్టీల ముఖ్యనాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## గాజువాక నుంచి కూర్మన్నపాలెం వరకు పోలీస్ బలగాల కవాతు



గాజువాక, మార్చి 16, (ప్రభాతవార్త)

గాజువాక జంక్షన్ నుంచి కూర్మన్నపాలెం వరకు స్పెషల్ పార్టీతో పాటు పోలీస్ బలగాలు శనివారం కవాతు నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు మనోధైర్యం కల్పించే విధంగా పోలీస్ బలగాలు కవాతు నిర్వహిస్తుంటాయని ఏసీపీ సత్తిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ త్రినాథ్, సీ.ఐ శ్రీనివాస రావు, వివిధ పోలీస్ స్టేషన్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాటు తుపాకులను స్వచ్ఛందంగా సరెండర్ చేసిన గిరిజనులు

### అభినందించి నగదు బహుమతిని అందించిన పోలీసులు -తక్షణమే అక్రమ నాటు తుపాకులను సరెండర్ చేయాలి : సీఐ అప్పలనాయుడు, ఎస్ఐ అప్పలసూరి



గూడెంకొత్తవీధి మార్చి 16 ప్రభాతవార్త

అక్రమ నాటు తుపాకులు వినియోగం నేరమని తక్షణమే వారం రోజులలో నాటు తుపాకులు ఇతర చట్ట వ్యతిరేక ఆయుధాలు కలిగిన యెడల దగ్గరలో పోలీస్ స్టేషన్లకు అప్పగించాలని పాడేరు ఎస్పీ తుహిన్ సిన్హా చింతపల్లి అదనపు ఎస్పి ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలతో జీకేవీధి సబ్ ఇన్స్పెక్టర్ అప్పలసూరి సమాచారంతో పలు పత్రికలలో వెలువడిన ప్రకటనలకు స్పందించి అక్రమ నాటు తుపాకులు కలిగిన రింతాడ పంచాయితీ కొత్తబంధ గ్రామానికి చెందిన ముగ్గురు గిరిజనులు తమ వద్ద ఉన్న నాటు తుపాకులను జీకేవీధి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి సీఐ అప్పలనాయుడు, ఎస్ఐ అప్పలసూరిల ఎదుట తుపాకులను సరెండర్ చేశారు. పోలీసుల పిలుపుమేరకు స్వచ్ఛందంగా నాటు తుపాకులను సరెండర్ చేసిన ముగ్గురు గిరిజనులను పోలీసులు అభినందించి నగదు బహుమతిని అందించారు. మండలంలో అనాధికారికంగా ఎవరైనా నాటు తుపాకులు ఇతర చట్ట వ్యతిరేక ఆయుధాలు కలిగి ఉంటే తక్షణమే పోలీసుల ఎదుట సరెండర్ చేయాలని అన్నారు. తమ దాడులలో గాని సమాచారంతోగాని పట్టుబడితే చట్టపరంగా భారతీయ ఆయుధ చట్టం కింద పదేళ్లపాటు జైలు శిక్ష అనుభవిస్తారని హెచ్చరించారు.

## టీడీపి, జనసేన పార్టీ నుంచి వైఎస్సార్సీపీ పార్టీలోకి చేరికలు



చోడవరం, మార్చి 16,(ప్రభాతవార్త)

బుచ్చయ్య పేట మండలం చిట్టియ్యపాలెం గ్రామం నుంచి టీడీపి, జనసేన పార్టీ నుంచి వైఎస్సార్సీపీ పార్టీలోకి చేరిన ఆనంద్ జైపాల్ షేర్ అప్పలనాయుడు, వాసు, కాపారపు శ్రీను, నానుపల్లి వంశీ, 10 మంది కుటుంబ సభ్యుల టీడీపి, జనసేన పార్టీ నుంచి వైఎస్సార్సీపీ పార్టీలోకి శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బుద్ధిరెడ్డి అప్పారావు, వెంకట శ్రీను పాల్గొన్నారు.

## ఎన్నడూ లేని విధంగా మత్తులో తేలుతున్న నర్సీపట్నం

### విచ్చలవిడిగా సాగుతున్న గంజాయి విక్రయాలు -అర్ధరాత్రిళ్ళు గుప్పుమంటున్న గంజాయి మత్తుకు బానిసవుతున్న యువత -భయంతో వణికిపోతున్న ప్రజలు -పెద్ద మనుషులు ప్రోత్సాహంతో గుప్పుమంటున్న గంజాయి

నర్సీపట్నం, మార్చి 16, (ప్రభాతవార్త)

నర్సీపట్నంలోని తదితర ప్రాంతాలకు చేరుతున్న గంజాయిని యువత గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్నారు. పోలీసులకు గంజాయి విక్రేతల వివరాలు తెలిసినా పట్టించుకోకుండా మిన్నకుండిపోతున్నారు. రాత్రయితే గంజాయి సేవిస్తూ యువత మత్తులో ఊగిపోతున్నారు. గంజాయికి అలవాటుపడిన యువత అనారోగ్యంపాలై ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. ఎమ్మెల్యే కనుసైగల్లో దందా జరుగుతున్నట్లుగా స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు అంతగా దృష్టి సారించకపోవడంతో గంజాయి తాగే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. గంజాయి సేవించిన అనంతరం ద్విచక్ర వాహనాలను వేగంగా నడుపుతుండటంతో ప్రయాణికులు ప్రమాదాలకు గురికావాల్సి వస్తుందనే భయంతో వణికిపోతున్నారు. యువత బాగుంటే దేశం బాగుంటుంది. కొంతమంది యువత పెడదోవ పడుతున్నారు. గంజాయి, జూదాల మత్తులో తేలియాడుతూ జీవితాలను నాశనం చేసుకొంటున్నారు. నర్సీపట్నంలో కొందరు యువతే ఇవే బాటలో పయనిస్తున్నారు. ముక్యంగా మద్యం, గంజాయి, ఇతర మత్తు పదార్థాలను సేవిస్తూ వివేకం కోల్పోయి మరి కొందరైతే రోడ్లని బార్లుగా మార్చుకొని బహిరంగంగా మద్యం సేవిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తున్నారు.

## పంచాయితీ పరిధిలో సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పనులు : సర్పంచ్ పెట్టలి సుస్మిత



అరకులోయ, మార్చి 16, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీ పరిధిలో నెల కొన్న సమస్యలను పరిష్కరించే దిశగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి సుస్మిత తెలిపారు. శనివారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో పర్యటనలు జరుపుతూ సమస్యలను గుర్తిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు రహదారి, తాగునీరు, డ్రైనేజీ వంటి సమస్యల పరిష్కారానికి శంకుస్థాపనలు కూడా చేసినట్లు ఆమె తెలిపారు. ప్రజలకు పంచాయితీ పరిధిలో మెరుగైన పాలన అందివ్వడమే తన ధ్యేయమని అన్నారు. భవిష్యత్తులో పంచాయితీ పరిధిలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సర్పంచ్ సుస్మిత తెలిపారు. వైసిపి నాయకుడు సుక్ర పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పట్టాసి ఫౌండేషన్ పరీక్ష సామాగ్రి పంపిణీ



అరకులోయ, మార్చి 16, ప్రభాతవార్త

అరకులోయ రవ్వలగూడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో శనివారం పట్టాసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్షకు సంబంధించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. దీనిలో భాగంగా పరీక్షా అట్టలు, స్కేలు, పెన్నులు, పెన్సిల్లు, ఎరేజర్లను పట్టాసి ఫౌండేషన్ ప్రతినిధులు పట్టాసి చలపతి రావు, పట్టాసి పొక్కి నారాయణ, పట్టాసి జగ్జీవన్ రావ్లు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 పరీక్షలకు విద్యార్థులు ఎటువంటి భయం లేకుండా సిద్ధం కావాలన్నారు. పరీక్షలు ఆత్మవిశ్వాసంతో వ్రాయాలో వివరించారు. స్థానిక ప్రధానోపాధ్యాయులు హెబి కెందు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పరీక్ష సామాగ్రిని అందజేస్తున్న పట్టాసి ఫౌండేషన్ సేవలను కొనియాడారు, విద్యార్థులు అందరూ భయం లేకుండా పరీక్షలను రాయాలని ఈ సందర్భంగా కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు కె రామారావు, ఏలియా, సింహాచలం, భాస్కర్ రెడ్డి నాగం నాయుడురాజు ప్రభాకర్ పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆక్రమణలపై స్పందించిన అధికారులు

వార్త ప్రభావం



అనకాపల్లి, మార్చి 16, ప్రభాతవార్త

ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలపై అధికారులు దృష్టి సారించారు. మండలంలోని కొత్తూరు మేజర్ పంచాయితీ, శారదా కాలనీ వద్ద సాయిబాబా ఆలయం వద్ద ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకుని నిర్మాణాలు సాగిస్తున్నారు. దీనిపై ఈనెల 15న వార్త దినపత్రికలో ప్రభుత్వ భూమిలో ఆక్రమణల శీర్షికన కథనం వెలువడింది. దీనిపై పంచాయతీ అధికారులు స్పందించి శనివారం అక్రమంగా నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణదారుల వద్దకు నోటీసులు జారీ చేశారు. నిర్మాణాలకు సంబంధించి మీ వద్ద అధికారిక పత్రాలు కార్యాలయంకు సమర్పించాలని, అంతవరకూ ఎటువంటి నిర్మాణం చేపట్టరాదని పంచాయితీ అధికారులు స్పష్టం చేశారు.

## ధారకొండ పంచాయితీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం


### పాడేరు నియోజకవర్గంలో టికెట్ తెలుగుదేశం పార్టీకే కేటాయించాలి : విశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుళ్లి సుబ్బారావు



గూడెంకొత్తవీధి, మార్చి 16 ప్రభాతవార్త

పాడేరు నియోజకవర్గంలో బలమైన పార్టీగా ఉన్న తెలుగుదేశం పార్టీకే టికెట్టు కేటాయించాలని విశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బా రావు అన్నారు. శనివారం జీకేవీధి మండలంలో దారకొండ పంచాయతీలో కాకునూరు, గుమ్మ రేగుల, కొంగ పాకల, దెబ్బకోట, కుమ్మరపల్లి గ్రామాలలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం విజయవంతం కావాలని పాడేరు నియో జకవర్గంలో తెలుగుదేశం పార్టీకే టికెట్ కేటాయించాలని గిరిజనుల ఆరాధ్య దైవం ధారాలమ్మ తల్లిని దర్శించుకున్నారు. పాడేరు నియోజకవర్గం అసెంబ్లీ టికెట్ టిడిపికే కేటాయించాలని చంద్రబాబు నాయుడు మనసు మార్చి పొత్తుల్లో భాగంగా బిజెపి పార్టీ నాయకులు టికెట్టు ఆశిస్తున్నారని బిజెపి పార్టీ నాయకులు తక్షణమే ఉపసంహరించుకొని గెలుపు అవకాశాలున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకే టికెట్ కేటాయించేలాగా సహకరించాలని ఆయన అన్నారు. మాజీ మంత్రి మణికుమారి మాట్లాడుతూ 20సం.ల నుంచి పార్టీ నమ్ముకున్న కార్యకర్తలు పొత్తుల వల్ల ఎంతో నష్టపోతున్నారని తెలుగుదేశం సీనియర్లకు ప్రాధాన్యత కల్పించి టికెట్ కేటాయింపులో న్యాయం జరిగేలాగా పెద్దలు ఆలోచన చేయాలని దారాలమ్మ తల్లిని దర్శించుకున్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేసే దిశగా పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని గిరిజన ప్రాంతా అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ఆమె అన్నారు. టికెట్ కేటాయించి అంశంలో పార్టీ పెద్దలు పునరాలోచన చేయాలని లేకుంటే పాడేరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలహీనపడే అవకాశం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు, లోతా భీమరాజు, ఎంపీటీసీ బేరా సత్యనారాయణ పడాల్, ముక్కలి మహేష్, కొర్ర బలరాం, చంద్రకళ, పాపారావు సుభాషిని, కొట్టగ్గు మోహన్, టిఎన్ఎస్ఎఫ్ వినోద్, మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరాశ్రయుల వసతి గృహానికి వాటర్ ఫిల్టర్ అందజేత



నర్సీపట్నం, మార్చి 16, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబడ్డేపల్లిలో గల నిరాశ్రయుల వసతి గృహంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సమకూర్చిన వాటర్ ఫిల్టర్ను మున్సిపల్ వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా నిరాశ్రయులైన వృద్ధులకు ప్రత్యేక వైద్య శిబిరం వసతి గృహంలోనే ఏర్పాటు చేశారు. వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. వార్డు కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర, నాయకులు బేతిరెడ్డి విజయ్ కుమార్, యాదగిరి శేషు, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

## 18న జీకేవీధిలో జాబ్ మేళా రద్దు

### ఎన్నికల కోడ్ ఉల్లంఘణకు పాల్పడితే చర్యలు -ప్రభుత్వ కార్యాలయాలలో పార్టీ సంబంధిత ఫ్లెక్సీలు ఫోటోలను తక్షణమే తొలగించాలి : ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి, మార్చి 16, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో 18 వ తారీకున జీకేవీధిలో నిర్వహించు జాబ్ మేళా రద్దు చేస్తున్నామని ఎన్నికల కోడ్ ఉల్లంఘణకు పాల్పడితే తక్షణమే చర్యలు తీసుకుంటామని జీకేవీధి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో పార్టీ సంబంధిత ఫ్లెక్సీలు ప్రజా ప్రతినిధుల ఫోటోలు తక్షణమే తొలగించాలని బ్యానర్లను తక్షణమే తొలగించాలని సచివాలయాల పరిధిలో పబ్లిక్ ప్రదేశాలలో అన్నిచోట్ల ఫ్లెక్సీలు బ్యానర్లు తొలగింపుకు ఏర్పాట్లు చేయాలని సచివాలయాల ఉద్యోగులకు ఆదేశించారు. కోడ్ అమలులో ఉన్న కారణంగా జాబ్ మేళను రద్దు చేస్తున్నామని ఎలక్షన్ అనంతరం నిర్వహిస్తామని అభ్యర్థులు ఈ అంశాన్ని గమనించాలని తెలిపారు.

## తక్షణమే అమల్లోకి ఎన్నికల కోడ్

### స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున -ఎన్నికల సమర్ధ నిర్వహణకు యంత్రాంగం సంసిద్ధమని ఉద్ఘాటన -వాలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులు ప్రచారాల్లో పాల్గొనడానికి వీలులేదు -జిల్లాలో ఓటర్ల సంఖ్య 19,71,268 -సీపీ డా.ఎ.రవిశంకర్తో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడి -సువిధ యాప్ వినియోగంతో పోలీసు అనుమతులు తీసుకోవచ్చు : సీపీ డా.ఎ.రవిశంకర్

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన మరుక్షణం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, వాలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి వీలులేదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలు, నియమావళికి లోబడి అందరూ పని చేయాల్సి ఉంటుందని సూచించారు. నియమావళిని ఉల్లంఘించరాదని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ను ప్రకటించిన నేపథ్యంలో పోలీస్ కమిషనర్ డా.ఎ.రవిశంకర్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఎన్నికల సెల్ అధికారులతో కలిసి శనివారం సాయంత్రం 6గం.కు స్థానిక కలెక్టరేట్ వీసీ హాలులో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎన్నికల షెడ్యూల్, ఇతర ప్రక్రియలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.ఎన్నికల నియమావళి తక్షణమే అమల్లోకి వస్తుందని అందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో ఉన్న రాజకీయ నాయకుల చిత్రపటాలు, పోస్టర్లు, బ్యానర్లు తొలగించాలని చెప్పారు. బస్సులపై, బస్ స్టేషన్లలో, పబ్లిక్ ప్రదేశాల్లో ఉన్న అనధికార రాజకీయ పరమైన ప్రకటనలు, ఇతర చిత్రాలను 48గంటల్లో తొలగించాలన్నారు. ప్రభుత్వ వెబ్సైట్లలో ఉన్న రాజకీయ పరమైన ఫోటోలను కూడా తొలగించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ఇప్పటికే ప్రారంభించిన ప్రజా పనులకు, తాజా పనులకు సంబంధించిన వివరాలతో కూడిన నివేదికను 72గంటల్లో ఎన్నికల కమిషన్ కు నివేదిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. రాజకీయ పరమైన ప్రకటనలకు సంబంధించి ఎన్నికల కమిషన్ నియమావళిని రూపొందించిందని దాని మేరకు తదుపరి ప్రక్రియలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ భవనాలు, వాహనాలు వినియోగం, ఎన్నికల వ్యయం, ప్రొటోకాల్కు సంబంధించిన వివరాలపై సమావేశంలో కలెక్టర్ స్పష్టత ఇచ్చారు.

### జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు లేవు...

జిల్లాలో సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలు ఎక్కడా లేవని.. క్లిష్టమైన కేంద్రాలు మాత్రం 478 ఉన్నాయని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున వెల్లడించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు ఎస్.ఎస్.టి. బృందాలను నియమించామని చెప్పారు. జిల్లాలో 1941 ప్రధాన పోలింగ్ కేంద్రాలు, అనుబంధ పోలింగ్ కేంద్రాలు 50 ఉన్నాయని వివరించారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాలు, ఒక పార్లమెంటుకు సంబంధించి ఆర్వోలను నియమించామని స్పష్టతిచ్చారు. 16.03.2024 నాటికి జిల్లాలో 19,71,268 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు.

### జిల్లా కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశాం..

ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టరేట్లో కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, తక్షణమే దాని సేవలు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు యంత్రాంగం సమాయత్తంగా ఉందని ఉద్ఘాటించారు. ప్రక్రియను పర్యవేక్షించేందుకు క్షేత్ర స్థాయిలో 94 ఎంసీసీ బృందాలు ఉన్నాయని వివరించారు. వ్యయ ఖర్చులు, ప్రకటనలు, ప్రచారాలు, కార్యక్రమాలు ఇతర అంశాలను పరిశీలించేందుకు ఎఫ్.ఎస్.టి, వీఎస్టీ, వీవీటీ, ఎస్.ఎస్.టి. బృందాలు పని చేస్తాయని పేర్కొన్నారు. ప్రకటనల జారీ, ప్రచురణ విషయంలో పాటించాల్సిన నియమాల గురించి ఎంసీఎంసీ కమిటీ తెలియపరుస్తుందని చెప్పారు. ఎన్నికల ప్రచారం, నామినేషన్, ఇతర అంశాలకు సంబంధించి అనుమతులు ఇచ్చేందుకు సింగిల్ విండో విధానాన్ని అమలు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అవిరళ కృషి చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రూ.50 లక్షలకు మించి నగదు తీసుకెళ్లరాదని, వ్యాపార కార్యకలాపాలకు సంబంధించి నగదు తీసుకెళ్లాల్సి ఉంటే ముందస్తు అనుమతి తీసుకోవాలని చెప్పారు.

### ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్..

రాష్ట్రంలో ఏప్రిల్ 18, 2024న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుందని తదుపరి అన్ని ప్రక్రియలు మొదలవుతాయని కలెక్టర్ చెప్పారు. మే, 13న పోలింగ్ ఉంటుందని, జూన్ 04న లెక్కింపు ప్రక్రియ ఉంటుందని వివరించారు. నామినేషన్ విత్ డ్రాలు జరగడానికి పది రోజుల ముందు వరకు కొత్త ఓటర్లుగా చేరేందుకు అవకాశం ఉంటుందని, ఇంకా ఎవరైనా ఉంటే ఫారం-6 దరఖాస్తులు సమర్పించుకోవచ్చని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

### సువిధ యాప్ ద్వారా పోలీసు అనుమతులు : సీపీ రవిశంకర్

పోలీసు విభాగానికి సంబంధించి అన్ని రకాల అనుమతులు సువిధ యాప్ ద్వారా అందిస్తామని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు అనుసరించాలని విలేకరుల సమావేశంలో పోలీస్ కమిషనర్ సూచించారు. ర్యాలీలు, వాహనాల వినియోగం, ప్రచార కార్యక్రమాలకు సంబంధించిన అన్ని రకాల అనుమతులు సువిధ యాప్ ద్వారా పొందవచ్చని చెప్పారు. ఉదయం 6నుంచి రాత్రి 10గంటల వరకు మాత్రమే ప్రచారం చేసుకోవాలని ఆ తర్వాత ఆపేయాలని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు. తనిఖీల నిమిత్తం ప్రస్తుతం నగరంలో ఐదు చోట్ల చెక్ పోస్టులు పెట్టామని, భవిష్యత్తులో అవసరాలను దృష్టిలో ఉంచుకొని వాటి సంఖ్య పెంచుతామని పేర్కొన్నారు. సర్ప్రైజ్ తనిఖీలు చేస్తామని చెప్పారు. అంతర్ జిల్లాల సరిహద్దులో ఒకే చోట చెక్ పోస్టులు నిరంతరం పని చేస్తాయని స్పష్టం చేశారు. ఆయుధాలు ఉంటే డిపాజిట్ చేయాలని అభ్యర్థులకు సూచించారు. నగదు, మద్యం తరలింపు తదితర అంశాలపై నిరంతరం నిఘా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 వ్రాత పరీక్షకు పటిష్ట బందోబస్తు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో నేడు 10.30గంటల నుండి 1గంట వరకు జరిగే గ్రూప్-1, స్క్రీనింగ్ టెస్ట్ వ్రాత పరీక్షకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్టు పోలీస్ కమిషనర్ ఏ.రవిశంకర్ పేర్కొన్నారు. గ్రూప్-1 పరీక్ష నేపథ్యంలో 200 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నగర వ్యాప్తంగా 19644 మంది అభ్యర్థులు 35 పరీక్షా కేంద్రాలలో వ్రాస్తున్న ఈ పరీక్షల పర్యవేక్షణకు రూట్ మొబైళ్ళు, స్ట్రాంగ్ రూమ్ వద్ద, కలెక్టరేట్ వద్ద ఆర్మడ్ సిబ్బందితో గార్డులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్రాత పరీక్ష రాసే అభ్యర్థులు ఉదయం 9గంటలకు పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలన్నారు. పరీక్ష పూర్తయ్యేంతవరకు పరీక్షా కేంద్రం నుండి అభ్యర్థులు బయటకు వెళ్ళుటకు అనుమతించబడరన్నారు. ఇది గమనించి అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకొని ముందుగా రావలెనని సూచించారు. అభ్యర్థులు వెంట తెచ్చుకునే విలువైన సామాన్లు వారే సొంతంగా భద్రపరచుకోవాలన్నారు.

### వ్రాత పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్లో సూచించే నియమ నిబంధనలు పాటించాలి...


సెల్ఫోన్లు, క్యాలిక్యులేటర్లు, బ్లూటూత్, స్మార్ట్ వాచీలు మొదలైన ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు పరీక్షా కేంద్రాలలోకి అనుమతించబడవు.పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్, ఇంటర్నెట్ షాపులు మూసి వేయవలెను.144 సెక్షన్ అమల్లో ఉన్నందున, పరీక్షా కేంద్రాల వద్ద ప్రజలు గుమిగూడడం నిషేధం. పరీక్ష కేంద్రాల వద్ద సమస్యలు ఉంటే డయల్ 112 లేదా 9493336633 పోలీస్ వాట్సప్కు కాల్ చేయాలని సూచించారు.

### అభ్యర్థులకు ముఖ్య గమనిక...

పరీక్షా కేంద్రానికి హాల్ టికెట్, ఒరిజినల్ గవర్నమెంట్ అప్రూవ్డ్ ఐడి కార్డ్తో మాత్రమే అనుమతించబడును. మంచినీటి సదుపాయం ఆయా పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేయడం జరిగింది. బ్యాగులు కానీ, మొబైల్ ఫోన్స్, ఇతర ఏ ఎలక్ట్రానిక్ పరికరాలు, క్యాలిక్యులేటర్లు కానీ పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతించబడవు. వాటికి పూర్తి బాధ్యత అభ్యర్థులదని తెలిపారు. అభ్యర్థులు ఎటువంటి మాల్ ప్రాక్టీసెస్కి, చెడు ప్రవర్తనకు పాల్పడితే, ఏపీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీస్ అండ్ అన్ ఫెయిర్ మీన్స్) యాక్ట్, 1997 చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయని సీపీ ఆదేశాలతో జాయింట్ సీ.పీ కే.ఫక్కీరప్ప కాగినెల్లి, తెలిపారు.

## మేధావుల మౌనం జాతికి ప్రమాదకరం

### గిరిజన హక్కులను కాలరాస్తుంటే చూస్తూ ఊరుకుందామా..? -భారత్ ఆదివాసీ పార్టీ అధ్యక్షుడు మొట్టడం రాజుబాబు



గూడెంకొత్తవీధి, మార్చి 16, ప్రభాతవార్త

ఆదివాసీ మేధావులు మౌనం జాతికే ప్రమాదకరమని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ మేధావులు, విద్యావంతులు మౌనం దాల్చితే ఆదివాసీ సమాజానికే పెను ముప్పు వాటిల్లే ప్రమాదముందని హెచ్చరిస్తూ, ఆదివాసీలను ప్రభుత్వాలు సర్వనాశనం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాయని, ఆదివాసీలకు శత శాతం రిజర్వేషన్ గల జిఓ.3 రద్దు వల్ల చదువుకొన్న విద్యావంతులు ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారన్నారు. బోయవాల్మీకులను గిరిజన జాబితాలో కలపాలని పాలక, ప్రతిపక్షాలు సుముఖంగా ఉన్నాయిని మరో వైపు జాతీయ రహదారి 516ఇ యుద్ద ప్రాతిపదికన నిర్మాణం జరుగుతుండగా, మరోవైపు 10 ఇల్లులు ఉండినా, 15 ఇల్లులుండినా, ఆ ఊరికి త్రాగడానికి నీళ్ళు లేక పోయినా, కనీస సౌకార్యాలు లేకపోయిన జియో, బిఎస్ఎన్ఎల్, ఎయిర్టెల్ మొబైల్ టవర్స్ నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయని ఇంత హడావిడిగా పనులు వేగవంతం చేయడం వెనుక రహస్యమేమిటో మేధావులకు తెలియదా అంటూ ప్రశ్నించారు. ఏజెన్సీలో టెలికం బిజినెస్ అంతా ఎక్కువగా జరుగుతుందా? జరుగుతాదా? ఎందుకు జాతీయ రహదారి,ఎందుకు మొబైల్ టవర్స్ నిర్మాణం జరుగుతుందో తెలియని విషయమేమి కాదని ఖచ్చితంగా ఏజెన్సీలో నిక్షిప్తమైన ఉన్న ఖనిజ సంపద తవ్వడానికేనని స్పందించాల్సిన మేధావులు మౌనం దాల్చడం బాధాకరమన్నారు. జిఓ.3 రద్దు చేసినప్పుడు, బోయ వాల్మీకులను గిరిజన జాబితాలో కలిపినప్పుడు గానీ బాధ్యత గల ప్రజా ప్రతినిధులు కనీసం స్పందించకపోవడం వెనక ఆంతర్యం ఏంటని సూటిగా అడిగారు. గిరిజన నియోజకవర్గాలకు చెందిన 7గురు ఎమ్మెల్యేలు ఒక ఎంపీ కలిగిన గిరిజన ప్రాంతంలో గిరిజన హక్కులకై నోరు మెదపకపోవడం బాధాకరమన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమీషన్ చైర్మన్,సభ్యులు బోయవాల్మీకులను గిరిజన జాబితాలో కల్పొచ్చని నివేదిక ఇచ్చినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్వయాన శాసనసభలో చెప్పారు. 2017 డిసెంబర్ 2న తెదేపా అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బోయవాల్మీకులను గిరిజన జాబితాలో కలపాలని శాసన సభలో తీర్మానం చేశారు. ఎన్నికలొచ్చాయి, తెదేపా అధినేత చంద్రబాబు అరకు వచ్చి జిఓ.3ని పునరుద్ధరిస్తామంటే సంతోషించాం కానీ వారి కూటమిలో అతి పెద్ద బోగస్ ట్రైబ్కి టిక్కెట్ ఇచ్చి ఓట్లు వేయమంటున్నారని జిఓ.3 పునరుద్ధరణ పేరిట గాలం వేస్తున్నారని స్పష్టమైందన్నారు. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వ హాయంలో నేరాలు ఘోరాలు హత్యలు మానభంగాలు విపరీతంగా పెరిగాయని సామాన్యులకు భద్రత కరువైందని ప్రభుత్వాల పేరుతో కొంతమంది నాయకులు చేసే ఘోరాలు, నేరాలు చూస్తూ మౌనం దాలుద్దామా, మన్యాన్ని కాపాడుకోందామా తేల్చుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని ఆయన గిరిజన మేధావులను ప్రశ్నించారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## ఉచిత మెగా రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్సీ



శృంగవరపుకోట, మార్చి 16 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి విద్యామృతం క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా నెల్లిమర్ల మిమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో మండలంలోని భర్తాపురం గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, మాజీ ఎంపిటిసి దొడ్డ నారాయణ రావు, బొడ్డవర వైస్ సర్పంచ్ ఆడారి అప్పారావు, నాయకులు సుంకర బుల్లి, కె.శంకర్, వరబాల నాయుడు, శ్రీ సత్యసాయి ఆసుపత్రి ప్రతినిధులు, మిమ్స్ ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్.కోట వైసీపీ ఎమ్మెల్యే టిక్కెట్ మళ్ళీ కడుబండికే

శృంగవరపుకోట, మార్చి 16 ప్రభాతవార్త



ఎస్.కోట నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే టిక్కెట్‌ను ప్రస్తుత ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకే మళ్ళీ అదిష్టానం కేటాయిం చింది. 2019లో కడుబండి ఎస్. కోట నియోజకవర్గం నుంచి వైసిపి పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందిన విషయం అందరికీ తెలిసిందే. అప్పుడు కడుబండి సుమారు పది వేలకు పైగా ఓట్ల మెజారిటీతో కోళ్ళ లలితకుమారిపై విజయం సాధించారు. ఇక కడుబండి అదిష్టానం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ గడచిన అయిదేళ్ళలో నియోకజవర్గంలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతూ నిత్యం ప్రజలతో మమేకమై పార్టీ పటిష్టతకు ఆయన కృషి చేస్తూనే ఉన్నారు. అంతేకాకుండా గడపగడకు కార్యక్రమాన్ని నిర్వమించడంలో కడుబండి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే టిక్కెట్‌ను కేటాయించడంలో నియోజకవర్గంలో ఉన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## బీటీ రోడ్డు పనులు ప్రారంభం



దత్తిరాజేరు, మార్చి 16 ప్రభాతవార్త

మండలంలోని గదబవలస గ్రామం నుంచి ఇంగిలాపల్లి జంక్షన్ వరకు, పి.లింగాలవలస గ్రామం నుంచి డొంకిన వలస జంక్షన్ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపిపి సింహాద్రలప్పల నాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి శంకుసాథపన చేశారు. శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రహదారి నిర్మాణంకు కోటి 80 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ రెండు రోడ్లతో మండలంలో 35 గ్రామ పంచాయతీలకు తారు రోడ్ల సౌకర్యం శసనసభ్యుడు బొత్స అప్పలనర్సయ్య పూర్తి చేశారన్నారు. ఈ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఎన్నికల ముందు ప్రజలకు ఏ మాట ఇచ్చారో తుచా తప్పకుండా అన్ని పనులు నెరవేర్చిన వ్యక్తి అప్పలనర్సయ్య అన్నారు. రేపు జరగబోయే ఎన్నికల్లో మన మండలం నుంచి అత్యధిక మెజారిటీగా గెలిపించుకోవాలని నాయకులు కోరారు. ఈ రహదారి నిర్మాణం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఎప్పటినుంచో రహదారి కోసం ఎదురు చూస్తున్న ప్రజలు ఈ రోజు శంకుస్థాపన చేయడం ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్ర అప్పలనాయుడు, వైస్ ఎంపిపి బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, పార్టీ కన్వీనర్ రాపాక కృష్ణార్జున, ఎఎంసి వైస్ చైర్మన్ మండల శ్రీనివాస్, వైసిపి నాయకులు లెంక సత్తిబాబు మహిళలు పాల్గొన్నారు.

## పదోతరగతి విద్యార్థులు ఆల్ ద బెస్ట్ చెప్పిన ఏంఈఓ

బలిజిపేట, మార్చి 16 ప్రభాతవార్త



పదోతరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించాలని కోరుతూ బలిజిపేట మండల విద్యాశాఖాధికారి 1 సామల సింహాచలం ఆల్ ద బెస్ట్ తెలియజేశారు. శనివారం ఆయన అరసాడ హై స్కూల్‌ను సందర్శించి పదోతరగతి విద్యార్థులతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్, జెసీ ఆదేశాలను అనుసరించి పదోతరగతి విద్యార్థుల ప్రగతిని పరిశీలిస్తూనే తగిన సూచనలు చేయడం జరిగిందన్నారు. అలాగే పరీక్షా కేంద్రానికి ఒక గంట ముందుగా చేరుకోవాలని ఎటువంటి మానసిక వత్తిడికి లోను కాకుండా ఆరోగ్యాన్ని కూడా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. విద్యార్థులతో ఏంఈఓ గ్రూప్ ఫోటో తీసుకున్నారు. విద్యార్థులతో మమేకమై ఉత్సాహం కలిగించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సి.హెచ్. రమణ, సత్యనారాయణ, గణేష్ తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమాలకు అడ్డుకట వేసేదెవరు?

సాలూరు, మార్చి 16 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అటవీశాతాన్ని రెట్టింపు చేసి ఉద్దేశ్యంతో లక్షలు, కోట్ల రూపాయలు వెచ్చించి మొక్కలు నాటి కార్యక్రమం చేపడుతోంది. ప్రతీ యేటా మొక్కలు నాటుతున్నా యాభై శాతం మొక్కలు కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా 40 శాతం మేర మొక్కలు నాటితే 30 శాతం వరకు చెట్లను నరికేస్తున్నారు. మన్యం జిల్లాలోని సాలూరు అటవీశాఖ పరిధిలోని పలు ప్రాంతాల్లోని కలప యథేచ్ఛగా తరలిపోతున్న ఆయా ప్రాంతాల్లోని బీట్ ఆఫీసర్లర్లు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు. కొంత మంది సెక్షన్ ఫారెస్ట్ అధికారులు మాత్రం అక్రమ వ్యాపారులకు కొమ్ముకాస్తున్నారనే ఆరోపణలు బహటాంగా వినినిపస్తున్నాయి. వాల్టా చట్టం ప్రకారం కలప, ఇసుక తరలింపును అధికారులు అడ్డుకోవాలాల్సి ఉంటుంది. మండలస్థాయిలో ఏ అధికారి పట్టించుకోడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. షా మిల్లుల్లో అటవీ, పోలీసుశాఖాధికారులు తనిఖీలు చేస్తే ఏ స్థాయిలో అక్రమ కలప వ్యాపారం జరుగుతందో నిజానిజాలు వెలుగులోకి తెచ్చి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

## చెట్టు నుంచి జారిపడి వ్యక్తి మృతి

రామభద్రపురం, మార్చి 16 ప్రభాతవార్త



నాయుడు వలస గ్రామానికి చెందిన ఎం.నారాయణరావు (46) చెట్టు మీద నుంచి జారిపడి మృతి చెందాడు. పోలీసులు వివరాల ప్రకారం నారాయణ రావు హైదరాబాద్‌లో చక్కెర కర్మాగారంలో పనిచేస్తూ శెలవుపై సొంతూరు కొద్ది రోజుల ముందు వచ్చారు. ఈ రోజు ఇంటి వద్ద ఉన్న చింతచెట్టు కాయలు కోస్తుండగా కాలుజారి పడ్డారు. గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలి స్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కేసు నమోదు చేసినట్లు హెచ్‌సి సత్యనారాయణ తెలిపారు.

## ఉమ్మడి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

భోగాపురం, మార్చి 16 ప్రభాతవార్త



మండలంలోని కవులవాడ పంచాయతీలో జనసేన, తెలుగుదేశం, బిజెపి ఉమ్మడి అభ్యర్థి లోకం మాధవి గడపగపకు పర్యటించి స్థానికులతో మాట్లాడారు. జనసేన తెలుగు దేశం బిజెపి ఉమ్మడి ప్రభుత్వాన్ని స్వాతగించాలని, రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి గాడిలో పెట్టాలంటే అది ఈ కూటమితోనే సాధ్యమని, నెల్లిమర్ల నియోజకవర్గంలో గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి తమ మద్దతు తెలియజేయాలని కోరారు. అలాగే నెల్లిమర్ల మండలోని కొత్తపేట పంచాయతలో పర్యటించని లోకం మాధవి ప్రతి ఒక్కరితో మాట్లాడి వారి సమస్యలను స్వయంగా తెలుకున్నామన్నారు.

## పట్టాలు పంపిణీ చేసిన వైఎస్సార్ సిపి

భోగాపురం, మార్చి 16 ప్రభాతవార్త

మండలంలోని సవరవిల్లి పంచాయతీలు శనివారం నాడు నవరత్నాలు పింఛన్‌దారులందరికీ ఇళ్ల సంక్షేమ పథకంలో భాగంగా 60 మందికి లబ్దిదారులకి జగనన్న కాలనీ ఇళ్ల పట్టాలను వైఎసాసర్ సిపి పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సవరవల్లి ఎంటీసీ పట్న తాతయ్యలు, వైస్ సర్పంచ్ వెంకటరమణ, వార్డు మెంబర్లు, వైఎస్సార్‌సిపి పార్టీ నాయకులు, జగనన్న కాలనీ ఇళ్ల పట్టాలు పొందిన లబ్దిదారులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవి జయంతి వేడుకలు



గరివిడి, మార్చి 16 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంఇ వేడుకలు శనివారం స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో ఘనంగా జరిగాయి. స్థానిక రైల్వే వంతెన దిగువ ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహా నికి జిలా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్య క్షుడు వి.వి.ఎస్.ఎస్.ఎస్ గుప్తా, స్థానిక ఆర్య వైశ్యసంఘ ప్రినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమరజీవి ప్రాణ త్యాగాన్ని ఆయన 56 రోజులఎల చేసిన నిరాహారదీక్షను గుర్తు చేసుకున్నారు. పుణ్యజీవి, ధన్యజీవి, అమరజీవి పొట్టి శ్రీరాములు అని వక్తలన్నారు. జోహార్ జోహార్ శ్రీరాములు అంటూ వారు జోహార్లు అర్పించారు.

## అలజంగికే వైసిపి టిక్కెట్ ఖరారు

పార్వతీపురం, మార్చి 16 ప్రభాతవార్త

ఎంతో ఉత్కంఠం రేపిన పార్వతీపురం వైసిపి టిక్కెట్ చివరికి అలజంగి జోగారావుని వరించింది. ఈయన విద్యావంతుడు విశాఖపట్నంలో ఇంజనీరింగ్‌ని పూర్తి చేశారు. అనంతరం బలిజిపేట మండలంల చిలకల పల్లి నుంచి రాజకీయ అరగేట్రం చేశారు. ఈయన రాజకీయ నేపథ్యం కలిగిన కుటుం బం నుంచి వచ్చిన వ్యక్తి. శనివారం వైసిపి పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేసి అభ్యర్థుల లిస్టును విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వైసిపి పార్వతీపురం టిక్కెట్‌ను అదిష్టానం మళ్ళీ అలజంగి జోగారావు కేటాయిస్తన్నట్లు ప్రకటించడంతో వైసిపి శ్రేణులు ఆనంద ఉత్సాహాల్లో మునిగి తేలాయి. ఈ యన మొదటిసారి పార్వతీపురం నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో 23 వేలు పైచిలుకు మెజారిటీతో తన సమీప టీడీపీ అభ్యర్థి చిరజీవులపై గెలిచి అసెంబ్లీలోకి అడుగు పెట్టారు. అప్పటి నుంచి తనదైన శైలిలో అనిన వర్గాలకు కలుపుకుంటూ పార్టీని బలోపేతం చేస్తూ నేటి వరకు ప్రభుత్వ కార్యక్రమాలోతో పాటు పార్టీ ఆదేశించిన కార్యక్రాలను తుచా తప్పకుండా చేటప్టి అను నిత్యం ప్రజలతో మమేకమవుతూ తన ప్రత్యేకతను చాటుకున్నారు. పార్వతీపురాన్ని అభివృద్ధి దిశగా నడిపించారు. తాను చేసిన అభివృద్ధి ఉపాధి ఊడా తన గెలిపిస్తానని నమ్మకంతో మళ్లీ బరిలోకి దిగినట్లు చెబుతున్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాలు



పాచిపెంట, మార్చి 16 ప్రభాతవార్త :

పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండంలో కొష్టవలస అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతాలు కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆర్జెడి చిన్మయిదేవి హాజరయ్యారు. శనివారం పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా ఆమె వెనుకువలస పంచా యతీ కోస్టవలస అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులు, పిల్లలు ఉద్దేశించి, గర్భిణీ బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, రక్తహీనతకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తల్లి బిడ్డల ఆరోగ్యం పిల్లలుకి మొదటి వెయ్యి రోజులు సంరక్షణ అంటే బిడ్డ గర్భంలో ఉన్నటి నుంచి ఆ బిడ్డ పుట్టి రెండు సంవతసరాలు వరకు సరంక్షణ చాలా కీలకమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన పది రకాలు ఆహార పదార్థాలను తల్లులు పిల్లలు గర్భిణీలకు మాత్రమే వినియోగించుకోవాలన్నారు. అలాగే ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి అనంతలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్ర పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే పౌష్టికాహారంలో భాగంగా బియ్యం అందజేస్తున్నారని బియ్యంలో ప్రత్యేకంగా పదార్థాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి సిడిపిఒ విజయలక్ష్మి, సూపర్‌వైజర్లు పలువురు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ కేంద్రాల తనిఖీలు

గరుగుబిల్లి, మార్చి 16 ప్రభాతవార్త



ఎన్నికలకు ఉద్యాన కళాశాలలో ఏరాప్టఉ చేస్తున్న స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రాలను పోలీసు సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్‌కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. మౌళిక సదుపాయాలు భద్రత ఏరాపట్లను పరిశీలించారు. స్ట్రాంగ్‌రూమ్ కౌంటింగ్ కేంద్రాలలో కల్పించాల్సిన మౌళిక సదుపాయాలు, తీసుకోవాల్సిన భద్రత ఏర్పాట్లను గురించి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నిరంతరం సి.సి కెమెరాలు పర్యవేక్షణ, నిరంతరం విద్యుత్ సరఫరా ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవ నాయుడు, రెవెన్యూ డివిజనల్ అధికారులు కె.హేమలత, ఎ.వి.రమణ, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డాక్టర్ ఎం.వి.ఆర్.కృష్ణాజీ, డుమా పి.డి కె.రామచంద్రరావు, రోడ్లు భవనాలశాఖ ఇంజనీరింగ్ అధికారి ఎస్.వేణుగోపాలరావు డీ అప్పాజీ, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆర్.రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## సిట్టింగ్ ఎంఎల్ఏ బొత్సకే తిరిగి వైసిపి టిక్కెట్ సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్న అభిమానులు

గజపతినగరం, మార్చి 16 ప్రభాతవార్త



గజపతినగరం నియోజకవర్గ వైకాపా అభ్యర్థిగా సిట్టింగ్ ఎంఎల్ఎ బొత్స అప్పల నర్సయ్య పేరు ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి శనివారం అధికారికంగా ప్రకటించారు. దీంతో అప్పలనర్సయ్య ను విజయనగరం ఎం.పీ స్థానానికి బదిలీ చేస్తారన్న కొద్ది పాటి ప్రచారానికి తెర పడింది. అప్పలనర్సయ్యకు 4వ సారి పోటీ చేసే అవకాశం దక్కింది. ఆయన తల్లిదండ్రులు స్వర్గీయ బొత్స గురునాయుడు, స్వర్గీయ బొత్స ఈశ్వరమ్మ. ఈయన 1963 ఏప్రిల్ 26న జన్మించారు. సివిల్ ఇంజినీరి ంగ్‌లో బిటెక్ పూర్తిచేశారు. పుస్తకాలు చదవడం, సంగీతం వినడం ఆయన హాబీలు, 1986 నుంచి 2000 వరకు ఎస్‌సి కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగంలో ఎఇగా పనిచేశారు. 2001 నుంచి 2006 వరకు కాంగ్రెస్ పార్టీ తరపున బొండపల్లి జెడ్‌పిటిసి గా 2006 నుంచి 2009 వరకు దత్తిరాజేరు జెడ్‌పిటిసి గా వ్యవహరించారు. 2009లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎంఎల్ఎ గా పోటీచేసి విజయం సాధించారు. 2011 లో అసె ంబ్లీ బిసి కమిటి మెంబర్‌గా పనిచేశారు. 2014 సంవత్సరంలో ఇదే నియోజక వర్గం నుంచి ఎంఎల్ఎ గా పోటీ చేసి ఓటమి చవిచూశారు. 2019 ఎన్నికల్లో 26 వేల 442 ఓట్ల మెజార్టీతో ఎంఎల్ఎ గా తిరిగి గెలుపొందారు. మరో రెండు నెలల్లో జరుగునున్న సాధారణ ఎన్నికల్లో వైసిపి నుంచి పోటీ చేసేందుకు మళ్లీ అవకాశం రావడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. గ్రామాల్లో అప్పలనర్సయ్య అభిమానులు, పార్టీ కార్యకర్తలు, సంబరాలు చేసుకుంటున్నారు.

## 18 నుంచి పదోతరగతి పరీక్షలు

పార్వతీపురం, మార్చి 16 ప్రభాతవార్త



పదోతరగతి పరీక్షలు ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. పరీక్షలు నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. పదోతరగి పరీక్షలపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లతో మాట్లాడుతూ పరీక్షల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వివరించారు. ప్రీ పేజిపై క్యూ ఆర్ కోడ్‌తో పది ప్రశ్నాపత్రం ఉంటుందని, ప్రశ్న పత్రంపై విద్యార్థి రోల్ నెంబర్, బార్‌కోడ్, మొదటి పేజిలో మైక్రో లెటర్, ప్రతి పేజిపై నిలువుగా మూడు చోట్ల యునిక్ డిజిటల్ నంబర్ ముద్రించి ఉంటుందని ఆయన వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, ఫ్యాన్‌లు, ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. పరీక్షా కేంద్రాలను మొబైల్ ఫోన్లు నిషేదిత ప్రాంతంగా పరిగణించడం జరుగుతుందని ఆయన అన్నారు. పరీక్ష కేంద్రం వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ అంతరాయం లేకుంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. పదోతరగతి పరీక్షలు మార్చి 18 నుంచి 30వతేదీవరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతాయని ఆయన తెలిపారు. ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ 18 నుంచి 26 తేదీ వరకు జరుగుతాయని ఆయన తెలిపారు. మొత్తం 66 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని, చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంట్లు అధికారుల నియామకం జరిగిందని, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ఏడాది కూడా మంచి ఉత్తీర్ణత సాధించగమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మీడియా ప్రతినిధులు సమావేశంలో ఇన్‌చార్జి జిల్లా రెవెన్యూ అధికారి కె.కేశలనాయుడు, జిల్లా విద్యాశాఖాధికారి జి.పడగాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పెన్‌లు, ప్లాంకులు పంపిణీ

కురుపాం, మార్చి 16 ప్రభాతవార్త



కేజీబీవీ పాఠశాలలు పదోతరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు పెన్‌లు, ప్లాంకులను కలింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కె.సురేష్‌కుమార్, కురుపాం కలింగ వైశ్య సంఘ అధ్యక్షుడు కె.రవి, వారి తండ్రి కొత్తకోట నారాయణమూర్తి జ్ఞాపకార్థం శనివారం పంపిణీ చేశారు.

## కాపు కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎం.పి భూమిపూజ

బొబ్బిలి, మార్చి 16 ప్రభాతవార్త

స్థానిక జ్యూట్ ప్యాక్టరీ ఆనుకుని ఉన్న కోటగిరివారి బందను ఎంపి బెల్లాన చంద్రశేఖరరావు శనివారం భూమిపూజ చేశారు. ఆభూ మిని కాపు కమ్యూనిటీ భవనం నిర్మాణానికి బొబ్బిలి మున్సిపల్ చైర్మమన్ సావు వెంకట మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనినిపై సీపీఐ, సీపీఎం తదిత ర నాయకులు అభ్యంతం చెప్పారు. దీనిపై ఆయా నాయకులు మాట్లాడుతూ బందలను చెరువుల ను కాపాడవలసిన నాయకులే ఇలా అక్రమాలకు ఒడికట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. మేము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని సిఐటియు నాయకులు పి శంకరరావు, కోట అప్పన్న, సురేష్, రైతు కూలీ సంఘాలు తదితరులు అక్రమ నిర్మాణం నిలుపుదల చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## శంబంగికి టిక్కెట్ ఇవ్వడంపై హర్షం

బొబ్బిలి, మార్చి 16 ప్రభాతవార్త

వైఎస్సార్‌సిపి పార్టీ బొబ్బిలి నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడుకు ఎమ్మెల్యే టిక్కెట్ ఖరారు చేయడంపై పార్టీ శ్రేణుల్లో సంబరాలు నెలకొన్నాయి. శనివారం పార్టీ అదినాకులు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి బొబ్బిలిలో ప్రతినిధ్యం ప్రజలమధ్య ఉన్న నాయకుడు శంబంగి వెంకట చినఅప్పలనాయుడని, అతని సోదరులు ప్రజలకు ప్రతినిత్యం సేవ చేయడంలో జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నారన్నారు. సీఎం మళ్ళీ ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వడం ఆయనలో మరింత బాధ్యత పెరిగిందని పలువురు హర్షం వక్తం చేస్తున్నారు.

## పారిశుద్ధ్య విఘాతానికి పాల్పడితే చర్యలు తప్పవు : కమిషనర్

విజయనగరం అర్బన్, మార్చి 16 ప్రభాతవార్త



నగరంలో పారిశుద్ధ్య విఘాతానికి పాల్పడితే చర్యలు తప్పవని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మల్లయ నాయుడు హెచ్చరించారు. శనివారం ఉదయం నగరంలోని పలు ప్రాంతాలలో ఆయన క్షేత్రస్థాయలో పర్యటించారు. ఇంటింటి చెత్త సేకరణ ఏ విధంగా జరుగుతుందో గమనించారు. పారిశుద్ధ్య విధానం ఏ విధంగా ఉందని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అలాగ దాసన్నపేటలో కొన్ని దుకాణాల ప్రాంతాలను పరిశీలించారు. కొంతమంది దుకాణదారులు చెత్త చెదారాలను రహదారులపై విచ్చలవిడిగా వేయడంతో మందలించి అపరాధ రుసుమును విదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రతా నగరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. ఈ విషయంలో ఎవరు అతిక్రమించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైతే ట్రేడ్ లైసెన్స్‌లు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య పర్యవేక్షకులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు ప్లాంకులు, పెన్‌లు పంపిణీ



గరివిడి, మార్చి 16 ప్రభాతవార్త

మండలంలోని కాపు శంభాం ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు కాపు శంభాం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ అధ్యక్షుడు లెంక శ్రీరాములు నాయుడు ఐదు వేల రూపాయల విలువైన ప్లాంకులు, పెన్‌లు ఇతర విద్యావసర పరికరాలు శనివారం పాఠశాల ప్రాంగంలో పంపిణీ చేశారు. విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం డి.రాము, ఉపాధ్యాయులు అబి.అనంతరావు, ఎం.మోహనరావు, పాల్గొన్నారు.

## సొంతింటి కల నెరవేర్చడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలన

రామభద్రపురం, మార్చి 16 ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రతీ పేదవానికి సొంతింటి కల నెరవేర్చడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ పాలన కొనసాగుతుందని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంట చిన అప్పలనాయుడు అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో మండల పరిధిలోని కొండకెంగువ గ్రామానికి చెందిన లబ్దిదారులకు ఇల్లు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ భూమి మీ హక్కు పథకం చేపట్టి ఇంటి స్థలం ఇవ్వడమే కాకుండా గృహం మంజూరు చేసి దానిని మహిళల పేరున రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడమనేది గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆకుల సులోచనరాణి, జడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వఇ, ఎంపిపి బెల్లాన ప్రసాద్ పాల్గొన్నారు.

## చిలకలూరిపేట ఎన్డీఏ భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి



విజయనగరం అర్బన్, మార్చి 16 ప్రభాతవార్త

చిలకలూరి పేట ఎన్డీఏ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యుడు భవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పాలనలో అంధకారమైన ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్‌కై భరోసా కల్పిస్తూ ఐదు కోట్ల ఆంధ్రులను వైసిపి ప్రభుత్వ దృతరాష్ట్ర కౌగిలి నుంచి రక్షించడానికి 17వ తేదీన సాయంత్రం నాలుగు గంటల నుంచి చిలకూరిపేటలో జరిగే బారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా ప్రధాని నేంద్ర మోడీ వస్తున్నందుకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్‌చార్జి ఇమంది సుధీర్, మజిజ రమేష్, సోము మహేష్, విస్తారక్ కృష్ణగౌడ్, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## మెగా లోక్ అదాలత్‌లో ఆరు కేసులు పరిష్కారం

కురుపాం, మార్చి 16 ప్రభాతవార్త



మెగాలోక్ అదాలత్‌లో కోర్టుకు సంబంధించి ఆరు కేసులు పరిష్కారమైనట్లు ప్రెసిడింగ్ అధికారి లోక్ అదాలత్ చైర్మన్ ఎ.రమేష్ తెలిపారు. శనివారం జరిగిన మెగా లోక్‌అదాలత్‌లో ఒక మనోవర్తి కేసు, ఐదు క్రిమినల్ కేసులు పరిష్కారం అయ్యాయి. అదాల్‌లో చైర్మన్ రమేష్, ఎపిపి చంద్రకుమార్, న్యాయవాదులు బరాటం చంద్రమౌళి, జి.శశిభూషన్, పరశురాం అధిక సంఖ్యలో కక్షిదారులు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములకు ఘన నివాళులు

విజయనగరం అర్బన్, మార్చి 16 ప్రభాతవార్త



ఆంధ్రరాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలు సైతం త్యాగం చేసిన మహానీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో వెనుక బడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వ ర్యంలో నిర్వహించిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అవతారణకు శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం కృషి ఎనలేనిదన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు గాంధీ మార్గంలో నడిచి అనేక ఉద్యమాలలో ప్రముఖపాత్ర వహించి స్వాతంత్ర సమరయోధునిగా గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అనిత్, బిసి సంక్షేమశాఖ అధికారి కేదారి సందీప్, డీఈఓ పేమకుమార్, కలెక్టరేట్, బి.సీ సంక్షేమశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'ఫ్యామిలీస్టార్' షూటింగ్ కంప్లీట్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం ఫ్యామిలీస్టార్.. సినిమా షూటింగ్ మొత్తం కంప్లీట్ చేసుకుంది.. మూవీ టీం గుమ్మడికాయ కొట్టేసింది... ఫ్యామిలీస్టార్ షూట్ కంప్లీట్ అని చెబుతూ మేకర్స్ ఒకవీడియోను రిలీజ్ చేశారు.. అందులో మృణాల్, విజయ్, పరశురామ్ పెట్ల ఒకరినొకరు అఫెక్షన్‌తో హగ్ చేసుకుంటున్న క్లిప్ ఉంది.. విజయ్ సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మక సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు.. ఈసినిమాను హోల్‌సమ్ ఎంటర్



టైనర్‌గా డైరెక్టర్ పరశురామ్ పెట్ల రూపొందిస్తున్నారు.. ఫ్యామిలీస్టార్ సినిమాకు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తునాననరు.. ఈసినిమాను ఏప్రిల్ 5న గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నారు. ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన లిరికల్ సాంగ్స్,. టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రం బ్లాక్ బస్టర్ గ్యారెంటీ అనే నమకం ఈ పాజిటివ్ వైబ్స్‌తో ఏర్పడుతోంది..

# 'ప్రేక్షకుల ఆదరణ సంతోషాన్నిస్తోంది'

చైతన్యరావ్, భూమిశెట్టిజంటగా నటించిన సినిమా షరతులు వర్తిస్తాయి.. కుమారస్వామి దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు.. ఈచిత్రం తాజాగా ప్రేక్షకులముందుకు వచ్చింది.. ఈసినిమా సక్సెస్‌మీట్‌ను ఘనంగా నిర్వహించారు.. కార్యక్రమంలో హీరో చైతన్యరావ్ మాట్లాడారు.. మంచిసినిమా చేశామనని మేం ఎంత చెప్పుకున్నా.. మీరు ఇచ్చే చిన్న పాజిటివ్ స్పందన



ఎంతో హెల్ప్ చేస్తుందన్నారు.. అలాంటి మౌత్‌టాక్ మాకు ఇపుడు కావాలన్నారు.. ఈచిత్రం ఒక మంచి సినిమా అని, ఈసినిమా చూసేందుకు ఎలాంటి షరతులు లేవన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు అక్షర కుమార్, నిర్మాత డాక్టర్ కృష్ణకాంత్ మాట్లాడారు. కృష్ణకాంత్ మాట్లాడుతూ, నాతోపాటు ఈసినిమానుప్రొడ్యూస్ చేసి నా మిత్రులు నాగార్జున సామల, శ్రీష్‌కుమార్‌కు థాంక్స్ అనానసరు. ఈసినిమాకు ప్రేక్షకులు ఇచ్చిన ఫీడ్‌బ్యాక్‌తో ఆనందంగా ఉన్నామన్నారు.. ఒక మంచి సినిమా చేశామనే సంతృప్తి కలిగిందని అన్నారు.. కార్యక్రమంలో నటుడుసంతోష్ యాదవ్, తదితరులు మాట్లాడారు.

# 'తులసీవనం' అందరికీ కనెక్ట్ అవుతుంది'

క్రియేటివ్ డైరెక్టర్ తరుణ్‌భాస్కర్ సమర్పణలో అక్షయ్, ఐశ్వర్య, వెంకటేష్ కాకుమాను, విష్ణు ప్రధాన పాత్రల్లో అనిల్‌రెడ్డి దర్శకత్వం వహించిన రొమాంటిక్ చిత్రం తులసీవనం... మార్చి 21న ఈచిత్రం ప్రసారం కానున్న నేపథ్యంలో యూనిక్ గ్రాండ్‌గా ట్రైలర్‌ను లాంచ్ చేశారు.. ఈసందర్భగా దర్శకుడు తరుణ్‌భాస్కర్ మాట్లాడుతూ, అనిల్ తులసి పెళ్లి చూపులు నుంచి నాకు సహాయ దర్శకులుగా ఉన్నారని, మాది విడదీయరాని బంధం అని అన్నారు. ఈ చిత్రం మంచి



విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. ప్రేక్షకులుకచ్చితంగా ఎంజాయ్ చేసేలా ఉంటుందన్నారు. దర్శకుడు అనిల్‌రెడ్డి మాట్లాడుతూ, ఈచిత్రం క్యూట్ రొమాంటిక్ కామెడీ మూవీ అన్నారు. కార్యక్రమంల నితిన్ చక్రవర్తి, అక్షయ్ తదితరులు మాట్లాడారు.

# 'ఆయ్' మూవీ ముచ్చట్లు

ప్రముఖ నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్ ప్రొడక్షన్ నెం 9గా రాబోతున్నచిత్రం 'ఆయ్'.. ఎనర్జిటిక్ హీరోనార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటిస్తున్నారు. అంజి కంచిపల్లి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. యంగ్ ప్రొడ్యూసర్స్ బన్నీ, విద్యా కొప్పినీడు నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయ్యింది.. పోస్ట్‌ప్రొడక్షన్‌కార్యక్రమాలు జరుగుతున్నాయి..



రీసెంట్‌గా టైటిల్ రిలీజ్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రం నుంచి మార్చి 20న సూఫియానా అనే తొలి లిరికల్‌సాంగ్‌ను విడుదల చేయనున్నారు.. దీనికి సంబంధించిన హిలేరియస్ కాన్సెప్ట్ వీడియోను శనివారం యూనిట్ విడుదల చేసింది. హిలేరియస్‌గా అద్భుతం నవ్విస్తోంది.. నార్నె నితిన్, నయన్ సారిక డబ్బింగ్ స్టూడియోలో కలుసుకోవటం, తొలి పాటను విడుదల చేయాలని అనుకోగానే తను పాడుతానంటూ నయన్ సారి ఈపాటను ఆలపించటం విశేషం. తాజాగా మేకర్స్ ప్రమోషనల్ కార్యక్రమాలు సినిమాపై భారీ అంచనాలు నెలకొల్పుతున్నాయి.. అల్లు అరవింద్ సమర్పణలో రూపొందుతున్న ఈచిత్రానికి కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.



న్యూ ఫొటో లుక్: సమంత రూత్‌ప్రభు

# 'సరిపోదా శనివారం' తదుపరి షెడ్యూల్

నాచురల్ స్టార్ నాని, దర్శకుడు వివేక్ ఆత్రేయ సెకండ్ కొలాబరేషన్‌లో రాబోతున్న పాన్ ఇండియా మూవీ సరిపోదా శనివారం.. నాని మునుపెన్న డూ లేని విధంగా ఈచిత్రం యాక్షన్ ప్లాన్డ్ అవతార్ ఆశ్చర్యపరచనున్నారు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య ,




కళ్యాణ్ దాసరి భారీ బడ్జెట్ తో ఈనిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది... ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ఈచిత్రం తదుపరి షెడ్యూల్ మార్చి 18 నుంచి ప్రారంభం కానుంది.. హీరో నానితోపాటు ఇతర తారాగణం పాల్గొనున్నారు. ఈషెడ్యూల్ లో పవర్ ప్యాక్డ్ యాక్షన్ సీన్స్‌తోపాటు కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈ యాక్షన్ సీన్స్ సినిమాలో హైలెట్‌గా ఉంటాయన్నారు. ఈచిత్రంలో ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. బిజో య్ సంగీతం అందిస్తున్నారు.. ఈపాన్ ఇండియామూవీ ఆగస్టు 29న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల

# ఎమోషనల్ థ్రిల్లర్ 'ఆరంభం'

మోహన్ భత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కళ్యాణ్ , రవీంద్ర విజయ్ నటిస్తున్న చిత్రం ఆరంభం.. ఈసినిమాను ఏవీటి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అభిషేక్‌వీటీ నిర్మిస్తున్నారు. అజయ్ నాగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఎమోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రం నుంచి



శనివారం ఫస్ట్ లిరికల్ సాంగ్‌ను విడుదలచేశారు.. సింజిత్ యెర్రమిల్లి సంగీతం అందించారు. ఈ పాటకు శ్రీకాంత్ లిరిక్స్ రాశారు.. హీరోయిన్ శివాని నాగరం ఈపాటను ఆలపించటం విశేషం... ఆరంభం సినిమా ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉంది.. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'ఒసేయ్ అరుంధతి' ... కామెడీ థ్రిల్లర్

వెన్నెల కిశోర్, కమల్ కామరాజు, మోనికా చౌహాన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ఒసేయ్ అరుంధతి.. విక్రాంత్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. గూడూరు ప్రణయ్‌రెడ్డి నిర్మిస్తున్నారు. ఈసినిమా పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. ఈసందర్భంగా నిర్మాత మాట్లాడారు.. ఈచిత్రం మంచి ఫ్యామిలీ థ్రిల్లర్ మూవీ అని, సినిమాను నిర్మిం చటం చాలా ఆనందంగా ఉందన్నారు.. షూటింగ్ పూర్తయిందని, పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. త్వరలో సినిమానురిలీజ్ చేయనున్నట్టు తెలిపారు.. దర్శకుడుమట్లాడుతూ, హైదరాబాద్‌లో మధ్యతరగతి కుటుంబానికి చెదిన ఇల్లాలు అరుంధతి పిల్లాడితో పాటు ఇంటి బాధ్యతలను చూసుకుంటూ ఉంటుందని, ఓసారి సత్యనారాయణస్వామి వ్రతం చేయాలని అనుకుంటుందని, అయితే అనుకోకుండా అరుంధతికి ఓసమస్య వస్తుందన్నారు.. ఆ సమస్య నుంచి తనని తాను కాపాడుకునేందుకు ఇంటి పరువును ఎలా కాపాడుకుంటుందనేదే ఈచిత్రమన్నారు. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తోపటు కామెడీ కూడా ఉంటుందని తెలిపారు.. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమని తెలిపారు.



# వైభవంగా 'విక్టరీ' వెంకటేష్ కుమార్తె వివాహా వేడుక

విక్టరీ వెంకటేష్ దగ్గుబాటి కుమార్తె హవ్యవాహిని, డాక్టర్ నిషాంత్ శుక్రవారం వివాహబంధంతో ఒకటయ్యారు. శ్రీమతి రాజేశ్వరి, దివంగత దగ్గుబాటి రామానాయుడు , శ్రీమతి ఉషాదేవి, దివంగత గంగవరపు వెంకట సుబ్బారెడ్డి ఆశీస్సులతో హవ్య వాహిని, డాక్టర్ నిషాంత్ ల వివాహం



అంగరంగ వైభవంగా జరిగింది.. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కన్వెన్షన్ సెంటర్‌లోజరిగిన ఈ వివాహ వేడుకల్లో కుటుంబ సభ్యులు, వధూవరుల స్నేహితులు, తెలుగు సినీ పరిశ్రమకుచెందిన ప్రముఖులు, పలువురురాజకీయనాయకులు పాల్గొన్నారు.ఆనందోత్సాహాల మధ్య సంగీత్, పెళ్లికూతురు వేడుక ప్రారంభమయ్యాయి.. వివాహ వేడుకకు సంబంధించిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. హవ్య వాహిని వెంకటేష్ దగ్గుబాటి నీరజల కుమార్తె. నిషాంత్ డాక్టర్ పాతూరి వెంకట రామారావు, అరుణ దంపతుల కుమారుడు అన్న విషయం తెలిసిందే.

# 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' రిలీజ్ డేట్

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ తన వైవిధ్యమైన పాత్రలు, మాస్ పాత్రలతో తెలుగు సినీ ప్రేమికుల్లో ఎందరో అభిమానులను సొంతం చేసుకున్నారు. ఎంతో ప్రతిభగతల ఈ హీరో ఇటీవల గామి సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్నారు. ఇపుడు ఆయన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి అనేమరో వైవిధ్యమైన సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. తాజాగా ఎన్నికల షెడూనయల్ ప్రకటించినందున ఈచిత్రాన్ని మే 17న వేసవి సెలవులకుప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నామని యూనిట్ తెలిపింది.. ఈచిత్రంలో నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది..




ప్రతిభగల నటి అంజలి కీలకపాత్రలో నటిస్తున్నారు. 1960ల్లో గోదావరి జిల్లాల్లో చీకటి ప్రపంచంలో సామా న్యుడి నుంచి అసమాన్యుడుగా ఎదిగిన హింసాత్మక పాత్రలో విశ్వక్‌సేన్ కన్పించనున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు.ఇప్పటికే ఆయన స్వరపరిచిన ఆల్బమ్ నుంచి విడుదలైన మెలొడీసాంగ్ ఆకట్టుకుంది..ఈచిత్రం కోసం విశ్వక్‌సేన్ అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఈచిత్రం విడుదల తేదీని మేకర్స్ వెల్లడించారు.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది.. వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నమూరి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.. కృష్ణచైతన్య రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఈ వేసవిలో ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో ఈచిత్రం రాబోతోంది..

**చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రత్యేక స్థానం ఉంది.. అలాంటి కథను రజాకార్ రూపంలో భావోద్వేగభరితంగా తెరపై చూపించిన ప్రయత్నానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది.. ఈచిత్రంలో నా పాత్రకు వస్తున్న ఆదరణ చాలా సంతోషాన్ని కల్గిస్తోందని నటి అనుశ్రీ పేర్కొన్నారు. బాబీ సింహా, మకరంద్ దేశ్‌పాండే, అనుశ్రీ అనసూయ, ప్రేమ ప్రధానపాత్రల్లోనటిస్తున్నారు. యాట సత్యనారాయణ దర్శకత్వం వహిస్తున్నారు. గూడూరు నారాయణరెడ్డి నిర్మించారు.. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈచిత్రానికి మంచి స్పందన వస్తోంది.. ఈనేపథ్యంలో ఇందులో కీలకపాత్రలో నటించిన అనుశ్రీ మీడియాతో మాట్లాడారు.. ఆమె మాటల్లోనే...**

# చాలా హ్యాపీగా ఉంది

ఈ చిత్రాన్ని ఇంత గొప్పగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు . రజాకార్ ఈనేల కథ. ఈసినిమాకు వస్తున్నస్పందన చాలా బాగుంది... సినిమా చూసిన ప్రేక్షకులు చాలా ఎమోషనల్ అవుతున్నారు. ఇంత మంచి సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శకుడు యాట సత్యనారాయణ, నిర్మాత నారాయణరెడ్డి గారికి ధన్యవాదాలు.. నేను బెంగళూరులో కాలేజ్ చదివాను.. అక్కడే థియేటర్స్‌గ్రూప్‌లో కూడ ఒక సభ్యురాలిగా ఉన్నాను.. అక్కడే నటనపై ఆసక్తి పెరిగింది.. విభిన్న పాత్రల్లో నటించటం, ఆ పాత్రల్లో లీన మవ్వటం చాలా నచ్చింది.. కాలేజీ పూర్తయిన తర్వాత సివిల్స్‌కు చదవాలని నాన్న కోరుకున్నారు. దాదావు మూడేళ్ల చదువులోనూ ఉన్నాను.. అయితే నటిని కావాలనే కోరిక బలంగా ఉండేది.. ఆ కలను నెరవేర్చటం కోనసం వచ్చాను.. ఇక్కడ థియేటర్స్ వర్క్‌షాప్ చేశాను ఈసినిమాలోన పాత్ర కోనసం దర్శకుడిని సంప్రదించాను.. అపుడు ఆయన నిజాం భార్యగా నటించే పాత్ర కోసం వెదుకుతున్నారు.. ఆ పాత్రకు నేను సరిపోతానని భావించాను. ఈసినిమాలో నటించటం చాలా గొప్ప అనుభవం...చాలా మంది ప్రముఖ నటీనటులతో కలిసి పనిచేసే అవకాశం లభించింది.. మంచి కథలో ఎలాంటి పాత్ర చేయటానికైనా సిద్ధంగా ఉంటాను. పాత్రలతోపాటు మంచికథ, దర్శకుడు, టీం ముఖ్యం... రణబీర్ కపూర్, రామ్‌చరణ్‌ల నటన చాలాఇష్టం... రామ్‌చరణ్‌గారిలో ఇంటెన్స్ , ఎమోషన్‌ని ఇష్టపడతాను.. హీరోయిన్స్‌లో ప్రియాంక చోప్రా, అనుష్కశెట్టి, కీర్తి సురేష్ ఇష్టం.. భవిష్యత్‌లో మంచి పాత్రల్లో కన్పించాలని కోరుకుంటున్నాను.



## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



కంచిలి, మార్చి 16 ప్రభాతవార్త

మండలం బొగాబెని పంచాయతీ పరిధిలో గల బాసుబంజిరి గ్రామంలో ఎంపీపీ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు నుంచి సుమారు 4.50 లక్షల రూపాయలు వెచ్చింది స్థానక సర్పంచ్ గణప సింహాచలం, ఎంపీటీసీ బొండాడ వైకుంతరావుల ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుమ్మడి చంద్రయ్య, వంకల జయరాం, గణప పితాంబర్, గుమ్మడి కుమారస్వామి, గుమ్మడి రామయ్య, వంకల దుర్యోధ, వైఎస్సార్ సీపీ నాయకులు, గ్రామపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రతి గడపకు త్రాగునీరు అందించడమే లక్ష్యం

### జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయిఆ

ఆముదాలవలస, మార్చి 16 ప్రభాతవార్త



త్రాగునీరు అవసరాన్ని గుర్తించి జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి పథకాన్ని ప్రవేశపెట్టి రాష్ట్రంలో ప్రతి గ్రామంలో త్రాగునీరు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆముదాలవలస మండలం రామచంద్రాపురం మరియు పొన్నంపేట గ్రామాల్లో సుమారు 90లక్షల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమానికి శనివారం స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ చల్లా సింహాచలం స్థానిక ఎంపీటీసీ రౌతు దామోదర్‌నాయుడు, కొల్లి శ్రీను, చల్లా కామేష్, తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో నేడు విద్యుత్‌కు అంతరాయం

వీరఘట్టం, మార్చి 16 ప్రభాతవార్త

వీరఘట్టం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఈ నెల 17వ తేదీ ఆదివారం విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ ఈఈ టి.గోపాలకృష్ణ శనివారం విలేకర్లకు తెలిపారు. సబ్‌స్టేషన్లలో మెయింటెనెన్స్ కారణంగా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయంలో వినియోగదారులు తమకు సహకరించాలని ఆయన కోరారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

### ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు-పదో తరగతి విద్యార్థులకు అట్టలు, పరీక్ష సామాగ్రి అందజేత



ఎచ్చెర్ల, మార్చి 16 ప్రభాతవార్త

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు ఆకాంక్షించారు. ఎచ్చెర్ల, శ్రీకాకుళం, సంతబొమ్మాళి మండలాల్లోని మర్రిపాడు, మేఘవరం, వాలీవలస, వాడివాడ, పొన్నాడ, తామాడ తదితర గ్రామాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 500మంది పదో తరగతి విద్యార్థులకు అట్టలు, పరీక్ష సామాగ్రి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. పరీక్షలు పెద్ద సమస్య కానే కాదని, ఆత్మ విశ్వాసంతో ఇష్టంతో చదివి పరీక్షలకు సిద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. చదువుల్లో భవిష్యత్తులో రాణించాలంటే సానుకూల దృక్పదం కలిగి ఉండాలన్నారు. పదో తరగతి విద్యార్థి దశకు ఎంతో కీలకమైనదని ఉపాధ్యాయులు అందించే సూచనలు, సలహాలు పాటించి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి మీ పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయుని సూచనలను నిశితంగా గమనించడం మొత్తం పాఠ్యాంశాలను గ్రహించడం ద్వారా ప్రయోజనం పొందుతారని వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణను పాటిస్తే వారు తమ పనులను సకాలంలో పూర్తి చేస్తారని తద్వారా భవిష్యత్తులో వారు గొప్ప వ్యక్తులుగా వృద్ధి చెందుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో పలు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీలో గ్రూపుల్లేవు

ఇచ్ఛాపురం, మార్చి 16 ప్రభాతవార్త



నియోజకవర్గ వైఎస్సార్ సీపీలో గ్రూపులు లేవని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. స్థానిక స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయం రోడ్డులో అయ్యప్పస్వామి గుడి సమీపంలో ఎన్నికల పార్టీ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయిరాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించే ఎన్నికల మేనిఫెస్టోతో పాటు నియోజకవర్గస్థాయిలో స్థానిక సమస్యలపై మేనిఫెస్టో పొందుపరుస్తామని చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో గత మూడేళ్లుగా ఇప్పటికే ప్రజలకు చేరువయ్యామని చెప్పారు. ఎన్నికల శంఖారావం పూరించి అందరం సిద్ధంగా ఉన్నామని అన్నారు. పార్టీ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పార్టీలో ఎక్కడైనా అసంతృప్తులు ఉంటే వారిని కలుపుకుని వెళ్తామని అందరికీ ముఖ్యమంత్రి జగన్‌ని చేయడమే ఏకైక లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, కడియాల ప్రకాష్, బలివాడ ప్రకాశరావు పట్నాయక్, సుగ్గు ప్రేమ్‌కుమార్, నీలాపు లక్ష్మి, ఆశి పురుషోత్తం, పిలక సంతు, బదకల మోహన్‌దాసు, పిలక విజయభాస్కర్‌రెడ్డి, చిట్టిబాబు, దక్కత లోకనాధరెడ్డి, పిఎం తిలక్, చాట్ల తులసీదాస్‌రెడ్డి, కాళ్ల దేవరాజు, కాళ్ల సత్యం, ప్రత్తి అన్వేష్, ఉప్పాడ రాజారెడ్డి, సాలిన గాంధీ, నీలాపు ఢిల్లీ, పరపటి కోటి, ఆశి కృష్ణారెడ్డి, చాట్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీకి సరికొత్త పారిశుధ్య వాహనాలు



ఇచ్ఛాపురం, మార్చి 16 ప్రభాతవార్త

మున్సిపాలిటీలో 15వ ఆర్థిక సంఘం నిధులతో సరికొత్త పారిశుధ్య వాహనాలను కొనుగోలు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి క్యాంపెట్టర్ వాహనం, రెండు ట్రాక్టర్ ఇంజన్లును ప్రారంభించారు. అంతకు ముందు పురుషోత్తపురంలో సీసీ కాలువ కల్వర్టు, రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్, చాట్ల తిరుపతి, ఏఈ పృద్వీ, నీలాపు లక్ష్మి, పల్లంటి మధుమూర్తి, పొన్నపువ్వల తేజా, బచ్చు జగన్, ప్రకాశరావుపట్నాయక్, ప్రత్తి అన్వేష్, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

ఇచ్ఛాపురం, మార్చి 16 ప్రభాతవార్త



స్థానిక శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తి రెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేసీపూరి, సురేఖపట్నాయక్, లక్ష్మినర్సింహారెడ్డి, తేజేష్, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తమ్మతల్లి ఆలయంలో ప్రత్యేకపూజలు

కోటబొమ్మాళి, మార్చి 16 ప్రభాతవార్త



నేడు ఆదివారం చిలకలూరిపేట గ్రామం బొప్పూరి వద్ద జరుగనున్న ప్రజాగళం బహిరంగ సభకు మండలంలోని కొత్తపేట కింజరాపు యువసేన సభ్యులు బయలుదేరి వెళ్లే ముందు కొత్తపేటలోని కొత్తమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో యువ నాయకులు దాసరి కృష్ణవర్ధన్, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, ఎస్.రాము, అక్కురాడ సురేష్, తదితరులు ఉన్నారు.

## ఇంటికి తాళం వేసేవారు పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలి



ఇచ్ఛాపురం, మార్చి 16 ప్రభాతవార్త

వేసవి సెలవులు, పెళ్లి వేడుకలు మరే ఇతర కారణాల వల్ల ఇంటికి తాళం వేసి ఇతర ప్రాంతాలకు ప్రయాణం చేసేటప్పుడు స్థానికపోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని టన్ ఎస్సై వి.సత్యనారాయణ కోరారు. లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్)లో భాగంగా అటువంటి ఇళ్లపై నిఘా ఉంచుతామని చెప్పారు. డబ్బులు, బంగారు ఆభరణాలు, ఇతర విలువైన సామాగ్రి బ్యాంకు లాకర్‌లో ఉంచుకోవాలని చెప్పారు. ఊరికి వెళ్లే సమయంలోనే దొంగతనాలు అధికమవుతున్నట్లు గుర్తించామని వీలైన వారు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. దేవాలయాలు, వ్యాపారసంస్థలు, రైస్‌మిల్లులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనాలకు తాళం వేసినప్పుడు హ్యాండ్‌లాక్ వేయాలని చెప్పారు.

## సమస్యాత్మక ప్రాంతాల్లో మాక్ డ్రిల్

ఇచ్ఛాపురం, మార్చి 16 ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక ప్రాంతాల్లో రూరల్ పోలీసులు, పారా బలగాలు మాక్ డ్రిల్ నిర్వహించాయి. రూరల్ ఎస్సై ఎన్.లక్ష్మణరావు ఆధ్వర్యంలో లొద్దపుట్టి మరియు ఈదుపురంలలో మాక్ డ్రిల్ చేపట్టారు. ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని కోరారు.

## రాష్ట్రష అధ్యక్షురాలి సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్న తేజేశ్వరరావు



కొత్తూరు/పాతపట్నం, మార్చి 16 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు శనివారం భారతీయ జనతాపార్టీలో చేరారు. విజయవాడలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ భాజాపా అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆయనకు కాషాయ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. అనంతరం ఆమె చేతుల మీదుగా పార్టీ క్రీయాశీలక సభ్యత్వాన్ని తేజేశ్వరరావు అందుకున్నారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వానికి ఆకర్షితులై పార్టీలో చేరిన తేజేశ్వరరావుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సిరిపురం తేజేశ్వరరావు మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతాలు, పాలనా విధానాలు, భారతదేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టిన తీరు వెరశి ప్రధాన నరేంద్రమోడీ నాయకత్వ పటిమ నచ్చి తాను పార్టీలో చేరారని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ బలోపేతం కోసం తన వంతుగా నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. తెదేపా, జనసేన, బీజేపీ పొత్తులు కుదిరిన నేపథ్యంలో తేజేశ్వరరావు పాతపట్నం నుంచి బీజేపీ అభ్యర్థిగా నిలిపే అవకాశాలు ఏమైనా ఉన్నాయా అనే అంశంపై జిల్లాస్థాయి, నియోజకవర్గస్థాయి రాజకీయ వర్గాల్లో, పరిశీలకుల్లో విస్తృత చర్చ జరుగుతోంది. ప్రస్తుత నియోజకవర్గం పరిస్థితుల నేపథ్యంలో తెదేపా, బిజెపి, జనసేన పొత్తుల్లో భాగంగా రానున్న రోజుల్లో ఎలాంటి నిర్ణయాలు జరుగుతాయో మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే.

## వీరఘట్టం ఎస్సైగా ఫక్రుద్దీన్



వీరఘట్టం, మార్చి 16 ప్రభాతవార్త

వీరఘట్టం ఎస్సైగా ఫక్రుద్దీన్ శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈయన పార్వతీపురం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇంత వరకు ఇక్కడ ఎస్సైగా పని చేస్తున్న ఎం.గోవింద విఆర్‌కి పంపించారు. ఎన్నికల విధులు ఉల్లంఘించారంటూ వచ్చిన ఆరోపణలపై వి.ఆర్ కి పంపించినట్లు తెలియవచ్చింది.

## సిద్ధం సభ వాయిదా

కోటబొమ్మాళి, మార్చి 16 ప్రభాతవార్త

ఆదివారం టెక్కలిలో జరగవల్సిన సిద్ధం సభ వాయిదా పడినట్లు మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి సభ ఎప్పుడన్నది తెలియజేస్తామని వైసీపీ శ్రేణులంతా ఈ విషయం గమనించాలని ఆయన కోరారు.

## రాజాంలో అమ్మవారి జాతర సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

### ప్రజలు సహకరించాలని కోరిన సీఐ మోహనరావు



రాజాం, మార్చి 16 ప్రభాతవార్త

రాజాంలో 17 నుంచి 20 వరకు జరుగుతున్న శ్రీపోలిపల్లి పైడి తల్లమ్మ అమ్మవారి జాతర సందర్భంగా పట్టణంలో భక్తులకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు టౌన్ సిఐ మోహనరావు తెలిపారు. బొబ్బిలి వైపునుంచి రాజాం పట్టణంలోని రావల్సిన వాహనదారులు చీకటిపేట జంక్షన్ నుంచి గార్రాజు, చీపురుపల్లి మీదుగా జెండాలు దిబ్బకు చేరుకుని రాజాం పట్టణంలోకి రావలెను. బొబ్బిలి వైపు వెళ్లే వారు బొద్దం మీదుగా జండాలు దిబ్బకు చేరుకుని గార్రాజు చీపురుపల్లి మీదుగా జంక్షన్ చేరుకుని బొబ్బిలి వెళ్లవలెను. రాజాం పట్టణంలో బొబ్బిలి రోడ్డు జంక్షన్ నుంచి పోలిపల్లి పైడితల్లమ్మ అమ్మవారి దేవాలయం వరకు ఎటువంటి వాహనాలకు అనుమతి లేదు. ద్విచక్ర వాహనదారులు కంచరం వైపు నుంచి పోలిపల్లి అమ్మవారి దేవాలయం వైపు వచ్చిన వారు మార్కెట్ యార్డు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం నుంచి మెంతిపేట మీదుగా చీపురుపల్లి రోడ్డుకు వెళ్లవలెను. బొబ్బిలి రోడ్డు వైపు నుంచి వచ్చిన భక్తులు తమ వాహనాలను మార్కెట్‌యార్డు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో పార్కింగ్ చేయవలెను. శ్రీకాకుళం నుంచి వచ్చిన భక్లుఉ తమ వాహనాలను బొబ్బిలి జంక్షన్ దగ్గరలో ఉన్న పాత పోలీస్ క్వార్టర్స్ ఖాళీ ప్రదేశంలో పార్కింగ్ చేయవలెను. పై ట్రాఫిక్ ఆంక్షలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించవల్సిందిగా తెలిపారు. ఎవరైనా ఆంక్షలు ఉల్లంఘించినా మరియు అవాంఛనీయ సంఘటలనకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.

**అమ్మవారి జాతరకు పటిష్ట బందోబస్తు:**

ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడి తల్లమ్మ 98వ జాతర సందర్భంగా విచ్చేసిన భక్తులకు జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ మోహనరావు తెలిపారు. జాతరకు సుమారుగా 300మందితో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, 20 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, భక్తుల సౌకర్యార్థం కంట్రోల్ రూంను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జాతరలో అల్లరిమూకలు ఆగతాయిలు వలన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలపెట్టినా వెంటనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాతరకు వచ్చిన భక్తులకు పోలీసు వారు సూచించిన మేరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిగా పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.

## పన్ను వసూలుపై దృష్టి పెట్టాలి

సోంపేట, మార్చి 16 ప్రభాతవార్త



పంచాయతీ కార్యదర్శులు పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని డిఎల్‌పిఓ ఐ.వి.రమణ పేర్కొన్నారు. సోంపేట మండలం ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఆయన పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డిఎల్‌పిఓ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధిలో ఉండాలంటే వందశాతం పన్నులను వసూలు చేయాలని, కార్యదర్శులు ఎప్పటికప్పుడు రికార్డులను అప్‌డేట్ చేయాలని అన్నారు. అలాగే పిడిఐ స్వామిత్ర మరియు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓతో పాటు ఎంపీడీఓ రామారావు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డాక్టర్ తలే రాజేష్

రాజాం, మార్చి 16 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అభివృద్ధిపథంలో నడుస్తుందని ఓటమి భయంతోనే ప్రతిపక్షాలు అవాక్కులు, చవాక్కులు మాట్లాడుతున్నారని రాజాం నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ తలే రాజేష్ అన్నారు. రాజాం పట్టణ పరిధిలో గల ఇంజనీరింగ్ కాలనీ నుంచి మల్లయ్యపేట వరకు 5లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, అనంతరం డోలపేట వార్డులో సీసీ కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పట్టణం సుందరీకరణ పనులలో భాగంగా ఎస్సీ కాలనీలో పైపులైన్ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య, పట్టణ వైసీపీ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



రాజాం, మార్చి 16 ప్రభాతవార్త

కోవిడ్ 19 ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక రెడ్‌క్రాస్ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రముఖులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు చేసిన 58 రోజులు నిరాహారదీక్ష కారణంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగిందని, అలాగే దళితులకు ఆలయ ప్రవేశం కొరకు ఎంతగానో కృషి చేశారు. ప్రజల మేరు కోసం ప్రాణ త్యాగం చేసిన మహాత్ముడు కాబట్టి వారిని ప్రతి ఒక్కరు కూడా గుర్తు పెట్టుకుని కృతజ్ఞతతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ ఎస్.మహేంద్ర, పట్టణ సీఐ దాడి మోహనరావు, రూరల్ సిఐ శ్రీనివాసరావు, రాజాం రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కొత్త సాయి ప్రశాంత్‌కుమార్, జాతీయ యువజన పురస్కార అవార్డు గ్రహీత పెంకి చైతన్యకుమార్, తిరుమలేశ్వరరావు, అంబికా కోటేశ్వరరావు, అప్పలరాజు, పైడ్రాజు, శివకృష్ణ, ప్రసాద్, కొల్లి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 130 కేసులు పరిష్కారం

కొత్తూరు, మార్చి 16 ప్రభాతవార్త

కొత్తూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో అంతర్జాలం ద్వారా జాతీయ లోక్‌అదాలత్‌ను జూనియర్ సివిల్ జడ్జి ఆమదాలవలస ఇన్‌చార్జ్ ఎస్.మణి నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జ్ ఆధ్వర్యంలో 130 కేసులు పరిష్కారమయ్యాయి. అపరాధ రుసుంగా రూ.1,71,800లు వసూలు అయినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి. పరిష్కారమైన 130 కేసుల్లో 117 క్రిమినల్ కేసులున్నట్లు తెలిపారు. ఇందులో పోలీసులు వశపర్చుకున్న 52,294 రూపాయలు, సివిల్ రాజీ పడదగిన 2 కేసులు ఉన్నట్లు తెలిపారు. కేసులను తొంబై అయిదు వేల రూపాయలకు పరిష్కారం చేసుకోవడం జరిగిందన్నారు. మనోవర్తి కేసులు 3 ఉన్నాయని, ఈ కేసులను రూ.19లక్షలకు పరిష్కారం చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే 8 ఎక్సైజ్ కేసులు పరిష్కారం అయ్యాయన్నారు. కార్యక్రమంలో కొత్తూరు, హిరమండలం, బత్తిలి పోలీస్ స్టేషన్ల సిబ్బంది, కక్షిదారులు, ప్రభుత్వ ప్లీడరు రఘునాథ రావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## కౌసల్యపురం వద్ద భారీగా మద్యం బాటిళ్లు పట్టివేత

కొత్తూరు, మార్చి 16 ప్రభాతవార్త



కొత్తూరు మండలం కౌసల్యపురం గ్రామం వద్ద స్థానిక ఎస్సై ఎం.ఎ.అహమ్మద్ తన సిబ్బందితో కలిసి ఒడిషా నుంచి అక్రమంగా రవాణా చేస్తున్న మద్యం బాటిళ్లు పట్టుకున్న ఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలానికి చెందిన కడుము గ్రామానికి చెందిన లెంక ఫల్గుణ పక్క రాష్ట్రమైన ఒడిషా నుంచి తన ద్విచక్ర వాహనంపై అక్రమంగా 96 మద్యం బాటిళ్లు తరలిస్తుండగా అప్పటికే తన సిబ్బందితో కౌసల్యపురం గ్రామం వద్ద మాటు వేసిన కొత్తూరు ఎస్సై ఎం.ఎ.అహమ్మద్ పట్టుకున్నారు. తక్షణమే నిందితుల్ని అదుపులోకి తీసుకోవడంతో పాటు అక్రమ మద్యం బాటిళ్లు స్వాధీనపర్చుకుని సీజ్ చేసి నిందితుడు లెంక ఫల్గుణపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## సంతబొమ్మాళిలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



సంతబొమ్మాళి, మార్చి 16 ప్రభాతవార్త

సంతబొమ్మాళి శాఖ గ్రంథాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి లైబ్రేరియన్ కె.రామకృష్ణ, భవిత స్కూల్ ఉపాధ్యాయులు భాస్కరరావు, పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల నిర్మానానికి అంకురార్పణ చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. కార్యక్రమంలో విద్యార్థులు, పాలకులు పాల్గొన్నారు.

## మంచినీటి బోరుబావులకు భూమిపూజ

సంతబొమ్మాళి, మార్చి 16 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీలోని దిబ్బల మురువాడ, రెడ్డిక మరువాడ గ్రామాలకు మంచినీరు అందించేందుకు సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి, దాసురాజు శనివారం ఉదయం బోరు బావులు కోసం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి వస్తుందంటే తాగునీటి సమస్య తీవ్రతతో ఇబ్బందులు ఎదురయ్యేవని అన్నారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని మంచినీటి ఇబ్బందులు, సమస్యలు రాకుండా తీర ప్రాంతాలకు సురక్షిత మంచిరీను అందే విధంగా బోర్లు వేస్తున్నామని తెలిపారు. మరువాడ పంచాయతీకి మంచినీరు సమస్య లేకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సుగ్గు సీతయ్య, వార్డు మెంబర్ తిప్పన వసంతరెడ్డి, సూరాడ పున్నయ్య, మాజీ సర్పంచ్ సూరాడ కొర్లయ్య, గ్రామ పెద్దలు సూరాడ కృష్ణమూర్తి, గంట లోకేష్, చిన్నారావు, మహిళలు పాల్గొన్నారు.

## 25 మద్యం బాటిళ్లు స్వాధీనం

రేగిడి, మార్చి 16 ప్రభాతవార్త



మండలం సిర్లాం జంక్షన్ వద్ద అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని స్థానిక ఎస్సై ఈ.శ్రీనివాస్ తెలిపారు. వివరాల్లోకి వెళితే సిర్లాం జంక్షన్ వద్ద ఓ వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా పట్టుబడ్డాడని ఇతను వద్ద నుంచి 25 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం రాజాం కోర్టుకు తరలించనున్నట్లు తెలిపారు. ఎఎస్సైతో పాటు కానిస్టేబుల్ సుధీర్ సిబ్బంది ఉన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 255 కేసులు పరిష్కారం

కోటబొమ్మాళి, మార్చి 16 ప్రభాతవార్త



స్థానిక కోర్టు ఆవరణలో శనివారం జూనియర్ సివిల్ జడ్జి బిఎంఆర్ ప్రసన్నలత అధ్యక్షతన జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో సుమారు 255 కేసులు పరిష్కరించబడినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి. ఇందులో 40 క్రిమినల్ కేసులు రాజీ మార్గం ద్వారా సివిల్ దావాలు 4, మనోవర్తి కేసులు 4 రాజీ మార్గం ద్వారా పరిష్కరించబడ్డాయి. ఎక్సైజ్ కేసులు 91, ప్రీబార్గానింగ్ విధానం ద్వారా 108 కేసులు, జరిమానా విధించడం ద్వారా 7 కేసులు పరిష్కరించారు. కోటబొమ్మాళి ఇండియన్ బ్యాంక్‌కు సంబంధించిన ఒక ముందస్తు వ్యాజ్యము పరిష్కరించబడింది. రాజీ మార్గం ద్వారా సుమారు 20లక్షల రూపాయలు పరిష్కారం కాగా జరిమానా ద్వారా రెండున్నర లక్షల రూపాయలు విధించడం జరిగిందన్నారు. ఈ అదాలత్‌లో బెంచ్ సభ్యులుగా దుంపల నర్సింహమూర్తి, బమ్మిడి ధర్మారావులు వ్యవహరించారు. న్యాయవాదులు వెలమల అప్పలనాయుడు, ఏజీపీ తిరుపతి, పూజారి వాసుదేవరావు, పోలీస్, ఎక్సైజ్ బ్యాంక్ అధికారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

17-3pg10.qxd OK:17-3pg10.qxd 1/1/02 6:30 AM Page 1



# ఐపిఎల్‌లో హై వోల్టేజ్ క్రేజ్




## ఈ జట్ల మధ్య ఉత్కంఠ పోరు

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** ప్రపంచంలోనే అతి పెద్ద క్రికెట్ లీగ్ పోటీలుగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) గుర్తింపు తెచ్చుకుంది. ఇవి కేవలం ఆట మాత్రమే కాదు, కాసులు సైతం కురిపిస్తుంది. అందుకే ఈ ఐపీఎల్‌కు ఒక ప్రత్యేక ఉంది. ఈ లీగ్‌లో పాల్గొనేందుకు ప్రతీ క్రికెటర్ కలలు కంటాడు. ఇక ఐపీఎల్ సీజను ప్రారంభమైందంటే చాలు స్టేడియంలో అభిమానులు, ప్రేక్షకుల సందడి మామూలుగా ఉండదు. చప్పట్లు, కేరింతలో మార్మోగుతుంది. అటువంటి ఈ లీగ్‌లో ప్రతీ ఏటా 10 జట్లు ఒకదానిత ఒకటి రెండు సార్లు తలపడతాయి. ఇందులో మొదటి 4 జట్లు ప్లేఆఫ్‌కు అర్హత సాధిస్తాయి. అయితే కొన్ని మ్యాచ్‌లు సరదాగా అనిపించినా, టోర్నీలో మరికొన్ని జట్లు మాత్రం భీకర పోటీని తలపిస్తాయి. అటువంటి వాటిలో ముంబయి ఇండియన్స్-చెన్నై సూపర్ కింగ్స్ జట్లు ఒకటి. ఐపీఎల్‌లో అత్యంత ఎక్కువ ఫ్యాన్స్ బేస్ కలిగిన జట్లుగా ఉన్నాయి. అటు బ్రాండ్‌లో కాని, ఇటు ఆటలో కాని ఈ జట్లకు తిరుగు లేదు. ఇక ఐపీఎల్ హిస్టరీలో రోహిత్, ధోనీ అత్యంత సక్సెజ్‌ఫుల్ కెప్టెన్లుగా పేరొందారు.

వీరి మధ్య మ్యాచ్ అంటే ఫ్యాన్స్‌కు పూనకాలే. ఇరు జట్ల కెప్టెన్లు రోహిత్ శర్మ, ఎంఎస్ ధోనీ వ్యూహాత్మక గేమ్ ప్లానత్ మ్యాచ్‌ను మరింత ఆసక్తిగా, అత్యంత ఉత్కంఠంగా మారుస్తారు. ఇప్పటి వరకూ ఈ రెండు జట్ల మధ్య జరిగిన అనేక మ్యాచ్‌లు ప్రేక్షకులు, అభిమానులను మునివేళ్లపై నిలబెట్టాయి. బంతికి బంతికి అభిమానుల్లో నరాలు తెగే ఉత్కంఠను రేకెత్తిస్తూ సాగే ముంబాయి-చెన్నై మ్యాచ్‌లకు వ్యూవర్‌షిప్ కూడా ఎక్కువే. ఇంకా కొన్ని సార్లు ఇరు జట్లకు చెందినస్టార్ ప్లేయర్ల మధ్య గొడవులు జరిగిన సందర్భాలు కూడా ఉన్నాయి ధోని దెబ్బకు ప్రత్యర్థి జట్టు వణికిపోతుంది. కానీ చెన్నై సూపర్ కింగ్స్‌ను ముంబాయి ఇండియన్స్ ఏకంగా 20 సార్లు చిత్తుగా ఓడించింది. ఐపీఎల్ చరిత్రలో చెన్నైను ఏ జట్టు కూడా ఇన్నిసార్లు ఓడించ లేకపోవడం విశేషం. ఈ రెండు జట్ల మధ్య జరిగే మ్యాచ్ యుద్ధం ఎప్పటికీ తారా స్థాయిలోనే ఉంటుంది.

అలాగే కోల్‌కతా నైట్ రైడర్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు మధ్య మ్యాచ్‌కు మంచి క్రేజ్ ఉంటుంది. ఈ రెండు జట్లు తలపడుతున్నాయంటేనే స్టేడియంలో వాతావరణం హిటెక్కుతుంది. గతంలో గంభీర్ కేకేఆర్‌కు ప్రాతినిధ్యం వహించిన సమయంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో మ్యాచ్ పవర్ ఫ్యాక్ట్‌గా ఉండేది. స్టార్ ప్లేయర్లు గంభీర్-విరాట్ మధ్య మైదానంలో కూడా పలుమార్లు వివాదం జరిగింది. దీంతో ఈ రెండు జట్లు ఎప్పుడు తలపడ్డా, ఫ్యాన్స్ దీన్ని హై వోల్టేజ్ మ్యాచ్‌లాగానే భావిస్తారు. గతంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుని ఐపీఎల్ చరిత్రలోనే అతి తక్కువ స్కోర్ (49)కే ఆల్ ఔట్ చేసిన ఘనత కూడా కోల్‌కత్తా నైట్ రైడర్స్‌దే. ఇక గంభీర్ మాళ్లీ రాయల్ ఛాలెంజర్స్‌తో చేరడం వల్ల ఈసారి కూడా రాయల్ ఛాలెంజర్స్‌తో మ్యాచ్ ఫ్యాన్స్‌కు ఫుల్ కిక్‌ను ఇస్తుంది.




## ఐపిఎల్‌లో చెత్త రికార్డు చేసిన టాప్ 10 ఆటగాళ్లు

### రెండో స్థానంలో హిట్ మ్యాన్ రోహిత్ శర్మ

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 టోర్నీ 17వ సీజన్ మరో ఐదు రోజుల్లో ప్రారంభం కాబోతున్న దృష్ట్యా అందరి దృష్టి వీటిపైనే పడింది. టీ 20లో సూపర్ షాట్లు, భారీ స్కోర్లు, సిక్స్‌లు, ఫోర్లు మాత్రమే కాదు వద్దనుకునే రికార్డులు కూడా ఉంటాయి. అందులో ఒకటి డకౌట్. క్రికెట్‌లో డకౌట్ అవ్వడం ఏ ప్లేయర్‌కు ఇష్టం ఉండదు. కానీ కొంత మంది ఆటగాళ్లు మాత్రం సున్నాతో పెవిలియన్ చేరుకుంటారు. ఈ నేపథ్యంలో ఐపీఎల్‌లో అత్యధిక గోల్డెన్ డక్‌లు చేసి చెత్త రికార్డు చేసిన టాప్ 10 ఆటగాళ్లను గూర్చి తెలుసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. ఇక ఐపీఎల్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కెప్టెన్ రోహిత్ శర్మ పేరు మీద ఓ పేలవ రికార్డు కూడా ఉంది. ఐపీఎల్‌లో అత్యధిక గోల్డెన్ డక్‌లు చేసిన ఆటగాళ్లలో దినేశ్ కార్తిక్ మొదటి స్థానంలో ఉంటే హిట్ మ్యాన్ రోహిత్ శర్మ రెండో స్థానంలో ఉన్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు చందిన దినేశ్ కార్తిక్ 242 మ్యాచ్‌ల్లో 17 సార్లు డకౌట్ అయ్యాడు. కొన్ని సీజన్లలో కోల్‌కత్తా నైట్ రైడర్స్‌కు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. ఇక ముంబాయి ఇండియన్స్ మాజీ కెప్టెన్ హిట్ మ్యాన్ ఐపీఎల్‌లో 243 మ్యాచ్‌లు ఆడి 16 సార్లు డకౌట్ అయ్యాడు. ముంబాయి ఇండియన్స్ సారథిగా 5 సార్లు టైటిల్ గెలిచిన రికార్డ్ రోహిత్ శర్మ సొంతం. అలాగే ఐపీఎల్‌లో అత్యధిక సార్లు సున్నాలో ఔట్ అయిన రికార్డు వెస్టిండీస్‌కు చెందిన సునీల్ నరైన్ పేరిట ఉంది. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ అతడు 162 మ్యాచ్‌లు ఆడాడు. అందులో 15 సార్లు సున్నాలో ఔట్ అయ్యాడు. మన్‌దీప్ సింగ్ విషయానికి వస్తే ఐపీఎల్‌లో అత్యధిక సార్లు డకౌట్ అయిన ఆటగాడిగా రికార్డుకెక్కాడు. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ 111 మ్యాచుల్లో 15 సార్లు సున్నాకి ఔట్ అయ్యాడు. గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ రషీద్ ఖాన్ 109 ఇన్నింగ్స్‌లో 14 సార్లు డకౌట్ అయ్యాడు. 2023లో హ్యాట్రిక్ సాధించిన తొలి బౌలర్‌గా నిలిచాడు. అంబటి రాయుడు ఐపీఎల్‌లో 204 మ్యాచులు ఆడగా, అందులో 14 సార్లు సున్నాలో ఔట్ అయ్యాడు. అతడు ఈ మెగాలీగ్‌లో 14 హాఫ్ సెంచరీలు చేయగా, సెంచరీ కూడా సాధించాడు. స్పిన్ పీయూష్ చావ్లా 181 మ్యాచుల్లో ఆడగా, వీటిలో 14 సార్లు సున్నాతో పెవిలియన్ చేరాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఆల్ రౌండర్‌గ్లెన్ మాక్స్‌వెల్ 124 మ్యాచ్‌ల్లో 14 సార్లు డకౌట్ అయ్యాడు. మనీష్ పాండే ఐపీఎల్‌లో 170 మ్యాచ్‌లు ఆడితే 14 సార్లు సున్నాతో పెవిలియన్ చేరుకున్నాడు. హర్భజన్ సింగ్ 2008 నుండి 2021 వరకూ ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ముంబాయి ఇండియన్స్ తరపున ఆడాడు. ఐపీఎల్లఓ 163 మ్యాచ్‌లు ఆడి 13 సార్లు సున్నాలోనే ఔట్ అయ్యాడు.

## టి 20 వరల్డ్ కప్ నుండి స్టాప్ క్లాక్ కొత్త రూల్

### సమయం ఆదా కోసమేనన్న ఐసిసి




**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** అంతర్జాతీయ క్రికెట్‌లో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) కొత్త రూల్‌ను తీసుకొచ్చింది. గత ఏడాది డిసెంబరు నెలలో ప్రయోగాత్మకంగా అమలు చేసిన స్టాప్ క్లాక్ రూల్స్‌ను తప్పనిసరి చేస్తూ ఐసీసీ బోర్డు వార్షిక సమావేశం నిర్ణయం తీసుకుని, దాన్ని ఆమోదించింది. వన్డే, టీ 20 ఫార్మాట్లలో స్టాప్ క్లాక్ రూల్‌ను అమలు చేయనున్నట్లు ఐసీసీ తెలిపింది. జూన్‌లో ప్రారంభమయ్యే టీ 20 వరల్డ్ కప్ నుండి ఈ నిబంధన అమల్లోకి వస్తుందని వెల్లడించింది. పరిమిత ఓవర్లలో మ్యాచ్ సమయాన్ని ఆదా చేయడానికి ఐసీసీ స్టాప్ క్లాక్ రూల్‌ను తీసుకొచ్చింది. ఈ నిబంధన ప్రకారం బౌలింగ్ జట్టు ఓవర్ పూర్తయిన తర్వాత 60 సెకన్ల లోపు తర్వాతి ఓవర్ వేయడం ప్రారంభించాల్సి ఉంటుంది. ఓవర్ పూర్తయిన తర్వాత ఎలక్ట్రానిక్ క్లాక్‌లో 60 నుండి సున్నా వరకూ కౌంట్ డౌన్ మొదలవుతుంది. ఆ లోపు బౌలింగ్ జట్టు ఓవర్ ప్రారంభించాల్సి ఉంది. ఒక వేళ బంతి వేయలేకపోతే రెండు సార్లు అంపైర్ వార్నింగ్ ఇస్తాడు. మూడోసారి కూడా బౌలింగ్ జట్టు ఈ నిబందనను ఉల్లంఘిస్తే ఐదు పరుగుల పెనాల్టీ విధిస్తారు. మ్యాచ్‌లను సకాలంలో ముగించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కొత్త నిబంధనను తీసుకొచ్చినట్లు స్పష్టం చేసింది. వన్డేలలోన ఈ రూల్‌తో 20 నిముషాల సమయం ఆదా అవుతుందని పేర్కొంది. అలాగే టీ 20 వరల్డ్ కప్-2024లో సెమీ ఫైనల్స్, ఫైనల్‌కు రిజర్వ్ డేలను ప్రకటించింది. ఫలితాన్ని నిర్ణయించడానికి గ్రూప్ దశ మ్యాచ్‌లోలన రెండో ఇన్నింగ్స్‌లో ఐదు ఓవర్లు, సూపర్-8 మ్యాచ్‌ల్లో రెండో ఇన్నింగ్స్‌లో 10 ఓవర్లు వేయాల్సి ఉంటుందని తెలియచేసింది. అలాగే టీ 20 వరల్డ్ కప్-2026 క్వాలిఫికేషన్ ప్రాసెస్‌లకు బోర్డు ఆమోదం తెలిపింది. ఈ పోట్టి ప్రపంచ కప్‌కు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిధ్యమివ్వనున్నాయి. ఈ టోర్నీలో పాల్గొనే 20 జట్లలో 2024 టీ 20 వరల్డ్ కప్‌లోని టాప్ 8 జట్లు, ఐసీసీ ర్యాంకల ఆధారంగా నాలుగు జట్లు ఆటోమేటిక్‌గా అర్హత సాధిస్తాయి. మిగిలిన జట్లను రీజినల్ క్వాలిఫైయర్ మ్యాచ్‌ల ద్వారా ఎంపిక చేస్తారు.

## ఎన్నికల నేపథ్యంలో దుబాయ్‌లో ఐపిఎల్ టోర్నీ?

### నేడో రేపే స్పష్టత ఇవ్వనున్న బిసిసిఐ




**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 టోర్నీ ప్లేస్ మారనుందా అనేది ప్రస్తుతం సర్వత్రా ఆసక్తి రేకిత్తిస్తోంది. సాధారణ ఎన్నికల నేపథ్యంలో టోర్నీ నిర్వహణ విషయంలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్-2024 రెండో విడత మ్యాచ్‌లను దుబాయ్‌కు తరలించేందుకు ఆలోచన చేస్తోంది. అయితే 22 మ్యాచ్‌లతో తొలి విడత ఐపీఎల్ షెడ్యూల్‌ను ఇప్పటికే బిసిసిఐ ప్రకటించింది. ఈ క్రమంలో ఈ నెల 22న చెన్నై- బెంగుళూరు మ్య మ్యాచ్‌తో ఐపీఎల్ 17వ సీజను ప్రారంభం కానుంది. అయితే సార్వత్రిక ఎన్నికల తేదీలు వెలువడిన తర్వాత మిగిలిన మ్యాచ్‌ల షెడ్యూల్‌ను ప్రకటిస్తామని బోర్డు ఇది వరకే తెలిపింది. ఈ మ్యాచ్‌లను కూడా భారత్‌లోనే నిర్వహించాలని తొలుత భావించినప్పటికీ, ఎన్నికల వేళ భద్రతా కారణాల దృష్ట్యా టోర్నీని దుబాయ్‌కి మార్పు చేయాలని భావిస్తోంది. కేంద్ర ఎన్నికల సంఘం శనివారం సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయడంతో ఐపీఎల్ మ్యాచ్‌ల వేదికలపై ఎలాంటి నిర్ణయం తీసుకోనుందోనని క్రికెట్ అభిమానులు ఎదురు చూస్తున్నారు. దీనిపై భారత్ క్రిక్రెట్ కంట్రోల్ బోర్డు నేడో రేపో స్పష్టత ఇవ్వనుంది.

## ఆరు నెలల్లో 1700% రాబడి..

**ముంబై, మార్చి 16:** స్మాల్‌క్యాప్ స్టాక్స్‌లో భారీ పెరుగుదల కనిపిస్తుంది. ఈ క్రమంలోగత ఆరు నెలల్లో పెట్టుబడిదారులను ఆశ్చర్యపరుస్తూ 1700 శాతం వరకు లాభాలను అందించాయి. అవి డైమండ్ పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్ ధర గత ఆరు నెలల్లో 1700 శాతం పెరిగింది. సెప్టెంబర్ 18, 2023న ఈ షేర్ విలువ కేవలం రూ.23.30. అది ఇప్పుడు రూ.420.40గా మారింది. గత నెలల్లో ఈ స్టాక్ ఇన్వెస్టర్లకు 45శాతం రాబడిని ఇచ్చింది. ట్రైస్ ఆగ్రో షేర్లలో గత ఆరు నెలల్లో డబ్బు ఇన్వెస్ట్ చేసిన వారికి ఈ మల్టీబ్యాగర్ షేర్ 1000శాతం రాబడిని ఇచ్చింది. ఆరు నెలల క్రితం ఈ షేరు ధర రూ.34 ఉండగా, ప్రస్తుతం రూ.408.40కి పెరిగింది. గతనెల రోజుల్లో ఈ షేరు ధర 46శాతం పెరిగింది. డాల్ఫిన్ ఆఫ్‌షోర్ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు కూడా గత ఆరు నెలల్లో పెట్టుబడిదారులకు భారీ లాభాలను అందించాయి. ఈ కాలంలో ఈ మల్టీబ్యాగర్ షేర్ ధర 1100 శాతం పెరిగింది. క్యుపిడ్ లిమిటెడ్ షేర్ రూ.2442 వద్ద ట్రేడవుతోంది. ఆరునెలల క్రితం ఈ షేరు ధర రూ.427 కాగా, తాజా సమాచారం ప్రకారం ఈ షేరు ఆరు నెలల్లో 471 శాతం రాబడిని, గత నెలో 26శాతం లాభాన్ని ఇచ్చింది. న్యూటైమ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్ ధర గత ఆరు నెలల్లో ఇన్వెస్టర్ల డబ్బును రెట్టింపు చేసింది. ఈ కాలంలో ఈ మల్టీబ్యాగర్ షేర్ 277 శాతం రాబడిని ఇచ్చింది. ఆరు నెలల క్రితం ఈ షేర్ ధర దాదాపు రూ.12 ఉండగా, ఇప్పుడు రూ.45గా ఉంది. ఆల్గో క్వాంట్ ఫిన్‌టెక్ లిమిటెడ్ షేర్లు కూడా గత ఆరునెలల్లో పెట్టుబడిదారుల డబ్బును రెట్టింపు చేశాయి. ఆరు నెలల క్రితం ఈ షేరు ధర రూ.657.



ఇప్పుడు ఈ మల్టీబ్యాగర్ షేర్ ధర రూ.1500అయింది. 2024 సంవత్సరంలో ఇప్పటి వరకు ఈ స్టాక్ 35 శాతం పెరిగింది. ఐఎల్‌అండ్ ఎఫ్ఎస్ అండ్ కన్సల్టెంట్ కంపెనీ లిమిటెడ్ పెట్టుబడిదారులకు 150శాతంరాబడిని ఇచ్చింది. ఆరు నెలల క్రితం ఈ షేరు ధర రూ.15.70 కాగా ఇప్పుడు ఎన్ఎస్ఇలో ఈ షేరు రూ.39.40 వద్ద ట్రేడవుతోంది. ఈస్టాక్ కేవలం 2024 సంవత్సరంలో 25శాతం పెరిగింది.

## బ్యాంకులపై ఫిర్యాదుల వెల్లువ

**న్యూఢిల్లీ, మార్చి 16:** దేశంలో బ్యాంకింగ్ సేవలపై వినియోగదారుల నుంచి ఫిర్యాదులు క్రమంగా పెరుగుతున్నాయి. 2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భారతీయ రిజర్వ్‌బ్యాంకు తాజా గణాంకాల ప్రకారం గత రెండు ఆర్థిక సంవత్సరాల కంటే ఫిర్యాలుదు గణనీయంగా పెరిగాయి. గతేడాది ఆర్‌బిఐ ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ స్కీమ్‌కింద వచ్చిన ఫిర్యాదులు 68.2 శాతం పెరిగాయి. సంఖ్యాపరంగా 7,03,000కి ఫిర్యాదులు చేరాయి. అంతకుముందు 2020-21లో ఫిర్యాదులు 15.7శాతం పెరగ్గా, 2021-22లో 9.4శాతం పెరుగుదల నమోదైంది. కానీ ఈ సారి ఫిర్యాదులు భారీగా పెరిగాయి. వినియోగదారులకు బ్యాంకింగ్ సమస్యల గురించి తెలిసేందుకు ఆర్‌బిఐ చేపట్టిన అవగాహన కార్యక్రమాలు, అందుకు అవసరమైన ప్రక్రియను మరింత సులభతరం చేయడం వల్లనే ఫిర్యాదులు అత్యధికంగా పెరిగాయి. గతంలోకంటే ఇప్పుడు బ్యాంకింగ్ సమస్యలను, ఫిర్యాదులను ఆర్‌బిఐ అంబుడ్స్‌మన్‌కు సులభంగాచేర్చవచ్చు. మొబైల్/ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్‌కు సంబంధించి మొత్తం బ్యాంకులు, నాన్-బ్యాంక్ పేమెంట్స్ సిస్టమ్‌లపై వచ్చిన ఫిర్యాదుల సంఖ్య ఎక్కువగా ఉన్నాయి. ఇదే సమయంలో ఎన్‌బిఎఫ్‌సిలపై నిబంధనలకు సంబంధించిన ఫిర్యాదులు మొత్తం జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాయి. మొత్తం ఫిర్యాదుల్లో గణనీయమైన భాగం అంటే 57.48 శాతం పరస్పర సహకారం, రాజీ, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించబడ్డాయి. మిగిలిన ఫిర్యాదులు రిజెక్ట్ చేయడం, ఉపసంహారణ, పరిష్కరించబడ్డాయి. ఛండీగఢ్, ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో అంబుడ్స్‌మన్ ఫిర్యాదులు అధికంగావచ్చాయి. మిజోరాం, నాగాలాండ్, మేఘాలయ, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్‌లలో చాలా తక్కువ ఫిర్యాదులు నమోదయ్యాయి. అంబుడ్స్‌మన్ స్కీమ్ చొరవ కారణంగా పట్టణ, సెమీ-అర్బన్, గ్రామీణ ప్రాంతాల నుంచి ఫిర్యాదులు క్రమంగా పెరుగుతున్నాయి. మొత్తం ఫిర్యాదుల్లో 83.78 శాతం బ్యాంకులపైనే ఉన్నాయి. సాధారణ ఫిర్యాదుల్లో మోసపూరిత డిజిటల్ లావాదేవీలు, లావాదేవీలు తిరిగి పొందడంలో ఆలస్యం, రుణాల నిబంధనలకు సంబంధించి స్పష్టమైన కమ్యూనికేషన్ లేకపోవడం, పెన్షన్ రిజల్యూషన్ సమస్యలు, మినిమమ్ బ్యాలెన్స్ ఛార్జీలు, నకిలీ ఉత్పత్తుల అమ్మకాలు వంటివి ఉన్నాయి. అలాగే క్రెడిట్ సమాచారాన్ని అందించడంలో ఆలస్యం, రికవరీ ఏజెంట్లు నియంత్రణ మార్గదర్శకాలను పాటించకపోవడం వంటి ఫిర్యాదులు ఉన్నాయి.



## వాణిజ్యం

## ఏఐ ఇండస్ట్రీకి నిపుణుల కొరత..

**ముంబై, మార్చి 16:** ఓపెన్ ఏఐ రూపొందించిన చాట్‌జిపిటి అందుబాటులోకి రావడంతో ఈ టెక్నాలజీ హాట్‌టాపిక్‌గా మారింది. భవిష్యత్తులో మానవ ప్రమేయం లేకుండా ఉద్యోగాలను ఇది భర్తీ చేస్తుందని పలువురు నిపుణులు ఇప్పటికీ హెచ్చరిస్తున్నారు. తద్వారా కంపెనీలకు ఖర్చులు తగ్గుతాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఏఐ టెక్నాలజీపై అనుభవం ఉన్న నిపుణులను నియమించుకోవడం చాలా కష్టం అంటూ 'పెర్‌ప్లెక్సిటీ' అనే ఏఐ స్టార్టప్ సిఇఒ చెప్పుకొచ్చారు. తనకు ఎదురైన ఏ చేదు సంఘటనను గుర్తు చేసుకున్నారు. తాను మెటాలో పనిచేస్తున్న ఓ సీనియర్ రీసెర్చర్‌ని నియమించుకోవాలని ప్రయత్నించినట్లు చెప్పారు. అయితే ఆ వ్యక్తి ఇచ్చిన సమాధానికి తనకు మైండ్ బ్లాక్ అయిందన్నాడు. ఎందుకంటే మీ దగ్గర 10వేల హెచ్100 జిపియు ప్రాసెసర్లు ఉన్నప్పుడు నాకు చెప్పండి, అప్పుడు ఆలోచిస్తాను అని చెప్పినట్లు పేర్కొన్నారు. దీంతో ఆ టెక్నాలజీకి సంబంధించిన నిపుణులను వెతికి పెట్టుకోవడం ఇప్పుడు పెద్ద సవాలుగా మారినట్లు పేర్కొన్నారు. మెటా, గూగుల్ దగ్గర సంస్థలు తమ మోడళ్లకు ట్రైనింగ్ ఇచ్చేందుకు ఈ ప్రాసెసర్లను వినియోగిస్తుంటాయి. వీటిధరలు అందుబాటులో ఉండవు. బిలియన్ల కొద్దీ ఖర్చు చేసినా వీటిని ఆర్డర చేసిన తర్వాత సప్లై చేసేందుకు ఎన్విడియాకు 5 నుంచి 10యేళ్ల సమయం పడుతుంది. పరిమితి నిధులు కలిగే స్టార్టప్స్‌ను నిపుణుల కొరత వేధిస్తోందని ఆయన పేర్కొన్నారు. దీంతో చాట్‌జిపిటి-4 సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. తమ క్యూఅండ్ఏ ప్రశ్నలకు జవాబులు ఇవ్వగలిగే శక్తినిచ్చే భాష నమూనాను రూపొందించగలిగిన వ్యక్తులను ఎన్నుకోవడం అత్యంత కష్టంతో కూడుకున్న పని. ఏదో ఒక విధంగా ప్రాసెసర్లను పొందగలిగినప్పటికీ, ఏఐ వేగవంతమైన వృద్ధి కారణంగా అవి కాస్త వెనకబడిపోతాయి అని అభిప్రాయపడ్డారు.

## క్రెడిట్ కార్డుల జారీ నిలిపివేయాలి: ఆర్‌బిఐ

**ముంబై, మార్చి 16:** భారతీయ రిజర్వ్‌బ్యాంకు మరోసారి బ్యాంకులపై విరుచుకు పడింది. దేశంలోని రెండు ప్రముఖ బ్యాంకులకు షాక్ ఇచ్చింది. వారి బిజినెస్‌లో చెప్పుకోదగిన స్థానం ఆక్రమించిన ఓ సెగ్మెంట్‌పై నిషేధం విధించింది. దీంతో లోపాలను సరి చేసుకునే పనిలో ప్రస్తుతం రెండు బ్యాంకులు నిమగ్నం అయ్యాయి. త్వరలోనే తమ సేవలను తిరిగి ప్రారంభించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నాయి. ఫెడరల్ బ్యాంకు సహా సౌత్‌ఇండియన్ బ్యాంకుకు ఆర్‌బిఐ కీలక ఆదేశాలు జారీచేసింది. వాటిప్రకారం కోబ్రాండెడ్ క్రెడిట్ కార్డులజారీని తాము నిలిపివేస్తున్నట్లు ఆయా బ్యాంకులు ప్రకటించాయి. క్రెడిట్, డెబిట్ కార్డుల ప్రవర్తన నియమావళిలో ఆర్‌బిఐ చేసిన మార్పులకు అనుగుణంగా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. వన్ కార్డ్ స్కాపియా టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో ఫెడరల్ బ్యాంకు కో బ్రాండెడ్ కార్డులు రిలీజ్ చేస్తోంది. తద్వారా కొత్త తరం వినియోగదారులను టార్గెట్ చేసింది. అయితే తాజాగా నియంత్రణ సంస్థ ఉత్తర్వులతో తాత్కాలికంగా వాటిని నిలిపివేశామని పేర్కొంది. లోపాలను సరిదిద్దుకొని తిరిగి కొత్త కస్టమర్లను ఆన్ బోర్డ్ చేస్తామని ప్రకటించింది. గత యేడాది చివరి నాటికి క్రెడిట్ కార్డ్స్ గ్రాస్ అడ్వాన్స్‌లు 2,778 కోట్లకు చేరుకోగా, వాటిలో పావంతు కోబ్రాండెడ్ క్రెడిట్‌కార్డుల నుంచి వచ్చినదే కావడం విశేషం. 'ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం కొత్త వినియోగదారుల ఆన్‌బోర్డింగ్ నిలిపివేశాం. రెగ్యులేటరీ నిబంధనలను పూర్తిగా పాటిస్తూ త్వరలోనే కొత్త కార్డుల జారీని తిరిగి ప్రారంభిస్తాం' అని సౌత్ ఇండియన్ బ్యాంకు ఓ ప్రకటనలో పేర్కొంది. ఇప్పటికే ఉన్న వినియోగదారులకు మాత్రం తమ సేవలను కొనసాగిస్తామని రెండు బ్యాంకులూ స్పష్టం చేశాయి.




## 170% పెరిగిన లగ్జరీ ప్రాపర్టీ లీజింగ్

**ముంబై, మార్చి 16:** భారత్‌లో లగ్జరీ బ్రాండ్ల కంపెనీ లు పెద్దఎత్తున ప్రాపర్టీలను లీజుకు తీసుకుంటున్నా యి. గత కొన్నేళ్ల నుంచి దేశీయంగా బ్రాండ్ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ ఇందుకు కారణమని ఓ నివేదిక తెలిపింది. స్థిరాస్తి కన్సల్టెన్సీ సంస్థ సిబిఆర్ఇ సౌత్ ఏసియా, పిహెచ్‌డి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ (పిహెచ్‌డిసిసిఐ) సంయుక్తంగా బుధవారం విడుదల చేసిన నివేదిక ప్రకారం, గతేడాది లగ్జరీ కంపెనీలు లీజుకు తీసుకున్న స్థిరాస్తి 6 లక్షల చదరపు అడుగులుగా నమోదైంది. ఇది 2022లో ఉన్న దానికంటే 170 శాతం అధికం కావడం విశేషం. మధ్యతరగతి, ఉన్నత తరగతి కారణంగా దేశంలో ప్రీమియం, లగ్జరీ వస్తువులకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. వినియోగదారుల ఇష్టాలకు అనుగుణంగా బ్రాండ్ల కంపెనీలు సైతం వారికి అనుగుణంగా రిటైల్ స్టోర్లను విస్తరిస్తున్నాయి. దీనివల్ల భారత్ క్రమంగా గ్లోబల్ లగ్జరీ బ్రాండ్లకు కీలకమైన కేంద్రంగా మారుతోందని నివేదికతెలిపింది. లగ్జరీ బ్రాండ్ల కంపెనీలు ఎక్కువగా హైస్ట్రీట్ స్టోర్లకు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నాయి. వీటి వాటా మొత్తం లీజులో 45శాతం ఉన్నాయి. ఇది 2022 కంటే రెట్టింపు. ఆ తర్వాత మాల్స్‌ను కంపెనీలు లీజుకు తీసుకుంటున్నాయి. ఇది 2022 కంటే 300శాతం పెరిగాయి. మొత్తంలగ్జరీ లీజింగ్‌లో మాల్స్ 40శాతం వాటా కలిగి ఉన్నాయి. మిగిలిన 15శాతం వాటాను సొంత స్టోర్ల విస్తరణ జరుగుతోందని నివేదిక పేర్కొంది.



## ఎలక్ట్రిక్ వాహనాలకు ఫేమ్-2

**న్యూఢిల్లీ, మార్చి 16:** దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు జోరుగా కొనసాగుతున్నా యి. ఆధునిక కాలానికి అనుగుణంగా అనేక ఫీచర్లు, ప్రత్యేకతలతో వీటిని వివిధ కంపెనీలు ప్రతిష్టాత్మకంగా తయారు చేస్తున్నాయి. వివిధ పథకాలు ప్రవేశపెట్టి కొనుగోలుదారులకు ప్రోత్సాహం అందుచేస్తుంది. ఆ పథకాలకు రూ.కోట్లలో నిధులు కేటాయించి, వాటిని సబ్సిడీలుగా ఇస్తుంది. దానిలో భాగంగానే ప్రస్తుతం ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ 2024ను ప్రారంభించింది. దీని ద్వారా సుమారు రూ.500 కోట్లను ఖర్చు చేయనుంది. అయితే ఈ పథకం ఏప్రిల్ ఒకటి నుంచి అమల్లోకి వచ్చి, దాదాపు నాలుగు నెలల పాటు కొనసాగుతుంది. ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు, తద్వారా వినియోగాన్ని పెంచడానికి రూపొందించిన ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్‌ల్లో అనేక రకాల సబ్సిడీలు ప్రకటించారు. దాని ప్రకారం, పథకం అమల్లోకి వచ్చిన నాటి నుంచి నాలుగు నెలల్లో 3,33,387 ద్విచక్ర వాహనాలకు రూ.10 వేలు చొప్పున సబ్సిడీ ఇస్తారు. ఇలా రూ.33,339 కోట్లు ఖర్చు చేయనున్నారు. అలాగే ఎలక్ట్రిక్ త్రీ వీలర్లకు సంబంధించి ఒక్కో వాహనానికి రూ.25వేల సబ్సిడీ ఉంటుంది. ఇలా 13,590 ఇ-రిక్షాల కోసం రూ.33,97 కోట్లు కేటాయించారు. అలాగే పెద్ద త్రిచక్ర వాహనాలు అంటే ఎలక్ట్రిక్ ఆటోలకు ప్రోత్సాహకంగా గరిష్టంగా రూ.50వేల అందచేస్తారు. దీనికి రూ.126.19 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించారు. 2024 ఏప్రిల్ నుంచి నాలుగు నెలల పాటు సబ్సిడీగా రూ.500 కోట్లు ఖర్చు చేయాలని ప్రణాళిక రూపొందించారు. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, వినియోగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం గతం నుంచి అనేక పథకాలను అమలు చేస్తోంది. దానిలో భాగంగా ప్రవేశ పెట్టిన ఫాస్టర్ అడాప్షన్ అండ్ మానుఫ్యాక్చరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ స్కీమ్ సెకండ్ ఫేజ్ (ఫేమ్-2) ఈ నెల చివరి వరకూ అమల్లో ఉంటుంది. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకూ ఎలక్ట్రిక్ వాహనాలకు సబ్సిడీలు అందించింది. దాని గడువు ముగియనుండడంతో కొత్త పథకానికి రూపకల్పన చేసింది. ఫేమ్-2 పథకం పూర్తవగానే, కొత్త ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ 2024 ప్రారంభమవుతుంది. భారత్‌లోఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచడానికి ప్రభుత్వం మొదటగా 2015లో ఫేమ్-1 పథకాన్ని అమలు చేసింది. ఆ పథకం రెండో దశను 2019 నుంచి మూడేళ్లపాటు అమల్లోకి వచ్చింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.